
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
23-10-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 261 పేజీలు: 16 వెల: 6.50

## సెర్బియా పార్లమెంటుపై ఉగ్రదాడి
## వైట్‌హౌస్ భద్రత గేటును ఢీకొట్టిన కారు
5లో

# అమరావతిలో ప్రపంచస్థాయి లైబ్రరీ



బుధవారం దుబాయ్‌లోని ప్రముఖ రియాల్టి సంస్థ శోభా గ్రూప్ ఫౌండర్ చైర్మన్ పిఎన్సీ మీనన్‌తో సిఎం సమావేశ దృశ్యం

### రూ. 100 కోట్లతో నిర్మాణానికి ముందుకొచ్చిన దుబాయ్ సంస్థ శోభా గ్రూప్
### టౌన్‌షిప్‌లు, లగ్జరీ హోటళ్లు నిర్మించాలని సంస్థ చైర్మన్ రవి మీనన్‌ను కోరిన సిఎం చంద్రబాబు
### గ్రీన్ ఎనర్జీకి రాష్ట్రం చిరునామా
### దుబాయ్‌లోని పారిశ్రామికవేత్తలతో సిఎం చర్చలు

**విజయవాడ అక్టోబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** దుబాయ్‌లోని ప్రముఖసంస్థ శోభా రియాల్టి అమరావతిలో ప్రపంచ స్థాయి గ్రంధాలయం ఏర్పాటుకు ముందుకు వచ్చింది. రూ.100 కోట్ల విరాళంతో వరల్డ్ క్లాస్ లైబ్రరీని నిర్మించనుంది. ఎపిలో పెట్టుబడి అవకాశాలు వివరించేందుకు దుబాయ్ పర్యటనకు వెళ్లిన సిఎం చంద్రబాబుతో ఆ దేశంలోని శోభా రియాల్టి చైర్మన్ రవి మీనన్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో లైబ్రరీ ఏర్పాటుకు సంబంధించి ముఖ్యమంత్రితో చర్చించారు. శోభా రియాల్టి సంస్థ అమరావతిలో ప్రపంచ స్థాయి స్టేట్ లైబ్రరీ నిర్మించేందుకు ముందుకు రావటంపై సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గ్రంథాలయం నిర్మాణానికి ఇంత పెద్ద మొత్తంలో విరాళం ప్రకటించటంపై ధన్యవాదాలు తెలియచేశారు. అమరావతిని ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా నిర్మిస్తున్నామని సిఎం ఆయనకు వివరించారు. రాజధాని నిర్మాణంలో శోభా రియాల్టీ సంస్థకూడా భాగస్వామి కావాలని ఆహ్వానించారు. ఎపికి వచ్చి రాజధాని నిర్మాణాన్ని పరిశీలించాలని కోరారు. దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయిలో నగరాలు నిర్మితం అవుతున్నాయని వాటితో సమానంగా మౌలిక సదుపాయాలతో అమరావతిని నిర్మిస్తున్నట్టు సిఎం వివరించారు. గ్రీన్ ఎనర్జీకి రాష్ట్రాన్ని చిరునామాగా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు శోభా గ్రూప్ ప్రతినిధులకు చంద్రబాబు వివరించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖలో గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటు అవుతోందని చంద్రబాబు చెప్పారు. ఇక తిరుపతి, విశాఖ వంటి నగరాల్లో రానున్న రోజుల్లో అనేక మార్పులు రానున్నాయని... మౌలిక సదుపాయాలపై భారీగా ఖర్చు చేస్తున్నట్టు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు.

**పోర్టులున్నాయి... కారిడార్లు వస్తున్నాయి..**

రాష్ట్రంలో రియాల్టి రంగంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ క్రమంలో అమరావతి, విశాఖ, తిరుపతి వంటి ప్రాంతాల్లోకూడా బిజినెస్ ఐటీ పార్కులు, మాల్స్, హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లతో పాటు ఉన్నతశ్రేణి వర్గాలకు హౌసింగ్ ప్రాజెక్టులను చేపట్టేందుకు అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నిర్మితం అవుతున్న పారిశ్రామిక కారిడార్లు, పోర్టులకు >>2


నెల్లూరు జిల్లా జలదంకిలో పొంగిపొర్లుతున్న వాగులు

## మరో 3 రోజులు భారీ వర్షాలు
### విపత్తు నివారణ సంస్థ అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత
### వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం
### పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, వైఎస్సార్సీ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
### పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి

**విజయవాడ,అక్టోబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలోని తీవ్ర అల్పపీడనం రాబోయే 12 గంటల్లోపు వాయుగుండంగా బలపడనున్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షి ణకోస్తా తీరాల వైపు కదులుతూ ఆ తదుపరి 12 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షి ణ కోస్తా, రాయలసీమలో అతిభారీ వర్షాల నేపథ్యంలో విపత్తుల నిర్వహణసంస్థ అధికారులతో హోంమంత్రి అనిత >>2

**తిరుపతి జిల్లాలో రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయం** 2లో

# ఉపాధి హామీ పథకానికి మొదటి విడతగా రూ. 665 కోట్లు
## నిధులు విడుదల చేసిన కేంద్రం

**విజయవాడ,అక్టోబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన మెటీరియల్ కాంపోనెంట్ కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడతగా రూ.665 కోట్లను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ విడుదల చేసింది. ఈ మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.166 కోట్లు జత చేసింది. మొత్తంగా రూ.831 కోట్ల నిధులతో ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి ఉన్న పెండింగ్ బిల్లులు క్లియర్ చేసే వెసులుబాటు కలుగుతుంది. రాష్ట్రంలో పంచాయతీ భవనాల నిర్మాణం, రికార్డులు కంప్యూటరీకరణ, సిబ్బంది, ప్రజా ప్రతినిధులకి శిక్షణ, ఇన్నోవేటివ్ ప్రాక్టీసెస్ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్య అభియాన్ (ఆర్‌జిఎస్‌ఎ) ద్వారా రూ.50 కోట్లు నిధులు విడుదల చేసింది. ఈ మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.33 కోట్లు జత చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికీ, గ్రామాల్లో ఉపాధి హామీ పనుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోకి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలియచేశారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గారికి, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి లలన్ సింగ్ ప్రత్యేక కృతజ్ఞతలు. కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ అందించేందుకు తగిన ఆదేశాలు ఇస్తున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రసూతి మరణాలకు అడ్డుకట్ట వేయాలి
### పిఠాపురానికి చెందిన శ్రీదుర్గ ప్రసూతి మరణంపై తక్షణం నివేదిక ఇవ్వండి
### కాకినాడ కలెక్టర్, పడా ప్రాజెక్టు డైరెక్టర్‌తో డి సిఎం పవన్



**విజయవాడ,అక్టోబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్న తరుణంలో ప్రసూతి సమయంలో అందించే సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు ఇందుకు సంబంధించిన సేవలపై అనుభవజ్ఞులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం రాజధానిలోని క్యాంపు కార్యాలయం నుంచి కాకినాడ జిల్లా కలెక్టర్, పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పడా) ప్రాజెక్ట్ డైరెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఇటీవల పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలుకి చెందిన దొండపాటి శ్రీదుర్గ పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డను ప్రసవించిన అనంతరం అపస్మారక స్థితికి చేరుకోవడం, కాకినాడ ఆసుపత్రికి తరలించగా మృతి చెందిన ఘటనపై సమీక్ష నిర్వహించారు. ప్రసూతి సమయంలో వైద్య సేవల విషయంలో ఏ దశలోనూ నిరక్ష్యంగా ఉండకూడదని, >>2


బుధవారం ఇరుముడిని శిరసున ఉంచి శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించిన రాష్ట్రపతి ముర్ము

## రాష్ట్రపతి అయ్యప్ప దర్శనం

**తిరువనంతపురం, అక్టోబరు 22:** కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమల అయ్యప్ప స్వామివారిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం పంబనుంచి ఇరుముడితో ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి.. అధి >>2

# హైస్కూలు నుంచే ఎఐ


స్పోర్ట్స్ హబ్‌ల గురించి నారా లోకేష్‌కు వివరిస్తున్న ఎఐఎఫ్ పాపులస్ ఆసియా పసిఫిక్ బిజినెస్ డెవలప్‌మెంట్ ప్రతినిధులు

### స్కూళ్లలో ఎఐ, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్‌ల ఏర్పాటు
### బ్రిస్‌బేన్ విద్యారంగ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగ సంస్కరణల్లో ఆంధ్రప్రదేశ్ భారత్‌లో ముందువరుసలో ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ అన్నారు. విద్యారంగంపై క్వీన్స్ ల్యాండ్ ట్రేడ్ ఇన్వెస్ట్‌మెంట్ సెంటర్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా అధునాతన సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో హైస్కూలు స్థాయి నుంచే ఎఐ పాఠ్యాంశాలను ప్రవేశపెడుతున్నామని, ఉన్నత పాఠశాలల్లో ఏఐ ల్యాబ్‌లు, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎఐ విప్లవం ద్వారా వచ్చే అవకాశాలను ఎపిలోని యువత అందుకునేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఎపిలో ఎఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. గవర్నెన్స్‌లో ఎఐ వినియోగం ద్వారా అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఎఐ ద్వారా విద్య, వైద్యం, ఆరోగ్య రంగాల్లో మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. పబ్లిక్ పాలసీ, సస్టైనబిలిటీ, ఇన్నోవేషన్ రంగాల్లో సంయుక్త కార్యక్రమాల కోసం ఆంధ్రప్రదేశ్‌గ్రిఫిత్ విశ్వవిద్యాలయం భాగస్వామ్యం ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. 'పరిశోధన, విద్యార్థుల మార్పిడి, అవగాహన కార్యక్రమాలను సమన్వయం చేసేలా గ్రిఫిత్ యూనివర్సిటీ ఇండియా సెంటర్ లేదా హబ్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయండి. సిలబస్ రూపకల్పన, నైపుణ్య ధృవీకరణ, గ్లోబల్ అకడమిక్ ప్రమాణాల కోసం ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాలు, ఎపిఎస్ఎస్‌డిసి (ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్)తో భాగస్వామ్యం వహించండి. పునరుత్పాదక శక్తి, వాతావరణ స్థితిస్థాపకత, ప్రజారోగ్యం, నీటి నిర్వహణ రంగాల్లో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు ప్రారంభించండి. గ్రిఫిత్ యూనవర్సిటీ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ విద్యాసంస్థల మధ్య ద్యూయల్‌డిగ్రీ లేదా ట్విన్నింగ్ ప్రోగ్రామ్‌లను అభివృద్ధి చేయండి. ఈ ఏడాది >>2

## అద్దేపల్లి, జగన్మోహన్ ఎక్సైజు పోలీసు కస్టడీకి
### -నకిలీ మద్యం కేసు

**విజయవాడ, అక్టోబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో హాట్ టాపిక్‌గా మారిన నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న అద్దేపల్లి జనార్దన్, జగన్ మోహన్‌ను ఎక్సైజ్ పోలీసుల కస్టడీకి ఇస్తూ ఎన్టీఆర్ జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అక్టోబరు 24 నుంచి అక్టోబరు 30 వరకు ఏడు రోజులపాటు నిందితులను పోలీస్ కస్టడీకి ఇస్తూ జిల్లా కోర్టు ఆదేశించింది.

ఈ కేసులో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌ను ఈనెల 24న అదుపులోకి తీసుకుని 30న తిరిగి జైలు అధికారులకు అప్పగించనున్నారు. కాగా, ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైల్లో అద్దేపల్లి జనార్దన్ ఉన్నాడు. అలాగే విజయవాడ జైల్లో ఉన్న ఏ2 జగన్ మోహన్‌ను కూడా పోలీసులు విచారించనున్నారు. అతడినీ ఈనెల 24 నుంచి 30 వరకు ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు.

# అరమార్కు సడలింపు!
### ఇంటర్ ప్రాక్టికల్స్ ఉన్న సైన్స్ సబ్జెక్టుల రాత పరీక్షలకు సర్దుబాటు

**విజయవాడ, అక్టోబరు 22, ప్రభాతవార్తప్రతినిధి :** ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రాక్టికల్స్ ఉన్న సైన్స్ సబ్జెక్టుల రాత పరీక్షల్లో అర మార్కు సడలింపు ఇచ్చింది. 2 సంవత్సరాల్లో కలిపి రాత పరీక్షలో అర మార్కు తక్కువ వచ్చినా, విద్యార్థులను ఉత్తీర్ణులుగానే పరిగణించనున్నట్లు ప్రకటించింది. ఈ అర మార్కును సెకండ్ ఇయర్‌లో నిర్వహించే ప్రాక్టికల్స్‌లో సర్దుబాటు చేశారు. ఇంటర్మీడియట్‌లో ఈ విద్యా సంవత్సరం ఎన్‌సిఇఆర్టీ సిలబస్‌ను అమలు చేయడంతో పాటు పరీక్షల్లోనూ అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. దీనికి సంబంధించిన వివరాలను బోర్డు విడుదల చేసింది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ సబ్జెక్టులకు సంబంధించి ఫస్ట్ ఇయర్‌లో 85 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది. ఎగ్జామ్స్‌లో పాస్ అవ్వాలంటే 35 మార్కుల లెక్కన 29.75 మార్కులు రావాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఫస్ట్ ఇయర్‌లో 29 మార్కులకు తగ్గించారు. సెకండ్ ఇయర్‌లో 85 మార్కులకు 30 మార్కులు తెచ్చుకోవాలనే నిబంధన పెట్టారు. 2 సంవత్సరాలు కలిపి 35 మార్కుల కింద 59.50 మార్కులు సాధించాల్సి ఉండగా, 59 మార్కులకే ఉత్తీర్ణతగా నిర్ణయించారు. ఆ అర మార్కును సర్దుబాటు చేసి, సెకండ్ ఇయర్‌లో ప్రాక్టికల్స్ 30 మార్కులకు, ఉత్తీర్ణత సాధించేందుకు 10.5 నుంచి 11 మార్కులకు పెంచారు. ఫస్ట్ ఇయర్‌లో కొన్ని సబ్జెక్టుల్లో 30 మార్కులు వచ్చినా ఉత్తీర్ణులే. అయితే, మొత్తం మీద 35 రావాల్సి ఉంటుంది. ఏదైనా ఒక సబ్జెక్టులో అత్యధిక మార్కులు వచ్చి, మిగతా వాటిలో 30 చొప్పున మార్కులు వచ్చినా ఉత్తీర్ణులైనట్లే పరిగణిస్తారు. ఇప్పటికే రాష్ట్రంలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరుగనున్నాయని ఇంటర్ బోర్డు వెల్లడించింది. ఫిబ్రవరి 23 నుంచి ఫస్ట్‌ఇయర్, ఫిబ్రవరి 24నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొంది. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని తెలిపింది. ఇది తాత్కాలిక షెడ్యూల్‌మాత్రమే అని పరిస్థితినిబట్టి ఇందులో మార్పుచేసేఅవకాశం ఉంటుందని పేర్కొంది.

## టీచర్లకూ 'టెట్'
### రెండు రోజుల్లో నోటిఫికేషన్

**విజయవాడ,అక్టోబరు 22,పభాతవార్త ప్రతినిధి:** సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాసేందుకు ప్రస్తుతం పని చేస్తున్న టీచర్లకూ అవకాశం కల్పించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. 2011కు ముందు టెట్ లేకుండా ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన టీచర్లకూ టెట్ రాసుకునే అవకాశం కల్పిస్తున్నారు. రెండు రోజుల్లో టెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ పాస్ కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబరు 1న తీర్పు వెలువరించింది. అప్పటి నుంచి రెండేళ్లలో ఉత్తీర్ణులు కావాలని స్పష్టం చేసింది. ఐదేళ్లలో పదవీ విరమణ చేయబోయే వారికి అవసరంలేదని, అయితే వారుపదోన్నతి పొందాలంటే టెట్ పాసవ్వాలని సూచించింది. సుప్రీం కోర్టు తీర్పుపై ఇపపటికే కొన్ని సంఘాలు రివ్యూ పిటీషన్లు వేశాయి. ఈ తీర్పుకోసం వేచి ఉండే వారికే వెసులుబాటు కల్పిస్తారు. ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన వెంటనే పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ షెడ్యూలును విడుదల చేయనుంది. ఈసారి అర్హత తగ్గింపు >>2

# రూ.10,319 కోట్లతో అమృత్ 2.0 పనులు
### సవరించిన అంచనాలకు ప్రభుత్వం ఆమోదం
### హామ్ మోడల్‌లో 281 పనుల పూర్తికి అనుమతి

**విజయవాడ,అక్టోబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ స్థానికసంస్థల్లో తాగునీటిసరఫరా, మురుగునీటి శుద్ధి,ఇతరత్రా 281 ప్రాజెక్టుల పనులు అమృత్ 2.0లోచేపట్టేందుకు రూ.10,319 కోట్లతో సవరించిన అంచనాలను ప్రభుత్వం ఆమోదించింది. కన్సెషనల్ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హామ్)లో పనులు పూర్తి చేసేందుకు అనుమతించింది. ఈ మేరకు పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్సీ హయాంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు సరిగా కేటాయించని కారణంగా నిలిచిపోయిన అమృత్ 2.0 పనులు ఇప్పుడు హామ్ మోడల్‌లో పూర్తిచేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అంచనా వ్యయంలో 60% మొత్తాన్ని గుత్తేదారు సంస్థలు సమకూర్చనున్నాయి. వీటిని వడ్డీతో పదేళ్లలో 40 వాయిదాల కింద రాష్ట్రప్రభుత్వం తిరిగి చెల్లించనుంది. మిగతా 40% నిధులు పట్టణ స్థానిక సంస్థల వాటాతో పాటు 15,16వ ఆర్థిక సంఘం నిధుల్లో నుంచి ఖర్చు చేయనున్నారు.

ప్రతి బిల్లులో నుంచి 7.5% మొత్తాలు తగ్గించి గుత్తేదారులకు చెల్లించేవిధానానికి హామ్ మోడల్‌లో మినహాయించారు. ఈ మొత్తాలు పనులు పూర్తయ్యాక తిరిగి గుత్తేదారులకు చెల్లిస్తుంటారు. జాతీయ రహదారుల అథారిటీ పనుల్లో ఇలాంటి మినహాయింపు ఇచ్చినందున...అదే మోడల్‌ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్ట్ అంచనా వ్యయంలో 60% మొత్తాలు గుత్తేదారులే పెట్టుబడిగా పెడుతున్నందున బిల్లుల్లో ప్రతిసారీ 7.5% కోత పెట్టాలన్న నిర్ణయం పైనా గుత్తేదారు సంస్థలు అభ్యంతరం తెలిపాయి. 2025-26 ఎస్ఎస్ఆర్ రేట్ల >>2

23-10pg2exHMNWJQE.qxd:23-10pg2exHMNWJQE.qxd 1/1/02 7:53 AM Page 1






బుధవారం దుబాయ్‌లోని షరాఫ్ గ్రూప్ సంస్థతో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

# షరాఫ్ గ్రూప్‌తో సిఎం చంద్రబాబు చర్చలు

**విజయవాడ అక్టోబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** షరాఫ్ గ్రూప్ వైస్ ఛైర్మన్, షరాఫ్ డీజీ సంస్థ వ్యస్థాపకుడు షరాఫుద్దీన్ షరాఫ్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలపై షరాఫ్‌తో చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మౌలిక వసతులు, మావన వనరుల లభ్యత, అలాగే ఇతర అనుకూలతల గురించి వివరించారు. బుధవారం యుఎఇలో తొలిరోజు పర్యటనలో భాగంగా షరాఫ్ గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమైన సిఎం.. ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్ ప్రాజెక్టుల ఏర్పాటు గురించి ప్రధానంగా చర్చించారు. షరాఫ్ గ్రూప్ ఇప్పటికే భారతదేశం లోని పలు రాష్ట్రాల్లో లాజిస్టిక్స్ పార్కులను అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఎపి చేపట్టిన పారిశ్రామిక కారిడార్లలో ఆధునిక లాజిస్టిక్స్ పార్క్‌లు, గిడ్డంగులు స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. దీనికి ఆసక్తి చూపిన షరాఫ్ గ్రూప్ తమ అనుబంధ సంస్థ అయిన హింద్ టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్, గిడ్డంగి సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ఆసక్తి కనబరిచింది. ఇందుకోసం రైల్వే, పోర్ట్ అనుసంధానం కలిగిన ప్రాంతాన్ని గుర్తించాలని షరాఫ్ గ్రూప్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

**అవసరమైతే పాలసీల్లో మార్పులు చేస్తాం..**

మా రాష్ట్రంలో పోర్టులు, నేషనల్ హైవేలు విస్తారంగా ఉన్నాయి. కార్గో రవాణాకు రాష్ట్రం అనుకూలం. మేం ఇప్పుడు కొత్త పాలసీలు తెచ్చాం. రాష్ట్రానికి మేలు జరుగుతుందనుకుంటే పాలసీల్లో మార్పులు తేవడానికి సిద్ధం. లాజిస్టిక్స్‌పై 14 శాతం ఖర్చుపెడుతున్నాం. దీన్ని 8 నుంచి 9 శాతానికి తగ్గించాలని చూస్తున్నాం. ఇందుకోసం పోర్టులు, జాతీయ రహదారులు, రైల్వే, రహదారి ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. లాజిస్టిక్ వ్యయం తగ్గించడానికి సహకరించండి. రాయలసీమలో ఆటోమొబైల్ పరిశ్రమలువస్తున్నాయి. నవంబరు 14,15 తేదీల్లో విశాఖలోజరిగే పెట్టుబడిదారుల సదస్సుకు హాజరు కండి అని షరాఫ్ గ్రూప్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి అన్నారు. దీనికి స్పందించిన ఆ సంస్థ ప్రతినిధులు భారత్‌లో పెట్టుబడులకు ఆసక్తిగాఉన్నామని, ఎపికి తప్పనిసరిగా వస్తామని చెప్పారు.

# ప్రపంచస్థాయి లైబ్రరీ

>> అనుసంధానంగా ఇండస్ట్రియల్ టౌన్ షిప్, హౌసింగ్ ప్రాజెక్టులకు అవకాశం ఉందని శోభా రియాల్టీ ఛైర్మన్ రవి పిఎన్సీ మీనన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా శోభా గ్రూప్ సంస్థ చేస్తున్న ఛారిటీని సిఎం అభినందించారు. తమ ఆదాయంలో 50 శాతాన్ని ఛారిటీగా ఖర్చు పెట్టడాన్ని ప్రస్తావిస్తూ తాము ఎపిలో పి4 విధానాన్ని అవలంభిస్తూ అమలు చేస్తున్న జీరో పావర్టీ మిషన్ అంశాలను వివరించారు. తమ సంస్థ దుబాయ్‌తో పాటు ఓమన్, బహ్రెయిన్, ఖతార్, బ్రూనై దేశాల్లో ప్రాజెక్టులు నిర్వహిస్తోందని శోభా గ్రూప్ ఛైర్మన్ రవి మీనన్ ముఖ్యమంత్రికి వివరించారు. భారత్‌లోని 14 రాష్ట్రాల్లోని 27 నగరాల్లో శోభా రియాల్టీ ప్రాజెక్టులు చేస్తోందని.. ప్రత్యేకించి బెంగుళూరు, గుర్గావ్, చెన్నై, కేరళలోని హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టామని సిఎంకు తెలిపారు. వచ్చే నెల 14, 15వ తేదీల్లో విశాఖలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తున్నామని...ఆ సదస్సుకు రావాలని సిఎం చంద్రబాబు ఆహ్వానించారు.

# ప్రసూతి మరణాలకు అడ్డుకట్ట వేయాలి

>> నుంచి ప్రసవం వరకూ, అనంతర వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సక్రమంగా అందాలని చెప్పారు. పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలి విధి నిర్వహణ తీరు, ఇతర సిబ్బంది వ్యవహారంపై విచారణ చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. పిఠాపురం ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, నియోజకవర్గంలో వైద్యం అందించే విధానం అందరికీ ఒక మోడల్‌గా నిలవాలని.. ఆ దిశగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. కాకినాడ జిల్లాలో మెటర్నల్ డెత్ ఆడిట్ నిర్వహణ గురించి ఆరా తీశారు. ప్రసూతి మరణాలు సీరియస్‌గా తీసుకోవలసిన అంశమనీ, ఇలాంటి మరణాలు సంభవించినప్పుడు తక్షణమే నిపుణులైన వైద్యుల బృందంతో సమగ్రంగా విచారణ చేసి కారణాలను నమోదు చేయాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. శ్రీదుర్గ ప్రసూతి మరణంపై, పుట్టిన బిడ్డ ఆరోగ్య స్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. జిల్లాలోని కొన్ని ఆసుపత్రులపై వైద్యులు, ఇతర సిబ్బంది తమ విశ్వాసాల ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించి ప్రభుత్వ ఆసుపత్రులను వ్యక్తిగత విశ్వాసాల ప్రచారానికి వేదికలుగా చేయకూడదన్నారు.

# అమృత్ 2.0 పనులు

>> ప్రకారం టెండర్లు పిలిచేందుకు పురపాలక శాఖ ప్రజారోగ్య ఇంజనీరింగ్ విభాగం ఈఎన్‌సీకి అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.ఏపీ పట్టణాభివృద్ధి చరిత్రలో అతి పెద్ద పెట్టుబడి ప్రాజెక్టుగా రికార్డ్,పట్టణాల్లో మెరుగైన త్రాగునీరు,డ్రైనేజీ సుపాయంరూ.10,319.93 కోట్లతో 281 పనులకు పరిపాలనా ఆమోదం తెలుపుతూ మున్సిపల్ శాఖ ఆమోదం ఎపియుఎఫ్ఐడిసి,పబ్లిక్‌హెల్త్,గ్రీన్ బిల్డింగ్స్ కార్పొరేషన్‌లకు భాధ్యతలుమొత్తం ప్రాజెక్ట్ ఖర్చులో కేంద్రం నుంచి రూ.4,470 కోట్లు,రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.2,490 కోట్లు,ఫైనాన్స్ కమీషనర్ నిధులు రూ.925 కోట్లు,పట్టణాల వాటా రూ.590 కోట్లుమొత్తం ప్రాజెకట కాంప్లెక్స్ రూ.6,477 కోట్లు,పదేళ్ళ నిర్వహణ ఖర్చు రూ.1499 కోట్లు,వడ్డీ ఖర్చు రూ.2,344 కోట్లు కేటాయించారు.



బుధవారం అమిత్‌షా పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్న గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వి

# ఎన్ఐఎ కస్టడీకి ఉగ్రవాది అబూబకర్ భార్య సైరా బాను

## కడప సెంట్రల్ జైలు నుంచి విజయవాడకు తరలింపు

**రాజంపేట,అక్టోబర్ 22 ప్రభాతవార్త:** దేశంలోనే సంచలనం సృష్టించిన తమిళనాడు బాంబు పేలుళ్ల లో కేసులో ఎన్ఐఎ బృందం అదుపులోకి తీసుకున్న ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధికి భార్య సైరా బానును పిటి వారినితో బుధవారం విజయవాడకు తరలించారు. కడప సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదుగా ఉన్న సైరాబానును వారం రోజులుపాటు విచారణకోసం ఎన్ఐఎ అధికారులు తీసుకెళ్లారు. జూలై 1న రాయచోటిలో నివాసం ఉంటున్న ఉగ్రవాదులు అబూబకర్, మహమ్మద్ లను తమిళనాడు ఐబి అధికారులు అరెస్ట్ చేసి చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత విచారణలో పలు విషయాలు వెల్లడి కావడంతో ఎన్ఐఎ అధికారులు పిటి వారెంట్‌తో కడప సెంట్రల్ జైలు నుంచి విజయవాడకు తరలించారు. సైరా భానును విచారిస్తే ఇంకా ఎలాంటి సంచలన విషయాలు బయటపెడతాయో చూడాల్సి ఉంది.

# పాఠశాల బాలికపై వృద్ధుని అత్యాచారం

## నిందితునిపై కేసు నమోదు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 22( ప్రభాతవార్త ):** తుని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గురుకుల (బాలికలు) పాఠశాలలో ఎనిమిదవతరగతి చదువుతున్న విద్యార్థినికి తాతవరసయ్యే 62 ఏళ్ల వ్యక్తి మాయ మాటలు చెప్పి పాఠశాల నుండి బయటకు తీసుకెళ్లారు. ఆ వ్యక్తి పట్టణ శివారులో అత్యాచారం చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలపై పెద్దాపురం డిఎస్పి డి. శ్రీహరి రాజు సంఘటనా స్థలానికి విచ్చేసి విచారణ చేపట్టారు. ఈ కేసు దర్యాప్తు వేగవంతం చేస్తామని, అత్యాచారానికి పాల్పడిన వ్యక్తి తాటిక నారాయణరావుపై కిడ్నాప్, లైంగికం, అత్యాచారం, సెక్షన్ 5,6 వంటి పలు సెక్షన్లతో కేసు నమోదు చేశామని డిఎస్పీ తెలిపారు. ఇది హేయమైన నేరం. అవమానవీయ కోణంలో దర్యాప్తు చేయాలి. కాబట్టి ప్రతి ఒక్కరు సహకరించాలి. సోషల్ మీడియాలో పార్టీల పేరుతో ప్రసారం చేయరాదు. బాధితురాలు ఫోటోలు ప్రసారం చేయవద్దని ఆయనపేర్కొన్నారు. ఈ కేసును త్వరితగతిన విచారణ చేసి ప్రత్యేక జ్యుడీషియల్‌కు నివేదిస్తామన్నారు. ఈ సంఘటనపై గురుకుల పాఠశాల ఎదుట బాలిక బంధువులు ఆందోళన చేశారు. ఎవరి అనుమతితో నాలుగుసార్లు పాపను బయటకు పంపించారని, ఆ విషయాలను వెల్లడించాలని ప్రిన్సిపాల్ని నిలదీశారు. రాష్ట్రంలో ఆడపిల్లలకి రక్షణ ఉందా? లేదా? అని మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివ కుమారి పాత్రికేయ సమావేశంలో హోంమంత్రి అనితను ప్రశ్నించారు. హోం మంత్రి అనిత మహిళ, తుని ఎమ్మెల్యే మహిళ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మహిళా వరుసగా ఉన్న మూడు నియోజకవర్గాలలో మహిళా శాసనసభ్యులు ఉన్నప్పటికీ మైనర్ బాలికపై అత్యాచారం జరగటం రాష్ట్రానికి సిగ్గుచేటు అన్నారు. ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ప్రశ్నించిన అనిత గొంతు అధికారంలోకి వచ్చిన తర్వాత నోరు మెదపకపోవడం శోషనీయమన్నారు. మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె వెల్లడించారు.

# ఆ కీచకుడి భరతం పట్టండి

## కాకినాడ ఎస్పీని కోరిన మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ

**విజయవాడ,అక్టోబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ జిల్లా తునిలో మైనర్ గురుకుల విద్యార్థినిపై జరిగిన అత్యాచారయత్న ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బంధువునంటూ విద్యార్థినిని పాఠశాలనుంచి తోటల్లోకి తీసుకెళ్లి వేధించిన కీచకుడి ఉదంతం బుధవారం సోషల్ మీడియాలో దుమారం రేగింది. దీనిపై తక్షణమే స్పందించిన మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ కాకినాడ జిల్లా ఎస్పీతో ఫోన్ లో మాట్లాడారు. ఆ కీచకుడి భరతం పట్టాలని కోరారు. ఈ ఉదంతంపై కమిషన్ సుమోటోగా కేసును స్వీకరిస్తున్నట్లు కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ చెప్పారు. కేసు దర్యాప్తును వేగవంతంగా నిర్వహించాలని, నిందితుడిపై పోక్సో చట్టం కింద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైనర్ బాలికలపై ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడిన ఏ స్థాయి వారైనా వదలకుండా కఠినంగా శిక్షించాల్సిందేనని చెప్పారు. బాధిత బాలికకు తక్షణ రక్షణ, వైద్య సహాయం, చట్టపరమైన మద్దతు అందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, చైల్డ్ వెల్ఫేర్‌కమిటీకి ఆదేశాలు జారీచేశారు. ఘటనపై పూర్తినివేదికను 48 గంటల్లోగా కమిషన్‌కు సమర్పించా లంటూ జిల్లా పోలీసు శాఖకు నోటీసు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా గురుకుల పాఠశాలల్లో భద్రతా చర్యలను కఠినతరం చేయాలని రాష్ట్ర విద్యాశాఖకు లేఖల ద్వారా సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు విరుద్ధమైన ఏ చర్యలైనా కమిషన్ సహించదని, నిందితులకు కఠినమైన శిక్ష విధించేలా న్యాయ ప్రక్రియను పర్యవేక్షిస్తామని ఆమె స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ సేవా ట్రస్టు నెట్వర్క్ ఆసుపత్రులకు రూ. 250 కోట్లు విడుదల

**విజయవాడ,అక్టోబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ అనుబంధ(నెట్వర్క్) ఆసుపత్రుల బకాయిల్లో రూ.250 కోట్లను ప్రభుత్వం బుధవారం రాత్రి విడుదల చేసింది. నిధుల చెల్లింపులపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ తో చర్చించారు. అనంతరం చర్యల్లో భాగంగా నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. అలాగే త్వరలో మరో రూ.250 కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ తెలిపారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వైద్య సేవల్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్, ఇతర సంఘాల ప్రతినిధులను సౌరభ్ గౌర్ కోరారు. ఈ మేరకు బుధవారం తనని కలిసిన పలువురికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని వివరించారు.

# కాకినాడలో భారీ వర్షం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 22(ప్రభాతవార్త):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కాకినాడ జిల్లాలో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కాకినాడ ప్రధానమార్గంలో నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బుధవారం సాయంత్రంనుండిఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచిపోయింది. తీర ప్రాంతంలో సముద్రపు అలలు ఎగసిపడి కెరటాల ఉధృతికి కోతకు గుర వుతుంది. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడడంతో రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# టిడిపిలో వేధింపులపై సీనియర్ నాయకుడు ఆందోళన

## ఎన్టీఆర్ విగ్రహానికి తల బాదుకుంటూ కన్నీరు

**లేపాక్షి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీలో ఓ నాయకుడు తనను వేధింపులకు గురి చేస్తున్నాడని నిరసిస్తూ లేపాక్షి మండలం సిరివరంకు చెందిన సీనియర్ నాయకులు ఆవులరెడ్డి వినూత్న రీతిలో తన ఆవేదనను వెలిబుచ్చాడు. శ్రీసత్యసాయి జిల్లా లేపాక్ష మండల కేంద్రమైన లేపాక్షిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్దకు మంగళవారం రాత్రి చేరుకుని కొన్ని నిమిషాల పాటు అందరూ చూస్తుండగా తాను ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పుకుంటూ ఎన్టీఆర్ విగ్రహానికి తలబాదుకుంటూ కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయ వర్గాల్లో సంచలనం కలిగించిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. సిరివరం చెరువు నీటి సంఘం అధ్యక్షులుగా ఉన్న ఆవులరెడ్డి తనకు జరిగిన అన్యాయంపై ఎమ్మెల్యే బాలకృష్ణకు ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశాడు. తనకు అన్యాయం చేసింది కేవలం టిడిపికి చెందిన గ్రీన్ పార్క్ నాగరాజు అని గట్టిగా కేకలు వేశారు. తనను బలవంతంగా తాగునీటి సంఘం అధ్యక్ష పదవికి రాజీనామా చేయించారని, వారిపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తానని ఎన్టీఆర్ పాదాల ముందు మోకరిల్లి పలుమార్లు తల బాదుకున్న సంఘటన అందరినీ కలచి వేసింది. వివరాల్లోకి వెళితే గత ఎమ్మెల్యే ఎన్నికల్లో సిరివరం పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ తగ్గింది అన్న కారణంగా సీనియర్ నేతలపై వేటు వేసే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా గత వారంలో లేపాక్షి మండల మాజీ జెడ్‌పిటిసి హిందూపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సిరివరం కిష్టప్పను ఎమ్మెల్యే కార్యాలయానికి పిలిపించి ప్రస్తుతం నిర్వహిస్తున్న డీలర్ షిప్‌కు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిరివరం కిష్టప్ప గత 35 సంవత్సరాలుగా తాను డీలర్ షిప్ నిర్వహిస్తూ ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా నిర్వహిస్తున్నట్టు ఘాటుగా సమాధానమిచ్చినట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. తాను డీలర్ షిప్‌కు ఎట్టి పరిస్థితులలోనూ రాజీనామా చేయనని ఖరాకండిగా ఎమ్మెల్యే కార్యాలయంలో తెగేసి చెప్పినట్టు సమాచారం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో కూడా తనకు ఎలాంటి సమస్య ఎదురు కాలేదని వారితో పేర్కొన్నట్టు తెలిసింది.

ఆ తరువాత ఆవులరెడ్డిని మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయానికి పిలిపించి సిరివరం చెరువు సంఘం అధ్యక్షుని పదవికి బలవంతంగా రాజీనామా చేయించినట్లు అందుకు సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత గ్రీన్ పార్క్ నాగరాజు తనను డిమాండ్ చేసినట్లు ఆవులరెడ్డి లేపాక్షిలో ఎన్టీఆర్ విగ్రహం ముందు ఆరోపించారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో తాను సిరివరంలో నిరంతరం కష్టపడి పని చేశానని అయినా నాకు తీరని అన్యాయం జరిగిందని ఆవులరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ కోసం తాను నిరంతరం కష్టపడ్డానని ఆయన అన్నారు.

# టీచర్లకూ 'టెట్'

>> లేదు: ఎస్సీ,ఎస్టీ,బీసీ,విభిన్న ప్రతిభావంతులకు డిగ్రీలో 40% మార్కులున్నా బిఇడిలో ప్రవేశం కల్పిస్తున్నారు. ఈ సడలింపుతో బిఇడి పూర్తి చేసిన అభ్యర్థులు ఆతర్వాత టెట్ రాయాలంటే 45%అర్హత మార్కులు అవసరమవుతున్నాయి. గత కొన్నేళ్లుగా ఈ నిబంధనను సడలిస్తూ 40% ఉన్నా టెట్‌రాసేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఈసారి 45% అర్హతమార్కులనే అనుసరించాలని పాఠశాలవిద్యాశాఖ నిర్ణయించింది. రెండు రోజుల్లో ఇవ్వనున్న టెట్‌లో 2011కు ముందు, ఆతర్వాత విద్యార్హతలను నిర్ణయించింది. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు విద్యార్హతల్లో కనీస మార్కులు ఉండాలనే దానిపై ఇంత వరకు స్పష్టత రాలేదు. 2011కు ముందు అభ్యర్థులు టెట్ రాసేందుకు ఎస్జీటీలకు ఇంటర్మీడియట్‌లో ఓసిలకు 45% బీసీ,ఎస్సీ,ఎస్టీ,దివ్యాంగులు,మాజీ సైనికోద్యోగులకు 45% మార్కులు ఉండాలి. పేపర్-2 రాసేవారికి సైతం నిర్ణీత అర్హతలో ఓసీలకు 50%,ఇతరులకు 45% మార్కులు ఉండాలి.

## వారం - వర్జ్యం

23-10-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
విదియ రా.10.47
విశాఖ తె.4.41
వర్జ్యం : ఉ.9.21-11.09
దు.ఉ.9.56-10.43, 2) మ.2.36-3.23
శుభసమయం: ఉ.8.00-8.45
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:**వృత్తి, వ్యాపారాలలో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి.

**వృషభం:** అనుకోని అతిథుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**మిథునం:**నూతన పెట్టుబడులు కొద్దికాలం వాయిదా వేయడం మంచిది.

**కర్కాటకం :**ముఖ్యవ్యవహారాలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకొంటారు.

**సింహం:**దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**కన్య :** జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు. వాహన సౌఖ్యం.

**తుల :** దైవ సంబంధిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** చర్చలు, శుభకార్యాలలో ఎక్కువగా పాల్గొంటారు. సోదరుల కలయిక.

**ధనుస్సు:** సంతానం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**మకరం:** ఎల్లవేళలా సలహాలను తీసుకోనే వారి వద్ద కాకుండా మరొక నిపుణుని సలహాలు తీసుకొంటారు..

**కుంభం:** వివాదాలకు దూరంగా ఉండండి. సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**మీనం:** శుభకార్యాలలో పాల్గొంటారు. కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మరో 3 రోజులు భారీ వర్షాలు

>> సమావేశం నిర్వహించారు. బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని.. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయరాదని సూచించారు. సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24/7 అలెర్ట్‌గా ఉండాలని ఆదేశాలు జారీచేశారు. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని.. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వాతావరణ పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక మెసేజ్లు పంపాలని అధికారులకు తెలియజేశారు. సహాయం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాల న్నారు. ప్రజలు సురక్షితమైన భవనాల్లో ఉండాలని హోంమంత్రి అనిత వినతి చేశారు,ఇక శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరేంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. బాపట్ల, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు ఎల్లో అలర్ట్ చేసింది. గురువారం(ఈ నెల23వ తేదినుంచి) నుంచి ఆదివారం వరకు రాష్ట్రంలోని అక్కడక్కడ భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉంది.

**అధికారుల అలర్ట్**

దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 35 నుంచి 55 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి. సముద్రం అల్లకల్లోలంగా మారుతుంది కాబట్టి, మత్స్యకారులు వచ్చే శనివారం వరకు వేటకు వెళ్లవద్దు అని అధికారులు హెచ్చరించారు. ప్రభావిత జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రజలు సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించవచ్చు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. ఎపిలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చిత్తూరు, ప్రకాశం, బాపట్ల తదితర జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చిత్తూరు జిల్లా పలమనేరు ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం తీవ్ర ఇబ్బంది పడుతున్నది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమైనవి. కౌండిన్య నదిలో జల ప్రవాహం ఎక్కువగా ఉన్నది కావున ప్రజలు నీటి ప్రవాహం వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎడతెరిపి లేని వర్షాల వలన మనుషులే కాక జంతువులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. బుధవారం ఉదయం పలమనేరు మున్సిపల్ కమిషనర్ లోతట్టు ప్రాంతాలైన పలమనేరు పెద్ద చెరువు ఎద్దుల చెరువు ముంపు ప్రాంతాలను పరిశీలించి ఆయా ఏరియా వార్డు సెక్రటేరియలకు సహాయక చర్యల నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు. ఏపిలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చిత్తూరు, ప్రకాశం, బాపట్ల తదితర జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చిత్తూరు జిల్లా పలమనేరు ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం తీవ్ర ఇబ్బంది పడుతున్నది.రాష్ట్రానికి వాయుగుండం ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో అధికారులను రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అప్రమత్తం చేశారు. దక్షిణకోస్తా జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురవ నున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. అవసర మైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశం చారు. మత్స్యకారులు ఎవ్వరూ చేపలవేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడెక్కడ వాగులు పొంగుతాయో అక్కడి ప్రజలను హెచ్చరించాలని ఆదేశాలు జారీ చేశారు. చెట్లు విరిగిపడే చోట ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లూరు జిల్లాలో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా అధికారులంతా సహాయక చర్యల్లో పాల్గొనాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

**రాష్ట్రంలో కొనసాగుతున్న వర్షాలు, పిడుగుపాటు ఇద్దరు మహిళలు మృతి**

నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం తమిళనాడు తీరం నుంచి వాయవ్య దిశగా కదిలి అదే ప్రాంతంలో కొనసాగుతోంది. వాయువ్య దిశగా రాబోయే 12 గంటల్లో నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. తదుపరి 12 గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్ర కోస్తా తీరాల మీదుగా కదిలే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.రాష్ట్రంలో తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో రాయలసీమ లోని అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్ జారీ చేశారు. మరోవైపు కోస్తాలోని కృష్ణా, గుంటూరు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్ జారీ చేశారు. ఆయా జిల్లాల్లో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# తిరుపతి జిల్లాలో రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయం

**తిరుపతి, అక్టోబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రాయలసీమ జిల్లాల్లో ప్రధానంగా తిరుపతి, చిత్తూరు జిల్లాలవ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. మధ్యాహ్నం తరువాత అల్పపీడనం వాయుగుండంగా బలపడుతుందనే వాతావరణ శాఖ హెచ్చరికలతో ఈ రెండు జిల్లాలకు రెడ్‌అలర్ట్ జారీచేసింది. ప్రభుత్వ అధికారులను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అప్రమత్తం చేశారు. రెండుజిల్లాల్లో ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయరాదని సూచించారు. బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకు తిరుపతి జిల్లాలో తిరుమల,తిరుపతి, చంద్రగిరి, రూరల్, రేణిగుంట, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు ,తడ మండలాల్లో భారీ వర్షాలు కురిశాయి. సరాసరి జిల్లావ్యాప్తంగా 8.3సెంటీమీటర్లు వర్షపాతం నమోదైంది. రెండు రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుపతి జిల్లాలోని తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, చంద్రగిరి, నాయుడుపేట, పుత్తూరు,ఏర్పేడు మార్గాల్లో ప్రధాన రోడ్లన్నీ జలమయంగా మారాయి. ఇళ్లలోకి భారీగావరదనీరుచేరింది. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట తరువాత సూర్యుడు కనిపించాడు. దీంతో వరుణదేవుడు శాంతించినా చలిగాలులు వీస్తున్నాయి. తిరుపతి జిల్లా, చిత్తూరుజిల్లాలో 24గంటలూ అప్రమత్తంగాఉండాలని ఆదేశాలతో కంట్రోల్‌రూమ్స్ కొనసాగిస్తున్నారు. ఎక్కడా కూడా ప్రాణనష్టం జరగకుండా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, చిత్తూరుజిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లాఎస్పీ తుషార్‌డూడే అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేలా స్పష్టమైన సూచనలు ఇచ్చారు. తిరుపతినగరంలోని అనేక ప్రాంతాలు, ప్రధాన మార్గాలు భారీ వర్షాలకు జలమయంగా మారాయి.

# హైస్కూలు నుంచే ఎఐ

>> నవంబర్ 14,15 తేదీల్లో ఎపిలో నిర్వహించే పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ 2025, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ సమావేశాలకు హాజరుకండి. గ్రిఫిత్ విశ్వవిద్యాలయ ఆవిష్కరణ, స్టార్టప్ మద్దతునిచ్చేలా ఆంధ్రప్రదేశ్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో కలసి పనిచేయాలి" అని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు.

**ఎపిని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు డిజైన్లు ఇవ్వండి: పాపులస్ సంస్థ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ భేటీ**

పాపులస్ ఆసియా పసిఫిక్ బిజినెస్ డెవలప్‌మెంట్, బిడ్స్ అండ్ కమ్యూనికేషన్ హెడ్ ఎలిజిబెట్ డిసిల్వాలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బ్రిస్బేన్‌లో భేటీ అయ్యారు. ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన స్టేడియాలకు వినూత్నమైన డిజైన్ రూపకల్పన, నిర్మాణంలో పాపులస్ ఆర్కిటెక్ట్స్ సంస్థ పేరొందింది. క్రీడాసౌకర్యాలు, మైదానాలు, ఈవెంట్ స్థలాలడిజైనింగ్, నిర్మాణంలో 40సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన పాపులస 60 బిలియన్ల విలువైన 3,500కు పైగా విలువైన ప్రాజెక్టులను చేపట్టింది. భారత్‌లో ప్రధాన మౌలికసదుపాయాల ప్రాజెక్టులపై ఎల్ అండ్ టీతో కలసి పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా ప్రాంతీయ, అంతర్జాతీయ కార్యక్రమాలకు మద్దతుఇచ్చే క్రీడా సదుపాయాలను అభివృద్ధిచేస్తోంది.

# రాష్ట్రపతి అయ్యప్ప దర్శనం

>>.కారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాలధరించి ఇరుముడితో 18 మెట్లుఎక్కి అయ్యప్పను దర్శించుకున్నారు. అక్కడ ఇరుముడి సమర్పించి.. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముర్ము ఓ రికార్డు నెలకొల్పారు. శబరిమల ఆలయాన్ని సందర్శించిన తొలి ప్రెసిడెంట్‌గా నిలిచారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిలో రెండు గంటల పాటూ బస చేయనున్నారు. అక్కడే రాష్ట్రపతికి ప్రత్యేకంగా ఆహారంవండి వడ్డించారు. మధ్యాహ్నం 3:10 గం.కు ముర్ము శబరి మల నుంచి బయల్దేరి వెళ్లారు.

23-10Pg3exHMNWJQECRT.qxd:23-10Pg3exHMNWJQECRT.qxd 1/1/02 8:23 AM Page 1



# తిరుమల సమాచారం

## వైష్ణవ భక్తాగ్రేసరులకు అప్పపడి



**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** అనాది కాలంగా కొనసాగుతున్న వైష్ణవ సాంప్రదాయాల్లో అప్పపడి నివేదన విశిష్టమైన ప్రసాదం. శ్రీవారికి భక్తులపట్ల అపారకరుణకు ప్రతిఫలంగా స్వయంగా భక్తులకు ప్రసాదాన్ని పంపించే ఆచారం అప్పపడి. వైష్ణవభక్తాగ్రేసరుల తిరునక్షత్రోత్స వాల పవిత్ర దినాల్లో భాగంగా అప్పపడి ఊరేగింపు తిరుమల నుండి తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంకు తీసుకెళ్ళారు. రేపు శాత్తుమొర నిర్వహిస్తారు.

## శ్రీవారి ఆశీస్సులతో సకలశుభాలు

### - హైకోర్టు జడ్జి మానవేంద్రరాయ్



**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం ఆరంభంలో కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ మానవేంద్రరాయ్ విశ్వాసం వెలిబుచ్చారు. సకలశుభాలు కలగాలని ఆకాంక్షించారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్న న్యాయమూర్తి తోలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో మాజీ డిజిపి ఠాకూర్



**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం మాజీ డిజిపి ఆర్‌పి ఠాకూర్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో ఆయన ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఠాకూర్ వెంట తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, విఎస్‌ఒ సురేంద్ర ఉన్నారు.

## అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నాం



**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే అందరికీ మంచి జరుగుతుందని ,ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని వేడుకున్నట్లు మాజీ మంత్రి సినీనటి ఆర్‌కె రోజా, సినీనటి రవళితెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో ఇద్దరూ ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# షిప్ బిల్డింగ్ నుంచి డేటా సెంటర్ల దాకా..

### - ఏపిలో భారీ అవకాశాలు - యుఎఇలోని తెలుగువారి అభివృద్ధికి తోడ్పడండి

### - దుబాయ్‌లోని భారత్ ఎంబసి ప్రతినిధులతో సిఎం చంద్రబాబు చర్చలు

**విజయవాడ,అక్టోబర్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్, యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేలా సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. దుబాయిలోని భారత రాయబార కార్యాలయం ప్రతినిధులతో ఆయన బుధవారం సమావేశమయ్యారు.ఈ సందర్భంలో పలు అంశాలను వారితో ప్రస్తావించారు.. పెట్టుబడుల సాధనకు, నవంబర్ నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానాలు పలికేందుకు యూఏఈలో మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం సీఎం చంద్రబాబు దుబాయ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్, అబుదాబి దేశాల్లో భారత రాయబార కార్యాలయం ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. దుబాయ్ ఇండియన్ కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబిలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ కంపెనీల వివరాలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనువుగా ఉంటుందనే అంశాలపై వారితో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీలో వనరులు, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. గూగుల్ సంస్థ విశాఖలో అతిపెద్ద డేటా ఏఐ హబ్ 15 బిలియన్ డాలర్లతో పెట్టుబడులు పెడుతోందని సీఎం వారికి వివరించారు. ఏపీకి 1054 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు సీఎం వివరించారు. యూఏఈ దేశాల సావరీన్ ఫండ్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపైనా వారితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా దుబాయ్ సహా వివిధ దేశాల కంపెనీలకు వివరించాలని ఎంబసీ ప్రతినిధులకు సీఎం సూచించారు. యూఏఈ ఏపీ పారిశ్రామిక బంధం ధృఢంగా ఉండేలా చూడాలని సూచించారు. ఇప్పటికే భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ దేశాలకు చెందిన వివిధ సంస్థలు ముందుకు వచ్చిన నేపథ్యంలో ఏపీలో ఉన్న అవకాశాలను ఆయా దేశాల్లోని కంపెనీలకు వివరించాలని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని అన్నారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో సీఐఐతో కలిసి భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నామని... యూఏఈలోని వివిధ సంస్థలను ఆ సదస్సుకు ఆహ్వానిస్తున్నామని దుబాయిలోని భారత ఎంబసీ ప్రతినిధులకు సీఎం తెలిపారు.

ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో చాలా మార్పులు వచ్చాయని.. భారత్ ను పెద్ద ఎత్తున ఆయన ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాధ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దుబాయ్‌లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవసరమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. యూఏఈలో తెలుగువాళ్లు ఉన్నారని...వారికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు. దుబాయ్ లో తన పర్యటన చివరి రోజున తెలుగు డయాస్పొరా కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎం చంద్రబాబు చెప్పారు.

అంతకు ముందు హైదరాబాద్ నుంచి దుబాయ్ కు చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు స్థానిక తెలుగు ప్రజలు విమానాశ్రయానికి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. దుబాయిలో ఉన్న తెలుగు వారు.. ప్రత్యేకించి మహిళలు తెలుగు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం తెలియచేశారు. తనకు స్వాగతం పలకడానికి వచ్చిన వారిని సీఎం అప్యాయంగా పలకరించారు.



దుబాయ్‌లోని భారత ఎంబసీ ప్రతినిధులతో చంద్రబాబు నాయుడు

## గరుడవారధిపై నుండి దూకి తమిళనాడు వాసి ఆత్మహత్య

**తిరుపతి,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** జీవి తంపై విరక్తిచెంది తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి తిరుపతిలో గరుడవారధిపైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. 30అడుగుల పై నుండి దూకడంతో తలపగిలి సంఘటనా స్థలిలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద సంఘటన బుధవారం ఉదయం తిరుపతి ఆర్టీసి బస్టాండ్-కపిలతీర్థం గరుడవారధిమార్గంలో మున్సిపల్‌పార్కు వద్ద జరిగింది. తమిళనాడు మధురై సత్యమూర్తినగర్‌కు చెందిన పాండియ రాజన్(31)కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చారు. శ్రీవారి దర్శనానంతరం మంగళవారం సాయంత్రం తిరుపతికి దిగారు. తిరుపతిలో తిరుగాడుతూ రాత్రి కుటుంబ సభ్యులను రైల్లో మధురైకి పంపాడు. తాను బస్సులో వస్తానని నమ్మించాడు. బుధవారం ఉదయం అతను గరుడవారధిపై మున్సిపల్ పార్కువద్ద రాకపోకలు లేని సమయంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వయసుమీరిపోతున్నా వివాహం కాకపోవడం, మనస్థాపంతో ఆత్మహత్య చేసు కున్నట్లు అలిపిరి పోలీసులకు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుని వద్ద చిరునామాతో అలిపిరి సిఐ రామకిశోర్, ఎస్ఐ లోకేశ్‌కుమార్ అతని కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

# తిరుమలను ముంచెత్తిన వాన

### -7 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు - జలాశయాల్లోకి మోస్తరుగా చేరిన వరద నీరు

**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** వరుసగా నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుమలకొండ జలమయంగా మారింది. మంగళ,బుధవారాల్లో రెండురోజులు సుమారు ఏడు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ప్రధాన తాగునీటి జలాశయాలు గోగర్భమ్, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార తీర్థాల డ్యామ్‌లకు మోస్తరుగా వరద నీరు చేరింది. ప్రస్తుతం ఉన్న జలాశయాల్లో నీటినిల్వలతో 2026 మార్చినెలాఖరు వరకు తాగునీటి సమస్య తీరిందని టిటిడి వర్గాలు తెలిపాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో గత నాలుగురోజులుగా విడవకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి.గోగర్భమ్‌డ్యామ్, ఆకాశగంగ జలాశయాలకు వరదనీరు చేరడంతో నిల్వలు పెరిగాయి.తిరుమలలో తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు కాగా 80శాతం నీటిమట్టం చేరింది.పాపవినాశనం 697.14 అడుగులు కాగా 63శాతం నీరుచేరింది. ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం ఉండగా వరదనీటితో 60శాతం మట్టం చేరింది.ఇక తిరుమలలో రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార 2,833 లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం, కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం కాగా 50శాతంమాత్రమే నీరు చేరింది. ఇదివరకు అడపాదడపా వర్షాలు వచ్చినా జలాశయాలకు పెద్దగా నీరుచేరలేదు. గత రెండు రోజు లుగా తుఫాన్‌తో కురిసిన వర్షాలకు వరదనీరు చేరడంతో తాగునీటి సమస్యకు ఇబ్బందులు తొలగినట్లేనని టిటిడి నీటివిభాగం తెలిపింది. ఈ వరదనీరు కొండల్లోంచి తిరుపతి మాల్వాడిగుండం, కపిలతీర్థం జలాశయాల్లోకి ప్రవహిస్తోంది. తిరుమలకు ఇప్పుడున్న పరిస్థితుల్లో రోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. నీటి వినియోగంకూడా పెరిగింది. ప్రతిరోజూ కొండపై 43లక్షల గ్యాలన్ల నీరు వినియోగిస్తున్నారు. ఇందులో 18లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార, పసుపుధార తీర్థాల డ్యామ్‌ల నుండి వాడుకుంటున్నారు. ఇప్పుడు తాజా పరిస్థితు లతో జలాశయాల్లో నీరు 180 రోజులు వరకు అవసరాలకు సరిపోతుందనే అంచనా. బంగాళాఖాతంలో అల్పపీడనంతో తిరుమలలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం మధ్యాహ్నం వరకు విడవకుండా కురిసిన జోరువానలకు జలమయంగా మారింది. ఆలయం ముందుభాగం, పరిసరాలు, మాఢవీధుల్లో వరదనీరు ప్రవహించింది. వర్షాలతో వాతావరణం పూర్తిగా మారడంతో విపరీతమైన చలిగాలులు వీస్తున్నాయి.



వరదనీటిలో తిరుమల ఆలయం పరిసరాలు

## సీమలో రైల్వే అభివృద్ధి పనులు వేగవంతం: డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్త

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 22, ప్రభాత వార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో అమృత్ స్టేషన్ పథకంలో చేపట్టిన స్టేషన్ల పునర్నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం సుధాకర్ లు అన్నారు. సీనియర్ డి సి ఎం మనోజ్, డి సి ఎం శ్రీకాంత్ రెడ్డి, ఏ ఎస్ సి అనిల్ కుమార్ సింగ్ లతో కలిసి బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.400 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన తిరుపతి రైల్వే స్టేషన్, రూ.50 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన రేణిగుంట స్టేషన్లతో పాటు, యాద్గీర్,రాయచూరు, ఆదోని,అనంతపురం,చిత్తూరులతో పాటు డివిజన్ పరిధిలో మొత్తం 17 రైల్వేస్టేషన్లలో జరుగుతున్న పునర్నిర్మాణపు పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు.

## రైల్వే ఎన్‌హెచ్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టండి

### జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



**విజయవాడ,అక్టోబరు 22,ప్రభాత వార్తప్రతి నిధి:** విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడి పడిన రైల్వే, జాతీయ రహదారులు (ఎన్ హెచ్) ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ కోరారు. కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహిం చారు. జిల్లా పరిధిలోని రైల్వే, ఎన్‌హెచ్ ప్రాజె క్టులకు సంబంధించిన స్థితిగతులపై సమీక్షిం చారు. భూ సేకరణలో పురోగతిపై చర్చించారు. ఆర్‌వోబీ, ఆర్‌యూబీ ప్రాజెక్టులతో పాటు జాతీయ రహదారుల గ్రీన్ ఫీల్డ్ అలైన్ మెంట్, అవుటర్ రింగ్ రోడ్డుపై దిశానిర్దేశం చేశారు.

# ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం

## ఎపి రైతులకు కొత్త అవకాశాలకు నాంది

### - రాష్ట్ర ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, ఎగుమతులకు మంత్రి లోకేష్ ప్రాధాన్యం : మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు

**విజయవాడ అక్టోబర్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆక్వా రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు మంత్రి నారా లోకేష్ గారు చేస్తున్న కృషి అభినందనీయం అని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం కొత్త అవకాశాలకు నాంది కానుందని ఆయన అన్నారు. అమెరికా విధించిన అధిక సుంకాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు కల్పించాలనే లోకేష్ దూరదృష్టి ప్రశంసనీయం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా ఆలోచించిన మంత్రి లోకేష్ నిబద్ధతను ఆయన అభినందించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, నిల్వ సామర్థ్యం, ప్రాసెసింగ్, కోల్డ్ చైన్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు. ఏపీ సీ ఫుడ్ బ్రాండ్‌కి అంతర్జాతీయ గుర్తింపు తేవాలన్న మంత్రి లోకేష్ సంకల్పం రాష్ట్రానికి గౌరవం తెస్తుందని అన్నారు. రాష్ట్రానికి 1,000 కిలోమీటర్ల విస్తీర్ణం గల సముద్రతీరం ఆక్వా పరిశ్రమకు బలమైన ఆధారమని, ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సాంకేతిక రంగాల్లో మంత్రి లోకేష్ చూపుతున్న ప్రగతిశీల ఆలోచనలను ప్రశంసిస్తూ, వెస్ట్రన్ సిడ్నీ వర్సిటీతో సంయుక్త పరిశోధన కార్యక్రమాలకు తీసుకుంటున్న చర్యలు ఆహ్వానించదగినవని అన్నారు. రైతులకు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నాలజీ అందించే చర్యలు ప్రశంసనీయం అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పెట్టుబడుల వర్షం కురుస్తోందని, ఆక్వా రంగం అభివృద్ధి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



మంత్రులు నారా లోకేష్, అచ్చెన్ననాయుడు


రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020.

ఇ-మెయిల్ ఐడి: ro1.drt_vskp@outlook.com. ఫోన్: 0891-2957044

**ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు**

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్కరెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

**R.P. No.173 of 2019 in OA No.1007 of 2016**

యూకో బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, ద్వారకా నగర్, విశాఖపట్నం వర్సెస్ శ్రీమతి కొమ్ముజు పార్వతి & ఇతరులు మధ్యనున్న O.A. No.1007/2016 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 28.12.2019 తేదిన జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడినది.

2. రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.35,20,745.30/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల ఇరవై వేల ఏడు వందల నలభై ఐదు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)తో వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు R.P.No.173/2019 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) శ్రీమతి కొమ్ముజు పార్వతి, భర్త : శ్రీ కొమ్ముజు విఎస్ శివ కుమార్, ఫ్లాట్ నెం.102, బ్లాక్ నెం.సి, అబ్దుల్ కలాం అపార్ట్‌మెంట్స్, శివాజీ నగర్, అగనంపూడి, గాజువాక మండలం, విశాఖపట్నం.

(CD-2) శ్రీ కొమ్ముజు VS శివ కుమార్, తండ్రి : లేటు బ్రహ్మం, ఫ్లాట్ నెం.102, బ్లాక్ నెం.సి, అబ్దుల్ కలాం అపార్ట్‌మెంట్స్, శివాజీ నగర్, అగనంపూడి, గాజువాక మండలం, విశాఖపట్నం.

3. తేది 30.09.2025 నాటికి బకాయి రూ.64,56,232/- (తేది.30.09.2025 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

4. సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

**బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 20.11.2025, సా॥ 4 గం.ల వరకు వేలం తేది: 24.11.2025**

| షెడ్యూలు/ఐటెం | ఆస్తి యొక్క విస్తీర్ణం | రిజర్వుధర (రూ.లలో) | ధరావత్తు సొమ్ము (రూ.లలో) | బిడ్ పెంపుదల | వేలం సమయం* |
|---|---|---|---|---|---|
| షెడ్యూల్ ఆస్తి "ఎ" & "బి" | రెసిడెన్షియల్ ఫ్లాట్ విస్తీర్ణం 1646 చ॥అ॥లు | రూ. 60,00,000/- | రూ. 6,00,000/- | రూ. 20,000/- | ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు |

* ఇ-వేలం సమయం – ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

5. సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: M/s. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

6. ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

7. ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అకౌంట్ నెం.01180210001523, అకౌంట్ పేరు: NEFT/RTGS/SWIFT Payment, బ్యాంక్ & బ్రాంచ్ : యూకో బ్యాంక్, విశాఖపట్నం IFSC Code:UCBA0000118 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ఫ్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిస్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 21.11.2025 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

8. వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ డి. వి. రావు, చీఫ్ మేనేజర్, (సంప్రదించవలసిన నెం.9661032979 & 9912198532), ఇ-మెయిల్ : visakh@ucobank.co.in వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

**షెడ్యూలు ఆస్తులు వివరములు**

**షెడ్యూల్ 'ఎ' ఆస్తి**

(సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.924/2008 తేది.17.03.2008 రిజిస్టర్డ్ ఎస్ఆర్ఓ – లంకెలపాలెం ప్రకారం 1వ ప్రతివాది అనగా శ్రీమతి కొమ్ముజు పార్వతి గారికి చెందిన ఆస్తి : విశాఖపట్నం, లంకెలపాలెం సబ్ రిజిస్ట్రీ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, గాజువాక మండలం, శనివాడ గ్రామం యొక్క సర్వే నెం.86/3C ప్రకారం ఉడా ఆమోదిత ఆర్డర్ నెం.4011/05/L3 తేది.21.08.2006 ప్రకారం మొత్తం విస్తీర్ణం ఎకరా 3.77 సెంట్లు లేదా హెక్టార్లు 1.526 మరియు మొత్తం విస్తీర్ణం 18,247 చ॥గ॥లు లేదా 15257 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా విస్తీర్ణం 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥లు. హద్దులు : తూర్పు : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వారికి చెందిన భూమి, పడమర : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ & ఎపి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారికి చెందిన భూమి, ఉత్తరం: M/s. క్రియేటివ్ ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్స్ వారికి చెందిన భూమి, దక్షిణం: M/s. క్రియేటివ్ ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్స్ వారికి చెందిన భూమి.

**షెడ్యూల్ 'బి' ఆస్తి**

షెడ్యూల్-ఎ నందు నిర్మించబడిన ప్యాలెస్ హైట్స్‌లోని బ్లాక్-సి యొక్క 1వ అంతస్తులోని విస్తీర్ణం 1364 చ॥అ॥లు (కారిడార్ మరియు ఇతర కామన్ ఏరియాలు లోని అనుపాత వాటా 282 చ॥అ॥లు మరియు మొత్తం ఫ్లాట్ ఏరియా 1646 చ॥అ॥లు) తో బ్లాక్ "సి" లోని ఫ్లాట్ నెం.102. హద్దులు : తూర్పు : ఓపెన్ స్పేస్ మరియు బ్లాక్-సి యొక్క ఫ్లాట్ నెం.103, పడమర : ఓపెన్ స్పేస్ మరియు బ్లాక్-సి యొక్క ఫ్లాట్ నెం.101, ఉత్తరం : ఓపెన్ స్పేస్ మరియు బ్లాక్-డి, దక్షిణం: కామన్ కారిడార్ మరియు బ్లాక్-సి యొక్క ఫ్లాట్ నెం.105.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.16 అక్టోబర్ 2025 న జారీచేయడమైనది)

(అవసరాల అనీల్), రికవరీ ఆఫీసర్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం



**राष्ट्रीय संस्कृत विश्वविद्यालय, तिरुपति.**

**జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి**

(పార్లమెంట్ యొక్క చట్టంచే స్థాపించబడిన ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయం)

**నియామక ప్రకటన**

తేది: 18.10.2025

జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి భారతీయ పౌరుల నుండి టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగాల ప్రత్యక్ష నియామకానికి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.

**నాన్-టీచింగ్ ఉద్యోగాలు (ప్రత్యక్ష నియామకం)**

| క్ర. సం. | ఉద్యోగం పేరు | ఖాళీ ఉద్యోగాల సంఖ్య | ఉద్యోగాల యొక్క సంఖ్య మరియు రిజర్వుడు కేటగిరీ | | | | | | పే మేట్రిక్స్‌లో లెవెల్ (7వ CPC) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | SC | ST | OBC | PwBD | EWS | UR | |
| **ఉద్యోగాల కాలపరిమితి** (ప్రకటన సం.NSKTU/Admn./NT/2025/01, తేది: 18.10.2025) | | | | | | | | | |
| 1. | కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ | 01 | - | - | - | - | - | 01 | 14 |
| 2. | ఫైనాన్స్ ఆఫీసర్ | 01 | - | - | - | - | - | 01 | 14 |
| **ప్రత్యక్ష నియామకం** (ప్రకటన సం.NSKTU/Admn./NT/2025/02, తేది: 18.10.2025) | | | | | | | | | |
| 3. | లైబ్రేరియన్ | 01 | - | - | - | - | - | 01 | 14 |
| 4. | అసిస్టెంట్ రిజిస్ట్రార్ | 01 | - | - | - | - | - | 01 | 10 |
| 5. | ప్రొఫెషనల్ అసిస్టెంట్ | 01 | | | | | | 01 | 06 |
| 6. | లేబొరేటరీ అసిస్టెంట్ (ఎడ్యుకేషన్) | 01 | - | - | - | - | - | 01 | 04 |
| 7. | లేబొరేటరీ అసిస్టెంట్ (లాంగ్వేజ్ ల్యాబ్ & టెక్నాలజీ ల్యాబ్) | 01 | - | - | - | - | - | 01 | 04 |
| 8. | అప్పర్ డివిజన్ క్లర్క్ | 01 | - | - | - | - | - | 01 | 04 |
| 9. | లైబ్రరీ అటెండెంట్ | 02 | - | - | - | - | - | 02 | 01 |
| 10. | గ్రూప్ 'C' MTS | 01 | - | - | - | - | - | 01 | 01 |

**టీచింగ్ ఉద్యోగాలు (ప్రత్యక్ష నియామకం)**

(ప్రకటన సం.NSKTU/Admn./T/2025/03, తేది: 18.10.2025

| క్ర. సం. | ఉద్యోగం పేరు | ఖాళీ ఉద్యోగాల సంఖ్య | ఉద్యోగాల యొక్క సంఖ్య మరియు రిజర్వుడు కేటగిరీలు | | | | | | అకడమిక్ పే లెవెల్ (7వ CPC) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | SC | ST | OBC | PwBD | EWS | UR | |
| 1. | అసిస్టెంట్ ప్రొఫెసర్ యోగా విజ్ఞానలో | 01 | - | - | 01* | - | - | - | 13A |
| 2. | అసోసియేట్ ప్రొఫెసర్ ఆగమలో | 01 | - | - | - | - | - | 01 | 13A |
| 3. | అసిస్టెంట్ ప్రొఫెసర్ ధర్మశాస్త్రలో | 01 | - | - | 01* | - | - | - | 10 |
| 4. | అసిస్టెంట్ ప్రొఫెసర్ విశిష్టా ద్వైత వేదాంతలో | 01 | - | - | 01* | - | - | - | 10 |
| 5. | అసిస్టెంట్ ప్రొఫెసర్ సాహిత్య లో | 02 | - | - | 01* | - | - | 01 | 10 |
| 6. | అసిస్టెంట్ ప్రొఫెసర్ జ్యోతిష్య మరియు వాస్తులో | 02 | - | - | 01 | - | - | 01 | 10 |
| 7. | అసిస్టెంట్ ప్రొఫెసర్ రీసెర్చ్ మరియు పబ్లికేషన్స్‌లో | 01 | - | - | 01 | - | - | - | 10 |
| 8. | అసిస్టెంట్ ప్రొఫెసర్ వ్యాకరణ లో | 01 | - | - | - | - | - | 01 | 10 |
| 9. | అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎడ్యుకేషన్ లో | 01 | - | - | - | - | 01 | - | 10 |
| 10. | అసిస్టెంట్ ప్రొఫెసర్ శబ్దబోధ సిస్టమ్స్ మరియు కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్ | 01 | - | - | 01 | - | - | - | 10 |

*బ్యాక్‌లాగ్ ఖాళీలు

టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్థానాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ 30వ నవంబర్, 2025.

ఉద్యోగాల వివరాలు, విద్యార్హత, అనుభవం మరియు ఇతర ప్రమాణానికి దయచేసి యూనివర్శిటీ వెబ్‌సైట్ http://www.nsktu.ac.in వీక్షించండి.

CBC 21364/12/0001/2526

రిజిస్ట్రార్

23 -10 pg4.qxd:23 -10 pg4.qxd 1/1/02 6:24 AM Page 1



వార్త

విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించే వాడు మూర్ఖుడు.

న-లావోసు

# పేదరికం తగ్గుముఖం!

దేశంలో పేదరికం తగ్గిందని ఎంతోకాలంగా విడుదలవుతున్న సర్వే సంస్థల నివేదికలు, నీతి ఆయోగ్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. తాజాగా గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ సంస్థ కూడా అదే చెబుతోంది. ఈ సంస్థ ఏటా తన సర్వే నివేదికలు అందిస్తూనే ఉంది. కేవలం 15 సంవత్సరాల వ్యవధిలోనే ప్రపంచ విలువను తగ్గించుకున్న 25 దేశాలలో భారత దేశం కూడా ఒకటి. మన దేశంలో 2021 నుంచి 2025 మధ్య 415 మిలియన్ల మంది ప్రజలు పేదరికం నుంచి గట్టెక్కిన వైనాన్ని యునైటెడ్ నేషన్స్ నివేదిక గతంలోనే వెల్లడించింది. ఇది నిజంగా అద్భుతమైన విజయం గానే భావించాలి. 2023 నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం 2016-2021 మధ్య దేశ జనాభాలో 10శాతం మంది పేదరికం నుంచి తప్పించుకోగలిగారని వివరించిం ది. ఇలాంటి సానుకూల మార్పులకు దోహదపడే జీవన ప్రమాణాల సూచికలలో గణనీయ ప్రగతి కనపడింది. 2005-2006లో సుమారు 645 మిలియన్ల మంది పేదరికంలో మగ్గుతుండగా ,ఆ సంఖ్య 2015-2016 నాటికి 370 మిలియన్లకు తగ్గింది. 2019-2021 లో దాదాపు 230 మిలియన్లకు తగ్గింది. అంటే దేశంలో ప్రగతిశీల ఆలోచనలు, దారిద్ర్య రేఖకు దిగువనున్న వారి ఆర్థిక స్థితిగతులను పెంచేలా అమలు చేస్తున్న వివిధ పథకాల ఫలితంగానే పరిగణనలోకి తీసుకోవాల్సిందే! ఏటా అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినంగా అక్టోబరు 17న జరుపుకుంటాము. అనుకున్న లక్ష్యాలు సాధించగలిగామో లేదో తెలుసుకునే ప్రక్రియలో ద గ్లోబల్ ఇండెక్స్ సంస్థఈ ఏడాది అక్టోబరు 18నాటికి పేదరిక స్థాయిని అంచనా వేసి, ప్రపంచ వ్యాప్తంగా పేదరికంలో మగ్గుతున్న వారి స్థితిగతులపై ప్రత్యేక నివేదికను విడుదల చేసింది. పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాలని ఐక్యరాజ్య సమితి సంకల్పిస్తే భారత్ పేదరిక నిర్మూలన నినాదాన్ని అందిపుచ్చుకుంది. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధిలక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలి.ఆనాటికి ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువనే ఉంటారని 2019 జూలైలో ఆ సంస్థ నివేదిక చెబుతోంది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్ల లోపు వారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. పేదరికాన్ని సామాజిక, ఆర్థిక సమస్యగా గుర్తించిన దేశాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి. అదే బాటలో భారత్ కూడా నడుస్తోంది. ఇది ఈ నాటి సమస్య కాదు. ఐతే స్వాతంత్రం వచ్చిన తరువాత నుంచి ప్రభుత్వాలు సమాజంలో వెనుకబాటు తనాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని బీదల పాట్లు ఎలా ఉంటాయో అధ్యయనం చేసి మరీ పథకాలను అందుబాటులోకి తెచ్చారు. కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికంగా పేర్కొంటాము. ఎన్ని ఆటంకాలు ఎదురైనా శాస్త్రీయ కోణంలో ఆలోచించి ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కోసం పాటుపడుతున్నాయని చెప్పాలి. ఇప్పుడొస్తున్న ఫలితాలనుబట్టి పేదరిక నిర్మూలన,సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. పేదల అభ్యున్నతికి ఉపాధి కల్పనతొలిమెట్టు. ఆపై ఆర్థిక స్వావలంబన కోసం విద్య, వైద్యం,రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలుఅందుబాటులో ఉండాలి. ఒకప్పుడు సంపన్నులు, పేదలు అనే వర్గాల గురించి విస్తృత చర్చ జరిగింది.కానీ ఎంత చేసినా, ఏమి చేసినా మరో వర్గం దారిద్ర్యం అంచున ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. వాళ్లే నిరుపేదలు. ఇప్పుడా పరిస్థితులు మారాయి. 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే, 2025 నాటికి అది 10శాతానికి తగ్గింది. 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవసరానికి అనుగుణంగా ఉండాలనేది భావన. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమి కొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్న నేపథ్యంలో దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో పాటు పెద్దల అభ్యున్నతికి చేసిన ఆలోచనలకు కూడా సత్ఫలితాలను ఇచ్చింది. శ్రామికులకు ఉపాధి కల్పించే వ్యవసాయ స్థితిగతులను మెరుగుపరిస్తే వారికి జీవనోపాధి కలిగి ఆర్థికంగా ఎదుగుతారు. భారతీయ శ్రామికుల్లో తొంభై శాతా నికిపైగా అసంఘటిత రంగాల్లోనే పని. ఆయా రంగాల్లో వేతన భత్యాల విషయమై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించి వాటిని మెరుగుపరచి నప్పుడే పేదరికాన్ని పారద్రోలేందుకు ఆస్కారముంటుంది. ఉభయ తెలుగు రాష్ట్రాలలో కూడా పేదరికం తగ్గుముఖం పట్టిందని గ్లోబల్ ఇండెక్స్ సర్వే ఘంటాపథంగా చెబుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో 11.77 శాతం నుంచి 6.06కి తగ్గగా తెలంగాణలో 13.180 శాతం నుంచి 5.85 శాతానికి తగ్గింది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ,ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారత్‌లో కొన్నిరాష్ట్రాలు ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో కూడా గణనీయంగా పేదరికం తగ్గినట్లు ఈ సర్వే వివరిస్తోంది. ఐరాస లక్ష్యం నెరవేరాలంటే మరో అయిదేళ్లు చిత్తశుద్ధితో ఆయా రాష్ట్రాలు బడుగుల అభ్యున్నతిలో భాగంగా నిరుపేదల లక్ష్యంగా పనిచేయాలి.

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

మనిషి వంటిపై దుస్తులు వేసుకున్నా ముఖం మీద చిరునవ్వు లేనిచో ముస్తాబు పూర్తికానట్లే.



మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### అధ్వానంగా ప్రధాన రహదారులు

రాష్ట్రంలోనిమహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి వయా ఇల్లందుద్వారా కొత్తగూడెం జిల్లా కేంద్రానికి వెళ్లే జాతీయ రహదారి గుంతల మాయమై అధ్వానంగా తయారైంది. ఈ దారి గుండా ప్రతిరోజు వేలాది వాహనాలు వివిధ ప్రదేశాలకు ప్రయాణిస్తుంటాయి. ముఖ్యంగా కరీంనగర్ నిజామాబాద్ హుజురాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్, గోదావరిఖని,హనుమకొండ, వరంగల్,నర్సంపేట నుండి భద్రాచలం, విజయవాడకు వెళ్లేవాహనాలు వయా మహబూబాద్, ఇల్లందు ద్వారా వెళుతుంటాయి. గోదావరిలో పుణ్యాసనము ఆచరించి పాపికొండలు పర్ణశాల లాంటి ప్రదేశాలకు భక్తులు ఎక్కువగా వెళుతుంటారు. సుమారు 70 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రహదారి అనేక ప్రాంతాల్లో గోతులమయమై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పాలకులు స్పందించకపోవడం శోచనీయం.

- కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

### స్టాఫ్‌ను నియమించాలి

ఆర్మీ స్కూల్‌గా పిలవబడేతెలంగాణ రాష్ట్రంలోని 2 సైనిక్ స్కూల్‌లో ఆర్మీ స్టాఫ్ చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సైనిక్ స్కూల్ వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ సైనిక్ స్కూల్‌లో ఒక్కరే ఆర్మీ స్టాఫ్ ఉంది. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రుక్మాపూర్ షెడ్యూల్ క్యాస్ట్ సైనిక్ స్కూల్‌లో అతి తక్కువ ఆర్మీ స్టాఫ్ వుంది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 2 సైనిక్ స్కూల్‌లో పేద విద్యార్థులు చదువుతున్నారు. కనుక ప్రభుత్వం ఈ స్కూల్‌లో స్టాఫ్‌ను నియమించాలి.

- రాపాక రవీందర్, జనగాం

### ప్రపంచ శాంతికి పాటుపడాలి

క్వాడ్ ఇటీవల ఒకస్పష్టమైన వైఖరిని తీసుకుంటున్నట్లు తోస్తుంది.అది చైనాకివ్యతిరేకంగా అనిమాత్రమే చెప్పవచ్చు.దానివైఖరి మూలంగానే ఇండోపసిఫిక్ అని అమెరికా తన వాణిజ్య సంబంధాలను మార్చుకుంది. ఇకపోతే కోవిడ్ దరిమిలా చైనా తన ఉత్పత్తి వ్యవస్థలు అతలాకుతల మయ్యాయి. తద్వారా తన ఆర్థిక వ్యవస్థకు తీరని నష్టంవాటిల్లింది. కానీ తిరిగి పుంజుకొని పాకిస్థాన్ వంటి దేశాల సహాయంతో అది తన ఆధిపత్యం చూపించాలి అనుకుంటుంది.

- భారత అవినాష్, జనగామ

### ముందస్తు చర్యలు అవసరం

ఇటీవల దేశవ్యాప్తంగా ప్రయాణీకుల బస్సుల్లో వరుసగా అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోవడం గమనార్హం. ఈ ఘోర సంఘటనలు మానవ ప్రాణాల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి. బస్సు ప్రయాణం రోడ్లలో సురక్షితమైన మార్గంగా పరిగణించబడినా, ప్రస్తుత పరిస్థితులు జీవన భద్రతకు పెద్ద ముప్పుగా నిలుస్తున్నాయి.ప్రస్తుతం నివేదికల ప్రకారం, ఎక్కు వగా పాత, సరిగా రక్షణా ప్రమాణాలు పాటించని బస్సు లు ప్రమాదాలకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. డ్రైవర్ల శిక్ష ణలో కొరత, సాధారణ రక్షణ సాధనాలలో లోపాలు, మురికి, నిబంధనల ఉల్లంఘనలు భద్రతకు ముప్పుగా నిలుస్తున్నాయి.

ప్రభుత్వం,రవాణావిభాగం తక్షణచర్యలు తీసుకోవాలి. ప్రయాణికుల కోసం అవగాహన కార్యక్రమాలు, అత్యవసర మార్గాల సూచనలు,డ్రైవర్ శిక్షణమరింత బలోపేతంచేయడం అవసరం.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### షరా మామూలే

ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి రావాలని ముందు వెనుక ఆలోచించకుండా సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా హామీల వర్షం కురిపేస్తుంటారు పార్టీలకు చెందిన నాయకులు. అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంటారు. అయితే ఒకరు మోసం చేసినా మరొకరు మంచి చేయకపోతారా అనే ఆశతో ప్రభుత్వాలను మారుస్తుంటారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ల అమలుకు నోచుకోలేదని సూపర్‌సిక్స్ సూపర్‌ఫ్లాప్ అనిఅనుకుంటున్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వ పాలనలో తేడా కన్పించడంలేదు.

-ఎస్.శర్మ, హైదరాబాద్

### సామాజిక బాధ్యత

ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం కోసం ఎంతోమంది వస్తుంటారు. వారితోపాటు వారి కుటుంబసభ్యులు, బంధువులు వస్తుంటారు. కొందరు ఆరుబయట నిద్రిస్తూ,తిని తినక ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు.వారిలో చాలామంది పేదరికం వల్ల భోజనం కొనలేని పరిస్థితిలో ఉంటున్నారు. వారికి పట్టెడన్నం పెట్టాలి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఇప్పటికే అన్నదానం చేస్తున్నారు కానీ సరిపోవడంలేదు.ఇలాంటి వారికి సహాయం చేయడం మనందరి సామాజిక బాధ్యత.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మార్కెట్ యార్డులు రైతులకిచ్చే భరోసా ఎంత?

**పరిస్థితులు అనుకూలించక పండించిన పంటకూడా అనుకున్న రీతిలో రాకపోవడం వల్ల కష్టపడి పంటలు పండించే రైతులు, కాంట్రాక్టు వ్యాపారుల మధ్య విభేదాలు పొడ చూపుతున్నాయి. వీటివలన ఎక్కువగా నష్టపోయేది రైతులే అనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. దళారులు మోసం చేసిన నష్టపోయేది రైతులే, మార్కెట్ యార్డులో నష్టం వచ్చినా నష్టపోయేది రైతులే, ప్రకృతి కన్నెర్ర చేసినా నష్టపోయేది రైతులే. ఎటుచూసినా నష్టపోయేది రైతులే అనే విషయం విస్మరించరాదు. ఏది ఏమైనప్పటికీ రైతులువపండించిన పంటకు వ్యవసాయ మార్కెట్ యార్డుల ద్వారా తగిన రీతిలో గిట్టుబాటు ధర వచ్చే విధంగా రైతులు లబ్ధి పొందవలసి ఉంటుందన్న అభిప్రాయాలు వ్యవసాయరంగ నిపుణులలో లేకపోలేదు. ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డులు గతంతో పోలిస్తే కొంత ఆధునికరించబడినప్పటికి, అన్నదాతలు చాలావరకు మధ్య దళారీల చేతుల్లో నష్టపోకుండా పండించిన పంటకు తగిన గిట్టుబాటు ధరవచ్చే విధంగా రైతన్నలకు భరోసా ఇచ్చేవిధంగా మార్కెట్‌యార్డుల నిర్వహణ మరింతగా ప్రామాణికంగా కచ్చితత్వం కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఉంది.**

దాడిశెట్టి శ్యామ్ కుమార్

దేశానికి వెన్నెముక అయిన రైతు అన్నదాతగా వ్యవసాయ రంగంలో ఎదురు అవుతున్న అనేక అవరోధాల మధ్య దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ప్రజల జీవనానికి అవసరమైన నిత్యవసర ఆహార ఉత్పత్తులను, వ్యాపార వాణిజ్య పంటలను రైతులు సమృద్ధిగా పండిస్తూ వ్యవసాయ మార్కెట్ యార్డుల ద్వారా అమ్మకాలు జరిపి వినియోగదారులకు అందించేందుకు నిర్విరామ కృషి చేస్తున్నప్పటికీ, వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్ణయించే ధరలు రైతులకు తగిన గిట్టుబాటు ధర కల్పించే స్థాయిలో లేకపోతున్నాయా అనే వాదనలు రైతాంగం నుండి వినిపిస్తుంటాయి. పెట్టుబడి పెట్టి పండించిన పంటలను రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకు వచ్చినప్పుడు మార్కెట్ కమిటీ నిర్ణయించిన ధరలు లాభసాటిగా ఉన్నా లేకున్నా అమ్మకాలు జరిపి రావాల్సిన పరిస్థితిలో రైతాంగం ఉందనే భిన్నాభిప్రాయాలు లేకపోలేదు. ఒకవేళ లాభసాటిగా లేని ధరకు అమ్మడానికి ఇష్టం లేకపోయినా మార్కెట్‌కు తీసుకొచ్చిన పంటదిగుబడిని తిరిగి మళ్లీ వెనక్కి తీసుకుపోవడం భారంతో కూడిన పని. మద్దతు ధర పలికే వరకు నిలువ ఉంచాలన్నా కోల్డ్ స్టోరేజీల్లో రోజు వారీ కిరాయి కట్టవలసిందే.సొంత రవాణా ఖర్చు భరించాల్సిందే, ఇలాంటి పరిస్థితుల్లో కొంతమంది మధ్య దళారీలు రైతులకు ఎక్కువ ధర ఆశ చూపి కొనుగోలు చేసుకునే క్రమంలో రైతులు మధ్య దళారుల చేతుల్లో మోసపోతున్న సంఘటనలు అడపాదడపా చోటు చేసుకుంటూనే ఉన్నాయి. సాధారణంగా రైతులు పండించిన వరి, మొక్కజొన్న, గోధుమ, పప్పు దినుసులు తదితర ఆహార పంటలతో పాటు పత్తి, పసుపు, మిరప లాంటి వాణిజ్య పంటలను అమ్మకానికి కొనుగోలుకు వేదికగా వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉంటున్నాయి. వ్యవసాయ మార్కెట్లో ఆయా పంటలకు నిర్దిష్టమైన ధరను ప్రభుత్వం మార్కెట్ కమిటీ నిర్ణయం మేరకు రైతులు పండించిన పంట ఉత్పత్తులను మార్కెట్ యార్డులు కొనుగోలు చేసి తిరిగి కావలసిన వారికి విక్రయాలు చేయడానికి ఒక నిర్దిష్టమైన చట్టబద్ధత కలిగినటువంటి వేదికగా వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉంటున్నప్పటికీ రైతుల విషయంలో మార్కెట్ యార్డులు అనుకున్న స్థాయిలో రైతులకు లాభాలు చేకూర్చే విధంగా గిట్టుబాటు ధరలు ఉండటం లేవనే భావన రైతాంగంలో లేకపోలేదు. రైతులు పండించిన పంటను మార్కెట్ యార్డుకు తీసుకు వచ్చినప్పుడు తూకం వేసే విధానంలో గతంలో అనేక లోటుపాట్లు తెరపైకి వచ్చినా ప్రస్తుతం ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంతో తూకం నిర్వహిస్తున్నా, తరచుగా మిషన్లలో సాంకేతిక లోపాలు ఏర్పడడం, కొన్ని సార్లు తూకంలో హెచ్చుతగ్గులు గోచరిస్తుండటంతో రైతులలో



గందరగోళ పరిస్థితులు నెలకుంటున్నాయా అనే సంశయం కలుగక మానదు. ఇలాంటి సందర్భాల్లో రైతులు పండించిన పంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డులు నిర్దిష్టమైన వేదికగా ఉంటూనే రైతుల నుండి పంటలు కొనుగోలు చేసే క్రమంలో అయినా, వినియోగదా రులకు విక్రయించే రీతిలో గానీ విశ్వసనీయతతో పురోగతి సాధించేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీలు క్షేత్రస్థాయి లో మరింత కార్యచరణను చేపట్టాల్సిన అవసరం ఉంటుం దేమో. వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పండించిన పంటను ఆన్‌లైన్‌లో అమ్ముకోవడానికి ఇ మార్కెట్ విధానం తీసుకు వచ్చినప్పటికీ, తరచుగా టెక్నికల్ విషయంలో అనేక సమస్యలు వస్తున్నాయి. ఈ సందర్భంగా రైతులు అనేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దళారీల చేతుల్లో రైతులు మోసపోకుండా వ్యవసాయ మార్కెట్లను ఆన్‌లైన్ విధానంలోకి తీసుకు రావడానికి ప్రవేశపెట్టిన నేషనల్ అగ్రికల్చర్ మార్కెటింగ్ విధానం రైతులకు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, వాటి పనితీరును ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకునే రీతిలో ఎలాంటి సాం కేతిక ఇబ్బందులు కలగకుండా మార్కెట్ కమిటీలు వీలైనం తగా చూడగలిగితే రైతుకు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర మార్కెట్లో ఉన్నప్పుడు ధరను ముందుగా రైతులు తెలుసుకునే వెసులుబాటు ఉంటుంది.కాబట్టి పండించిన పంటను గిట్టుబాటు ధర ఉన్నప్పుడు సరైన సమయంలో మార్కెట్ యార్డ్‌లకు రైతులు తీసుకుని రావడానికి మరింత ఆసక్తి చూపుతారు. వ్యవసాయ మార్కెట్ చట్టాల ప్రకారం కాంట్రాక్టు పెట్టుబడి వ్యాపారులు కొంతమంది నేరుగా రైతులను కలుసుకుని పంట చేతికి వచ్చే వరకు ఖర్చును భరిస్తామని, పండించిన పంటను తామే కొని విక్రయిస్తామనే రీతిలో ఒప్పందాలు జరుపుకుంటున్నప్పటికీ, తరచుగా ఇలాంటి ఒప్పందాలతో పెట్టుబడి దారులకు రైతులకు మధ్య అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. కాంట్రాక్టు తీసుకున్న సమయానికి పంట చేతికి వచ్చి సరైన దిగుబడి వచ్చిందంటే సమస్య లేదు. కానీ పరిస్థితులు అనుకూలించక పండించిన పంటకూడా అనుకున్న రీతిలో రాకపోవడం వల్ల కష్టపడి పంటలు పండించే రైతులు, కాంట్రాక్టు వ్యాపారుల మధ్య విభేదాలు పొడ చూపుతున్నాయి. వీటి వలన ఎక్కువగా నష్టపోయేది రైతులే అనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. దళారులు మోసం చేసిన నష్టపోయేది రైతులే, మార్కెట్ యార్డులో నష్టం వచ్చినా నష్టపోయేది రైతులే, ప్రకృతి కన్నెర్ర చేసినా నష్టపోయేది రైతులే. ఎటుచూసినా నష్టపోయేది రైతులే అనే విషయం విస్మరించరాదు. ఏది ఏమైనప్పటికీ రైతులుపండించిన పంటకు వ్యవసాయమార్కెట్ యార్డుల ద్వారా తగిన రీతిలో గిట్టుబాటు ధర వచ్చే విధంగా రైతులు లబ్ధి పొందవలసి ఉంటుందన్న అభిప్రాయాలు వ్యవసాయరంగ నిపుణులలో లేకపోలేదు. ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్‌యార్డు లు గతంతో పోలిస్తే కొంత ఆధునికరించబడినప్పటికి, అన్నదాతలు చాలావరకు మధ్య దళారీల చేతుల్లో నష్ట పోకుండా పండించిన పంటకు తగిన గిట్టుబాటు ధరవచ్చే విధంగా రైతన్నలకు భరోసా ఇచ్చేవిధంగా మార్కెట్‌యార్డుల నిర్వహణ మరింతగా ప్రామాణికంగా కచ్చితత్వం కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఉంది.

# అమ్మాయిల చదువుకు ఆటంకాలు తొలగించాలి

డి. అశోక్

లింగ సమానత్వం దిశగా ప్రపంచం పురోగమిస్తోందని, విద్యా రంగంలో అద్భుతమైన మార్పులు వస్తున్నాయని భావిస్తున్న తరుణంలో, యునెస్కో విడుదల చేసిన తాజా నివేదిక మనల్ని ఆత్మపరిశీలన చేసుకొనేలా చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా నేటికీ 13.3కోట్ల మంది బాలికలు పాఠశాల విద్యకు దూరంగా ఉన్నారన్న వాస్తవం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. మూడు దశాబ్దాల క్రితం బీజింగ్ డిక్లరేషన్ నిర్దేశించిన లక్ష్యాల సాధనలో గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ, ప్రాంతీయ అసమానతలు, నాణ్యమైన విద్యలో లోపాలు, నాయకత్వ స్థాయిలో మహిళల ప్రాతినిధ్యం కొరవడటం వంటి సవాళ్లు ఇంకా మిగిలే ఉన్నాయని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే, ఈ బాలికలు తమ భవిష్యత్తును నిర్మించుకొనే అవకాశాన్ని కోల్పోవడమే కాకుండా, సమాజాలు కూడా విద్య ద్వారా అందే సామాజిక, ఆర్థిక ప్రయోజనాలకు దూరమవుతాయి. 1995 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రాథమిక, మాధ్యమిక విద్యలో బాలికల నమోదు నిష్పత్తి బాలురతో సమానంగా పెరిగింది. కానీ ఈ ప్రగతి అన్నిచోట్లా ఒకేలా లేదు. సబ్‌సహారా ఆఫ్రికా వంటి ప్రాంతాలు వెనుకబడి ఉండగా, లాటిన్ అమెరికాలో అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా సెకండరీ విద్య వైపు మొగ్గుచూపుతున్నారు. పేదరికం, గ్రామీణ ప్రాంతాల్లో నివసించడం వంటి అంశాలు ఈ అసమానతలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. గినియా, మాలి వంటి దేశాల్లో అతి తక్కువ సంఖ్యలో యువతులు పాఠశాలలకు వెళ్లగలుగుతున్నారంట పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.ప్రపంచ చిత్రానికి భారతదేశం అతీతమేమీ కాదు. 'బేటీ బచావో, బేటీ పడావో' వంటి పథకాలతో కేంద్ర ప్రభుత్వం బాలికా విద్యను ప్రోత్సహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సవాళ్లు అనేకం. ముఖ్యంగా ప్రాథమిక విద్య తర్వాత, ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ స్థాయికి వచ్చేసరికి బాలికల డ్రాపౌట్ల సంఖ్య పెరుగుతోంది. దీనికి సామాజిక,ఆర్థిక కారణాలు అనేకం. బాల్యవివాహాలు, ఇంటి పనుల్లో సహాయం చేయాలనే ఒత్తిడి, పాఠశాలలు దూరంగా ఉండటం, సరైన మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం, భద్రతాపరమైన ఆందోళనలు ప్రధాన ఆటంకాలుగా నిలుస్తున్నాయి. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే గణాంకాల ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్య వివాహాలు బాలికల చదువుకు అడ్డుకట్టవేస్తున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విషయానికొస్తే, ప్రభుత్వాలు బాలికా విద్య కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 'అమ్మఒడి', 'జగనన్న విద్యా దీవెన' వంటి పథకాలు విద్యార్థుల నమోదు నిష్పత్తిని పెంచడంలో దోహదపడ్డాయి. తెలంగాణలో గురుకుల పాఠశాలల వ్యవస్థ ద్వారా గ్రామీణ, పేద బాలికలకు నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం జరుగుతోంది. అయినప్పటికీ, పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య విద్యా నాణ్యతలో వ్యత్యాసాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలు డిజిటల్ విద్యకు దూరమవుతున్నారు. పాఠ్య పుస్తకాల్లో లింగ వివక్ష చూపే అంశాలు, మహిళలను కేవలం సంప్రదాయ పాత్రలకే పరిమితం చేసేధోరణులు ఇంకా కొనసాగుతుండటం విచారకరం. యునెస్కో నివేదిక నొక్కి చెప్పిన మరో కీలక అంశం విద్యా రంగంలో నాయకత్వ లోపం.ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయుల్లో మహిళల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, ఉన్నత విద్యా సంస్థల అధిపతుల్లో కేవలం 30మాత్రమే మహిళలున్నారు. ఈ పరిస్థితి మన దేశంలో, మన రాష్ట్రాల్లో కూడా భిన్నంగాలేదు. వ్యవస్థాగతమైన అడ్డంకులు మహిళలను నాయకత్వ స్థానాలకు చేరకుండా అడ్డుకుంటున్నాయి. విద్య ద్వారా సాధించాలనుకుంటున్న సంపూర్ణ సమానత్వానికి ఇది గొడ్డలిపెట్టు. బాలికా విద్యను కేవలం అక్షరాస్యత శాతాన్ని పెంచే అంకెగా కాకుండా, సామాజిక పరివర్తనకు సాధనంగా చూడాలి. ప్రభుత్వాలు కేవలం నమోదుపైనే కాకుండా, విద్య నాణ్యత, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు (ముఖ్యంగా బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు), భద్రతపై దృష్టి సారించాలి. బాల్య వివాహాలకువ్యతిరేకంగా చట్టాలను కఠినంగా అమలు చేయడంతోపాటు, ఆడపిల్ల చదువు కుటుంబానికి భారమనే భావనను తొలగించడానికి విస్తృత ప్రచారం కల్పించాలి. పాఠ్య పుస్తకాల్లో లింగ సమానత్వాన్ని పెంపొందించే అంశాలను చేర్చాలి. మహిళా శాస్త్రవేత్తలు, నాయకులు, క్రీడాకారుల విజయగాథలను పాఠ్యాంశాల్లో భాగం చేయాలి.విద్యా రంగంలో మహిళలకు నాయకత్వ బాధ్యతలు అప్పగించడానికి ప్రత్యేక శిక్షణ,ప్రోత్సాహకాలు అందించాలి. చదువుతోపాటు బాలికలకు వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తే, వారు ఆర్థికంగా నిలదొక్కుకోగలరనే భరోసా తల్లిదండ్రులకు కలుగుతుంది. విద్యావంతురాలైన మహిళ తన కుటుంబాన్నే కాకుండా,దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయగలదు. బీజింగ్ డిక్లరేషన్ ఆశయాలను సాకారం చేయాలంటే,గణాంకాలను చూసి సంతృప్తి చెందకుండా, క్షేత్రస్థాయిలోని సవాళ్లను అధిగమించడానికి ప్రభుత్వాలు,సమాజం కలిసికట్టుగా

# ఆందోళనలతో అట్టుడుకుతున్న అమెరికా!

ఐ.ప్రసాదరావు

ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాలకు మన ఇరుగు పొరుగు దేశాల్లో శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో సంభవించిన పరిణామాలు, అలాగే ప్రస్తుతం అమెరికాలో జరుగుతున్న పరిణామాలు కనువిప్పు కలగాలి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు స్వతహాగా స్వదేశంలోనే అమెరికా వాసులకు అగ్రహజ్వాలలు రగులుస్తున్నాయి. గత కొన్ని నెలలుగా అక్కడ అక్కడ స్వల్పంగా ప్రారంభమైన నిరసనలు అక్టోబర్ 19వ తేదీన అమెరికాలో దాదాపు 2500 ప్రాంతాల్లో 'నో కింగ్స్' పేరుతో నిరసనలు దేశవ్యాప్తంగా మిన్నంటాయి. లక్షలాది ప్రజలు, సంస్థలు, డెమోక్రట్స్‌తో సహా రోడ్లు ఎక్కి ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు పట్ల ప్లేకార్డ్స్, స్లోగన్స్‌తో హోరెత్తించారు. న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కో, వాషింగ్టన్, ఫిలిడెల్ఫియా, అట్లాంటా, హ్యూస్టన్, చికాగో వంటి నగరాలతో పాటు యాభై రాష్ట్రాల్లో అమెరికాలో ,'రాజులు లేరు, చక్రవర్తులు (రారాజులు)లేరు' అంటూ నినదించారు.అమెరికా రాజ్యాంగం ప్రకారం పాలన అందించాలి అని, నిరంకుశ పాలన సహించం అని నిరసనకారులు నినదించారు. యూరప్ దేశాల్లో కూడా అమెరికా రాయబార కార్యాలయాల ముందు నిరసనలు వ్యక్తంచేశారు. ఇంత ఉధృతంగా రెండవసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన ట్రంప్‌కు స్వదేశంలోనే తిరుగుబాటు తేవడానికి ప్రధాన కారణం ఆయన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పేరుతో రకరకాల ఉత్తర్వులు జారీ చేసి పాలనను అస్తవ్యస్తం చేయడమే. గత మూడు వారాలుగా అమెరికాలో 'షట్ డౌన్' ప్రారంభమై అనేకమంది ఉద్యోగాలు కోల్పోవడం, ద్రవ్యోల్బణం పెరుగుదల, వలసలపై తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రఖ్యాత యూనివర్సిటకు నిధులు నిలుపుదల చేయడం, విద్యాశాఖపై తీసుకున్న నిర్ణయాలు, అనేక రంగాల్లో, శాఖల్లో ఉద్యోగాల కోత వంటి అనేక నిర్ణయాలు ప్రజలను ఆగ్రహావేశాలకు గురిచేస్తున్నాయి. ఈ నిరసనలు జెన్ జెడ్ తరహాలో ఉధృతం అవుతుండటం పట్ల ప్రపంచ వ్యాప్తంగా అమెరికాలో జరుగుతున్న పరిణామాలు పట్ల ఆసక్తి పెరుగుతుంది. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (యమ్ .ఏ.జి.ఏ)'అనే నినాదంతో గద్దెఎక్కిన ట్రంప్, మొదట్లో చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలపై అధిక సుంకాలు విధించి, తదుపరి పునః సమీక్ష చేసుకోవడం, ఇక మనదేశంపై కూడా దాదాపు యాభై శాతం సుంకాలు విధిస్తూ, విరోధం తెచ్చుకోవడం, మన భారతీయ విద్యార్థులపై ఆంక్షలు విధించడం, వీసాలు జారీ కఠినతరం చేయడం వల్ల కూడా మనదేశానికి దూరం జరగడంతో, స్వతహాగా మనతో పాటు అమెరికాలో కూడా ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఒకడుగు ముందుకేసి భారత్, పాక్ మధ్య యుద్ధం నేనే అపానని ట్రంప్ చెప్పడం, దీనిని భారత్ ఖండించడంతో, ట్రంప్ తన వ్యక్తిగత స్టేచర్ కోల్పోవడం జరిగింది. తిరిగి



మరల నేడు భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనదు అని ట్రంప్ చెప్పడం, ఈ విషయాన్ని మరల మన అధికారులు ఖండించడంతో మరింత పలచన అవ్వడం జరుగుతుంది. ఒక పక్క తాను తీసుకున్న నిర్ణయాలు రాజ్యాంగ విరుద్ధం అని ఫెడరల్ కోర్టు పేర్కొనటం, మరోపక్క నోబెల్ బహుమతి కోసం ఆరాటం పట్ల సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క కొన్ని రాష్ట్రాల్లో 'నేషనల్ గార్డ్' పోలీసులను పంపుతూ ఆయా రాష్ట్రాల ప్రజల, మేయర్ల ఆగ్రహానికి గురి అవుతున్న పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో జనవరి నెలలో రెండవ సారి అమెరికా అధ్యక్షుడుగా బాధ్యత స్వీకరించిన ట్రంప్ అంతర్జాతీయంగా వివిధదేశాలతో సత్ సంబంధాలు కోల్పోవడం జరుగుతుంది. మరోపక్క తాను తీసుకుంటున్న నిర్ణయాలు వల్ల స్వదేశంలోనే నిరసనలు మిన్నంటుతున్నాయి. ఇంత స్వల్ప కాలంలోనే భారీగా అసంతృప్తి మూటగట్టుకోవడంతో,భవిష్యత్తులో అమెరికాపరిస్థితి ఏమిటి అనే భావనకు అందరూ వస్తున్నారు. ముఖ్యంగా ఒకపక్క భారత్ మాకు మిత్రుడు అంటూనే, మరోపక్క ఇటీవల కాలంలో పాకిస్థాన్‌తో సన్నిహితంగా మెలగటంతో మనకు మరింత దూరంగా జరుగుతున్నాడు. ఈ విధంగా స్వదేశంలోనూ, అంతర్జాతీయ స్థాయిలోనూ ట్రంప్ తన నిర్ణయాలు వల్ల వ్యతిరేకత మూటకట్టుకుంటున్నారు. తన ఎన్నికల ప్రచారంలో కుడి భుజంగా పనిచేసిన 'ఎలన్ మస్క్' ను సైతం తన నిర్ణయాలతో దూరం చేసుకోవడం జరిగింది.ఇదే సమయంలో తనకు అత్యంత ప్రియ మిత్రుడు అని చెప్పుకునే మన ప్రధాని మోడీని సైతం దూరం చేసుకోవడం గమనార్హం. ఈవిధంగా అతి తక్కువ సమయంలో దాదాపు అందరికీ దూరం జరగడం ఆందోళనకరం. ఇక అంతర్జాతీయ సంస్థలైన ఐక్యరాజ్యసమితి నిర్ణయాలు బేఖాతరు చేయడం, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌కు నిధులు నిలుపుదల చేయడం, పర్యావరణ పరిరక్షణ చట్టాల నుండి, ఒప్పందాలు నుంచి బయటకు రావడం, ఒబామా హెల్త్ కేర్‌ను ఉపసంహరించడం వంటి నిర్ణయాలు ట్రంప్ ఇమేజ్‌ను పూర్తిగా దెబ్బతిస్తున్నాయి. ఈ విధంగా ట్రంప్ నిర్ణయాలు మంచి కన్నా చెడ్డ ఎక్కువ కలుగుతుంది. ఒకవైపు చైనా అధ్యక్షుడుతో త్వరలో చర్చిస్తాను అని తెలపడం, వెంటనే చర్చలు లేవు అదనపు సుంకాలు 155శాతం విధిస్తామని అంటాడు. నిలకడ లేని స్థితిలో ఉండటం గమనార్హం. ఇకనైనా తన నిర్ణయాలు పునః సమీక్షచేసుకోవడం, ఆచితూచి అడుగులు వేయడం ద్వారానే తన ప్రతిష్టను, అమెరికా ప్రతిష్టను కాపాడుకోవడం జరుగుతుంది. లేని ఎడల అతి త్వరలోనే స్వదేశంలో, అంతర్జాతీయ స్థాయిలో పలుచనయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ట్రంప్ తెంపరితనం ఇకనైనా తగ్గించుకోవడం ఉత్తమం. ప్రపంచంలోనే అతిపెద్ద పురాతన ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే అమెరికా, ప్రస్తుతం తన డాలర్ ప్రాబల్యం ఎలా కోల్పోతుందో, అలాగే భవిష్యత్తులో తన ప్రజాస్వామ్య వైభవాన్ని ఇటువంటి వైఖరిలతో కోల్పోతుంది. ఇక మనదేశం కూడా విదేశాంగ విధానం, దౌత్య విధానం మెరుగు పరుచుకోవాలి. పెట్టుబడిదారీ దేశాలు, సామ్రాజ్యవాద దేశాలతో అప్రమత్తంగాఉండాలి.అలీన విధానంతో ముందుకు సాగాలి. మనదేశంలో కూడా ప్రజాస్వామ్య గొంతుకులను అణిచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అన్నిటికీ ఒకేవిధానానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. భిన్నత్వంలో ఏకత్వం గల మనదేశంలో రాజ్యాంగ బద్ధంగా, ప్రజాస్వామ్య సామ్యవాద లౌకికభావనతో పాలన అందించాలి. అప్పుడు మాత్రమే శాంతి, అభివృద్ధి సాకారం అవు తుందని అని పాలకులు గ్రహించాలి. అధికారం ఉందని, అహంకారంతో పోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

23-10Pg5.qxd:23-10Pg5.qxd 1/1/02 6:21 AM Page 1



### ఆపరేషన్ సిందూర్ వీరులకు

# 'శౌర్య' పురస్కారాలు!




**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** దేశ రక్షణలో అసాధారణ ధైర్యసాహసాలు, విశిష్ట సేవలు అందించిన భారత సైనిక దళాల సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం శౌర్య పురస్కారాలను ప్రకటించింది. ఇటీవల విజయవంతంగా ముగిసిన 'ఆపరేషన్ సిందూర్' సహా పలు కీలక ఆపరేషన్లలో పాల్గొన్న ఆర్మీ, వైమానిక దళాలకు చెందిన పలువురు అధికారులను ప్రతిష్ఠాత్మక 'వీర చక్ర' పురస్కారంతో గౌరవించింది. ఈ మేరకు కేంద్రం అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ ఆపరేషన్లలో భాగంగా ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయడంలో కీలక పాత్ర పోషించిన 1988 (ఇండిపెండెంట్) మీడియం బ్యాటరీకి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సుశీల్ బిస్త్‌కు వీర చక్ర లభించింది. అలాగే, అత్యంత రహస్యంగా, తక్కువ సమయంలోనే ప్రత్యేక పరికరాలను విమానాల ద్వారా సమర్థంగా తరలించి, సైనిక సామర్థ్యాన్ని చాటిన 302 మీడియం రెజిమెంట్‌కు చెందిన కల్నల్ కోశాంక్ లాంబాను కూడా ఈ పురస్కారం వరించింది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) నుంచి పలువురు అధికారులు వీర చక్రకు ఎంపికయ్యారు. శత్రువుల కట్టుదిట్టమైన గగనతలంలోకి చొచ్చుకెళ్లి, నిర్దేశిత లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించినందుకు ఫైటర్ పైలట్ గ్రూప్ కెప్టెన్ రంజీత్ సింగ్ సిద్ధూకు ఈ గౌరవం దక్కింది.

ఫార్వర్డ్ ఎయిర్‌బేస్‌లో సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (ఎస్ఏఎం) స్క్వాడ్రన్‌కు నాయకత్వం వహించి, మన వనరులకు ఎలాంటి నష్టం జరగకుండా శత్రువులకు భారీ నష్టం కలిగించిన గ్రూప్ కెప్టెన్ అనిమేశ్ పట్నీ కూడా వీర చక్ర అందుకున్నారు. అత్యంత ప్రమాదకరమైన మిషన్‌లో భాగంగా, అర్ధరాత్రి వేళ శత్రు భూభాగంలోకి ప్రవేశించి కోటలాంటి లక్ష్యాలను ధ్వంసం చేసిన స్క్వాడ్రన్ లీడర్ రిజ్వాన్ మాలిక్, సంక్లిష్టమైన వైమానిక దాడిలో అద్భుతమైన సమన్వయం ప్రదర్శించిన స్క్వాడ్రన్ లీడర్ సిద్ధాంత్ సింగ్‌లకు కూడా వీర చక్ర పురస్కారాలు ప్రకటించారు. మొత్తంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 127 గ్యాలంట్రీ అవార్డులు, 40 విశిష్ట సేవా పురస్కారాలకు ఆమోదం తెలిపారు. వీటిలో 4 కీర్తి చక్రలు, 15 వీర చక్రలు, 16 శౌర్య చక్రలు ఉన్నాయి.



# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

- ఆ దిశగా ప్రయత్నాలు సాగాలి
- ట్రంప్‌తో ప్రధాని మోడీ ఆకాంక్ష
- ఫోన్‌లో దీపావళి శుభాకాంక్షలు చెప్పిన ట్రంప్
- వైట్ హౌస్‌లోను దీపావళి వేడుకలు
- వాణిజ్య ఒప్పందం వేళ ఆసక్తికర పరిణామం
- సుంకాలు తగ్గే అవకాశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** ఉగ్రవాదంపై ఐక్యంగా పోరాడాలని, ఈ దిశగా ఉమ్మడి ప్రయత్నాలు జరగాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆకాంక్షించారు. ఫోన్ చేసి దీపావళి శుభాకాంక్షలు చెప్పినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు అంటూ మోడీ ట్వీట్ చేశారు. "దీపావళి శుభాకాంక్షలు తెలిపినందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు. ఈ దీపావళి పండుగ నాడు రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాలు ప్రపంచాన్ని ఆశతో ప్రకాశింపజేయడం కొనసాగించాలి. అన్ని రకాల ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐకనయంగా నిలబడాలని కోరుకుంటున్నా" అని మోడీ ఆ ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంతోపాటు, ఉగ్రవాదులకు సురక్షితమైన స్వర్గధామంగా అందించడంలో పేరుగాంచిన పాకిస్తాన్‌తో అమెరికా సాన్నిహిత్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని మోడీ వ్యాఖ్యలకు ప్రాముఖ్యత సంతరించుకుంది. మంగళవారంనాడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోడీకి ఫోన్ చేసిన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరు దేశాధినేతలు వివిధ అంశాలపై చర్చించినట్లు సమాచారం. వైట్‌హౌస్‌లో ప్రత్యేక దీపావళి కార్యక్రమంలో ట్రంప్ దీపం వెలిగించి, ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ మంగళవారం తాను భారత ప్రధానితో ఫోన్‌లో మాట్లాడానని చెబుతూ, మోడీ గొప్ప స్నేహితుడు అని ప్రశంసించారు. తమ ఇద్దరి మధ్య చాలా మంచి సంబంధం ఉందని పేర్కొన్నారు. అలాగే ఇకపై ఆయన రష్యా నుంచి పెద్దగా ఆయిల్ కొనుగోలు చేయబోరని పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగియాలని నేను ఎంతగా కోరుకుంటున్నానో.. మోడీ కూడా అంతే కోరుకుంటున్నారని అన్నారు. వారు మరీ ఎక్కువగా చమురు కొనడం మానేస్తారు.. రష్యా కూడా యుద్ధం ఆపేందుకు ప్రయత్నిస్తుందని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే భారత్ భారీగా చమురు కొనుగోళ్లను తగ్గించిందని.. ముమ్ముందు మరింతగా తగ్గిస్తుందని పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో నిర్వహించిన దీపావళి వేడుకలలో అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్రా, ఎఫ్‌బిఐ చీఫ్ కాష్ పటేల్, ఇంటెలిజెన్స్ హెడ్ తులసి గబ్బర్డ్, భారత్‌లో కొత్త అమెరికా రాయబారి సెర్గియో గోర్, భారతీయ అమెరికన్ వ్యాపార వేత్తలు పాల్గొన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై భారత్ ఇప్పటి వరకు అధికారికంగా స్పందించనప్పటికీ.. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ట్రంప్‌కు ఫోన్ చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయనకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో కూడా ట్రంప్ ఇలాంటి కామెంట్లే చేయగా.. న్యూఢిల్లీ ఆ వ్యాఖ్యలను గట్టిగా తిరస్కరించింది. "భారత్ ఆయిల్, గ్యాస్ ముఖ్యమైన దిగుమతిదారు. అస్థిరంగా ఉన్న ఇంధన పరిస్థితులలో భారతీయ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటం మా స్థిరమైన ప్రాధాన్యత. మా దిగుమతి విధానాలు పూర్తిగా ఈ లక్ష్యం ద్వారానే నిర్దేశించబడతాయి" అని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. తమ ఇంధన విధానాలు కేవలం దేశ అవసరాలు, వినియోగదారుల ప్రయోజనాలపైనే ఆధారపడి ఉంటాయని భారత్ తేల్చి చెప్పింది.

**సుంకాలు తగ్గే అవకాశం:** దీపావళి శుభాకాంక్షలు చెప్పడానికే ప్రధాని మోడీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేసినా, వారిద్దరి మధ్య ఎక్కువగా వాణిజ్యంపైనే చర్చ జరిగినట్లుగా సమాచారం. ఈ మేరకు రాయిటర్స్ పేరొనకంది.

తాజా ఫోన్ కాల్ సంభాషణ ప్రకారం రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం జరగవచ్చని, దీంతో అమెరికా సుంకాలు 16శాతం వరకు తగ్గించవచ్చని రాయిటర్స్ ఆ కథనంలో పేర్కొంది. త్వరలో జరిగే ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే అవకాశం ఉందని నివేదించింది. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధాలు కొనసాగిస్తుననందుకు జరిమానాగా మరో 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో భారత్‌పై 50శాతం సుంకం అమలవుతోంది. దీంతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో భారత్ - అమెరికా బంధం బలపడుతున్నట్లుగా కథనాలు పేర్కొంటున్నాయి. ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో కీలక పరిణామం జరగవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి.

# మానాన్న చివరి అంకంలో ఉన్నారు..

## సతీశ్‌జర్కిహోళి పెద్ద బాధ్యతలకు అన్ని విధాలా అర్హుడు

## సిఎం సిద్ధరామయ్య తనయుడు యతీంద్ర సంచలన వ్యాఖ్యలు



**బెంగళూరు, అక్టోబరు 22:** కర్ణాటక సీఎం సిద్ధరామయ్య రాజకీయ భవిష్యత్తుపై ఆయన కుమారుడే చేసిన వ్యాఖ్యలు ఇపుడు కర్ణాటక కాంగ్రెస్ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. తనయుడు యతీంద్ర తన తండ్రిపై చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. తన తండ్రి రాజకీయ జీవితం చివరిదశలో ఉందని కర్ణాటకలో రాజకీయ నాయకత్వాం చేపట్టేందుక సతీశ్ జర్కిహోళి అన్నివిధాలా అర్హుడని ఆయన అన్నారు. యతీంద్ర వ్యాఖ్యలు కర్ణాటకలో నాయకత్వ మార్పు అనివార్యం అని స్పష్టంచేస్తున్నాయని కాంగ్రెస్ వర్గాల్లోనే వినిపిస్తోంది. స్వయంగా ముఖ్యమంత్రి తనయుడే ఈ వ్యాఖ్యలుచేయడంతో వీటికి మరింత ప్రాధాన్యం పెరిగింది. బెళగావిజిల్లాలో బుధవారం జరిగిన కార్యక్రమంలో యతీంద్ర ఈ వ్యాఖ్యలుచేసారు. రాజకీయాల్లో తన తండ్రి చివరిదశలో ఉన్నారని, ఈ సమయంలో బలమైన ప్రగతిశీల భావజాలం కలిగిన నాయకుడు ఆయనకు అవసరమని అన్నారు. అలాంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శకునిగా ఉంటారని అన్నారు. సతీశ్‌జర్కిహోళికి ఆ లక్షణాలున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నడిపించేందుకు ఆయనే సరైన వ్యక్తి అన్నారు. ఈ గురుతరబాధ్యతలు స్వీకరించేందుకు ఆయన సంసిద్ధులు కావాలని అన్నారు. పెద్ద బాధ్యతలు అంటే సీఎం మార్పునే సూచిస్తున్నా యని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. సీఎం మార్పుఅంశంపై సిఎం సిద్ధరామయ్య, డికెశివకుమార్‌మధ్య ఇప్పటికే పరోక్షంగా వాగ్వాదాలు జరుగుతున్నాయి.

ఈ సమంలో సతీశ్‌పేరు తెరపైకి రావడం గమనార్హం. రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యంమంత్రి పీఠంలో మార్పు ఉంటుందని అధికారంలోకి వచ్చినప్పటినుంచి ప్రచారంలో ఉంది. పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఆవిధానంపైనే నమ్మకంతో ఉన్నారు. ఐదేళ్ల తానే ముఖ్యమంత్రినని ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య చెపుతున్నా తన చేతుల్లో ఏమీలేదని డికెశివకుమార్ చెపుతున్నా ఇప్పటికీ ఊహాగానాలు చెలరేగుతూనే ఉన్నాయి. అయితే సిద్ధరామయ్యను దించితే కర్ణాటకలో పార్టీ రెండుగా చీలిపోతుందని హైకమాండ్ భయపడుతోంది. ఇపుడు హైకమాండ్ నిర్ణయం ఏమిటన్నదే కర్ణాటక కాంగ్రెస్ మొత్తం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నది.

## శారీరకసంబంధం పదంతో లైంగికదాడిని నిర్ధారించలేం!

### పోక్సో కేసు కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** పోక్సో చట్టం కింద నమోదైన ఒక కీలక కేసులో ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాధితురాలు తన వాంగ్మూలంలో ఉపయోగించిన శారీరక సంబంధం అనే పదం చాలా అస్పష్టంగా ఉందని, కేవలం ఆ పదాన్ని ఆధారంగా చేసుకుని అత్యాచారం లేదా లైంగిక దాడి జరిగిందని నిర్ధారించలేమని స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టు విధించిన పదేళ్ల కఠిన కారాగార శిక్షను రద్దు చేస్తూ నిందితుడిని నిర్దోషిగా ప్రకటించింది. రాహుల్ అలియాస్ భూపిందర్ వర్మ అనే వ్యక్తి తన 16 ఏళ్ల కజిన్‌ను పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసును విచారించిన ట్రయల్ కోర్టు అతడిని దోషిగా తేల్చి పదేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ నిందితుడు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఈ అప్పీలుపై విచారణ జరిపిన జస్టిస్ మనోజ్ కుమార్ ఒహ్రి నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం, ప్రాసిక్యూషన్ నేరాన్ని నిస్సందేహంగా నిరూపించడంలో విఫలమైందని అభిప్రాయపడింది. కేవలం శారీరక సంబంధం అనే పదాన్ని ఉపయోగించడం వల్ల, దానికి సరైన ఆధారాలు లేనప్పుడు, నేరం జరిగినట్లుగా భావించలేమని కోర్టు పేర్కొంది. భారత శిక్షాస్మృతి (ఐపీసీ)లో గానీ, పోక్సో చట్టంలో గానీ ఈ పదానికి నిర్దిష్ట నిర్వచనం లేదని గుర్తుచేసింది. బాధితురాలు శారీరక సంబంధం అని చెప్పినప్పుడు, దాని అర్థం ఏమిటో, అది లైంగిక దాడి కిందకు వస్తుందో లేదో ప్రాసిక్యూషన్ గానీ, ట్రయల్ కోర్టు గానీ స్పష్టత కోరలేదని హైకోర్టు తప్పుబట్టింది. సాక్షుల నుంచి సరైన వాస్తవాలను రాబట్టాల్సిన బాధ్యత కోర్టుపై ఉందని ఎవిడెన్స్ యాక్ట్‌లోని సెక్షన్ 165ను ఉటంకించింది. ఈ కేసులో ఘటన జరిగిన దాదాపు ఏడాదిన్నర తర్వాత మార్చి 2016లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపైనా హైకోర్టు సందేహాలు వ్యక్తం చేసింది. నిందితుడు పెళ్లికి నిరాకరించడంతో బాధితురాలు విషం తాగిందని, ఆ తర్వాత ఆమెకు మాట పడిపోయిందని, తిరిగి మాట వచ్చిన తర్వాత ఫిర్యాదు చేశారని ప్రాసిక్యూషన్ వాదించింది. అయితే, ఈ వాదనను బలపరిచే ఎలాంటి వైద్యపరమైన ఆధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. ఇంత సుదీర్ఘ జాప్యానికి సరైన కారణాలు చూపడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని పేర్కొంది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఇది ఒక దురదృష్టకరమైన కేసుఅని వ్యాఖ్యానిస్తూ, ట్రయల్ కోర్టు తీర్పును కొట్టివేసింది. నిందితుడిని వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది.



## సెర్బియా పార్లమెంట్‌పై ఉగ్రదాడి

- కాల్పులు.. టెంట్ దగ్ధం
- ఓ అనుమానితుడు అరెస్టు

**బెల్‌గ్రేడ్ (సెర్బియా), అక్టోబరు 22:** సెర్బియా పార్లమెంట్ వద్ద కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పులో ఒకరు గాయపడ్డారు. అలాగే అధ్యక్షుడు అలెగ్జాండర్ వుసిక్ మద్దతుదారులకు చెందిన టెంట్‌కు నిప్పు పెట్టారు. భద్రతా అధికారుల సమాచారం ప్రకారం, పార్లమెంట్ వెలుపల కాల్పులు చోటుచేసుకున్నాయని, అదే సమయంలో టెంట్ అగ్నికీలలో దగ్ధమైంది. కాల్పుల్లో 57ఏళ్ల వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అప్రమత్తమైన సాయుధ భద్రతా దళం ఘటనా స్థలంలో అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది. దాడికి ఎవరు పాల్పడ్డారన్నది తెలియడం లేదు. ఘటనను ఉగ్రవాదచర్యగా అధ్యక్షుడు అలెగ్జాండర్ వుసిక్ అభివర్ణించారు.

## తమిళనాడులో భారీ వర్షాలు

### లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు



**చెన్నై, అక్టోబరు 22:** తమిళనాడును భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. కడలూరు జిల్లాలో కుండపోత వానకు ఓ నివాసం కూలిపోవడంతో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రాబోయే 24 గంటల్లో తీరం దాటే అవకాశం ఉండటంతో తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా జిల్లాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణ శాఖ తమిళనాడులోని చెంగల్‌పట్టు, విల్లుపురం, కడలూరు, మైలాడుతురై జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాలకు కూడా రెడ్ అలర్ట్ ప్రకటించింది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 24 గంటల వ్యవధిలో 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రెడ్ అలర్ట్ జారీ అయిన జిల్లాలకు 12 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సహాయక శిబిరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చెంగల్‌పట్టు కలెక్టర్ డి. స్నేహ మాట్లాడుతూ, వర్షాలకు ముందే పూడికతీత పనులు పూర్తి చేశాం. నీటిని తోడే పంపులు, సహాయక కేంద్రాలు, కమ్యూనిటీ కిచెన్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భారీ వర్షాల కారణంగా తమిళనాడులోని 13 జిల్లాల్లో పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. తూత్తుకుడి, తిరువారూర్ జిల్లాల్లోని పలు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. నాగపట్నం, తిరువారూర్ జిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జేసీబీలు, బోట్లు, చెట్లను తొలగించే యంత్రాలతో పాటు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) బృందాలను సిద్ధంగా ఉంచారు.

## శ్వేతసౌధంలో సువిశాలమైన 'బాల్‌రూమ్'

### 999 అడుగుల విస్తీర్ణంలో రూ. 2200 కోట్లతో నిర్మాణం

**వాషింగ్టన్, అక్టోబరు 22:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన చిరకాల స్వప్నంగా భావిస్తున్న ప్రాజెక్టును పట్టాలెక్కించారు. శ్వేతసౌధం ప్రాంగణంలో అత్యంత సువిశాలమైన, ఆధునికమైన బాల్‌రూమ్ (నృత్య శాల) నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా తన ట్రూత్ సోషల్ ఖాతా ద్వారా వెల్లడించారు. వైట్‌హౌస్ తూర్పు విభాగంలో ఈ నిర్మాణం కోసం సోమవారం కూల్చివేతలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. వైట్‌హౌస్ మైదానంలోని తూర్పు విభాగంలో అతిపెద్ద, అందమైన బాల్‌రూమ్ నిర్మాణ పనులు మొదలయ్యాయని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నానని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. గత 150 ఏళ్లుగా ప్రతి అమెరికా అధ్యక్షుడు వైట్‌హౌస్‌లో గ్రాండ్ పార్టీలు, ప్రత్యేక కార్యక్రమాల కోసం ఒక పెద్ద బాల్‌రూమ్ ఉండాలని కలలు కన్నారని, ఎట్టకేలకు ఆ ప్రాజెక్టు ఇప్పుడు ప్రారంభమైందని ఆయన వివరించారు. ఈ ఏడాది జూలైలో ఈ ప్రాజెక్టు గురించి ట్రంప్ మొదటిసారి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ భారీ నిర్మాణానికి సంబంధించిన ఓ ముఖ్యమైన విషయాన్ని కూడా ట్రంప్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చును ప్రభుత్వ నిధుల నుంచి కాకుండా పూర్తిగా దాతలు అందించే విరాళాలతో భరిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనివల్ల అమెరికా ప్రజలపై ఎలాంటి ఆర్థిక భారం పడదని ఆయన పేర్కొన్నారు.



## ఎల్వోసి వెంబడి మళ్లీ చురుకుగా ఉగ్రశిబిరాలు!

### హోంశాఖకు నిఘా వేగుల నివేదిక

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** ఆపరేషన్ సింధూర్ తర్వాత తునాతునకలయిన ఉగ్రవాద స్థావరాలు మళ్లీ జీవంపోసుకుంటున్నాయి. వాస్తవాధీనరేఖ వెంబడి మళ్లీ ఉగ్ర లాంచ్‌ప్యాడ్‌లు, ఉగ్రశిక్షణ శిబిరాలు ప్రారంభం అయినట్లు భారత నిఘా వర్గాలు గుర్తించాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని భారత సరిహద్దుప్రాంతాల్లో వీటిని నిర్వహిస్తున్నట్లు తేలింది. చిన్నచిన్న క్లాసులు రూపంలో వీటినినిర్వహిస్తున్నారు. అయితే సాంకేతికతను జోడించి ఆధునిక పరిజ్ఞానంతో వీటిని నిర్వహిస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. తద్వారా ఈ శిక్షణా శిబిరాలు డ్రోన్ నిఘాలను, వైమానిక దాడులను సైతం తప్పించుకునేదిశగా ఈ శిబిరాలు నడుస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర హోంశాఖకు అందిన నిఘా నివేదికల్లో సుమారు 100 మంది ఉగ్రవాదులకు సరిహద్దుల్లో శిక్షణ జరుగు తోందని, ఎంతమేర ఈశిబిరాలు విధ్వంసం చేసినా మళ్లీ పురుడు పోసుకుంటున్నాయని తెలిపింది. దీనితో ఇపుడు హోంశాఖ అన్ని దళాలను అప్రమత్తంచేసి వ్యూహాత్మక కసరత్తును సిద్ధంచేసుకోవాలని సూచించింది. సరిహద్దుల్లో ఇప్పటికీ ఉగ్రముప్పు దాగి ఉన్నందున మరింత నిఘాను పెంచుకోవాలనిసూచించింది. లూని, పుత్వాల్, టిపు పోస్ట్, జామిల్‌పోస్ట్, ఉమ్రాన్ వాలి, చాప్రార్ ఫార్వర్డ్, ఛోటా చక్, జంగ్లోరా ప్రాంతాల్లో ఉగ్రశిబిరాలు మళ్లీ చురుకుగా పనిచేస్తున్నాయని నిఘా వర్గాలు హోంశాఖకు నివేదిక ఇచ్చాయి. భద్రతా దళాలు వీటిని నిర్మూలించడానికిసైతం వీలులేని విధానంలో శిక్షణ ఇవ్వడం అక్కడి నుంచి కనుమరుగవడంచేస్తున్నాయని తేలింది.

## మసూద్ సోదరి నాయకత్వంలో మహిళా జైషే!



**ముజఫరాబాద్, అక్టోబరు 22:** పాకిస్థాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాద సంస్థ జైష్ ఏ మొహమ్మద్ 'జమాత్ ఉల్ మొమినాత్' పేరుతో తన తొలి మహిళా విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. తాజాగా, జైష్ తుఫత్ అల్ ముమినాత్ పేరుతో ఆన్‌లైన్ శిక్షణా కోర్సును కూడా ప్రారంభించినట్లు తెలిపింది. దీని ద్వారా నిధులు సేకరించి, మరింతమంది మహిళలను ఆకర్షించాలని భావిస్తోంది. ఈ మహిళా బ్రిగేడ్‌కు మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నాయకత్వం వహించనున్నారు. మే నెలలో భారత దళాలు ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా మర్కజ్ సుభానల్లాలోని జైష్ కార్యాలయంపై దాడి చేసినప్పుడు ఆమె భర్త యూసుఫ్ అజార్ మరణించినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో సంస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా మరింతమంది మహిళలను నియమించుకోవాలని భావిస్తున్నారు. సంస్థను బలోపేతం చేయడం కోసం మరింత మంది మహిళలను నియమించుకోవాలని యోచిస్తున్నారు. మసూద్ అజార్, కుటుంబ సభ్యులు, అతని కమాండర్లు జిహాదీ, మతం, ఇస్లాంకు సంబంధించిన అంశాలపై మహిళలకు శిక్షణ ఇస్తారు" అని జైష్ ఏ మహమ్మద్ వర్గాలు తెలిపాయి. మహిళలను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు నవంబర్ 8 నుంచి ఆన్‌లైన్ లైవ్ క్లాస్‌లు ప్రారంభించనున్నారు. ఈ శిక్షణలో భాగంగా ప్రతిరోజు 40 నిమిషాల పాటు మసూద్ సోదరీమణులు, కమాండర్ల కుటుంబ సభ్యులు మహిళలకు పాఠాలు బోధిస్తారని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు మహిళా బ్రిగేడ్‌లోని సభ్యుల నుంచి విరాళాలు కూడా సేకరిస్తున్నారు.

## సంక్షిప్తంగా..

### రష్యా దాడుల్లో చిన్నారులు సహా ఏడుగురు మృతి : జెలెన్‌స్కీ



**కీవ్, అక్టోబర్ 22:** రష్యా తాజాగా చేపట్టిన డ్రోన్, మిస్సైల్ దాడుల్లో ఏడుగురు మరణించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోల్డోమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని రెండవ పెద్ద నగరమైన ఖార్కివ్‌లో ఉన్న కిండర్‌గార్డెన్‌పై అటాక్ జరిగింది. వరుస దాడుల వల్ల కీవ్‌లో కూడా నష్టం జరిగింది. చిన్నారులతో కలిపి సుమారు 26 మంది గాయపడినట్లు జెలెన్‌స్కీ చెప్పారు. అయితే బుడాపెస్ట్‌లో పుతిన్‌తో జరగాల్సిన భేటీని డొనాల్డ్ ట్రంప్ రద్దు చేసుకున్నారు. ట్రంప్, యూరోప్ నేతలు పిలుపు ఇచ్చినా ఫ్రంట్‌లైన్ వద్ద కాల్పులు ఆగడం లేదని రష్యా పేర్కొన్నది. బ్రియాన్స్క్ బోర్డర్ ప్రాంతంలో ఉన్న రష్యా రసాయనిక ప్లాంట్‌పై ఉక్రెయిన్ మిలిటరీ అటాక్ చేసింది. బ్రిటన్ పంపిన స్టార్మ్ షాడో మిస్సైల్‌తో ఉక్రెయిన్ ఆ దాడిలో పాల్గొన్నది. రష్యా ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఛేధించి ఆ స్టార్మ్ షాడో క్షిపణులు విజయవంతంగా దూసుకెళ్లినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది.

### వైట్‌హౌస్ భద్రతా గేటును ఢీకొట్టిన కారు



**వాషింగ్టన్, అక్టోబరు 22:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వద్ద మంగళవారం రాత్రి తీవ్ర కలకలం రేగింది. ఓ వ్యక్తి తన కారుతో నేరుగా వచ్చి భద్రతా గేటును ఢీకొట్టాడు. ఈ ఘటన జరిగిన సమయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భవనం లోపలే ఉన్నారని, దీంతో భద్రతా సిబ్బంది ఒక్కసారిగా అప్రమత్తమయ్యారని యూఎస్ సీక్రెట్ సర్వీస్ వెల్లడించింది. వాషింగ్టన్‌లోని 17వ ఈ స్ట్రీట్స్ కూడలి సమీపంలో రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఓ కారు వేగంగా దూసుకొచ్చి వైట్‌హౌస్ ఆవరణలోని సెక్యూరిటీ గేటును ఢీకొట్టింది. వెంటనే స్పందించిన సీక్రెట్ సర్వీస్ యూనిఫాం విభాగం అధికారులు ఆ కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో వైట్‌హౌస్‌కు ఎలాంటి లాక్‌డౌన్ విధించలేదని అధికారులు స్పష్టం చేశారు. కారును క్షుణ్ణంగా తనిఖీ చేసారు.

### శ్రీలంకలో కౌన్సిల్ ఛైర్మన్ కాల్చివేత!



**కొలంబో, అక్టోబర్ 22:** శ్రీలంకకు చెందిన ఓ రాజకీయ నేత పార్టీ ఆఫీస్‌లో దారుణ హత్యకు గురయ్యారు. వెలిగామా కౌన్సిల్ ఛైర్మన్ లసంత విక్రమశేఖర బుధవారం తన కార్యాలయంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సమయంలో ఇద్దరు దుండగులు ఆఫీస్‌లోకి చొరబడ్డారు. తమ వద్ద ఉన్న గన్‌తో విక్రమశేఖరపై పలు రౌండ్లు కాల్పులు జరిపారు. అనంతరం పరారయ్యారు.

తీవ్రంగా గాయపడిన విక్రమశేఖరను ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టామని, దుండగుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు వెల్లడించారు. దాడికి కారణాలు తెలియాల్సి ఉంది.

## కన్నతల్లిని హత్యచేసిన కసాయి

**చండీగఢ్, అక్టోబరు 22:** దేశమంతా దీపావళి సంబరాల్లో మునిగివున్న వేళ చండీగఢ్‌లో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. కన్న కొడుకే కాలయముడై తన తల్లిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం సెక్టార్ 40లో నివసిస్తున్న 60 ఏళ్ల సుశీల అనే మహిళను ఆమె కొడుకు రవీందర్ నేగి అలియాస్ రవి (40) కత్తితో పొడిచి చంపాడు. దీపావళి రోజు ఉదయం 7 గంటల సమయంలో సుశీల ఇంట్లో నుంచి గట్టిగా కేకలు వినిపించాయని పొరుగున ఉంటున్న ఆకాశ్ బెయిన్స్ పోలీసులకు తెలిపారు. దీంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకునేసరికి ఇంటికి లోపలి నుంచి గడియ పెట్టి ఉంది. వారు టెర్రస్ పైనుంచి ఇంట్లోకి ప్రవేశించి చూడగా, రవి చేతిలో కత్తితో పారిపోవడం కనిపించింది. లోపల సుశీల రక్తపు మడుగులో పడి ఉన్నారు. వెంటనే స్థానికులు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

......

23-10pg6exHMNWJQE.qxd:23-10pg6exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1





తడ మండలం చేనిగుంట వద్ద మునిగిన పంట పొలాలు

# తడలో కుండపోత

**మునిగిన పంటపొలాలు... రైతులకు తీవ్రనష్టం**

తడ, అక్టోబరు 22 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా తడ మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు నీట మునిగాయి. తీరప్రాంత గ్రామాలు బిక్కుబిక్కుమంటున్నాయి. మండల పరిధిలోని దాదాపు అన్ని గ్రామాలను వరదనీరు చుట్టుముట్టింది. బుధవారం ఇక్కడ 97.8 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. తడ మండలంలో ప్రతిరోజు జల్లులుగా వర్షం కురుస్తుంది. ఈ వాన వలన ముందుగా వేసుకున్న ఎలిది పైర్లు మునిగిపోయాయి. వరినాట్లకు, పొలాల దుక్కులు వేసుకునేందుకు అంతరాయం కలిగింది. రైతులు నిన్నమొన్నటి దాకా పొలాల్లో నీటి కోసం అల్లాడితే, ప్రస్తుతం ఆ నీటిని వెలికి తీసేందుకు నానా తంటాలు పడుతున్నారు. మరోవైపు పులికాట్ సరస్సు నిండుకుండలా మారింది. జాలర్లు పడవలు ఎక్కడ రేవుల్లో అక్కడ భద్రపరుచుకున్నారు. చేపల వేటకు వెళ్లి వారం రోజులైంది. ఈ వర్షం మరో మూడురోజులు కొనసాగుతుందని వాతావరణ హెచ్చరికలు మరింత భయపెడుతున్నాయి. తిరుపతి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక అధికారులు అప్రమత్తమై కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకున్నారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని తెలుసు కుంటున్నారు. గ్రామాల్లో పనిచేసే విఆర్‌ఓలు, సెక్రటరీలు కూడా వరద పరిస్థితిని అధికారులకు తెలియజేస్తున్నారు. పలుచోట్ల పక్కాగృహాలు ఉరుస్తు న్నాయి. వాటంబేడు, గ్రద్దగుంటల మధ్య కాళంగి నది వద్ద విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. విద్యుత్ సరఫరా నిలిచి పోతోంది. జోరువానలోను సిబ్బంది వీటిని సరిదిద్ది మళ్లీ విద్యుత్ సరఫరా ఇస్తున్నప్పటికీ ఎప్పుడు వస్తుందో రాదో తెలియక ఆ మధ్యలోని కనీసం పది గ్రామాల ప్రజలు సతమతమవు తున్నారు. బుధవారం కూడా ఉదయం నుంచి మధ్యాహ్నం దాకా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ సమస్యకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు శాశ్వతంగా పరిష్కరించాలని తడ మండల ప్రజలు కోరుతున్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కోటి బిల్వార్చనకు పూజాసామగ్రిని తీసుకు వస్తున్న డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి

## శాస్త్రోక్తంగా కోటి బిల్వార్చన

శ్రీకాళహస్తి, అక్టోబరు 22 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం ఉదయం శాస్త్రోక్తంగా కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలు ప్రారంభమయ్యాయి. సహస్రలింగేశ్వరుని సన్నిధి వద్ద కైలాసగిరి కొండకోనల్లోంచి తెచ్చిన బిల్వాలతో స్వామికి అర్చన చేయటం. అలాగే దాతలు, దేవస్థానం భాగస్వామ్యంతో అందుబాటులో ఉంచిన కుంకుమలతో పూజలు ప్రారంభించారు. ఉదయం ఆలయంలోని సహస్రలింగేశ్వరాలయం వద్ద డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి హాజరు కాగా ఆలయ ప్రధానార్చకులు నిరంజన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షణలో కోటి బిల్వార్చన, కుంకుమార్చనలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సహస్రలింగేశ్వరుని ఆలయం ఎదురుగా కలశ స్థాపన గావించారు. స్వామి అమ్మవార్లను ఆవాహన గావించుటకు వేదమంత్రాలను పఠించారు. దీక్షాధారణ గావించారు. తరువాత వేదపండితుల వేద మంత్రాలతో ఆలయం దద్దరిల్లింది.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలకు సంబంధించి పౌరోహితులు అర్ధగిరి స్వామి వివరిస్తూ స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చనలు నిర్వహించాలని నిర్ణయించారన్నారు. ఈ పూజలు 27 రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. బహుళ చతుర్థశి అమావాస్య సందర్భంగా ముగిస్తుందన్నారు. ఆ రోజు ఆలయంలో సహస్ర శంఖాభిషేకం నిర్వహిస్తామన్నారు. ఈ పూజల్లో భక్తులు కూడా భాగస్వామి కావచ్చునని వివరించారు.


# కుప్పంలో అలీప్, ఫ్రంటైయర్

**• కడతో ఒప్పందాలు... త్వరలో పరిశ్రమలు • మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా అడుగులు**

**• సిఎం చంద్రబాబునాయుడు చొరవతో చకచకా చర్యలు**

కుప్పం, అక్టోబరు 22 ప్రభాతవార్త: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నుంచే శ్రీకారం చుడతామని ప్రకటించిన సిఎం చంద్రబాబునాయుడు ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందితే వారి కుటుంబాలు కూడా బలోపేతం అవుతాయని భావించి కుప్పంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చొరవ చూపుతున్నారు. ఈ క్రమంలోనే కుప్పం నియోజకవర్గంలో హైదరాబాద్‌కు చెందిన అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్యూనర్స్ ఆఫ్ ఇండియా (అలీప్) సంస ్థ, రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన ఫ్రంటైయర్ మార్కెట్ సంస్థలు తమ కార్యకలాపాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చాయి. ఈసంస్థలు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ద్వారా ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అలీప్ సంస్థ కుప్పంలో ఇదివరకే ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు వారు ఏర్పాటు చేయదలచుకున ్న పరిశ్రమలకు సంబంధించి వారికి శిక్షణ కల్పించడంతో పాటు హైదరాబాద్‌లో ఇండ స్ట్రియల్ విజిట్‌ను క్షేత్రస్థాయిలో నిర్వహించి కుప్పం ప్రాంత మహిళలకు పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. కాగా అలీప్ సంస్థ కుప్పంలోనే రూ. 26.7కోట్ల పెట్టుబడులతో ఇండస్ట్రియల్ పార్క్ (మహిళాశక్తి భవన్) నిర్మాణంకు ముందుకు వచ్చింది. ఈ సంస్థ కార్యకలాపాలు మొదలైతే 3500మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇక దేశంలో ఇ-కామర్స్ రంగంలో పేరుపొందిన ఫ్రంటైయర్ మార్కెట్స్ సంస్థ కూడా కుప్పంలో కార్యకలాపాలు మొదలుపెట్టింది. ఈ సంస్థ గ్రామీణ ప్రా ంత మహిళలకు డిజిటల్ వ్యాపార నిర్వహణపై శిక్షణ ఇచ్చి వారి ద్వారానే ఆర్థిక కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ప్రజలకు అవసరమైన చిన్న వస్తువులు మొదలు ల్యాప్‌టాప్‌ల వరకు ఈ సంస్థ ఆన్‌లైన్‌లో తక్కువ ధరలకే మేరీ సహేలీ యాప్ ద్వారా అందుబాటులో తెచ్చింది. తద్వారా ఈయాప్ నుంచి వివిధ రకాల వస్తువులు తక్కువ ధరలకే కొనుగోలు చేయడంతో పాటు వీటిని ఆర్డర్ చేస్తున్న మహిళలకు కూడా ఆర్థికంగా తోడ్పాటు లభిస్తోంది. వీటితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో చిరువ్యాపారాలు నిర్వహించుకునే మహిళలకు కూడా సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం ప్రాంతంలో ఇ-సైకిళ్లను పంపిణీ చేస్తున్నారు. మార్కెట్లో 35-40వేలధర పలికే ఇ-సైకిల్‌ను రూ.9600లకే అందించడం జరుగుతోంది. తద్వారా గ్రామీణ మహిళలు ఈ సైకిళ్ల ద్వారా గ్రామాల్లో చిరు వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఏది ఏమైనా కుప్పం ప్రాంతంలో మహిళల ఆర్థికాభ్యున్నతికి సిఎం చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తున్నారనే చెప్పాలి.

## తూపిలిపాలెం వద్ద ఎగసిపడుతున్న అలలు



వాకాడు, అక్టోబరు 22 ప్రభాతవార్త: తూపిలిపాలెం వద్ద ఎగసిపడుతున్న అలలు ఎగసిపడుతున్నాయి. అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. బుధవారం తూపిలి పాలెం బంగాళాఖాతం సముద్ర తీరములో ఎగసిపడుతున్న అలలను పరిశీలించారు. తీర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ తెలిపారు. అవసరమైతే మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ఆయా పంచాయతీలలో అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎడతెరిపి లేకుండా పలుచోట్ల జడివాన కురుస్తోంది. ముందస్తుగా లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయాలని సంబంధించిన అధికారులను తహసీల్దార్ కోరారు. అన్ని పంచాయతీలలో రోడ్లు, విద్యుత్తు, ఉండాలని ఆయా సంబంధించిన అధికారులను కోరారు. సముద్రం ముందుకు వచ్చిన వెంటనే సంబంధించిన అధికారులకు తెలియజేయాలని కోరారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు.



## శివయ్య సన్నిధిలో ఢిల్లీ హోం మంత్రి

శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం న్యూఢిల్లి హోం శాఖ మంత్రి ఆశిష్‌సూద్ కుటుంబసభ్యులతో కలసి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. మంత్రి ఆశీష్ సూద్ కుటుంబసభ్యులతో ఆలయానికి రాగా రాగా దక్షిణ గోపురం వద్ద వారికి ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్‌ఓ రవి వేదపండితులచే స్వాగతం పలికారు. మంత్రి తాను ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరగా వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక విఐపి టిక్కెట్టులో వేదపండితులచే పూజలు జరిపించారు. స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. పూజల అనంతరం వారికి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను, తీర్థ ప్రసాదాలను ఆలయ ఇఓ బాపిరెడ్డి అందించారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ పర్యవేక్షించారు.



జాతీయ మానవ హక్కుల కమీషన్ సభ్యురాలు భారతి సాయని సమీక్ష

# విద్యార్థినుల బాత్‌రూమ్‌లో సిసికెమెరాలు దోషులకు శిక్షపడేలా చర్యలు

**జాతీయ మానవ హక్కుల కమీషన్ సభ్యురాలు భారతి సాయని**

చిత్తూరు, అక్టోబరు 22 ప్రభాతవార్త: చిత్తూరు అపోలో యూనివర్సిటీలో విద్యార్థినిల బాత్‌రూమ్‌లో రహస్య కెమెరాల వ్యవహారంపై బుధవారం జాతీయ మానవ హక్కుల కమీషన్ సభ్యురాలు భారతి సాయని అపోలో యూనివర్సిటీలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి సాయని మాట్లాడుతూ ఈ వ్యవహారంపై ఇప్పటికే పోలీసు విచారణ సాగుతోందని, దోషులను తొందరగా న్యాయస్థానం ముందు నిలిపి శిక్షపడేలా చేయాలని పోలీసులను కోరామన్నారు. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా మానవ హక్కుల ఉల్లంఘన కింద సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించి ఇక్కడికి వాస్తవాలు తెలుసుకోవడం కోసం విచారణకు వచ్చామన్నారు. ఈ ఘటనకు సంబంధించి తాను విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడగా ఎలాంటి సమస్యలేవని చెప్పడం జరిగిందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అధికారులు ఎస్.జ్యోతి, హరినాథ్‌రెడ్డి, అపోలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పోతురాజు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నరేష్‌కుమార్‌రెడ్డి, డిఎస్పీలు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పండుగల వేళ రైలు ప్రయాణికుల రద్దీ

# సమన్వయంతో నియంత్రణ

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 22 ప్రభాతవార్త: దసరా, దీపావళి, ఛాట్ పండుగల సమయంలో రైలు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని గుంతకల్లు రైల్వే డివిజన్ వివిధ విభాగాల సమన్వయంతో సమర్థవంతంగా నియంత్రించిందని దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిసిఎంఎస్ మనోజ్ తెలిపారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈనెల 22 నాటికి దసరా, దీపావళి, ఛాట్ పండుగల సందర్భంగా గుంతకల్లు డివిజన్ 66 ప్రత్యేక రైళ్లతోపాటు, వివిధ ప్రాంతాల నుంచి డివిజన్‌కు వచ్చిన 12 రైళ్లతోపాటు, గుంతకల్లు డివిజన్ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే మరో 54 రైలు సర్వీసులలో ప్రయాణీకులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా గట్టిచర్యలు తీసుకున్నామని వివరించారు. ఛాట్ పూజాను పురస్కరించుకుని 54 ప్రత్యేక రైళ్లను నడపడంతోపాటు, వివిధ ప్రాంతాల నుంచి డివిజన్‌కు వచ్చే మరో తొమ్మిది రైలు సర్వీసులను, గుంతకల్లు డివిజన్ మీదుగా వివిధ ప్రాంతాలమధ్య రాకపోకలు సాగించే మరో 45 రైలు సర్వీసులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న ప్రయాణీకులకు ప్రయాణ వసతిని కల్పించడానికై వివిధ రెగ్యులర్ రైళ్లకు అదనపు బోగీలను జోడించినట్లు తెలిపారు. ప్రధాన స్టేషన్లలో చేపట్టిన సమగ్ర రద్దీ నియంత్రణ, మౌలిక సదుపాయాలు కల్పన, సౌకర్యాల చర్యల గురించి వారు వివరించారు. తిరుపతి, రాయచూరు, గుంతకల్లు ప్రధాన స్టేషన్లలో ప్లాట్‌ఫామ్‌లపైకి రద్దీ నియంత్రణ చర్యలో భాగంగా హోల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ హోల్డింగ్ ప్రాంతాలలో తగినంత సీటింగ్, లైటింగ్, తాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు

**డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా**



చేశామన్నారు. అన్ని ప్రధాన స్టేషన్లలో సి.సి. కెమెరాలతో నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనపు బుకింగ్ కౌంటర్లను ప్రారంభించినట్లు తెలిపారు. రద్దీ రోజులలో స్టేషన్లలో రేయింబవళ్ళు పర్యవేక్షణ కోసం ఆపరేటింగ్, కమర్షియల్, ఆర్.పి.ఎఫ్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ సిగ్నల్, టెలికాం వంటి విభాగాల నుండి అధికారులు, సూపర్‌వైజర్లతో కూడిన సంయుక్త బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఐఆర్‌సిటిసి సమన్వయంతో ఆన్‌బోర్డ్ క్యాటరింగ్ సేవలను ఏర్పాటు చేయడమైనది. అధిక చార్జీలు, అనధికార విక్రయాలు మొదలైన కేసులను నివారించడానికి తనిఖీలు నిర్వహించామని ఆయన తెలిపారు. రద్దీ నియంత్రణ చర్యలు, ప్రయాణీకుల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు మొదలైన వాటిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ ప్రయాణీకులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు. సమావేశంలో పిఆర్ఐ హేమంత్‌కుమార్, సిసిఐలు హరిబాబు, కిశోర్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## శివయ్య సేవలో సినీ నటులు

శ్రీకాళహస్తి, అక్టోబరు 22 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో బుధవారం సినీనటులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైకాపా శ్రేణులు స్వాగతం పలికారు. మాజీ మంత్రి ఆర్‌కె రోజా, రవళి కుటుంబసభ్యులతో రాగా దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం వేదపండితుల తో ఆశీర్వదించారు. వారికి వైకాపా శ్రేణులు అంజూరు తారక శ్రీనివాసులు, లోకేష్ యాదవ్, శ్రీవారి సురేష్, తేజ రాయల్, ప్రసాద్, చందు స్వాగతం పలికారు.



## రికార్డ్ స్థాయిలో వాడపల్లి వెంకన్న హుండీ ఆదాయం రూ.1,87 కోట్లు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 22 ప్రభాతవార్త: ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధిచెందిన కోనసీమ తిరుమల, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ1,87,33,329ల ఆదాయం సమకూరినట్లు దేవస్థానం డిప్యూటీ కమీషనర్, కార్య నిర్వాహణాధికారి నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారి, డి.సురేష్ బాబు, తనిఖీ అధికారి జె. రామ లింగేశ్వరరావు, గ్రూపు దేవాలయాలు కార్యనిర్వహణాధికారి పివివిఎస్ కామేశ్వరరావులు పర్యవేక్షణాధికారులుగా హుండీల లెక్కింపు చేపట్టడం జరిగిందని తెలిపారు. 35 రోజులకు ఆదాయం లెక్కించగా ఆలయ ప్రధాన హుండీల నుండి నగదు రూ.1,41,69,487లు. అన్నదానం రూ.45,63,842 కలిపి మొత్తం రూ.1,87,33,329 సమకూరిందని తెలిపారు. అలాగే బంగారం 47 గ్రాములు, వెండి కేజీ. 240 గ్రాములతో పాటు 6 దేశాల విదేశీ కరెన్సీ 25 నోట్లు వచ్చాయని ఆలయ డిప్యూటీ కమిష నర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పులపర్తి రాం బాబు, వర్మ, మనోజ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వై శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కుమార్, నారాయణ, కనకయ్య, ప్రసాద్, ఏపుగంటి వెంకటేష్, గ్రామస్తులు, దేవస్థానం సిబ్బంది, గోదావరి గ్రామీణ బ్యాంకు, కెనరా బ్యాంకు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రజల్లో సంతృప్తి

**• అభివృద్ధి, సంక్షేమంపై ఆనందోత్సాహాలు • ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహించిన సర్వేలో వెల్లడి: మంత్రి పార్థసారథి**

విజయవాడ, అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలపై రాష్ట్ర ప్రజల్లో 75 శాతం మందికి పైగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైనట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల నాడి, ప్రభుత్వ సేవలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఎప్పటికప్పుడు సర్వే నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. మిగిలిన 25శాతం అసంతృప్తికి కారణాలు తెలుసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టనున్నా మని, నూటికి నూరు శాతం కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి స్థాయిని సాధించడమే లక్ష ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆర్టీజీఎస్ పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్షలో ప్రజల సంతృప్త స్థాయి 75 శాతంకు పైగా ఉండటం తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారన్నారు. అయితే నూటికి నూరు శాతం సంతృప్త స్థాయి చేరేవరకు కృషి చేయాలని ఆయా శాఖాధిపతులను ఆదేశించారని మంత్రి తెలిపారు. ప్రజల అసంతృప్తికి కారణాలు తెలుసుకుని పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించడం జరిగిందన్నారు. మిగిలిన అసంతృప్తికి కారణాలు అధికారుల వైఫల్యమా, ప్రజాప్రతినిధుల వైఫల్యమా తెలుసుకుని దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారని మంత్రి పార్థసారథి తెలిపారు. విద్యుత్ వినియోగంలో లోఓల్టేజీ, విద్యుత్



కోతలు లేకుండా చూసుకోవాలని సీఎం ఆదేశించారన్నారు. సబ్ స్టేషన్ ఒక యూనిట్‌గా తీసుకుని సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తున్నదని, ప్రభుత్వం ఏర్పడి కేవలం ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ.7.65 లక్షల కోట్ల పైబడి పెట్టుబడులు రాష్ట్రానికి రావడం జరిగిందని, తద్వారా 182 ప్రాజక్టుల్లో 7.21 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఉచిత ఇసుక పాలసీ వల్ల ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం రాకపోయినా త్యాగం చేసి మరీ ఉచిత ఇసుక అందిస్తున్నామన్నారు. అలాగే హౌసింగ్‌లో ఏ విషయంలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారో తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించిందని, హౌసింగ్ బిల్లులు త్వరలోనే చెల్లించనున్నామన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌లో భాగంగా 741 సర్వీస్‌లు అందుబాటులోకి మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, కాని ప్రజలు ఆశించినంత స్థాయిలో సద్వినియోగం చేసుకోవడం లేదని సీఎం చంద్రబాబు సమీక్షలో గుర్తించారన్నారు. ఈ సేవలను యూజర్ ఫ్రెండ్లీగా రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వర్షాకాలంలో పిడుగులు పడే ప్రాంతాలు, భారీ వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేసే మెసేజ్‌లు ప్రజలకు చేరవేయడంలో ముందున్నామన్నారు. తుఫాన్ ప్రభావంకు గురయ్యే ప్రాంతాలను సైతం ఖచ్చితత్వంతో కూడిన సమాచారం అందిస్తున్నామన్నారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రజలకు ఆ సేవలు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

డ్రోన్ పాలసీ రూపొందించిన తర్వాత రాష్ట్రంలో 2,10,047 గంటలకు పైగా డ్రోన్లను వినియోగించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సేవలకు 64,759 గంటలు, ప్రైవేట్ గా 1,45,288 గంటలు వినియోగించడం జరిగిందన్నారు. అలాగే పంట పొలాలకు పురుగు మందులు పిచికారి చేయడానికి లక్షన్నర కు పైగా గంటలు వినియోగించినట్లు వివరించారు. డ్రోన్ల ద్వారా పురుగు మందులు పిచికారి చేయడం వలన ఎంత మేర ప్రయోజనం చేకూరిందన్న అంశంపై గణన జరుగుతుందన్నారు. డ్రోన్ల వినియోగం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కర్నూల్‌లో తయారైన డ్రోన్లు ఆపరేషన్ సిందూర్‌లో వినియోగించామని, వాటి పనితీరు భేష్ అని సాక్షాత్తు ప్రధాని మోడీ మెచ్చుకున్న విషయం ఈ సందర్భంగా గుర్తుచేశారు. పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్బన్ ప్రాంతాల్లో 50 వేల ఇళ్లను ఇప్పటికే మంజూరు చేయడం జరిగిందని, మరిన్ని దరఖాస్తులు వస్తే ఇంకా మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గృహాలు లేనివారు నవంబర్ 5 లోపు అర్బన్ హౌసింగ్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పార్థసారథి కోరారు.



## కోనలో వైభవంగా లక్ష్మీనరసింహుని స్వర్ణ గరుడోత్సవ సేవ

రాపూరు (నెల్లూరు), అక్టోబరు 22 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి బుధవారం స్వర్ణ గరుడోత్స వ సేవ నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికి శాంతి హోమం నిర్వహించిన అనంతరం స్వామి వారి నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడ వాహనం పై స్వామివారిని వుంచి స్వామివారికి క్షేత్రోత్స వం నిర్వహించారు. మంగళవాయిద్యాలు, గిరిజన వాయిద్యాల మధ్య నిర్వహించిన స్వామివారి స్వర్ణ గరుడవాహన క్షేత్రోత్స వంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు భోజన, వసతి ఏర్పాట్లును ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులున్నారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# చదువుతో పాటు ఆధ్యాత్మికత



పిల్లలకు చదువు ఎంత ప్రధానమో.. ఆధ్యాత్మిక చింతన కూడా అంతే అవసరం. దీనివల్ల జీవితంలో సన్మార్గంలో నడవడంతో పాటు, సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత ఎలా పొందాలి మొదలైన విషయాలు తెలుస్తాయంటున్నారు నిపుణులు. అయితే పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చే తల్లిదండ్రులు కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు. మరి, అవేంటో తెలుసుకుందామా....

**ముందు మీరు తెలుసుకోండి!** కుటుంబపరంగా, సమాజపరంగా వివిధ ఆచారాలు, సంప్రదాయాలు పాటించడం సహజం. వాటివల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉంటాయి. కానీ, ఈ రోజుల్లో చాలామంది వాటి అసలు అర్థం తెలుసుకోకుండా ఎవరికి నచ్చినట్టు వారు మార్చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు గుడ్డిగా పాటించేస్తూ అసలు గాలికి వదిలేస్తున్నారు. కాబట్టి, ముందుగా మీరు పిల్లలకు ఏ విషయాలు నేర్పించాలనుకుంటున్నారో వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఆ తర్వాత పిల్లలకు నేర్పించడం వల్ల ఆయా ఆచారాలు, సంప్రదాయాల వల్ల కలిగే లాభాలు ఏంటో వారు తెలుసుకోగలుగుతారు. వారికి క్రమేపీ ఆధ్యాత్మికత దిశగా ఆసక్తి కలుగుతుంది..

**కథలు చెప్పాలి...** వివిధ గ్రంథాలు, పురాణాలు మొదలైన వాటిలో ఉండే వివిధ అంశాల గురించి పిల్లలకు చిన్న చిన్న కథల రూపంలో చెప్పడం వల్ల వారిలో ఆధ్యాత్మిక భావన పెరుగుతుంది. అలాగే జీవితంలో వచ్చే ఎత్తుపల్లాలను ఎలా ఎదుర్కోవాలి? ఇతరులతో ఎలా ప్రవర్తించాలి? వంటి విషయాలు వారికి వ్యక్తిగత పాఠాలుగా ఉపయోగపడతాయి.

**చేసి చూపించాలి...** అసలు విషయాలు శోధించాలే కానీ ప్రతి మతంలోనూ ఎన్నో మంచి విషయాలు దాగి ఉంటాయి. చాలా మంది వీటి గురించి నలుగురిలో ఉన్నప్పుడు మాట్లాడతారు కూడా. మానవ సేవే మాధవ సేవ, అబద్ధాలు చెప్పకూడదు. మోసం చేయకూడదు.. మొదలైనవన్నీ అందులో భాగమే. అయితే పాటించాల్సిన సమయం వచ్చినప్పుడు మాత్రం చాలామంది వెనకడుగు వేస్తారు. పిల్లల విషయంలో మీరూ ఈ తప్పులు చేయకూడదని నిపుణులు, మంచి అలవాట్లను మీరు పాటిస్తూ, వారినీ పాటించేలా చూడాలన్నారు. అప్పుడే వాళ్ల ఆధ్యాత్మికతకు అసలైన అర్థమేంటో . తెలుసుకోగలుగుతారు.

**ధ్యానం..** ధ్యానానికి ఎంతో ప్రాముఖ్యం ఉంటుంది. అయితే ఒక్కొక్కరు ఒక్కో విధంగా ధ్యానం చేస్తారు. ఎలా చేసినా అంతిమంగా కలిగే ప్రయోజనాలు మాత్రం దాదాపు ఒకేవిధంగా ఉంటాయి.

# గృహిణి నుంచి డీఎస్పీగా..

పెళ్లై, పిల్లలు పుట్టాక కెరీర్ ముగిసినట్లుగానే చాలామంది మహిళలు. ఇల్లు, పిల్లల బాధ్యత తలమునకలై తామేమీ సాధించలేమనుకుంటారు. కానీ ఇవేవీ మన కెరీర్‌కు అడ్డు కాదని, ఈ రెండింటినీ సమన్వయం చేసుకుంటూనే జీవితంలో మనం అనుకున్నది సాధించవచ్చని నిరూపిస్తున్నారు కొందరు మహిళలు. హరియాణాకు చెందిన అంజూ యాదవ్ ఇదే కోవకు చెందుతుంది. పుట్టింట్లో పేదరికం కారణంగా చిన్న వయసులోనే వివాహ బంధంలోకి అడుగు పెట్టిన ఆమె.. మంచి చదువు, ఉన్నతోద్యోగంతోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలను కుంది. ఈ పట్టుదలే ఆమెను పోలీసాఫీసర్‌ని చేసింది. రాజస్థాన్ పోలీస్ శాఖలో డీఎస్పీగా ఇటీవలే బాధ్యతలందుకున్న అంజు తన జీవిత కథ తెలుసుకుందాం.

ఆ కలలు కల్లలయ్యాయి! అంజుది హరియాణాలోని దౌలెడ అనే గ్రామం. ఆమెది వ్యవసాయాధారిత కుటుంబం. ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగానే ఆ ప్రభావం తమ పిల్లలపై పడనివ్వలేదు అంజు తల్లిదండ్రులు. అందులోనూ నలుగురూ కూతుళ్లే అయినా వాళ్లను తక్కువ చేసి చూడకుండా..వాళ్ల ఇష్టాయిష్టాల్ని తీసుకొని ఉన్నత చదువులు చదివారు. అంజుకి కూడా చిన్నతనం నుంచి చదువంటే ప్రాణం. ఇంటర్ వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుకున్న ఆమె.. ఆపై దూరవిద్యలో డిగ్రీ పూర్తి చేసింది. అయితే ఇంకా పైచదువులు చదవాలని ఉన్నా తప్పని పరిస్థితుల్లో వివాహం చేసుకోవాల్సి వచ్చింది అంజు. అలా 21 ఏళ్లకు అత్తింట్లో అడుగుపెట్టిన ఆమె.. భర్త, అత్తమామల ప్రోత్సాహంతో చదువుకోవాలనుకుంది. కానీ అది జరగలేదు. ఆమె చదువుకుంటానంటే ప్రోత్సహించడ మేమో గానీ 'ఇక చదివింది చాలు.. ఇంటి బాధ్యతలు చూసుకో!' అంటూ చీవాట్లు పెట్టేవారు. ఇంతలోనే ఆమెకు ఒక కొడుకు పుట్టాడు. రోజులు గడిచే కొద్దీ అత్తింటి వాళ్ల నుంచి వేధింపుల్నీ ఎదుర్కొంది అంజు. అన్నీ తట్టుకోలేకపోయిన ఆమె తన కొడుకుని తీసుకొని పుట్టింటికి వచ్చేసింది.

**మూడు ప్రభుత్వోద్యోగాలు!** ఇలా చేసినందుకు ఇరుగు పొరుగు వారు, బంధువుల నుంచి అంజు సూటిపోటి మాటలు ఎదుర్కొన్నారు. కానీ ఆమె తల్లిదండ్రులు మాత్రం ఆమె పరిస్థితిని అర్థం చేసుకొని ఆదరించారు. పైచదువులు చదువుతానంటే ఒప్పుకొన్నారు. ప్రోత్సహించారు. అలా డీఎస్సీ రాసిన అంజు.. తన ప్రతిభతో మూడు ప్రభుత్వ టీచింగ్ ఉద్యోగాలు సంపాదించింది. ఈ కోరనే తొలుత మధ్యప్రదేశ్ భిండ్ నిర్వహించిన 'జవహర్ నవోదయ విద్యాలయం'లో పాఠాలు బోధించిన ఆమె.. ఆపై ఐదేళ్ల పాటు ఢిల్లీ, రాజస్థాన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువు చెప్పింది. అయితే ఈ ఉద్యోగాలతో సంతృప్తి చెందని ఆమె.. ఆ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ పరీక్షలు రాయడమే తన తదుపరి లక్ష్యం పెట్టుకుంది. అందుకు కోచింగ్ తీసుకోకుండానే సొంతంగా పరీక్షలకు సిద్ధమైంది. ఈ సమయంలోనే ఆమె భర్త అనారోగ్యంతో మరణించాడు. అయినా ఈ బాధను దిగమింగుకొని.. ఓవైపు తన కొడుకు అలానా పాలనా చూసుకుంటూనే.. తిరిగి పోటీ పరీక్షలకు సిద్ధమైందామె. అలా 2023లో 'రాజస్థాన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్' పరీక్షల్లో 1725 ర్యాంకు సాధించింది అంజు.





**డీఎస్పీ అన్న పదమే తెలియదు...** ఎప్పటికైనా పోలీసాఫీసర్ కావాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్న అంజు.. పబ్లిక్ సర్వీస్ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించి పోలీస్ శాఖకు ఎంపికైంది. అయితే ఇటీవలే శిక్షణ పూర్తిచేసుకున్న ఆమెకు డీఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. ఇలా తన కలల ఉద్యోగాన్ని సొంతం చేసుకోవడం చెప్పలేనంత సంతోషంగా ఉందంటూ తన జీవిత కథను క్లుప్తంగా ఇన్‌స్టాలో పంచుకుంది అంజు. తాను గృహిణిగా ఉన్నప్పుడు దిగిన ఫొటోకు, పోలీస్ యూనిఫాం ధరించిన ఫొటోను కొలేజ్ చేసి. ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన ఆమె.. మొదటి ఫొటో తీసుకున్న సమయంలో నేనో సాధారణ గృహిణిని, ఉదయం నుంచి రాత్రి వరకు ఇంటి పనులకే పరిమితమైన ఓ సాదాసీదా మహిళని! నేను సాధిస్తానన్న నమ్మకం అప్పుడ నాకు ఏదో లేదు. డీఎస్పీ అన్న పదమూ అప్పటికి నేను వినలేదు. గ్రామాల్లో పేద కుటుంబంలో పుట్టిన మహిళలకు పెద్ద పెద్ద కలలు కనే హక్కు లేదంటారు చాలామంది. ఒకవేళ ధైర్యం చేసి కలలు కన్నా సూటిపోటి మాటలు, మానసిక వేధింపులు, హింస.. ఇవే మనకు సంకెళ్లు వేస్తాయి నా జీవితం లోనూ ఇలాంటి ప్రతికూల పరిస్థితులెన్నో. ఎదుర్కొన్నా. కానీ వీటిని నేను ధైర్యంగా ఎదుర్కోగలిగానంటే అందుకు మా పేరెంట్సే కారణం. వాళ్లే నన్ను ప్రోత్సహించారు.. నా కొడుకును కంటికి రెప్పలా కాచుకున్నారు. కాబట్టే నేను ఇప్పుడీ స్థాయిలో ఉన్నా. అందుకు తార్కాణమే ఈ రెండో ఫొటో. చివరగా ఒక్క మాట చెప్తా.. మన శాయశక్తులా ప్రయత్నిస్తే మనం కన్న కలలు తప్పకుండా నెరవేరుతాయి. మహిళలు కోసం కాస్త శ్రమించాల్సి రావచ్చు, కాస్త ఎక్కువ సమయం పట్టచ్చు. కానీ మనం మాత్రం తప్పకుండా లక్ష్యాన్ని చేరుకుంటాం.. అంటూ తన మాటలతోనూ స్ఫూర్తి నింపుతోందీ పోలీస్ అధికారిణి. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట్లో వైరల్‌గా మారడంతో చాలామంది సానుకూలంగా స్పందిస్తున్నారు. మేడమ్.. మీ కథ ఎంతోమందికి స్ఫూర్తి! అని ఒకరు స్పందిస్తే.. నా కథా మీ జీవితాన్ని పోలి ఉంది.. మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకొని సవాళ్లను అధిగమిస్తా.. అంటూ పోస్టులు పెడుతున్నారు. ఇక మరికొందరు స్పందిస్తూ 'తపన, పట్టుదల ఉంటే.. పెళ్లైనా, పిల్లలు పుట్టినా కెరీర్‌లో రాణించచ్చు అనడానికి ఆమె స్టోరీ నిదర్శనం.

# అందమైన నీలం నగలు

ఫ్యాషన్ ఫ్యాషన్





నవరత్నాల్లో ఒకటిగా పిలిచే నీలం రాయికి వజ్రానికంటే విలువెక్కువ. ఈ బ్లూ సాఫైర్‌ని ఇంద్రనీలం, నీలమణి అని కూడా పిలుస్తారు. శతాబ్దాలుగా వీటికి ప్రత్యేక గుర్తింపు ఉంది. వీటిని ధరించడం శక్తికి ప్రతీకగా, రాచరికపు హోదాగా భావిస్తారు. మధ్యయుగాల్లో ఈ నీలమణికి ఔషధ గుణాలున్నాయని నమ్మేవారట. వీటికి ఉన్న ప్రత్యేక లక్షణాలు వల్లేనేమో బ్రిటన్ రాణి డయానా, కేట్ మీడిల్ టన్..నిశ్చితార్థపు ఉంగరాలు,బ్రిటిష్ నక్రౌన్ జ్యుయెలరీల్లోనూ నీలం రాళ్లేన్ల ఎక్కువట. కంటిని ఆకట్టుకునే రంగు.. తరగని మెరుపుతో ఉండే ఇవి ఈ తరం అమ్మాయిలకు భలేగా నచ్చేస్తున్నాయి. అందుకే స్టడ్స్ పెండెంట్స్ వంటి వాటికే పరిమితం కాకుండా హారాలు, నెక్లెస్లు వంటివి కూడా ఎంచుకుంటున్నారు. అలాంటివే ఈ డిజైన్లన్నీ.. ఓ సారి ఇటు చూడండి. మీకూ నచ్చేస్తాయి.




















# ఆలోచించడం మానేస్తాం.

చాలమంది మహిళలు... ఇల్లు, పిల్లలు, ఆఫీసు... అంటూ బాధ్యతల వలయంలో చిక్కుకుని ఒత్తిడికి ఉంటారు. ఇలాంటప్పుడు మనల్ని మనం కోల్పోయామనే బాధ దరిచేరకూడదు. అందుకోసం తిరిగి ఆ సంతోషాన్ని తెచ్చే చిన్న చిన్న పనులను చేసి చూడండి. బాగుంటుంది. ఏదయినా నవ్వు తెప్పించే సన్నివేశం చూసినప్పుడు, లేదా స్నేహితుల నుంచి ఏదయినా జోక్ విన్నప్పుడూ, కుటుంబసభ్యులంతా సరదాగా కూర్చుని మాట్లాడుకుంటున్నారు పెద్దగా నవ్వేస్తాం. అయితే అలా నవ్వడాన్ని ఎప్పుడో ఒకసారి కాకుండా తరచుగా చేయండి. దానివల్ల ప్రతికూల ఆలోచనలు పోవడమే కాదు, మానసిక ఆనందమూ సొంతమవుతుంది. కొందరికి సంగీతం వినడం అంటే ఇష్టం. కానీ, వినడం మాత్రమే కాదు.. పాడటానికీ ప్రయత్నించండి. అలాగని పెద్దగా సాధనేం చేయక్కర్లేదు. మీకు నచ్చిన కూనిరాగాలు తీసినా మేలే. ఇక, ఆ ఉత్సాహానికి తగ్గట్లు పాదాలు కదిపితే పోలా? చక్కటి వ్యాయామమూ మీ సొంతం అవుతుంది. నలుగురి ముందు చేయలేం అనుకునేవారు... ఇంట్లో అద్దం ముందు ప్రయత్నించొచ్చు. దీనికీ డాన్స్ వచ్చి ఉండాలనేం లేదు. నచ్చినట్లు చేయండి. ఇది మీలో ఉత్సాహాన్నే కాదు... మీపై మీకు ప్రేమనూ పెంచేస్తుంది. నీళ్లు ఎంత ఒత్తిడినైనా ఇట్టే తరిమేస్తాయట. టబ్ లో నీళ్లను చిలకరించడం, అందులో చేతులతో నీళ్లను కదుపుతూ ఉండటం వం తో గడిచిన సమయమే తెలియదు. కొన్ని శబ్దాలు తెలియకుండానే ఆనందాన్ని కలిగిస్తాయి. ముఖ్యంగా పక్షుల అరుపులూ, పిల్లలు ఆడుకుంటున్నప్పుడు మాట్లాడే మాటలూ, అడుగు చప్పుడూ ఇలా తరచూ ఇలా ఏదో ఒకటి వింటు ఉండాలి. ఒత్తిడి గురించి ఆలోచించడం మానేస్తాం.



# ఆమె భ్రమలకు గురి అవుతుంది..



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**వ్యథ**

ప్రశ్న: మా కుమార్తె లేని పోనివి ఊహించుకుని భయపడుతోంది. తనపై సహోద్యోగులు కొందరు కుట్రపన్నారని అంటోంది. తన విషయాలు తెలుసుకుని వాటికి తప్పులు జోడించి ప్రచారం చేస్తున్నారని అనుమానిస్తున్నది. వారి మాటలు విని తమ కంపెనీ జనరల్ మేనేజరు తనను మందలించారని బాధపడుతున్నది. మొదట తాను నివాసం ఉండే అపార్టుమెంట్లో తనకు వ్యతిరేకంగా ప్రచారం చేశారని, ఇప్పుడు నగరం అంతా తెలిసి పోయిందని అంటోంది. తాను ఎక్కడికి వెళ్లినా అందరూ తనను ప్రశ్నార్థకంగా, హేళనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తోంది. నెలక్రితం ఉద్యోగం మానేసింది. లండన్ నుంచి ఇండియాకు వచ్చేస్తానని ఏడుస్తున్నది. ఆమెకు 30 ఏళ్ళు. చిన్నప్పటినుంచి ర్యాంకు స్టూడెంటు. ఇంటర్ చదివేటప్పుడు అనవసరంగా భయపడేది. మేము ధైర్యం చెప్పి, పూజలు చేసి తామెత్తులు కడితే కుదటపడింది. మంచి మార్కులతో ఇంటర్ పాసయ్యింది. పేరున్న ఇంజనీరింగ్ కాలేజీలో బి.టెక్ పాసయ్యింది. ఇండియా కంటే లండన్‌లో మంచి అవకాశాలు ఉంటాయని వెళ్ళింది. తెలిసినవారి సహాయంతో అక్కడ ఉద్యోగం సంపాదించింది. పదేళ్ళలో ఐదు కంపెనీలు మారింది. ప్రతి చోట ఏదో ఒక సాకు చెప్పి ఉద్యోగం మానేసేది. ఐదేళ్ళ నుంచి పెళ్ళి ప్రయత్నాలు చేస్తున్నాము. ప్రతి వారిని ఏదో సాకు చెప్పి వద్దనేది. ఇప్పుడు ఇక్కడికి వచ్చేస్తానంటోంది. ఈ దశలో ఏమి చేయాలో తోచడం లేదు. తగిన సలహా ఇవ్వగలరు.

- ఒక సోదరి, నెల్లూరు



జవాబు : అమ్మా మీ కుమార్తె భ్రమలకు గురవుతోంది. ఇదొక మానసిక రుగ్మత. కొందరిలో భ్రమలతోపాటు భ్రాంతులు కూడ ఉంటాయి. కొందరిలో స్కిజోఫ్రెనియా రుగ్మత వల్ల ఈ లక్షణాలు కనిపిస్తాయి. బైపోలార్ డిజార్డర్ రుగ్మతలు ఉన్నవారిలోను భ్రమలు కనిపించే అవకాశాలు ఉన్నాయి. మీ కుమార్తెకు యవ్వన దశలోనే ఈ సమస్య ఉత్పన్నం అయినట్టు భావించాలి. ఈ పరిస్థితులలో ఆమె ఒంటరిగా లండన్‌లో ఉండటం కంటే మీ వద్ద ఉండటమే శ్రేయస్కరం. ఇక్కడికి వచ్చిన తరువాత క్లినికల్ సైకాలజిస్టు వద్ద పరీక్షలు చేయించి అసలు రుగ్మతను నిర్ధారించండి. తరువాత సైకియాట్రిస్టును కలసి క్రమం తప్పకుండా చికిత్స చేయించండి. దీనికి దీర్ఘకాలం మందులు వాడాల్సి ఉంటుంది. కాగా సైకోథెరపి, కౌన్సెలింగ్, యోగ, ధ్యానం, నిద్ర, సమతుల ఆహారం సహాయకారిగా పనిచేస్తాయని గుర్తించండి. ఆమెతో అనవసర వాదనలు చేయడం మాని ఆదరించండి. సైకియాట్రిస్టు సలహామేరకు వ్యవహారించండి.

# ఎండు దానిమ్మ ఎంతో శ్రేష్ఠం

**ఈ కాలంలో మనల్ని తరచుగా ఏవో అనారోగ్యాలు వేధిస్తుంటాయి.** దానికి ప్రధాన కారణం రోగనిరోధక శక్తి తగ్గడం, అలా కాకూడదంటే సివిటమిన్ ఎక్కువగా ఉండే ఆహారం తినాలి. అందులో దానిమ్మది మొదటి స్థానం. తీపికి కాస్త పులుపు జోడించినట్లుండే దానిమ్మ ఎంత రుచిగా ఉంటుందో అంత ఆరోగ్యకరం కూడా. అందుకే ఇవి దొరికే కాలంలో తాజా పండ్లను ఎటూ తింటాం, అన్‌సీజన్‌లోనూ ఎండు దానిమ్మ తినడం అలవాటు చేసుకోమంటున్నారు నిపుణులు, పిస్తా, బాదం, జీడిపప్పు, కిస్మిస్, అంజీరా తదితర డ్రై ఫ్రూట్స్‌కు మల్లే ఎండు దానిమ్మ ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో సోడియం, కాపర్, పొటాషియం, మెగ్నీషియం, పీచు, ఐరన్, సి, కె, బి6 విటమిన్లు విస్తారంగా ఉంటాయి. ఎండు దానిమ్మ గింజలు విడిగానూ తినొచ్చు. పెరుగు, సలాడ్స్‌లోనూ వేసుకోవచ్చు. మొలకెత్తిన పెసలు, శనగల్లో పల్లీలు, మిరియాలపొడితో బాటు కొంచెం డ్రై అనార్ పౌడర్ వేస్తే ఆ రుచి వేరు. ఎండుద్రాక్ష కంటే ఎండు దానిమ్మ శ్రేష్ఠం. టొమాటో, బంగాళదుంప తదితర కూరల్లో ఎండు దానిమ్మ గింజల పొడి వేయడం వల్ల పోషకాలు అందడమే కాకుండా అదనపు రుచి తోడవుతుంది. రెండు కప్పుల నీళ్లలో చారెడు ఎండు దానిమ్మ గింజలు వేసి అరకప్పు అయ్యేదాకా ఉడికించి ఉదయాన్నే తాగితే అనేక ఆరోగ్య సమస్యలు అరికట్టినట్టే. ఈ గింజలకు ఒక చిన్న బీట్రూట్ కలిపి ఉడికించి గ్రైండ్ చేసి తాగితే హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. ఎర్రరక్త కణాల వృద్ధిచెందుతాయి. రక్తపోటు రాదు, ఎండు దానిమ్మలో ఎక్కువ విటమిన్లు, తక్కువ కాలరీలు ఉండటాం కొలెస్ట్రాల్ పెరగదు. గుండె సంబంధ వ్యాధులు రావు. రక్తలేమికి ఇది దివ్యౌషధం. కీళ్ల నొప్పులు, అర్థరైటిస్ తగ్గుతాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది, ఊబకాయం రాదు. జీర్ణప్రక్రియ మెరుగవుతుంది. వంతులు, వికారం తగ్గుతాయి. ఎండు దానిమ్మ గింజల పొడిలో చిటికెడు మిరియాల పొడి కలిపి పళ్లు, చిగుళ్లకు మర్దన చేస్తే పంటి సమస్యలు తలెత్తుతాయి. దంతాలు దృఢంగా ఉంటాయి.



# జీవ నిర్జీవ రూపి సాయి

ఆధ్యాత్మికం



**లీలలు ఉన్నాయి.** వాటిలో అతి ముఖ్యమైన వాటిలో కూడా అత్యంత అద్భుతమైనది మైనతాయి విషయంలో జరిగింది. హేమాడ్‌పంత్ సచ్ఛరిత్రలో సాయి సామర్థ్యం అత్యంత పరాకాష్ఠకు చేరిన సంఘటన అని అంటారు. ఈ సంఘటనే లేకపోతే భగవానుడు సాయి భగవానుడు నానావిధ రూపుడై-జీవిగా, నిర్జీవ వస్తువులుగా ఈ విశ్వమంతా వ్యాపించి ఉన్నాడని అర్థంకాకపోవచ్చు. ఈ మైనతాయి శ్రీ బి.వి. నరసింహ స్వామి గారితో జూన్ 20న(1936) ముచ్చటించినది. సాయినాథుని వైభవము, కారుణ్యము, సామర్థ్యము ఈ సంఘటనలో తేటతెల్లమవుతుంది. ఈ జామ్నేరు చిత్రము ఇంకెక్కడ కనిపించని చిత్రాతి చిత్రమైన గాథ. దానికి అదేసాటి. ఎప్పుడో ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు ఇటువంటి సంఘటనను చేసి చూపించాడు. ఒకసారి బ్రహ్మకు బాల కృష్ణుని పరీక్షిద్దామనిపించి గొల్లవాండ్రతో కృష్ణుడు గోవులను మేపుతున్నప్పు గొల్ల పిల్లలను, గోవులను కనపడకుండా దాచివేసాడు. ఈ కృష్ణుడు ఎలా మసలుతాడో తెలుసుకోవలని బ్రహ్మ అలా చేసాడు. శ్రీకృష్ణుడు ఆ పేము కర్రలు, కొమ్ముబూరలు, వస్త్రములు, హారములు, నడకలు, నవ్వులు, మాటతీరు ఎవరెవరికి ఎట్లుండెనో అట్లే ధరించాడు. ఎవరి ఇండ్లకు వారు పోయినారు. ఇలా 1, 2 దినములు కాదు, ఒక సంవత్సరము గడిచినది. ఇక బ్రహ్మ తాను దాచిన గోపబాలురు, గోవులు అట్లే ఉన్నవి. శ్రీకృష్ణుని వద్దకూడా అట్టివే ఉన్నవి. బ్రహ్మకు నాలుగు తలలు ఒకేసారి తిరిగి నంత పనయింది. శ్రీకృష్ణుని పాదముల పైపడ్డాడు. మైనతాయి విషయంలో సాయి గుర్రముగా, టాంగాగా, గుర్రపు బండి తోలువానిగా చివరకు తినే ఆహార పదార్థములుగా సాయి రూపొందినాడు. ఈ సంఘటనకు కారకురాలైన నానా కుమార్తె మనతాయి ధన్యురాలు. ఈ సంఘటనను స్వయంగా అనుభవించిన రాంగిర్ బువా (బాపూగిర్ బువా) ధన్యుడు. అటి దివ్య చర్యలు చూపు సాయికి శతకోటి వందనములు.

- యం.పి.సాయినాథ్

23-10pg10exAKRP.qxd OK:23-10pg10exAKRP.qxd 1/1/02 8:01 AM Page 1





## ముక్కోణపు మహిళల టోర్నమెంట్‌లో
# భారత్ ఓటమి
### 0-2తో ఇరాన్ విక్టరీ

**న్యూఢిల్లీ:** ముక్కోణపు మహిళల అంతర్జాతీయ టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లో ఇరాన్ భారత్‌ను అధిగమించింది. భారత మహిళల జట్టు తొలి మ్యాచ్‌లో తడబడటంతో 0-2 తేడాతో ఇరాన్ గెలుపొందింది. మొదటి అర్ధభాగంలో గోల్ లేని తర్వాత సబ్‌స్టిట్యూట్ సారా దిదార్ రెండవ అర్ధభాగంలో రెండుసార్లు గోల్ చేసి విజయాన్ని అందించింది. బ్లూ టైగ్రెస్‌లు దూకుడుగా కనిపించినా ఇబ్బంది పడ్డాయి. ఇరాన్ ప్రారంభం నుండి వేగాన్ని నిర్దేశించుకుంటూ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. నాల్గవ నిమిషంలోనే పాంథోయ్ సాధారణ క్రాస్‌ను తప్పుదారి పట్టించడంతో ఇబ్బంది సంకేతాలు వెలువడ్డాయి. ఫంజౌబమ్ నిర్మలా దేవి చివరి డిచ్ క్లియరెన్స్ కారణంగా ఇరానియన్ గోల్‌ను త్రుటిలో తప్పించింది. 64వ నిమిషంలో ఇరాన్ పట్టుదల ఫలించింది. జహ్రా ఘన్‌బారి నుండి వచ్చిన హెడర్ క్రాస్‌బార్‌ను తాకిన తర్వాత, సారా దిదార్ రీబౌండ్‌ను సద్వినియోగం చేసుకుని స్కోరింగ్‌ను ప్రారంభించింది. 74వ నిమిషంలో నోంగ్మైథమ్ రతన్‌బాలా దేవి చేసిన డిఫెన్సివ్ తప్పుడు అంచనా తర్వాత ఫార్వర్డ్ ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. పాంథోయ్‌ను దాటుకుని తక్కువ షాట్‌ను రైఫిల్ చేసి స్కోరును 2-0కి చేర్చింది. 89వ నిమిషంలో లిండా కోమ్ సెర్టో ఫ్రీకిక్ ద్వారా ఇరానియన్ గోల్ కీపర్ రహా యజ్దానీపై ప్రయత్నం చేసినా దాన్ని ఆమె సేవ్ చేయగలిగింది. అయినా ఫాతిమే షాబాన్ ఘోర్హూద్ పోస్ట్‌ను బద్దలు కొట్టడంతో ఇరాన్ 3-0తో గెలుపొందింది.




# జింబాబ్వే విజయం
### చిత్తుగా ఓడిన అఫ్ఘానిస్థాన్

**న్యూఢిల్లీ:** స్వదేశంలో అఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో జింబాబ్వే ఘన విజయం సాధించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 73 పరుగుల తేడాతో పర్యాటక జట్టును చిత్తుగా ఓడించింది. 12 ఏళ్ల తర్వాత జింబాబ్వే గెలిచిన తొలి టెస్టు మ్యాచ్ ఇది. మూడు రోజుల్లోన ముగిసిన ఈ మ్యాచ్‌లో జింబాబ్వే అన్ని విభాగాల్లోనూ సత్తా చాటింది. బ్యాటర్లు ఒకే ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసి సత్తా చాటారు. ఓపెనర్ బెన్ కర్రన్ కెరీర్‌లో తొలి సెంచరీతో కదం తొక్కగా, సికిందర్ రజా అర్థ సెంచరీతో రాణించాడు. నిక్ వెల్చ్ 49 పరుగులు చేసి అర్థ సెంచరీని చేజార్చుకున్నాడు. పేసర్ బ్రాడ్ ఈవాన్స్ తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసి అఫ్ఘన్ పతనాన్ని శాసించాడు. ముజరబానీ 3 వికెట్లు, ఈ ఇన్నింగ్స్‌లో మరో 3 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో రిచర్డ్ నగరవ 5 వికెట్లు తీశారు.

ఈ మ్యాచ్‌లో అఫ్ఘన్‌కు ఒకే ఒక సానుకూల అంశం ఉంది. పేసర్ జియా ఉర్ రెహ్మాన్ 7 వికెట్లతో విజృంభించాడు. అఫ్ఘన్ స్టార్ బ్యాటర్లు గుర్బాజ్ (37, 9), ఇబ్రహీం జద్రాన్ (19, 42) పెద్దగా రాణించలేకపోయారు. అయినా తొలి ఇన్నింగ్స్‌లో గుర్బాజ్, రెండో ఇన్నింగ్స్‌లో జద్రానే టాప్ స్కోరర్లు కావడం విశేషం. కెప్టెన్ హస్మతుల్లా షాహిది (7, 7) రెండు ఇన్నింగ్స్‌ల్లో నిరాశపరిచాడు. రెండో ఇన్నింగ్స్‌లో బషీర్ షా (32) ఒక మోస్తరు స్కోర్ చేశాడు. మొత్తంగా అఫ్ఘనిస్తాన్ అన్ని విభాగాల్లో దారుణంగా విఫలమై, ఇన్నింగ్స్ పరాజయాన్ని మూటగట్టుకుంది.

### ఫ్రెంచ్ ఓపెన్‌లో..
# లక్ష్యసేన్ ఔట్
### దూసుకువెళ్తున్న రోహన్-రుత్విక



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ 2025లో భారత్‌కు చెందిన లక్ష్య సేన్ ముందుగానే ఔటయ్యాడు. ఇక రోహన్-రుత్విక ముందున్నారు. లక్ష్య సేన్ తొలి రౌండ్‌లో ఐర్లాండ్‌కు చెందిన నాట్ న్గుయెన్ చేతిలో ఓడిపోగా, రోహన్ కపూర్-గద్దె రుత్విక శివాని జోడీ ఉక్రెయిన్‌కు చెందిన టిటోవ్-కాంటెమిర్‌ను అధిగమించారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య ప్రారంభంలోనే ఓడిపోగా, మిక్స్‌డ్ డబుల్స్ ద్వయం రోహన్-రుత్విక ద్వయం మొదటి రౌండ్‌లో అద్భుతమైన విజయాన్ని సాధించారు. పురుషుల సింగిల్స్‌లో, ఈ నెల ప్రారంభంలో హాంకాంగ్ ఓపెన్‌లో




రన్నరప్‌గా నిలిచిన ప్రపంచ 16వ ర్యాంకర్ లక్ష్య ఐర్లాండ్‌కు చెందిన ప్రపంచ 29వ ర్యాంకర్ నాట్ న్గుయెన్ చేతిలో 7-21, 16-21 తేడాతో ఓటమి పాలయ్యాడు. పారిస్ హాల్ డ్రిఫ్ట్ కింద భారత షట్లర్ లయ తప్పినట్లు కనిపించి షటిల్‌ను నియంత్రించడంలో ఇబ్బంది పడ్డాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రపంచ నం. 32 జోడీ రోహన్-రుత్విక 32 నిమిషాల్లో 21-12, 21-19తో ఉక్రెయిన్‌కు చెందిన 58వ ర్యాంకర్ ఒలెక్సి టిటోవ్-యెవెనియా కాంటెమిర్‌ల జోడీపై విజయం సాధించారు. తొలి గేమ్‌లో త్వరిత ఆటతీరుతో, నిర్ణయాత్మకమైన కోర్ట్ ఆటతో భారత జట్టు ఆధిపత్యం చెలాయించింది. రెండో మ్యాచ్‌లో చివరి ఒత్తిడిని తట్టుకుని మ్యాచ్‌ను ముగించింది. ఈ విజయంతో, వారు రౌండ్ ఆఫ్ 16కి చేరుకున్నారు. అక్కడ వారు ఫ్రాన్స్‌కు చెందిన 5వ సీడ్ థామ్ గిక్వెల్ మరియు డెల్ఫిన్ డెల్రూలాలను ఎదుర్కొంటారు. లక్ష్య జట్టు ముందుగానే నిష్క్రమించడంతో, ఇప్పుడు అందరి దృష్టి సాత్విక్ సాయిరాజ్ చిరాగ్ శెట్టి, అన్మోల్ ఖర్బ్ మరియు ఆయుష్ శెట్టి వంటి ఇతర భారతీయ ఆశావహులపైకి మళ్లింది,

# నేడు భారత్ కీలక పోరు




## ఆస్ట్రేలియాతో రెండో వన్డే
### ఇద్దరు స్టార్ ప్లేయర్స్‌పై వేటు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగే రెండో వన్డే మ్యాచ్‌కు టీమిండియా సిద్ధమైంది. ఈ రెండు జట్ల మధ్య ఈ నెల23న ఆడిలైట్ వేదికగా పోరు జరగనుంది. పెర్త్‌లో జరిగిన తొలివన్డేలో వర్షంకారణంగా అంతరాయం కలిగిన మ్యాచ్‌లో భారత జట్టు ఘోర పరాజయాన్ని చవిచూసింది. దీంతో అడిలైడ్‌లో టీమిండియా గెలవడం చాలా ముఖ్యం. ఇందులో ఓటమి చెందినట్లయితే భారత్ సిరీస్‌ను కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే బిసిసిఐ సెలక్టర్లు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్లేయింగ్ లెవెన్‌లో పలు మార్పులు చేశారు. తొలి వన్డేలో బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు ఓపెనింగ్ జోడీ శుభ్‌మాన్‌గిల్, రోహిత్ శర్మ కూడా మార్పులకు లోనయ్యే అవకాశం




ఉంది. తొలి వన్డేలో రోహిత్ లేదా గిల్ ఇద్దరూ పరుగులు చేయడంలో ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు, ఒత్తిడి రోహిత్‌పై ఉంది. రోహిత్‌ను జట్టు నుంచి తప్పించి అడిలైడ్‌లో జరిగే రెండో వన్డేకు యశస్వి జైస్వాల్‌ను ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. యశస్వి ప్రస్తుతం తన అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. ఇటువంటి పరిస్థితిలో రోహిత్‌ను తప్పించి, జైస్వాల్, గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించడం ద్వారా పెద్ద రిస్క్ తీసుకోనుంది. ఇక పెర్త్ వన్డేలో భారత్ ఓడిపోయినప్పుడు తలెత్తిన అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే కుల్దీప్ యాదవ్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో ఎందుకు చేర్చలేదు. టీమిండియా ఒక స్పెషలిస్ట్ బౌలర్‌కు బదులుగా ముగ్గురు ఆల్ రౌండర్లను ఎందుకు రంగంలోకి దించింది? కుల్దీప్‌ను ఎందుకు విశ్వసించలేదు? అనే ప్రశ్నలు తలెత్తాయి. అయితే కుల్దీప్ గురువారం జరిగే మ్యాచ్‌లో కూడా ఆడటం లేదని తెలుస్తోంది. అడిలైడ్ ఓవల్‌లో ఫాస్ట్ బౌలర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. దీంతో కుల్దీప్ మైదానంలోకి దిగడం కష్టమైంది. కుల్దీప్ మాత్రమే కాదు, మహమ్మద్ సిరాజ్ కూడా అడిలైడ్‌లో ప్రాక్టీస్ చేయలేదు. అందువల్ల, రెండవ వన్డేకు అతనికి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. దీని వలన ప్రసిద్ధ్ కృష్ణకు అవకాశం లభిస్తుంది. ఈ విధమైన మార్పులతో ఆస్ట్రేలియాతో జరిగే రెండో టెస్టులో భారత్ సిరీస్‌ను నిలుపుకోవచ్చని సెలక్టర్ల కమిటీ భావిస్తోంది.

ఆట

# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నం.1 బుమ్రా




### 17వ స్థానంలోకి సిరాజ్

**న్యూఢిల్లీ:** ఐసిసి పురుషుల టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా అగ్రస్థానంలో ఉన్న ఆధిక్యాన్ని పాకిస్తాన్‌కు చెందిన నోమన్ అలీ కేవలం 29 పాయింట్లకు తగ్గించాడు. దక్షిణాఫ్రికాపై పాకిస్తాన్ 93 రన్స్ తేడాతో విజయం సాధించిన మ్యాచ్‌లో నోమన్ 10 వికెట్లు తీయడంతో అతను 4 స్థానాలు ఎగబాకి మొత్తం 853 రేటింగ్ పాయింట్లతో 2వ స్థానానికి చేరుకున్నాడు. ఈ మేరకు బుధవారం పురుషుల ర్యాంకింగ్స్ విడుదలయ్యాయి. అలాగే భారత జట్టుకు చెందిన మరో ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ వన్డే ర్యాంకింగ్స్‌లో బలమైన పునరాగమనం చేశాడు. ఇటీవల ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన చేయడంతో ఏడాది తర్వాత తొలిసారిగా ర్యాంకింగ్స్‌లో 17వ స్థానంలో తిరిగి అడుగుపెట్టాడు. దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన తర్వాత అతని సహచరుడు షాహీన్ అఫ్రిది కూడా 3 మెట్లు ఎగబాకి 19వ స్థానానికి చేరుకున్నాడు. పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్లలో, మహ్మద్ రిజ్వాన్ 4 స్థానాలు ఎగబాకి 16కు, బాబర్ ఆజం 2 స్థానాలు ఎగబాకి 22కు, సల్మాన్ ఆఘా 8 స్థానాలు ఎగబాకి 30వ స్థానానికి చేరుకున్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఆదిల్ రషీద్ మూడు స్థానాలు ఎగబాకి మూడవ స్థానాన్ని దక్కించుకున్నాడు. వన్డే బౌలర్లలో పేసర్లు జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ కూడా మంచి ఫలితాలను సాధించారు. వరుసగా 10వ, 21వ స్థానాలకు ఎగబాకారు. వెస్టిండీస్‌పై స్థిరమైన ప్రదర్శన తర్వాత బంగ్లాదేశ్ స్పిన్నర్ మెహిదీ హసన్ మీరాజ్ ఆరు స్థానాలు ఎగబాకి 18వ స్థానానికి చేరుకున్నారు.

వాణిజ్యం

# ఐటి రంగానికి కొత్త ఊపు
### పెరుగుతున్న నియామకాలు!
### తొలి ఆరునెలల్లోనే 27 శాతం వృద్ధి



**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** భారత ఐటీ రంగానికి క్రమేపీ కొత్త ఊపు వచ్చింది. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఫ్రెషర్లకు ఇది నిజంగా మంచి పరిణామమే. ప్రాజెక్టులు పుంజుకోవడంతో కంపెనీలు మళ్లీ నియామకాల బాట పట్టాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి ఆరు నెలల్లో నియామకాలు ఏకంగా 27 శాతం పెరిగాయని మానవ వనరుల సేవల సంస్థ 'అడెకో ఇండియా' తన నివేదికలో వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి అర్ధభాగంతో పోలిస్తే ఈసారి నియామకాలు గణనీయంగా పెరిగాయి.

ముఖ్యంగా ఫ్రెషర్ల నియామకాలపై కంపెనీలు దృష్టి సారించడం సానుకూల పరిణామం. ఫ్రెషర్ల నియామకాలు గత ఏడాదితో పోలిస్తే 25 శాతం పెరిగాయి. అయితే, కంపెనీలు తమ నియామక వ్యూహాన్ని మార్చుకున్నాయి. కేవలం పేరున్న ఇంజనీరింగ్, టెక్నికల్ కళాశాలలకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి అధునాతన నైపుణ్యాలు ఉన్నవారికే అవకాశాలు కల్పిస్తున్నాయి.

గతంలో మాదిరిగా ఆఫర్ లెటర్ ఇచ్చి శిక్షణ ఇవ్వడం కాకుండా, అవసరమైన నైపుణ్యాలపై కాలేజీల్లోనే శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయని అడెకో ఇండియా డైరెక్టర్ సంకేత్ చెంగప్ప వివరించారు. నియామకాలతో పాటు ఉద్యోగుల జీతాల్లోనూ పెరుగుదల కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో ఐటీ ఉద్యోగుల జీతాలు సగటున 5 శాతం పెరిగాయి.

మరోవైపు, ఐటీ, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి ప్రత్యేక విభాగాల్లో నిపుణుల కొరత తీవ్రంగా ఉంది.

ఈ రంగాల్లో 45 నుంచి 50 శాతం వరకు నైపుణ్యం ఉన్నవారి కొరత ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గతంలో బెంగళూరు, హైదరాబాద్, పుణె వంటి పెద్ద నగరాలకే పరిమితమైన ఐటీ కంపెనీలు ఇప్పుడు విశాఖపట్నం, ఇండోర్, కోయంబత్తూర్ వంటి ద్వితీయ శ్రేణి నగరాలపైనా దృష్టి సారిస్తున్నాయి.

ఈ నగరాల్లో నియామకాలు 7 శాతం పెరిగాయి. అయినప్పటికీ, ఇప్పటికీ ప్రధాన నియామకాలు పెద్ద నగరాల్లోనే జరుగుతున్నాయి. సుమారు 50 ఐటీ కంపెనీల ఆర్థిక ఫలితాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించినట్లు అడెకో ఇండియా తెలిపింది.

### చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు
# ఎలాంటి అడ్డంకుల్లేవ్!
### స్పష్టంచేసిన బెల్జియం కోర్టు

**బ్రస్సెల్స్, అక్టోబరు 22:** పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతిలోని సెక్షన్లు 120బి, 201, 409, 420, 477ఎ కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది. ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31 ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని, బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉండదని తీర్పు స్పష్టం చేసింది.



అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు. బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని, వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది.




# రూపాయి క్షీణత కట్టడికి ఆర్బీఐ డాలర్ విక్రయాలు!

**ముంబయి, అక్టోబరు 22:** అంతర్జాతీయ పరిణామాలు, అమెరికా కఠిన నిర్ణయాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత పడిపోకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారు రూ. 67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయిన సంగతి తెలిసిందే. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. మార్కెట్లో డాలర్లకు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అటువంటి సమయంలో ఆర్బీఐ తన విదేశీ మారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దీనివల్ల మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జులై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది. దీంతో ఆర్బీఐ వద్ద ఉన్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. దీని విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ఈ ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.




# సత్యనాదెళ్లకు రూ.800 కోట్ల ప్యాకేజి

**రెడ్మండ్(యుఎస్ఎ), అక్టోబరు 22:** టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల వేతనం రికార్డుస్థాయిలో పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆయన ఏకంగా 96.5 మిలియన్ డాలర్ల (సుమారు రూ.800 కోట్లకుపైగా) వేతన ప్యాకేజీని అందుకున్నారు. గత దశాబ్ద కాలంలో ఆయన సీఈఓగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇదే అత్యధిక వేతనం కావడం విశేషం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో కంపెనీ సాధించిన అసాధారణ విజయాలకు గుర్తింపుగానే ఆయన జీతాన్ని భారీగా పెంచినట్లు తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం, నాదెళ్ల వేతనంలో అధిక భాగం షేర్ల రూపంలోనే ఉంది. ఆయన ప్రాథమిక వేతనం 2.5 మిలియన్ డాలర్లు కాగా, మిగిలిన 90 శాతం కంపెనీ షేర్ల రూపంలో అందుకోనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆయన 79.1 మిలియన్ డాలర్ల వేతనం అందుకున్నారు. ప్రస్తుతం టెక్నాలజీ ప్రపంచంలో ఏఐ ఒక పెను మార్పునకు కారణమవుతోందని, ఈ కీలక సమయంలో సత్య నాదెళ్ల, ఆయన నాయకత్వ బృందం మైక్రోసాఫ్ట్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపారని కంపెనీ బోర్డు వాటాదారులకు తెలియజేసింది. సత్య నాదెళ్ల నాయకత్వంలో మైక్రోసాఫ్ట్ షేరు విలువ ఈ ఏడాదిలోనే దాదాపు 23 శాతం పెరిగింది. ముఖ్యంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ వంటి పోటీదారులను అధిగమిస్తూ కంపెనీకి చెందిన అజూర్ క్లౌడ్ కంప్యూటింగ్ వ్యాపారం నిలకడగా వృద్ధి చెందుతోంది.

ఒకప్పుడు చిన్న స్టార్టప్‌గా ఉన్న ఓపెన్‌ఏఐలో ముందుచూపుతో పెట్టుబడులు పెట్టడం నాదెళ్లకు బాగా కలిసొచ్చింది. చాట్‌జీపీటీ సంచలనం సృష్టించడంతో మైక్రోసాఫ్ట్ ఆ సంస్థలో తన పెట్టుబడులను 10 బిలియన్ డాలర్లకు పైగా పెంచింది. సత్య నాదెళ్ల వ్యూహాత్మక నిర్ణయాల వల్లే మైక్రోసాఫ్ట్ క్లౌడ్, ఏఐ రంగాల్లో అగ్రస్థానానికి చేరింది. లింక్డ్ఇన్, గిట్‌హబ్, యాక్టివిజన్ బ్లిజార్డ్ వంటి కీలక సంస్థలను కొనుగోలు చేసి సాఫ్ట్‌వేర్, గేమింగ్, ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ రంగాల్లోనూ కంపెనీని విస్తరించారు.

# పండగ సీజన్‌లో రికార్డు గరిష్టానికి యుపిఐ పేమెంట్స్




**ముంబయి, అక్టోబరు 22:** పండగ సీజన్‌లో డిజిటల్ చెల్లింపులు సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు మునుపెన్నడూ లేనంతగా పెరిగి ఆల్‌టైమ్ రికార్డులను సృష్టిస్తున్నాయి. దీపావళి కొనుగోళ్ల జోరుతో యూపీఐ చెల్లింపుల వ్యవస్థ సరికొత్త మైలురాళ్లను అధిగమించింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం, అక్టోబర్ నెలలో యూపీఐ ద్వారా జరుగుతున్న సగటు రోజువారీ లావాదేవీల విలువ ఏకంగా రూ. 94,000 కోట్లకు చేరింది. సెప్టెంబర్ నెలతో పోలిస్తే ఇది 13 శాతం అధికం కావడం గమనార్హం. గత కొన్నేళ్లుగా నెలవారీగా చూస్తే ఇదే అత్యధిక వృద్ధి అని నిపుణులు చెబుతున్నారు. ఈ నెల ఇంకా వారం రోజులు మిగిలి ఉండగానే, యూపీఐ తన జీవితకాలంలోనే అత్యుత్తమ నెలవారీ ప్రదర్శనను నమోదు చేసే దిశగా దూసుకెళ్తోంది. దీనికి దీపావళి పండగతో పాటు ఇటీవల జీఎస్టీ రేట్లలో వచ్చిన మార్పులు కూడా కారణంగా నిలుస్తున్నాయి. ఈ నెల 20న దీపావళి సందర్భంగా చెల్లింపులు భారీగా పెరిగాయి. పండగకు ముందు రోజు యూపీఐలో ఒక్కరోజే 74 కోట్ల లావాదేవీలు జరిగి ఆల్‌టైమ్ రికార్డు సృష్టించాయి. ఈ నెలలో ఇప్పటివరకు సగటున రోజుకు 69.5 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. సెప్టెంబర్‌లోని 65.4 కోట్ల రికార్డును ఇది అధిగమించింది. సాధారణంగా నెల ఆరంభంలో జీతాలు, ఈఎంఐ చెల్లింపుల కారణంగా లావాదేవీలు ఎక్కువగా ఉండి, నెల మధ్యకు వచ్చేసరికి తగ్గుముఖం పడతాయి. కానీ, ఈసారి పండగ ప్రభావంతో ఆ ధోరణి మారింది. ఈ నెల 20 నాటికే, రోజువారీ లావాదేవీల విలువ ఆరుసార్లు లక్ష కోట్ల రూపాయల మార్కును దాటింది. సెప్టెంబర్‌లో ఈ ఘనత కేవలం మూడుసార్లే నమోదైంది. ఈ దూకుడు చూస్తుంటే, ఈ నెలలో మొత్తం లావాదేవీల విలువ తొలిసారిగా రూ. 28 లక్షల కోట్లు దాటుతుందని, గత రికార్డయిన రూ. 25 లక్షల కోట్ల మార్కును అధిగమిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం 23, అక్టోబర్ 2025


## స్పీకర్ అయ్యన్నపాత్రుడుని కలసిన టీడీపీ నూతన నాయకులు




నర్సీపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన పలువురు ముఖ్య నాయకులు బుధవారం ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్‌ని కలిసిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మన్, కౌన్సిలర్ ఆదిలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ గొలుసు నరసింహమూర్తి, వైసిపి సీనియర్ నాయకులు జి.నాగేశ్వరరావు ఉన్నారు. వారు తెలుగుదేశం పార్టీలో చేరిన సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు లండన్ పర్యటనలో ఉండటం వలన, అప్పుడు ఆయనను కలుసుకోలేకపోయారు. ఈ నేపథ్యంలో, స్పీకర్ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన అనంతరం బుధవారం వారంతా వచ్చి ఆయనను మర్యాదపూర్వకంగా 10వ పేజీలో

# బల్క్ పార్క్ వ్యతిరేక ఉద్యమం న్యాయమైనది

### చివరి వరకు మీతో ఉంటాం..-కేసులకు భయపడకండి.. రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుదాం..-ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు : బొత్స, కురసాల


10లో

# అట్టహాసంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ


10లో

### ఒకవైపు అభివృద్ధి -మరోవైపు సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు : మంత్రులు కొల్లు రవీంద్ర, అనిత -టిడిపిలో చేరిన జడ్పిటిసి కాకర దేవి

## ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఎల్ఆర్ఎస్- 2020ను సద్వినియోగం చేసుకోండి..

### నేటితో ముగుస్తున్న గడువు : వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

అనధికార లే అవుట్ల లో ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్య తరగతి ప్రజలకు.. వాటిని క్రమ బద్ధీకరిం చుకొనే అద్భుతమైన అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్- 2020 పథకంకి కొనసాగింపుగా కల్పిం చిందని వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ వెల్లడించారు. 2025 జూన్ 30లోపు రిజిస్ట్రేషన్ చేసుకొన్న మధ్యతరగతి ప్రజలకు ఈ అవకాశం కల్పించినట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవడం ద్వారా సులువుగా భవన నిర్మాణ అనుమతులు పొందవచ్చునని పేర్కొన్నారు. లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించబడ తాయని... కావున విధించిన గడువు గురువారంతో ముగుస్తోందని తెలిపారు. నిర్దేశిత దస్తావేజులు, సంబంధిత పత్రాలతో స్వయంగా గాని, లైసెన్స్ టెక్నికల్ పర్సన్ (ఎల్‌టీపీ) ద్వారా కానీ దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ తెలియజేశారు.

## ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం.. సురక్షితమైన తాగునీరు అందాలి

### అధికారులకు శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ చైర్మన్ రఘురామ కృష్ణరాజు ఆదేశాలు

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం.. సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏపీ రాష్ట్ర శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్, డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు ఆదేశించారు. ప్రజల ఆరోగ్యపై ప్రభావం లేని విధంగా అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించాలని, కల్తీలేని ఆహారం అందించాల్సిన నైతిక బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని పేర్కొన్నారు. అలాగే హీమోఫీలియా వ్యాధిగ్రస్తులను ప్రత్యేకంగా పరిగణించి మెరుగైన రీతిలో వైద్య సేవలను అందించాలని వైద్య అధికారులను 10వ పేజీలో



## వియత్నాంలో 'పర్యాటక' ఒప్పందాలు

### ఏపీ టూరిజం ఫోరం, టూర్స్ అండ్ ట్రావెల్స్ సంఘం తరపున కె.విజయ్ మోహన్ ఒప్పంద సంతకాలు -దనాంగ్ టూరిజం సంఘంతో చారిత్రక భేటీ





విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

వియత్నాంలోని దనాంగ్లో మరో చారిత్రక పర్యాటక ఒప్పందం కుదిరింది. ఏపీ టూరిజం ఫోరం, టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ల తరపున ఆయా సంఘాల అధ్యక్షులు కె. విజయ్ మోహన్ దనాంగ్ టూరిజం సంఘంతో జరిగిన పలు కీలక ఒప్పందాలపై సంతకాలు కూడా చేశారు. గతానికి భిన్నంగా జరిగిన ఈ కీలక భేటీలో ఏపీ టూరిజం ఫోరం ఏపీలోని పలు పర్యాటక ప్రాంతాలపై చర్చ జరిగింది. ఏపీలోని బుద్ధిజం పర్యాటక ప్రాంతాలపై ఇప్పటికే దనాంగ్ ఆసక్తి కనబరుస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా విజయ్ మోహన్ మాట్లాడుతూ ఏసియన్ దేశాల్లో ఉన్న 280మిలియన్ బుద్ధిస్ట్ ప్రాంతాలకు సంబంధించిన కీలక ప్రకటనను దనాంగ్ టూరిజం సంఘం ముందు ఉంచామన్నారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా విజయ్‌మోహన్ ధన్యవాదాలు తెలియజేశారు. తనకు కీలక బాధ్యతలప్పగించిన సర్కార్‌కు పర్యాటక పరంగా తమ సంఘాల నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఏపీ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ తో పాటు ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఒప్పందం సమయంలో వియత్నాం నేషనల్ అథారిటీ ఆఫ్ టూరిజం చైర్మన్ ఎన్లల్మాన్ ట్రంగ్ ఖాన్, దనాంగ్ సాంస్కృతిక శాఖ డిప్యూటీ డైరెక్టర్ టాన్ వాన్, వియత్నాం టూరిజం సంఘం చైర్మన్ వూతేబిన్, దనాంగ్ టూరిజం అసోసియేషన్ చైర్మన్ కావో ట్రిదంగ్లు ఉన్నారు. దనాంగ్ టూరిజం శాఖ డైరెక్టర్ ట్రడింగ్ థి హాంగ్ హాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం చరిత్రలోనే నిలిచిపోనుందని విజయ్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. వియత్నాంలో జరిగిన పలు కీలక అంశాల్ని త్వరలోనే ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.

## స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలి

### ఆనందపురం టీడీపీ కమిటీ ప్రమాణ స్వీకారంలో గంటా


10లో

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



### 39వ వార్డు ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి'లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ వెల్లడి

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ వెల్లడించారు. బుధవారం ఉదయం 39వ వార్డు సాధిఖానా వద్ద జనవాణి కార్యక్రమం 11వ పేజీలో


## అల్పపీడనం పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### రానున్న రెండు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు -జిల్లా, డివిజన్, మండలం స్థాయిలో కంట్రోల్ రూము ఏర్పాటు : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్


10లో

## 'గ్రేటర్' పరిధిలో ఎన్‌హెచ్-5 ఇంజనీర్లకు సెల్యూట్!

### భారీ వర్షంలోనూ బీటీ రోడ్డు వేసేస్తారండోయ్ - కొత్త టెక్నాలజీ కనిపెట్టిన ఇంజనీర్లు



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఏ టెక్నాలజీ కొనుక్కున్నారో.. తెలియదు కానీ.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారేమో.. మన ఎన్‌హెచ్-5 ఇంజనీర్లు. భారీ వర్షాల్లోనూ బీటీ రోడ్లు వేస్తున్నారంటే చిన్న విషయం కాదు. మహా విశాఖ పరిధిలోని మద్దిలపాలెం జంక్షన్‌లో వున్న ఎన్‌హెచ్-5 రోడ్డులో వర్షంలో కూడా బీటీ రోడ్డును వేసేశారు. ఎవడబ్బ సోమ్ము.. స్వంత సొమ్ము కాదు కాదండోయ్. కోట్లాది రూపాయలను వెచ్చించింది.. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో వున్న రోడ్లన్నీ సుందరంగా 11వ పేజీలో

## మాలధారణ చేసిన స్వాములకు కైంకర్యం

### ఈస్ట్ బాబా ఆలయంలో ప్రారంభమైన అల్పాహారం


10లో

## ఫోర్స్ ఫుల్‌గా విశాఖ సైబర్ క్రైమ్ పోలీస్ వింగ్

### క్రికెట్ బెట్టింగ్‌లపై ఉక్కుపాదం -బెట్టింగ్ ముఠా సహాయకులు అరెస్టు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర సైబర్ క్రైమ్ పోలీసులు ఫోర్స్ ఫుల్‌గా ముందుకు దూసుకుపోతున్నారు. నేరస్తులు ఎక్కడున్నా కనిపెట్టి కటకటాల వెనక్కు నెడుతున్నారు.. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి ఆ ముఠా కార్యకలాపాలకు చెక్కు పెడుతున్నారు. తాజాగా క్రికెట్ బెట్టింగ్ ముఠా సహాయకులను చాకచక్యంగా అరెస్ట్ చేశారు. క్రికెట్ బెట్టింగ్ కేసులో ఇది వరకే కొంత మంది ముద్దాయిలని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించిన సంగతి తెలిసిందే. తాజాగా 10వ పేజీలో

## ఎముకలు బలహీనపడితే ప్రమాదమే


10లో

## ఏపీఈపీడీసీఎల్‌లో నూతన విద్యుత్ కనెక్షన్ విధానం

### 'ఈజీ ఆఫ్ లివింగ్'లో భాగంగా కొత్త విద్యుత్ కనెక్షన్ ఛార్జీల సరళీకరణ -రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన ఛార్జీలు -పారదర్శకతతో కూడిన సత్వర సేవలు :ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి


10లో



## కార్తీక్ మాసానికి సిద్ధమవుతున్న మృత్యుంజయస్త్రాలయం



విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

పెద్ద వాల్తేరు శ్రీ అసంఘానందాశ్రమంలో మృత్యుంజయ స్వరాలయం కార్తీక మాసం సందర్భంగా దేవాలయం రంగులతో ముస్తాబ్ చేయిస్తున్నారు. ఆశ్రమ అధ్యక్షులు విష్ణుసేవా నందగిరి స్వామి ఆశీస్సులతో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ఎం వి శ్రీనివాస్‌రెడ్డి, సహాయకార్యదర్శి కాగితాల సత్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కార్తీక్ మాసంలో భక్తులు తాకిడి సందర్భంగా భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఆలయంలో భక్తులే స్వయంగా అభిషేకం చేసుకోవటం ఒక విశేషం భక్తుల నుంచి ఎటువంటి రుసుము తీసుకోకుండా సేవా భావంతో ప్రతి ఒక్కరికి భగవంతుని దర్శించుకొని అభిషేకించుకునే ఏర్పాట్లు ఆలయ ధర్మకర్తలు నిర్వహిస్తున్నారు ఈకార్యక్రమాన్నిటికి భక్తులు వచ్చి స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరుకుంటూ శ్రీమృత్యుంజయ స్వరాలయ కమిటీ కోరారు.

## మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభం

### ఎరుమేలి అయ్యప్ప అన్నదాన సమారాధన సేవా ట్రస్ట్



విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఎరుమేలి అయ్యప్ప అన్నదాన సమారాధన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రజ్యోతి ప్రెస్ పక్కన పోర్టు హాస్పిటల్ ఎదురుగా ఖాళీ స్థలంలో ప్రతీ ఏటా లాగే ఈ ఏడాది కూడా అయ్యప్ప, భవాని మాల ధరించిన దీక్ష స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం బుధ వారం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఋషి పీఠం అధిపతి శ్యామ్, నృసింహ భాస్కర్ జ్యోతిష్యాలయ భాస్కర్ శర్మ, ప్రముఖ పత్రిక వీరభద్రరావు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. దాతలు కూడా ఈ కార్యక్రమానికి అన్ని విధాల సహకరిస్తున్నారని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## బల్క్ పార్క్ వ్యతిరేక ఉద్యమం న్యాయమైనది..

(నక్కపల్లి–ప్రభాతవార్త)

బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రక్రియ నిలుపుదల చేసుకోవాలని మండలంలోని రాజయ్యపేట వేదికగా మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ఆందోళన న్యాయబద్ధమైనదని, మీరు చేస్తున్న ఆందోళనకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయిలో సంపూర్ణ మద్దతు ఇస్తుందని, ఎవరు దేనికి భయపడవద్దని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, రాష్ట్ర శాసన మండల ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మీరు చేస్తున్న పోరాటానికి పూర్తిస్థాయిలో మద్దతు తెలిపేందుకు మీ వద్దకు రావడం జరిగిందని ఆయన అన్నారు. ముందుగా జడ్పిటిసి గోసల కాసులమ్మ, మహిళా మత్స్యకార నాయకులు బొందు రాజేశ్వరి, పిక్కి పైడితల్లి, ఎరుపల్లి నగేష్ లు మాట్లాడుతూ మత్స్య సంపదని ఇప్పటికే పాడు చేసుకున్నామని, ఈ కంపెనీ వస్తే పూర్తి స్థాయిలో మేము బ్రతకాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, వాళ్ళు చేసిన మోసానికి ఈనాడు పస్తులతో ఉన్నామని, ప్రాణాలైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, వెనకకు తగ్గే ప్రసక్తే లేదని ,ఈ పరిశ్రమల కారణంగా గంధం వాసన పోయి మురికి వాసన వస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో బల్క్ డ్రగ్స్ పార్క్ రావడానికి వీలు లేదని వారి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ మీరంతా ధైర్యంగా ఉండండి అని చెప్పారు. ప్రభుత్వాలు ఉండేది ప్రజలు కాపాడానికే తప్ప వారికి నష్టం కలిగించే విధంగా వ్యవహరించడం మంచిది కాదని అన్నారు. ప్రజలంతా ముక్తకంఠంతో వద్దంటూనే కంపెనీ ఎందుకు పెట్టాలని చూస్తున్నారో అర్థం కావడం లేదని ,గతంలో ప్రజలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుని ఎస్సీ జడ్ లు పెట్టమని, రామ్కీ, ఎయిర్పోర్టు తీసుకొచ్చామని గుర్తు చేశారు. ప్రస్తుత నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర హోం మంత్రి బల్క్ పార్క్ విషయమై ప్రజల అభిప్రాయాలను గౌరవించాల్సిన అవసరం ఉందని, అవసరమైతే ఇంటింటికి వెళ్లి అభిప్రాయాలు తెలుసుకోవాలని అన్నారు. న్యాయబద్ధంగా ప్రజలు చేస్తున్న పోరాటాన్ని తెలుసుకునేందుకు వస్తున్న నాయకులకు అడుగడుగున పోలీసులు పెట్టడం సంఘవిద్రోహ శక్తుల్లాగా, టెర్రరిస్టులు లాగా, నక్సలైట్లు లాగా చూడడం ఎంతవరకు న్యాయబద్ధమని, ఇది రాజ్యాంగబద్ధమైన పద్ధతేనని ప్రశ్నించారు. కొద్దిరోజులు ఆగండి ఈ దుర్మార్గమైన పరిపాలనకు అంతం పలికి రోజులు ఉన్నాయని, మీరందరు కోరుకునే జగనన్న ప్రభుత్వం వస్తుందని అన్నారు. అన్యాయంగా మీ మీద పెట్టిన కేసులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి బాధ్యత వహిస్తాదని, రాజకీయంగా చెబుతున్న మాట కాదని 2029లో వైఎస్ఆర్ ప్రభుత్వం వస్తుందని, అన్ని కేసులు కొట్టివేయబడతాయని చెప్పారు. మీ పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని, మీరు చేస్తున్న పోరాటం ఉపమాక వెంకటేశ్వర స్వామి చూస్తున్నారని, బాధ్యులైన వారికి శిక్ష తప్పదని, మీ కోరికలు వెనుక న్యాయం ఉందని, ఆ కోరికలు నెరవేరేవరకు మీకు అండగా ఉంటామని బొత్స అన్నారు. ఈ మాట వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పి రమ్మన్నారని ,కొద్ది రోజుల్లో జగన్ తీసుకొస్తామని బొత్స హామీ ఇచ్చారు. రాష్ట్ర మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ ప్రస్తుత హోం మంత్రి అప్పట్లో ప్రతిపక్షంలో ఉండి బల్క్ పార్క్ విషయం మీద చెప్పిన మాటలు ఇక్కడ ఏమయ్యా అని ప్రశ్నించారు. జగన్ పేదల పక్షాన ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దల పక్షాన ఉంటారని ఇది తన నైజం అని ఎద్దేవా చేశారు. 2029 లో వైకాపా ప్రభుత్వం వస్తుందని, పెట్టిన అన్ని కేసులు తీసేస్తామని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ బల్క్ పార్క్ కోసం నర్సీపట్నం వచ్చిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కలిసిన సందర్భంలో వారి పోరాటానికి మద్దతు పలకమని, వారి పక్షాన మనం ఉంటామని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటారని చెప్పమని ఉమ్మడి విశాఖ జిల్లా ప్రతినిధులందరినీ మీ వద్దకు పంపించడం జరిగిందని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కంబాల జోగులు మాట్లాడుతూ బల్క్ పార్క్ కారణంగా 50 కిలోమీటర్ల పొడవున ఉన్న మత్స్యకార గ్రామాలు పూర్తిస్థాయిలో నష్టపోతాయని అన్నారు. వారితోపాటు మత్స్యకారుల దీక్ష శిబిరం వద్దకు మాజీ ఎంపీ డాక్టర్ సత్యవతి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ జల్లు సుభద్ర ,మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, కన్నబాబు రాజు, పెట్ల ఉమా శంకర గణేష్, చెంగల వెంకటరావు, శోభ హైమావతి, మాజీ ఎమ్మెల్సీ వివి సూర్యనారాయణ రాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పెద్దలు కేకే రాజు, కోలా గురువులు, రమాదేవి ,చిక్కాల రామారావు, బొడ్డేడ ప్రసాద్, జాన్ వెస్లీ ,వీసం రామకృష్ణ ,జిల్లా మహిళా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్ల బాబురావు, సూర్యకాంతం గోవిందు, గొర్ల గోవిందు, కొప్పిశెట్టి హరిబాబు, ఎల్లేటి సత్యనారాయణ, ధని శెట్టి బాబూరావు ,జగత శ్రీను, వీసం రాజు, ముద్దు శ్రీను, సుందర లత, మాత గురునారాయణ, పలువురు మత్స్యకారులు ఉన్నారు.

## మాలధారణ చేసిన స్వాములకు కైంకర్యం

విశాఖపట్నం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

కార్తీకమాసం సందర్భంగా మాలధారణ చేసిన స్వాములకు ఈస్ట్ బాలా జీ ఆలయంలో స్వాములకు ఉదయం అల్పాహారం (టిఫిన్)తో బాటు భోజనం నిత్యాన్నదానం ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా కార్తీకమాసం అంతా అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు ఈ ప్రసాదాన్ని అందజేస్తున్నారు. బుధవారం కార్తీకం ప్రారంభసందర్భంగా అల్పాహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వాములు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఆలయ సిబ్బంది కోరారు.

## రూ.29 లక్షలతో కొండయ్యవలసలో మల్టీపర్పస్ హాలు నిర్మాణ పనులు

### ప్రారంభించిన 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్



అగనంపూడి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

కొండయ్య వలస గ్రామ శ్రీ సీతారామాలయం ప్రాంగణంలో గత ప్రభుత్వం హయాంలో ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ 20 లక్షల జీవీఎంసీ నిధులతో మల్టీపర్పస్ హాలు నిర్మాణ పనులు ప్రారంభించిన ఆ పనులు అసంపూర్తిగా ఉండిపోవడంతో రెండో విడత శ్రీమతి ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు సహకారంతో మరో 29 లక్షల నిధులు జీవీఎంసీ మంజూరు చేయగా మల్టీపర్పస్ హాలు అసంపూర్తి నిర్మాణ పనులు శ్రీమతి ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ ప్రారంభించారు. కార్పొరేటర్ దంపతులను కొండయ్య వలస గ్రామ ప్రజలు సన్మానం చేసి హర్షం వ్యక్తపరిచారు. 85వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు బొండా చందు రమేష్ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీఈపీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ జనసేన పార్టీ నాయకులు విందుల వెంకటరమణ టీడీపీ నాయకులు వద్దది శ్రీనివాసరావు బీజేపీ నాయకులు కోసూరి తాతారావు ఏరియా అసంబ్లీ ప్రసాద్ కమిటీ సభ్యులు డొక్కా రమేష్ ప్రసాద్ పెద్దలు బలిరెడ్డి శీను విందుల వరహాలు సాయిని సన్యాసిరావు బోండా ఈశ్వరరావు డాక్టర్ గుడే సుశీల గజేంద్ర తిలక్ కూటమి మహిళా నాయకురాలు మేడిశెట్టి పద్మ యు గీత అన్నపూర్ణ రావాద శిరీష, కొండయ్య వలస గ్రామ పుర ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖ పోలీసుల చర్యలతో తగ్గిన వాయు కాలుష్యం

### అనధికార బాణసంచా నిల్వలకు, అమ్మకాలకు, కొనుగోళ్లకు దూరముగా ఉండాలి -ప్రతి ఏటా పర్యావరణహిత గ్రీన్ క్రాకర్స్ తో దీపావళి వేడుకలు చేసుకోవాలి : విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ పోలీసులు తీసుకున్న చర్యల కారణంగా ఈ ఏడాది వాయు కాలుష్యం బాగా తగ్గినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రకటనలో పేర్కొన్నారు..విశాఖ నగర వాసులు ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకున్న ఈ సంవత్సర దీపావళి వేడుకలలో గత మూడు సంవత్సరాల కంటే చాలా తక్కువ వాయు కాలుష్యం నమోదు కావడం నగర వాసుల ఆరోగ్యానికి పాటూ పర్యావరణానికి ఎంతో మేలు కలిగించే అంశం అన్నారు. అనధికార బాణసంచా సామాగ్రి, అక్రమ ముందుగుండు నిల్వల పై నిరంతరం దాడులు జరిపి, నగర ప్రజలు నకిలీ మందు గుండు సామాగ్రి కాకుండా పర్యావరణహిత గ్రీన్ క్రాకర్స్ మాత్రమే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం వలన తక్కువ వాయు కాలుష్యం నమోదు కావడానికి కారణం అన్నారు.ఈ దీపావళి సందర్భముగా కమిషనరేట్ పరిధిలో ప్రతీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లకు వారి, వారి స్టేషన్ పరిధిలలో అనధికార (లైసెన్స్ లేని) బాణసంచా సామాగ్రి, నాన్-గ్రీన్ క్రాకర్స్ పై మెరుపు దాడులు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయటమే కాకుండా ప్రత్యేకముగా నగర టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ లకు తగు ఆదేశాలు జారీచేసి, నగర వ్యాప్తంగా నాన్-గ్రీన్ క్రాకర్స్ ను నిర్మూలం చేసే నిమిత్తం దాడులు నిర్వహించారు..అనధికార (లైసెన్స్ లేని) బాణసంచా సామాగ్రి, నాన్-గ్రీన్ క్రాకర్స్ పై దాడులు జరిపి 39 కేసులు నమోదు చేసి, రూ. 7,62,892లు గల 743 బాణసంచా సామాగ్రి ప్యాకెట్లను సీజ్ చేసినట్లు తెలిపారు. తద్వారా ఈ సంవత్సరం దీపావళి తర్వాత, గత మూడు సంవత్సరాల కంటే తక్కువగా నగరంలో వాయు కాలుష్యం నమోదు కావడం గమనార్హం అన్నారు. ఈ సంవత్సరం మాదిరి గానే, ప్రతి సం వత్సరం దీపావళిని ఆనందోత్సాహాలతో జరుపుకుంటూ, అనధికార (లైసెన్స్ లేని) బాణసంచా నిల్వలకు, అమ్మకాలకు, కొనుగోళ్లకు దూరంగా ఉండి పర్యావరణహిత గ్రీన్ క్రాకర్స్‌తో దీపావళి వేడుకలు చేసుకోవాలన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుని కలసిన ..

9వ పేజీ తరువాయి ..

కలుసుకున్నారు. ఈ సందర్భంగా, స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, పార్టీలోకి నూతనంగా చేరిన నాయకులను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. నర్సీపట్నం అభివృద్ధి ధ్యేయంగా అందరం కలిసి పనిచేద్దామని, నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధి తనకు ముఖ్యమని గౌరవ స్పీకర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయలు విజయ్, టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం..

9వ పేజీ తరువాయి ..

ఆదేశించారు. వివిధ ఫిర్యాదుల పరిశీలనలో భాగంగా శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ బుధవారం జిల్లాలో పర్యటించింది. ఛైర్మన్ రఘురామ కృష్ణరాజుతో పాటు, సభ్యులు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణ హాజరై జిల్లా కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ అంశాలపై సమీక్షించారు. ముందుగా వైద్యారోగ్య శాఖ పరిధిలోని అంశాలపై సమీక్షించిన కమిటీ వివిధ అంశాలపై వైద్యాధికారులను ఆరా తీసింది. ఈ క్రమంలో కేజీహెచ్‌లో హీమోఫీలియా వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవలు, ధృవీకరణ పత్రాలు అందజేత, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం చేపడుతున్న చర్యలు, ఎన్టీఆర్ వైద్య సేవలపై కేజీహెచ్ సూపరింటెండెంట్ ఐ.వాణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీకి వివరించారు.

### ప్రజలకు కల్తీలేని ఆహారం అందించాలి.. తనిఖీలు విస్తృతం చేయాలి

ఫుడ్ సేఫ్టీ విభాగంలో జరిగే కార్యకలాపాలు, చేపడుతున్న చర్యలపై సమీక్షించిన కమిటీ వివిధ అంశాలను సమావేశంలో ప్రస్తావించింది. స్టార్ హోటల్ నుంచి వీధిలో ఉండే చిన్నచిన్న హోటళ్ల వరకు అన్నింటా ఆహారం కల్తీ జరుగుతున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని కమిటీ సభ్యులంతా అధికారుల మందు ప్రస్తావించారు. ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సభ్యులు సూచించారు. ఛైర్మన్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు అప్రమత్తంగా ఉంటే ప్రజల ఆరోగ్యానికి భరోసా ఉంటుందని, వారికి మంచి ఆహారం, తాగునీరు అందుతాయని అభిప్రాయపడ్డారు. ఇటీవల కురుపాం వసతి గృహంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టాలని, విరివిగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, శాసన సభ డిప్యూటీ సెక్రటరీ కె.రాజాకుమార్, వైద్యారోగ్య శాఖ డిప్యూటీ స్పీకర్ ఎస్. శోభిత, విశాఖ, అనకాపల్లి జిల్లాల ఫుడ్ సేఫ్టీ విభాగ అధికారులు, వైద్యారోగ్య శాఖ అధికారులు తపాల్గొన్నారు.

## అల్పపీడనం పట్ల జిల్లా యంత్రాంగం...

అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

అల్పపీడనం పట్ల జిల్లా యంత్రాంగాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అప్రమత్తం చేశారు. రానున్న రెండుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు జిల్లా యంత్రాంగాన్ని సంసిద్ధం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు డివిజన్, మండలం స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, కౌంటర్ రూమ్ నెంబర్లను ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమాజంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్పి, సీహెచ్ డబ్ల్యులతో సహా ఎవరూ ప్రధాన కేంద్రాన్ని విడిచి వెళ్లరాదని ఆమె ఆదేశించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన 125 గ్రామాల లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, రాకపోకలకు యిబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, స్లాబ్‌లు పడిపోయే అవకాశం ఉన్న భవనాలు, మట్టి ఇళ్లులో ఉన్న వాటిని సురక్షిత భవనాల్లోకి మార్చాలని ఆయన ఆదేశించారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్ సిబ్బంది చెరువులు, అనకట్టలు తనిఖీ చేయాలన్నారు. సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, గేట్లు, లాకులు తనిఖీ చేసి సక్రమంగా పనిచేసేటట్లు చూడాలని, అవుట్ ఫ్లో సక్రమంగా ఉండే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఏం జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, జిల్లా సివిల్ సప్లై అధికారి మూర్తి, పంచాయతీ అధికారి సందీప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ..





(నక్కపల్లి, ప్రభాతవార్త)

గత ప్రభుత్వంలో గ్రామాలు ఎలాంటి అభివృద్ధి జరగలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది నెలల్లోనే పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బలంగా అడుగులు వేస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర ,రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎస్ రాయవరం మండలం అడ్డు రోడ్డు పాత మార్కెట్ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో అట్టహాసంగా ప్రారంభించారు. టిడిపి వర్ధిల్లాలి.. జోహార్ ఎన్టీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అడ్డు రోడ్డు జంక్షన్ వద్ద జరిగిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఆనాడు ఎన్టీఆర్ పేద ,బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆలోచించారని అదే కోవలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందడుగు వేస్తున్నారని టిడిపి అంటే పేదల పార్టీ అని అన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఫించన్ లు 2 వేలు నుండి 3 వేలు చేయడానికి జగన్ కు ఐదు సంవత్సరాలు పడితే సీఎం చంద్రబాబు మాత్రం ఒకేసారి 1000 రూపాయలు పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర లకు అడ్డురోడ్డు జంక్షన్ వద్ద పార్టీ శ్రేణులు ,మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం ,రాష్ట్ర పార్టీ నాయకులు వినోద్ రాజు, గుర్రం రామకృష్ణ ,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. యస్.రాయవరం గ్రామంలో మంత్రులు పర్యటించారు. గ్రామ ప్రజలు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. యస్. రాయవరంలో మంత్రులు ముందుగా మహాకవి గురజాడ అప్పారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జరిగిన బహిరంగ సభలో హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం దిశగా రాష్ట్రం ముందుకు వెళ్తోందని తెలిపారు. అర్హులందరికీ మూడు సెంట్ల స్థలం త్వరలో ఇవ్వనున్నామని, పాయకరావుపేట నియోజకవర్గంలోనే లక్ష ఉద్యోగాలు కల్పించనున్నామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో బల్క్ డ్రగ్ పార్క్ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. అప్పుడు పాలాభిషేకాలు చేసి, ఇప్పుడు ధర్నాలు చేయడం విచారకరమని అన్నారు. ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలన్నారు. ప్రజల మధ్య కుల, మత చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, మెడికల్ కాలేజీల అంశంపై తప్పుడు ప్రచారం జరుగుతోందని విమర్శించారు. వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన జడ్పిటిసి కాకర దేవికి బొలిశెట్టి గోవిందు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం నాయకత్వంలో టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమెతోపాటు పలువురు వైసిపీ నుంచి టిడిపిలో చేరారు. యస్.రాయవరంలో జూనియర్ కాలేజ్ మంజూరు అయినట్లు మంత్రి ప్రకటించారు. ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, జనసేన పాయక రావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, ఎన్డియే కూటమి నాయకులు అల్లు నరసిం హమూర్తి, నల్లల వెంకటరాజు, నవీన్ రాజు, కందుల వెంకటేశ్వరరావు, కొణతాల శ్రీను, కురుందాసు నూకరాజు, కోన అప్పలరాజు, సోమిరెడ్డి రాజు, కర్రి చందు, గింజల లక్ష్మణరావు, చించెలుపు పద్దు ,కార్యకర్తలు, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్‌లో నూతన విద్యుత్ కనెక్షన్ విధానం

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీలో విద్యుత్ వినియోగదారులకు పారదర్శకతతో కూడిన సత్వర సేవలు అందించేందుకు ఏపీఈఆర్సీ నియమావళికి అనుగుణంగా కొత్త విద్యుత్ కనెక్షన్ విధానాన్ని తీసుకురావడం జరిగిందని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, వేగంగా, సులభంగా పొందే విధంగా చేయాలనే లక్ష్యంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు "ఈజీ అఫ్ లివింగ్ " కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సింప్లిఫికేషన్ అఫ్ ప్రొసీజర్స్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ప్రక్రియను సులభతరం చేయడం, ఛార్జీల అమలులో పారదర్శకతను తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఎలక్ట్రిసిటీ (రైట్స్ అఫ్ కన్స్యూమర్స్) రూల్స్, 2020 కు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏ పీ ఈ ఆర్ సీ) 2013 నాటి రెగ్యులేషన్స్ లో అవసరమైన సవరణలు చేసిందని సీఎండి తెలిపారు. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అన్ని సర్కిళ్లలో ఒకే విధమైన, పారదర్శక ఛార్జీలను అమలు చేయనున్నామని సీఎండీ తెలిపారు. ఫీల్డ్ ఇన్స్పెక్షన్లు, ఎస్టిమేట్ తయారీ అవసరం లేకుండా వేగవంతమైన సేవలు అందించడం వలన వినియోగదారులు ముందుగానే కనెక్షన్ ఛార్జీలపై స్పష్టమైన అవగాహన పొందగలరని తెలిపారు. ఈ విధానం ద్వారా వినియోగదారులు ఎవరి మీదా ఆధారపడవలసిన అవసరం ఉండదన్నారు. ఏపీఈఆర్సీ కొత్త నియమావళి అమలుతో విద్యుత్ కనెక్షన్ జారీ ప్రక్రియ మరింత సరళంగా, పారదర్శకంగా, వేగవంతంగా మారనుందని సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు. ఈ కొత్త విధానంలో భాగంగా 150 కిలోవాట్ల వరకు ఉన్న కనెక్షన్లకు ఫిక్సడ్ కనెక్షన్ ఛార్జీలు నిర్ణయించబడ్డాయని ఆయన పేర్కొన్నారు. సైట్ ఇన్స్పెక్షన్, ఎస్టిమేట్ తయారీలపై ఆధారపడకుండా, సగటు కనెక్షన్ ఖర్చు ఆధారంగా ఈ ఛార్జీలు నిర్ణయించబడతాయని తెలిపారు. అలాగే 1 కి.మీ పరిధిలో ఇప్పటికే విద్యుదీకరణ జరిగిన ప్రాంతాల్లో, 150 కిలోవాట్ల వరకు లోటెన్షన్ (ఎల్ టీ) విద్యుత్ కనెక్షన్ కోరే వినియోగదారులు ఈ స్థిర ఛార్జీలకు అర్హులని తెలిపారు. 1 కి.మీ దూరానికి మించి ఉన్న ప్రాంతాలకు, కొత్త లేఅవుట్ల విద్యుదీకరణకు, వ్యవసాయ మరియు అనుబంధ కనెక్షన్లకు, అండర్‌గ్రౌండ్ కేబులింగ్ అవసరమయ్యే సందర్భాలలో ఈష్టి ఛార్జీలు వర్తించవన్నారు. అప్లికేషన్ ఫీజు, సెక్యూరిటీ డిపాజిట్ వంటి ఇతర రుసుములు మాత్రం ప్రస్తుత నియమావళి ప్రకారం కొనసాగుతాయని తెలిపారు..

## స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలి

ఆనందపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కూటమిని గెలిపించుకుని సత్తా చాటాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కొత్తగా ఎంపికైన టీడీపీ ఆనందపురం మండల కమిటీతో బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా తర్లువాడలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో 26 పంచాయతీల్లో ప్రతి పంచాయతీలోనూ తనకు మెజారిటీ ఇచ్చిన విధంగానే ఏకపక్ష ఫలితాలు తీసుకు రావాలని పిలుపునిచ్చారు. గూగుల్ డేటా సెంటర్ రాకతో మండలంలోని తర్లువాడ పేరు ప్రపంచమంతా మార్మోగిపోతోందని గంటా చెప్పారు. భూములు తీసుకునే కంపెనీతో పాటు భూమిలిచ్చిన రైతులు కూడా ఆనందంగా ఉండాలని.. దీని కోసం అవసరమైతే ప్రభుత్వ పాలసీ మార్చడానికి కూడా సిద్ధమని తర్లువాడ పరిహారం విషయంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. గూగుల్ డేటా సెంటర్ కోసం భూముల్ని కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం సహా ఉద్యోగాలు.. ఉపాధి.. ఇళ్ల స్థలాలు.. ఇస్తామని తెలిపారు. నోటిఫికేషన్ ఇచ్చిన భూముల పరిహారాన్ని పెంచడం జరగదని, ప్రత్యేక కేసుగా పరిగణించి తర్లువాడలో ప్రభుత్వం పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. గంభీరం ఐ.ఐ.ఎం. భూసేకరణ పరిహార విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, సిఫీ, సత్వా వంటి కంపెనీల రాకతో విశాఖ ఐటీ హబ్‌గా మారనుందని చెప్పారు.కూటమి ప్రభుత్వం షరతులు లేని సంక్షేమం అందిస్తుందన్నారు. ఆనందపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుంచి తర్లువాడ జంక్షన్ వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు, కోరాడ రమణ, సరగడ అప్పారావు, కూటమి నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, ఎర్ర రాజు, కె. శ్రీకాంత్ రాజు, కర్రి శ్రీనివాస్, గంగ్రెడ్డి సోమ్ బాబు, పాండ్రంగి అప్పలరాజు, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, లొడగల అప్పారావు, కాకర రమణ, బంకు రాజు, నాగోతి సత్యనారాయణ, కసిరెడ్డి దామోదరరావు, వాండ్రాసి అప్పలరాజు, చెట్టిపల్లి గోపీ తదితరులు పాల్గొన్నారు.

## ఎముకలు బలహీనపడితే ప్రమాదమే

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

శరీరంలో ఎముకలు బలహీనపడితే శరీరంలో లైకల్యాలకు దీరితీసే ప్రమాదం ఉందని గీతం ఆసుపత్రి (జిమ్సర్) వైద్యనిపుణులు పేర్కొన్నారు. ఆస్టియోపోరోసిస్‌గా వైద్యపరిభాషలో పిలిచే ఎముకల వ్యాధిపై గీతం ఆసుపత్రి (జిమ్సర్) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ప్రసంగించారు. గీతం ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగం నిపుణుడు డాక్టర్ హరీష్ మాట్లాడుటూ ఏటా తమ విభాగంలో చికిత్సకు వచ్చే 20శాతం మందిలో ఎముకల వ్యాధి (ఆస్టియోపోరోసిస్) ని గుర్తించి చికిత్స అందిస్తున్నామన్నారు. వృద్ధులలో 37 శాతం మంది, మహిళలలో 33.1 శాతం మంది దేశంలో ఈ వ్యాధి కారణంగా ఎముకలు బలహీనపడి పెళుసుగా మారడాన్ని గుర్తించారని తెలిపారు. వైద్యులను సకాలంలో సంప్రదిం చడం ద్వారా వ్యాధి తీవ్రత పెరగకుండా చూడవచ్చునని ఆయన వెల్లడించారు.ప్రపంచ ఆస్టియోపోరోసిస్ దినోత్సవ సందర్భంగా గీతం ఆసుపత్రి తో పాటు నగరంలోని పెదజాలరి పేటలో గల పట్టణ ఆరోగ్య కేంద్రంలోనూ ఉచితంగా ఎముకల కు ఉచిత పటుత్వ పరీక్షలు (బోన్ మినరల్ డెన్సిటీ) నిర్వహించారు. దాదాపు లంద మందికి పైగా ఈ శిభిరాలకు హజరయ్యారు.

## ఫోర్స్ ఫుల్‌గా విశాఖ సైబర్ క్రైమ్ పోలీస్ వింగ్

9వ పేజీ తరువాయి ..

లోతయిన దర్యాప్తులో బాగంగా మరో నలుగురు ముద్దాయిలను అత్యంత సాంకేతిక నైపుణ్యంతో చాకచక్యంగా పట్టుకొని రిమాండ్‌కి తరలించారు. వివరాల్లోకి వెళ్తే అమాయక ప్రజలకు మాయ మాటలు చెప్పి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, డబ్బుల ఆశ చూపించి, వాళ్ళ దగ్గర ఉన్న డబ్బు అంత ఖాళీ చేసే బెట్టింగ్ వెబ్ సైట్ లలో డబ్బు పెట్టేలాగా అలవాటు చేస్తూ జీవితాలను నాశనం చేస్తున్న వారిని అదుపు చేసే ప్రక్రియలో భాగంగా విశాఖ పట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్స్చేంజ్ 666 అనే అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందింది. దర్యాప్తు చేపట్టగా, దర్యాప్తు సమయంలో అదిక లాభాల ఆశతో అదే యాప్‌లో నిరంతరం బెట్టింగ్ ఆడుతూ, ఇతరులకు కూడా ఈ బెట్టింగ్ విధానం చెప్పి, తన స్వంత ఐడి ద్వారా ఇతరులను బెట్టింగ్‌లో పాల్గొనించేవారని నిర్ధారించుకొని ముద్దాయిలు అనాలకపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, లోవపాలెంకి చెందిన గనగళ్ల బంగార్రాజు( 31) అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం, దొప్పర్ల గ్రామంకి చెందిన కొరుప్రోలు పూర్ణ కిషోర్(29), అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, ఫార్మా సిటీకి చెందిన మేడిశెట్టి రాజు(38), విజయనగరం జిల్లా, దత్తిరాజేరు మండలం, భూపాలరాజ పురం గ్రామంకి చెందిన గడిదేశి ఈశ్వరరావు(39)లను పత్యేకమైన నిఘా విభాగమును పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ నేరస్తుల ద్వారా మరి కొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకీల గురుంచి సమాచారం వెలుగులోకి వచ్చినట్టు పోలీసులు తెలిపారు. వారిని బెట్టింగ్ ఆడు తున్నటువంటి జూదగాల్లను బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేయడం జరుగుతుందన్నారు.

## అష్ఫకుల్లా ఖాన్ వర్ధంతిని ప్రభుత్వం నిర్వహించాలి

### పార్టీ జాతీయ సమన్వయకర్త పూర్ణచంద్రరావు



విశాఖపట్నం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫకుల్లా ఖాన్ గురించి ఎవరికీ పెద్దగా తెలియకపోవడం దుర దృష్ట కరమని ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ (ఏఐబీ ఎస్పీ) జాతీయ సమన్వయకర్త, మాజీ డీజీపీ జె.పూర్ణచంద్రరావు అన్నారు. పౌర గ్రంథాలయంలో ఆయన తమ పార్టీ నాయకులతో కలిసి బుధవారం విలేఖరులతో మాట్లాడారు. "కాకోరి రైలు దాడిలో పాల్గొన్నందుకు అష్ఫకుల్లా ఖాన్‌ను బ్రిటిష్ ప్రభుత్వం 1927 డిసెంబర్ 19న ఉరితీసింది అని చెప్పారు. అష్ఫకుల్లా ఖాన్ హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్‌లో పని చేశారని దేశమాత రక్షణ కోసం కృషి చేశారని అన్నారు.


VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, DONDAPATI MAHALAKSHMI W/O DONDAPATI SATYANARAYANA, previously called DONDAPATI MAHALAXMI, R/O 6-72, MISALA CHINNAYYAPETA, TOORANGI, KAKINADA, now changed my name from DONDAPATI MAHALAXMI to DONDAPATI MAHALAKSHMI. Hence forth I will be called as DONDAPATI MAHALAKSHMI for all purposes.
(Ro.No.26992)

★ I, KOTA RAMAKOTI S/O KOTA RAMARAO, previously called KOTA RAMA KOTESWARA RAO R/O 44-18-1/5, TATICHETLA-PALEM, VIZAG now changed my name from KOTA RAMA KOTESWARA RAO to KOTA RAMAKOTI. Henceforth I will be called as KOTA RAMAKOTI for all purposes.
(Ro.No.27007)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

డిమాండ్ నోటీసు

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

ఆర్‌సి/693/2024 తేది. 18.10.2025

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ (SAM) బ్రాంచ్, సికింద్రాబాద్

వర్సస్

మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు

టు

(సిడి-1) మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఖరసవలస గ్రామం, సాలూరు మండలం, విజయనగరం జిల్లా. (రిజిష్టర్డు ఆఫీస్ : మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.1-54-11, ప్లాట్ నెం. హెచ్‌ఐజి-51, సెక్టార్-1, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం - 530017)

(సిడి-3) శ్రీమతి నెక్కంటి పద్మావతి, భర్త : లేటు ఎన్. రామారావు, డి.నెం. 1-54-11, ప్లాట్ నెం. హెచ్‌ఐజి-51, సెక్టార్-1, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం - 530017 (మరణించిన అనగా లేటు నెక్కంటి రామారావు గారి లీగల్ వారసురాలు)

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.176/2015లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.22,39,57,947.05 పై (అక్షరాల ఇరవై రెండు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల నలభై ఏడు రూపాయల ఐదు పైసలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 15% చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి అప్లికేషన్ తేది అనగా తేదీ:12-03-2015 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర). (సిడిఆర్-4) అనే వారు మరణించిన అనగా లేటు నెక్కంటి రామారావు (సిడిఆర్-3) యొక్క లీగల్ వారసురాలు, ఇప్పటికే రికార్డులో ఉన్న వ్యక్తి, మరణించిన సిడిఆర్-3 ఎస్టేట్ నుండి తన చేతిలో ఉన్న ఆస్తుల మేరకు చెల్లించడానికి కూడా బాధ్యత వహిస్తారు.

2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు. లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద ఉన్న నిబంధనల ప్రకారం బకాయిల రికవరీ చేయబడును.

3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు

4. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

5. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.

16(1) రూల్ 2 ప్రకారం డిఫాల్టర్‌పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.

16(2) ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్‌మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్‌మెంట్‌కు విరుద్ధంగా ఏదైనా రుణం, డివిడెండ్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్‌కు చెల్లించడం చెల్లదు. అటాచ్‌మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 18వ రోజు అక్టోబర్, 2025న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

# స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలి

## ఆనందపురం టీడీపీ కమిటీ ప్రమాణ స్వీకారంలో గంటా



ఆనందపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కూటమిని గెలిపించుకుని సత్తా చాటాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కొత్తగా ఎంపికైన టీడీపీ ఆనందపురం మండల కమిటీతో బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా తర్లువాడ లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో 26 పంచాయతీల్లో ప్రతి పంచాయతీలోనూ తనకు మెజారిటీ ఇచ్చిన విధంగానే ఏకపక్ష ఫలితాలు తీసుకు రావాలని పిలుపునిచ్చారు. టీడీపీకి ఆవిర్భావం నుంచీ ఆనందపురం మండలం పార్టీకి ఎప్పుడూ కంచుకోటేనని.. పదవిని బాధ్యతగా భావించి బలోపేతం చేయాలని కమిటీకి సూచించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఒకే కుటుంబమని.. వర్గ, విభేదాలు పక్కన పెట్టి సమష్టిగా పని చేయాలన్నారు. 2014- 19 మధ్యలో మంత్రిగా ఉంటూ నియోజకవర్గాన్ని రూ. 4,700 కోట్లతో అభివృద్ధి చేశానని తెలిపారు. 93 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చిన ప్రజలకు అభివృద్ధి కానుకగా ఇచ్చి రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు.

### తర్లువాడ ఇక గ్లోబల్ నేమ్

గూగుల్ డేటా సెంటర్ రాకతో మండలంలోని తర్లువాడ పేరు ప్రపంచమంతా మార్మోగిపోతోందని గంటా చెప్పారు. భూములు తీసుకునే కంపెనీతో పాటు భూములిచ్చిన రైతులు కూడా ఆనందంగా ఉండాలని.. దీని కోసం అవసరమైతే ప్రభుత్వ పాలసీ మార్చడానికి కూడా సిద్ధమని తర్లువాడ పరిహారం విషయంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. గూగుల్ డేటా సెంటర్ కోసం భూముల్ని కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం సహా ఉద్యోగాలు.. ఉపాధి.. ఇళ్ల స్థలాలు.. ఇస్తామని తెలిపారు. నోటిఫికేషన్ ఇచ్చిన భూముల పరిహారాన్ని పెంచడం జరగదని, ప్రత్యేక కేసుగా పరిగణించి తర్లువాడలో ప్రభుత్వం పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. గంభీరం ఐ.ఐ.ఎం. భూసేకరణ పరిహార విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, సిఫీ, సత్వా వంటి కంపెనీల రాకతో విశాఖ ఐటీ హబ్ గా మారనుందని చెప్పారు. పెన్షన్ మొదలుకుని తల్లికి వందనం వరకూ అన్ని పథకాల అమలులో వైసీపీ ప్రభుత్వం ప్రజల్ని దారుణంగా మోసం చేసిందని.. కూటమి ప్రభుత్వం షరతులు లేని సంక్షేమం అందిస్తుందన్నారు. అంతకుముందు ఆనందపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుంచి తర్లువాడ జంక్షన్ వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు, కోరాడ రమణ, సరగడ అప్పారావు, కూటమి నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, ఎర్ర రాజు, కె. శ్రీకాంత్ రాజు, కర్రి శ్రీనివాస్, గండ్రెడ్డి సోంబాబు, పాండ్రంగి అప్పలరాజు, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, లొడగల అప్పారావు, కాకర రమణ, బంకు రాజు, నాగోతి సత్యనారాయణ, కసిరెడ్డి దామోదరరావు, వాండ్రాసి అప్పలరాజు, చెట్టిపల్లి గోపీ తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరీగా డివిజనల్ క్రీడా పోటీలు

ఆనందపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆనందపురంలో నిర్వహిస్తున్న భీమిలి డివిజనల్ స్థాయి బాలుర విభాగ క్రీడల పోటీలు బుధవారం హోరా హోరీగా జరిగాయి. క్రీడా పోటీలను జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్ సందర్శించారు. బుధవారం జరిగిన పోటీలలో అండర్- 17 కబడ్డీలో ఆనందపురం జట్టు, అండర్ -14 కబడ్డీ లో చినగదిలి జట్టు, అండర్ -17 ఖో-ఖోలో చినగదిలి జట్టు, అండర్- 14 ఖో-ఖోలో చినగదిలి జట్టు, అండర్-17 వాలీబాల్‌లో ఆనందపురం జట్టు విజయం సాధించాయి. చెస్, షటిల్ బాడ్మింటన్, అథ్లెటిక్స్, యోగా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఆనంద పురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, కెనరా బ్యాంకు మేనేజర్ ఆర్.శంకర్ నారాయణ, కొట్యాడ సత్యమూర్తి, కుప్పా రాజశేఖర్ పతకాలు, సర్టిఫికెట్స్ అందజేశారు. డివిజనల్ కో-ఆర్డినేటర్ రవి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు లలిత్ కుమార్, నరసింహమూర్తి, ప్రసాద్, బుజ్జి డివిజన్ పరిధిలో గల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా రెండు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు

## -బాజపా రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కేఎన్ఆర్



గాజువాక,అక్టోబర్ 22,ప్రభాతవార్త

వికసిత్ భారత్‌లో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ భారత దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని గాజువాక బీజేపీ ఇంచార్జి బీజేపీ రాష్ట్ర మీడియా పెనలిస్ట్ డాక్టర్ కర్ణం రెడ్డి నరసింగరావు పేర్కొన్నారు. గాజువాకలో ఆయన మాట్లాడుతూ.. విశాఖలో గూగుల్ సంస్థ 1 గిగా వాట్ ఏఐ డేటా సెంటర్ పెట్టడం ద్వారా లక్షా ముప్పై మూడు వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని అన్నారు. భవనాల నిర్మాణం నుండి సబ్ సీ కేబుల్స్, సోలార్, విండ్ పవర్ ప్లాంట్, రేక్స్, పిడియుఎస్, లాజిస్టిక్స్,డిజిటల్ కమ్యూనిటీస్,క్లౌడ్ ఓపిఎస్, సైబర్ సెక్యూరిటీ, హాస్పిటాలిటీ, ఎడ్యుకేషన్ వంటి రంగాలలో సుమారు 2 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని యువత భవిష్యత్ బంగారు భవిష్యత్తు కాబోతోంది అన్నారు. దీని ద్వారా విశాఖలో రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడమే గూగుల్ సంస్థ విశాఖపట్నం రావడానికి కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కి, ఐటి శాఖ మంత్రి లోకేష్ బాబుకి ధన్యవాదాలు తెలిపారు.

# భగవద్గీత పఠనం పోటీల గోడ పత్రిక ఆవిష్కరణ

గాజువాక,అక్టోబర్ 22,ప్రభాతవార్త



చిన్మయ మిషన్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఆధ్యాత్మిక గురు పూజ్య శ్రీ రఘువీరానంద స్వామిజీ ఆధ్వర్యంలో అక్టోబర్ 26 ఆదివారం సాయంత్రం 5 గంటలకు గాజువాక శ్రీనగర్ వెంకటేశ్వర కాలనీ వివికే స్కూల్లో సామూహిక భగవద్గీత పఠనం పోటీలు జరగనున్నాయి. దానికిసంబంధించిన గోడ పత్రికను బుధవారం బాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు గీతోపదేశం ద్వారా ప్రతి మనిషి తన జీవితంలో ఫలితం ఆశించకుండా తన కర్తవ్య ఆచరించి,ధర్మాన్ని పాటించాలని సూచించారని అని అన్నారు. పూజ్యశ్రీ రఘువీరానంద స్వామిజీ మాట్లాడుతూ తమ సిబ్బంది భగవద్గీత పఠన పోటీలకు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో 125 పాఠశాలలను సంప్రదించాం, 65 పాఠశాలల నుండి 6,500 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఇందులో రెండు వందల మంది విద్యార్థులు ఫైనల్స్ కి వచ్చారని తెలిపారు. వీరిలో ఆరు నుండి ఏడవ తరగతి వరకు చదివే విద్యార్థులు ఆరు కేటగిరీలలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాజపా రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు, నాగేశ్వరరావు, చిన్మయ మిషన్ ఉపాధ్యక్షులు ఎన్.వి స్వామి, కూటూరు శంకరరావు , ఒమ్మిరంగనాయకులు,బొత్స జగదీష్,మనోహర్,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

9వ పేజీ తరువాయి ..

నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ పలువురు నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు అక్కడికక్కడే అధికారుల సమక్షంలో కొన్ని అర్జీలు పరిష్కారం కాగా పరిష్కారం కాని అర్జీలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు కష్టాలు.. కన్నీళ్లను మిగిల్చిందని తెలిపారు. ప్రజల వద్దకు తానే స్వయంగా వెళ్లి సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యేగా ఎంతో కృషిచేస్తున్నానని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలో ఎవరికైనా ఇటువంటి సమస్యలున్నా తమను సంప్రదించాలని తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్ సాదిక్, ఇతర కార్పొరేటర్లు, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం, సీనియర్ నాయకులు, స్టేట్ డైరెక్టర్లు, కూటమి వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధికారులు, జీవీఎంసీ సిబ్బంది, సచివాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఎలక్ట్రికల్ సిబ్బంది, కూటమి నేతలు పాల్గొన్నారు.

# 'గ్రేటర్' పరిధిలో ఎన్‌హెచ్-5 ఇంజనీర్లకు సెల్యూట్!

9వ పేజీ తరువాయి ..

తీర్చిదిద్దాలనుకున్నప్పటికీ.. ఆ యోచనను 'గ్రేటర్' పరిధిలో వున్న ఎన్‌హెచ్-5 ఇంజనీరింగ్ అధికారులు తూట్లు పొడిస్తున్నారు. కేంద్ర సొమ్మలను వృధా చేయడానికి కొత్త టెక్నాలజీ కనుగొన్నారేమో అనడానికి ఎటువంటి సందేహం లేదన్న మంగళవారం అర్ధరాత్రి 1.30 నిమిషాల సమయంలో భారీ వర్షంలో కూడా బీటీ(తారు) రోడ్డు వేయడమే. భారీగా కురిస్తున్న వర్షంలో కూడా ఆ బీటీ (తారు) వేస్తుండడం అనేది ఏ టెక్నాలజీ అనేది అంత చిక్కని ప్రశ్న. పార్లమెంట్ సమ్మిట్లో భాగంగా పనులు వేగవంతంగా చేయాలనే యోచనలో కొట్లది రూపాయిలను కుమ్మరించారు.. ఆ కుమ్మరింపు అనేది.. ఇంజనీర్లు అనుసరిస్తున్న అనాలోచన కారణంగా నెల రోజుల్లోనే పాచ్లని వర్షం రోడ్డు అదే విధంగా దర్శనమిస్తున్నాయనడంలో అందరి అభిప్రాయం. ఒత్తిడి మాటేమో కానీ.. ప్రజాధనం దుర్వినియోగం చేయడం.. ఎంత వరకు సమంజసమో అర్థం కాని పరిస్థితి? వర్షం కురిస్తే.. అదే తడిస్తే.. కొంత లేయర్‌కి.. కొత్తగా వేస్తున్న లేయర్ అంటుకోదు.. రేపు అనే రోజున చిన్నపాటి వర్షం కురిసినా.. ప్రస్తుతం కొత్తగా వేస్తున్న బీటీ లేయర్ కొట్టుకుపోతుందనే విషయం ఉన్నప్పటికీ ఎన్. హెచ్-5 ఇంజనీర్లకు తెలియకపోవడం మరింత విడ్డూరమే.

# సఖి సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన



ఆరిలోవ,అక్టోబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సఖి సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక 13వ వార్డు ఆరిలోవ కాలనీ ఆఖరి బస్టాప్ వద్ద ఉన్న జీవీఎంసీ కళ్యాణ మండపంలో మెప్మా వారి ఆధ్వర్యంలో సఖి సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళల నుండి విశేష స్పందన లభించింది. సుమారు 300 మంది మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సతీ సురక్ష కార్యక్రమం ద్వారా మహిళలకు దీర్ఘకాలిక వ్యాధులు రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, రక్తహీనత మహిళలకు ప్రత్యేక క్యాన్సర్ల పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీరామ్ అప్పలకొండ పార్టీ నాయకులు ఏడువాక సన్యాసిరావు, పాత్రికొండ ధర్మారావు, బుడుమూరి గోవింద్, ఒమ్మి అప్పలరాజు, మజ్జి రమణి, వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాపాహోమ్ బాల బాలికలకు నూతన వస్త్రాలు బహూకరణ

విశాఖపట్నం అక్టోబర్ 22 ప్రభాతవార్త



సీతమ్మధార పాపాహోమ్‌లో ఆశ్రయం పొందుతున్న బాలికలకు సూర్యబాగ్ దరి పోలీస్ క్వార్టర్స్ లో గల పాపా హోమ్ ప్రాంగణంలో ఆశ్రయం పొందుతున్న బాలురకు సంస్థ కార్యాలయ ప్రాంగణంలో మెరైన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ డి.ఎస్ ఆనంద్ వారి ధర్మపత్నితో కలిసి ఖరీదైన నూతన వస్త్రాలను విశాఖ నగర పోలీస్ కమిషనర్ పాపాహోమ్ చైర్మన్ శంఖ బ్రత బాగ్జీ దంపతుల చేతుల మీదుగా అందజేశారు . పాపాహోమ్ చైర్మన్ శంఖ బ్రత బాగ్జీ దాతలకు అభినందనలు తెలిపారు . తదుపరి పాపాహోమ్ కమిటీ సభ్యులు డి సూర్య ప్రకాశరావు , పంపాన వెంకటేశ్వరరావు , రమేష్ చంద్ జైన్, ఇందిరా పట్నాయక్ నూతన వస్త్రాలు అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు .

# వైఎస్సార్సీపీ జిల్లా మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా కన్నెటీ సుబ్బారెడ్డి

ఆరిలోవ అక్టోబర్ 22 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా జిల్లా మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా ఆరిలోవ కు చెందిన కన్నెటీ సుబ్బారెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. దీంతో స్థానిక 12వ వార్డ్ ఆరిలోవ లో సుబ్బారెడ్డి నివాసం వద్ద బుధవారం తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు తో స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు అభినందనలు తెలియజేశారు. పార్టీ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యత గల పదవిని అప్పగించినందుకు పార్టీ జిల్లా అధ్యక్షులు కేకే రాజుకు, మొల్లి అప్పారావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డు లో నాయకులు కార్యకర్తలను కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# వైకాపా కోసం కష్టబడిన ప్రతీ ఒక్కరికి తగిన ప్రాధాన్యత : మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక,అక్టోబర్ 22,ప్రభాతవార్త



వైకాపా బలోపేతానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బుధవారం స్టేట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్డుపూడి పరదేశి ఆధ్వర్యంలో విశాఖ జిల్లా వై ఎస్ ఆర్ సి పి సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి గా ధర్మపురి చక్రవర్తి (చక్రి) నూతనంగా నియమితులైన సందర్బంగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ని,అలాగే గాజువాక నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలియజేసారు. అనంతరం నూతనంగా నియమితులైన ధర్మపురి చక్రీ ని నాగిరెడ్డి , దేవన్ లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ,గాజువాక సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుందని అదే అదేవిధంగా పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని జగన్మోహన్ రెడ్డి గుర్తిస్తున్నారని అన్నారు. అధికారం పార్టీ చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, పార్టీపూర్వవైభవానికి కార్యకర్తలుసైనుకులల పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంపంగి ఈశ్వర్ రావు,పిట్టా రెడ్డి, గోందేశి వెంకటరమణారెడ్డి,కాకినాడ పెంటరావు,గోందేశీ అప్పలరెడ్డి,బోరా శశిభూషన్,గోందేశీ రాము, ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకరమఠంలో అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ ప్రారంభం

## -ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీ శ్రీ భరత్



విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ చైర్మన్ పైలా ఆది మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో డైమండ్ పార్క్ వద్ద శంకరమఠం లో అయ్యప్ప భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం విశాఖ లోక్ సభ సభ్యులు ఎం శ్రీ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 25 ఏళ్లుగా అయ్యప్ప మాల ధారణ రోజుల్లో ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. అయ్యప్ప భక్తులు నిరంతరం ఆధ్యాత్మిక చింతన తో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొవాలని పిలుపునిచ్చారు. పైల ఆది మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం అయ్యప్ప భక్తులకు శంకరమఠంలో మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. శంకరమఠం అధ్యక్షులు డాక్టర్ టి.వి రవిరాజు మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న అయ్యప్ప భక్తులకు శంకరమఠం తరపున సహాయ సహకారాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. శంకరమఠం కార్యదర్శి అచ్యుతరామయ్య శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్ సభ్యులు ఎం కృష్ణయ్య, ఎస్. శ్రీనివాసరావు, కే. నాగేశ్వరరావు, ఎన్. రామచంద్రరావు, గిరి, బి. బంగారు నాయుడు, పి .పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోపూజ, గోవర్ధన పూజ

ఆనందపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠం మందిరంలో హరేకృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో బుధ వారం గోపూజ, గోవర్ధన పూజను అంగరంగ వైభ వంగా నిర్వహించారు. 108 రకాల రుచికరమైన శాఖాహార వంటకాలు అయిన రాగిలడ్డు, రాగిజంతికలు, కాజా, మైసూర్ పాక్, గులాబీ రేకులు, జంతికలు, అటుకులు, అరిసెలు, రవ్వలడ్డు, చేగోడీలు, కొబ్బరిలడ్డులు, సంపంగిరేకులు, పంచదార అరిసెలు, కోవా, నువ్వు లుండలు, ఎండినపండ్లు, నిమ్మ నీరు, పాలు, పెరుగుతో గోవర్ధనగిరి పర్వతాన్ని తయారుచేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆ పదార్థాలను భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ నిష్కించిన భక్త దాస భక్తులకు గోవర్ధన లీలా విశేషాలను వివరించారు. గోవర్థనగిరి నమూనా చుట్టూ పరిక్రమ నిర్వహించండం ద్వారా గోవర్థనగిరి పర్వతం చుట్టూ పరిక్రమ చేసినంత పుణ్యఫలం లభిస్తుందని వివరించారు.

# కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు అడ్డుకోవాలి

పద్మనాభం, అక్టోబరు 22,ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు వల్ల రాష్ట్రంలో అనిశ్చితి నెలకొందని భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇనచార్జి మజ్జి శ్రీనివాసరావు అన్నారు. అయినాడ గ్రామంలో మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణ రావు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మెడికల్ కళాశాల ప్రైవేటీ కరణకి వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే కోటిసంతకాల సేకరణ ఆగదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, నాయకులు శివరామకృష్ణ, పాపారావు, బంగారప్పడు, సత్యనారాయణ,ఆదిబాబు, ఈశ్వరరావు, పాల్గొన్నారు.

# ఎన్ఏడి పరిధిలో రేపు పవర్ కట్

మాధవధార, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో చెట్టు కొమ్మలు కొట్టివేత పనుల నిమిత్తం ఎన్ ఏ డి ఫీడర్,జర్నలిస్ట్ కాలనీ ఫీడర్ లో శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఎన్ఏడి,సాకేత పురం,పంజాబీ దాబా,ఐ ఎన్ ఎస్ దేగా,జర్నలిస్ట్ కాలనీ, మాధవధార,గాంధీ నగర్, అంబేద్కర్ నగర్,రైతు బజార్ పరిధిలో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# బాధితులకు ఆసరాగా నిలుస్తున్న ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్

## సమాచారం అందిన వెంటనే వేగవంతమైన చర్యలు -పోలీసుల సేవలతో అనేక మంది కుటుంబాల్లో వెలుగులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆపదలో ఉన్నవారికి మహారాణిపేట పోలీస్ స్టేషన్ సిఐ దివాకర్ యాదవ్ ఆసరాగా నిలుస్తున్నారు. చాకచక్యంగా వ్యవహరిస్తూ అనేక కుటుంబాల్లో సంతోషాలను నింపుతున్నారు. అర్థరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా తానున్నానంటూ బాధితులకు అండగా నిలుస్తున్నారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలాలకు చర్యలు చేపడుతున్నారు.. ఇల్లు విడిచి వెళ్లిపోయినా, ఆత్మహత్యకు యత్నిస్తున్న వారిని నిమిషాల్లోనే కనిపెట్టి బాధిత కుటుంబ సభ్యుల వద్దకు క్షేమంగా చేరుస్తున్నారు. ఆర్థిక మోసాలకు పాల్పడిన నేరస్తుల భరతం పట్టి అనేకమంది బాధితుల కుటుంబాల్లో వెలుగులు నింపారు.. నిరాశ్రయులను గుర్తించి వారికి ఆశ్రయం కల్పిస్తూ సేవా తత్పరతను చాటుతున్నారు.. అందుకనే మహారాణిపేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్ ప్రజల మన్ననలను పొందుతున్నారు..

### నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తూ



జగదాంబ ప్రాంతంలో రోడ్డు మార్గంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తమ ఆఫీస్ కి వెళ్తుండగా మార్గమధ్యంలో ఒక మద్యం మత్తులో ఉన్న బిక్షాటన చేసే వ్యక్తిని గుర్తించారు.. వెంటనే వాహనం ఆపి తమ సిబ్బంది సహాయంతో మహారాణిపేట పోలీస్ స్టేషన్‌కు తరలించి ఎమ్మార్ పేట సిఐ దివాకర్ యాదవ్‌కి సమాచారం ఇచ్చారు. వెంటనే మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ తమ సిబ్బంది సహాయంతో సీపీ ఆదేశాల మేరకు ఆ వ్యక్తికి స్నానం చేయించి, కొత్త దుస్తులు వేసి రిహాబిలేషన్ సెంటర్ లో అప్పగించి ఆయనకు కౌన్సిలింగ్ చేశారు.

### నగదు, బంగారం మోసపోయిన మహిళకు న్యాయం



ఓ మహిళ ఒక వ్యక్తి కి తన అత్యవసరాల నిమిత్తం కొంత నగదు, బంగారు ఆభరణాలు ఇచ్చి సహాయం చేసింది.. అయితే ఆ వ్యక్తి కొన్ని నెలలు గడిచిన తర్వాత కూడా మహిళ ఇచ్చిన నగదు, బంగారు ఆభరణాలు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు.. దీంతో బాధితురాలు మహారాణి పేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్ కి ఫిర్యాదు చేశారు.. ఈ మేరకు సదరు వ్యక్తిని పిలిపించి మోసం చేయడం చట్టరీత్యా నేరమని కౌన్సిలింగ్ నిర్వహించి మహిళకు రావాల్సిన నగదు రూ 60 వేల, రూ.2.5 లక్షల విలువచేసే బంగారు ఆభరణాలు, రూ 1.4 లక్షలు విలువచేసే ఆపిల్ ఐఫోన్ ను ఆమెకు ఇప్పించారు .. తమ సమస్యకు వెంటనే స్పందించి కొన్ని గంటల వ్యవధిలోనే న్యాయం చేసిన మహారాణిపేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు..

### సీపీ ఆదేశాలతో మహిళకు న్యాయం

శ్రీ దేవి అనే మహిళకు జగదాంబ ప్రాంతంలోని ప్రహ్లాద పురం కళ్యాణమండపం దగ్గర షాపు ఉంది ..ఆ షాపు ను ఆమె రెంట్ కి ఇవ్వగా సుమారు రెండు సంవత్సరాల నుండి అద్దె కట్టక పోయేసరికి షాపును ఖాళీ చేయమంటే, ఖాళీ చేయలేదు.. భర్త కూడా చనిపోవడంతో తనకు సహాయం చేసే వారు ఎవరు లేకపోవడంతో ఆమె సిపి బాగ్చిని ఆశ్రయించి సమస్యను వెల్లడించింది. దీంతో సీపీ ఆ ఫిర్యాదును మహారాణిపేట పోలీసు స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్ కి కాల్ చేసి ఆమెకు న్యాయం జరిగిన చూడమని ఆదేశించారు..దీంతో ఆమె సీఐ దివాకర్ యాదవ్ ని కలిసిన మరుక్షణం వాళ్ళని పిలిపించి షాపు ఖాళీ చేయించి మహిళకు అప్పగించారు..తన సమస్య ను వెంటనే పరిష్కరించిన పోలీస్ కమిషనర్ కి అలాగే సిఐ దివాకర్ యాదవ్‌కు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు..

### కుటుంబ కలహాలతో ఆత్మ హత్య చేసుకోబోతున్న యువతి ప్రాణాలను కాపాడి

కంచరపాలెం ఏరియాకు చెందిన ఒక యువతి తమ ఇంట్లో కుటుంబ కలహాల కారణంగా ఇంట్లో వారికి ఎవరికీ చెప్పకుండా ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్లిపోయింధీ,దీంతో ఆమె కుటుంబ సభ్యులు 112 కాల్ చేశారు. దీంతో సీఐ దివాకర్ యాదవ్ తమ సిబ్బంది తో బీచ్ రోడ్ పరిసర ప్రాంతాలలో గాలించి ఆ యువతి ఆచూకీ కనిపెట్టారు. బీచ్ రోడ్ ఏరియాలో ఉన్న సుప్రీమ్ హోటల్‌కి ఎదురుగా ఉన్న ప్రాంతంలో బీచ్ లోపలికి ఆత్మ హత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న ఆమెను గుర్తించి రక్షించారు. ఆమెకు కౌన్సిలింగ్ చేసి తమ కుటుంబ సభ్యులకు అప్పగించారు. వేగవంతమైన ఎమ్మార్ పేట పోలీసుల చర్య వలన ఓ యువతి ప్రాణాలు రక్షించబడడంతో స్థానికులు ఎమ్మార్పేట దివాకర్ యాదవ్ ను ఆయన బృందాన్ని ప్రశంసించారు..

# ఓటు చోర్‌పై పద్మనాభం మండలంలో కాంగ్రెస్ సంతకాల సేకరణ



పద్మనాభం, అక్టోబరు 22, ప్రభాతవార్త

రాష్ట్ర కాంగ్రెసు అధిష్టానం ప్రకారం మండలంలో పలు గ్రామాలలో డిసిసి అధ్యక్షుడు హాసనీవర్మ ఆధ్వర్యంలో బుధవారం ఓటు చోర్‌పై కాంగ్రెస్ నాయ కులు సంతకాల సేకరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రమోడి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తుందని ఆయన వివరించారు. ప్రజల ఓట్లను దోచుకొని మూడోసారి గద్దెనెక్కిందని ఆయన ఆరోపించారు. అయినాడ, తాళ్లవలస, కోరాడ, గెద్దపేట, రెడ్డిపల్లి, పొట్నూరు, పద్మనాభం, కృష్ణాపురం, రేవిడి, లింగన్నపేట చిన్నాపురం గ్రామాలలో ఈ సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు కె వి వి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదం మహేష్, సీనియర్ నాయకులు గౌతమకుమార్, వెంకటరావు,మదుసూదనరావు పాల్గొన్నారు.

# క్రీడలు వలన మానసిక.. ఉల్లాసం.. వ్యక్తిత్వం క్రమశిక్షణ

గాజువాక,అక్టోబర్22,ప్రభాతవార్త:



అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారు చేయడానికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉందని అంతర్జాతీయ ప్రమాణాలతో అనేక సౌకర్యాలు కల్పిస్తామని, అవన్నీ వినియోగించుకుని ఉత్తమ క్రీడాకారులుగా రూపొందాలని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం విశాఖపట్నం జిల్లా డివిజినల్ స్థాయి ఆటల పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడుపూరు పూర్వ విద్యార్థిగా పాఠశాల ప్రగతిని చూసి చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. పాఠశాలకి కావలసిన మౌలిక సదుపాయాల కల్పనలో జీవీఎంసీ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆరు మండలాలకు సంబంధించిన 720 మంది క్రీడాకారులు 60 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డివిజనల్ లెవెల్ అత్యుత్తమ ప్రదర్శన చేసిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తారు. క్రీడలు వలన మానసిక ఉల్లాసము వ్యక్తిత్వము క్రమశిక్షణ అలవాటవుతాయని తెలిపారు. 75వ వార్డ్ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి మాట్లాడుతూ క్రీడాకారుల ఒలింపిక్ స్థాయికి ఎదగడానికి పాఠశాల స్థాయి పోటీలు దోహదం చేస్తాయని తెలియజేశారు. కార్యక్రమంలో పులి రమణారెడ్డి, మంత్రి గోపి ,రెడ్డి నాగేశ్వరరావు, ముసలయ్య పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి కే రమణజి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచకొండ శ్రీనివాస్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రవి ,శ్రావణి, షమీం, రామచంద్ర నాయుడు, బానోజి ,తదితరులు పాల్గొన్నారు. వాలీబాల్, కోకో, కబడి ,చెస్ ,యోగ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

# శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు


విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త :



ఇసుక కొండపై వేంచేసిన శ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సతీసమేతంగా పాల్గొన్నారు. గణపతి పూజ అనంతరం ఆలయ అర్చకులు వ్రత క్రతువును పూర్తి చేశారు. అదేవిధంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం యొక్క ప్రాధాన్యతను, జరిగిన కొన్ని కథలను వివరించారు. అనంతరం ఆలయ గర్భాలయంలో రమాదేవి సహిత సత్యనారాయణ స్వామిని ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. చివరగా ఆలయ అర్చకులు, ఈవో స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. స్థానిక కార్పొరేటర్, వివిధ వార్డు నుంచి కూటమి నాయకులు పాల్గొన్నారు .

# అబార్షన్ వికటించి గిరిజన వివాహిత మృతి

## నర్సీపట్నం ప్రైవేట్ ఆసుపత్రి వైద్యురాలి నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆరోపణ



నర్సీపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

డాక్టర్ నిర్లక్ష్యంగా చేసిన అబార్షన్ వికటించడం వలన ఓ గిరిజన వివాహిత మరణించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బంధువుల కథనం ప్రకారం.. కొయ్యూరు మండలం రాజేంద్ర పాలెం గ్రామానికి చెందిన గిరిజన వివాహిత, గర్భిణీ అయిన పురం ఝాన్సీ (29), పది రోజుల క్రితం చికిత్స నిమిత్తం తన భర్త రవి కుమార్‌తో కలిసి నర్సీపట్నంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ డాక్టర్.. ఝాన్సీ ని పరీక్షించి కడుపులోని పిండం ఎదుగుదల లేదని, అబార్షన్ చేయాలని సూచించారు. డాక్టర్ సలహా మేరకు అబార్షన్ చేయించుకుని వారు ఇంటికి తిరిగి వెళ్లారు. అయితే, అప్పటి నుండి ఝాన్సీ తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడటంతో, కుటుంబ సభ్యులు ఆమెను అక్టోబర్ 21 మంగళవారం తెల్లవారుజామున కొయ్యూరు పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం ఆమెను నర్సీపట్నం రిఫర్ చేశారు. నర్సీపట్నంలో పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించాలని సూచించారు. దీంతో 108 అంబులెన్సులో ఝాన్సీని కేజీహెచ్ ఎమర్జెన్సీ వార్డుకు తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స అందించి, అనంతరం భవానీ వార్డుకు తరలించారు. డాక్టర్ నిర్లక్ష్యంగా చేసిన అబార్షన్ వలన పది రోజులు తరువాత ఝాన్సీ కేజి హెచ్ చికిత్స పొందుతూ మరణించింది. కొంతమంది పెద్దలు ఈ ఘటనను వెలుగు లోకి రాకుండా చేసారు. అయినప్పటికీ సోషల్ మీడియాలో హల్చల్ జరిగింది. కొన్ని ప్రజాసంఘాలు చికిత్స విషయంలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఈ ఘటనను ప్రభుత్వం దృష్టి కి తీసుక వెళ్ళనున్నారు. నర్సీపట్నం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్ చేసిన అబార్షన్ చికిత్స వికటించడం వలనే ఝాన్సీ చనిపోయిందని బంధువులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# పర్యాటక అభివృద్ధికి జిల్లా ప్రజలు సహకరించాలి: కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు అక్టోబర్22, ప్రభాతవార్త**

పర్యావరణహిత పర్యాటక అభివృద్ధికి జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పాడేరు ఫారెస్ట్ డివిజన్ లో వంజంగి మేఘాల కొండ, అరకు ఫారెస్ట్ డివిజన్ లో మాడగడ వ్యూ పాయింట్ అభివృద్ధిపై, పాడేరు మండలంలోని పంచాయితీలు వంజంగి , లగిశపల్లి, కాదేలి మూడు పంచాయితీలు, అరకు మండలంలోని మాడగడ పంచాయితీ దాని మధుర గ్రామమైన పకన గూడ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, వాటాదారులతో వేరువేరుగా సమన్వయ సమావేశం నిర్వహించారు. వంజంగి, మాడగడ పర్యాటక అభివృద్ధికై స్థానిక ప్రజానీక అభిప్రాయాలను తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ వనసంరక్షణ సమితి ఆధ్వర్యంలో వంజంగి , మాడగడ అభివృద్ధికై స్థానికులు , ఫారెస్ట్ , రెవెన్యూ వారి సహకారముతో అభివృద్ధి ప్రణాళికలు రచించుటకు జిల్లా యంత్రాగం గ్రామసభలు పెట్టి ప్రజల సలహాలు



సూచనలుతో ముందుకు వెలుతుందన్నారు. స్థానిక ప్రజానీకానికి లబ్ది చేకూరే విధ్ధగానే జిల్లా అధికార యంత్రాంగం పనితీరు ఉంటుందని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం అభివృద్ధి ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి జిల్లా అధికార యంత్రాంగం ఐ టి డి ఏ ప్రాజెక్ట్, ఫారెస్ట్, రెవెన్యూ, పంచాయత్ రాజ్ శాఖల ఉమ్మడి సహకారంతో ముందుకు వెళుతుందన్నారు. కమ్యూనిటీకి లబ్ది చేకూరే విధముగా కమ్యూనిటీ బేస్డ్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజల ఆర్థిక, జీవన పరిస్థితులు మెరుగు పరచడానికి కృషి చేస్తున్నామని, పర్యాటక అభివృద్ధికి ఉత్తమమైన విధానాలను అవలంబిస్తున్నామని, జిల్లా పర్యాటక అభివృద్ధి విషయంలో ప్రజలు ఎటువంటి అపోహలకు తావివ్వరాదని కలెక్టర్ దినేష్ కుమార్ కోరారు. సమావేశంలో పాడేరు పీ ఏసిఎస్ చైర్మన్ డి.వెంకటరమణ(బుజ్జి) మాట్లాడుతూ వజంగి పర్యాటక ప్రదేశాన్ని తిలకించడానికి వచ్చే పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించడం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమములో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి తిరుమణి శ్రీ పూజ, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పి.వి. సందీప్ రెడ్డి, సహాయ కలెక్టర్ సాహిత్, ఇంచార్జ్ ఆర్డివో పాడేరు ఎస్.వి.ఎస్. లోకేశ్వరా రావు, పలువురు ఫారెస్ట్ అధికారులు, వంజంగి, లగిశపల్లి, కాదేరు, మాడగడ పంచాయతీల సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు, వాటాదార్లు, స్థానికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైద్యులకు సంఘీభావం తెలిపిన రూడకోట వైద్య సిబ్బంది

**ముంచంగి పుట్టు అక్టోబర్ 22 ప్రభాతవార్త**



13 రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు రూడకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, మద్దతుగా నల్ల బెడ్జి లను ధరించి, నిరసన చేస్తూ సంఘీభావం తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో, (ఎం పి హెచ్ ఈ ఓ, ) రామారావు, మాట్లాడుతూ, వారి యొక్క డిమాండ్ లు న్యాయపరమైనవని ,ప్రభుత్వం స్పందించి తక్షణమేన్యాయం, జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని విన్నవించుకుంటున్నామని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో.(హెచ్ వి)సిహెచ్ భాగ్యవతి, హెల్త్ అసిస్టెంట్, నాగరాజు, మోహన్ రావు, మరియు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు,

## సమస్యలు పరిష్కరించాలని ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు సమ్మె

**- 2024లో ఇచ్చిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి: సిఐటియు డిమాండ్**

**అరకులోయ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఏరియా ఆసుపత్రి పరిశుద్య కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెబాట పట్టారు. దీనిలో భాగంగా బుధవారం కార్మిక సంఘాల నాయకుల పిలుపు మేరకు బుధవారం అరకు ఏరియా ఆసుపత్రి వద్ద పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులు విధులను బహిష్కరించి తమ నిరసనను తెలియజేశారు. 2004 లో ఇచ్చిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని, 2024 నవంబర్ లో ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు నెలకు 18 వేల 600 వేతనం ఇవ్వాలని, జీవోలో ఉన్న సంబంధిత కాంట్రాక్టర్ అమలు చేయకుండా మోసం చేశాడని, తక్షణమే జీవో ప్రకారం వేతనం చెల్లించాలని, ఏరియల్ చెల్లించాలని ఈ సందర్భంగా కార్మికులు డిమాండ్ చేశారు. సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి భగత్ రామ్, ప్రభుత్వ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రఘు మాట్లాడుతూ కాంట్రాక్టర్ కి, ఉన్నతాధికారులకి స్థానిక ఎమ్మెల్యే లకి సమాచారం ఇచ్చామని, అంతకుముందు సమ్మె నోటీసు సంబంధిత కాంట్రాక్టర్ కి అధికారులకి ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్మికులు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు. చట్ట ప్రకారం 9 జాతీయ సెలవులు ఇవ్వాలని, మహిళలకు జీతంతో కూడిన మేటర్నిటీ లీవ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలు సకాలంలో రావడంలేదని ప్రతి నెల 5 వ తేది న వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు తక్షణం కాంట్రాక్టర్ యూనియన్ నాయకులతో చర్చించి పరిష్కరించాలని లేకుంటే సమ్మెను వివిధ రూపాల్లో ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ద్రౌపతి, బాలన్న తదితరులు పాల్గొన్నారు..

## సమ్మె బాట పట్టిన సిహెచ్సీ శానిటేషన్ సిబ్బంది

**ముంచంగి పుట్టు అక్టోబర్ 22 ప్రభాతవార్త**



సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సానిటేషన్ కార్మికుల సమస్యలపై బుధవారం నుంచి సమ్మెబాట పట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి, కే శంకర్ రావు మాట్లాడుతూ శానిటేషన్ వర్కర్లకు కనీస వేతనం 26000 పెంచాలి 2024లో పెంచిన జీవో ప్రకారం 18600 చెల్లించాలి, పిఎఫ్ సమస్య పరిష్కరించాలి బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి, టెండర్ విధానం రద్దు చేయాలి ప్రతినెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలి, డ్యూటీ చార్ట్ వారికి పిఎఫ్ నంబర్ ఇవ్వాలి, ప్రధానంగా ఈ పి తప్పిదాలు సరి చేయాలని కోరుతున్నాం, ఈ కార్యక్రమానికి మద్దతుగా, సిఐటియు నాయకులు గిరిజన సంఘం నాయకులు, పి భీమరాజు, ఎం శ్రీను ,ఎస్ గాసిరాం ,శానిటేషన్ వర్కర్ లు, వి కౌసల్య ,కె సుబ్బలక్ష్మి, ఎస్ చిట్టిబాబు ,బి కాశీనాథ్, కే దేవి, ఎస్ మచ్చి కొండబాబు ,కె దాసన్న ,కే వసంత, ఎస్ సత్యలమ్మ తదితరులు పాల్గొన్నారు..

## జడ్డంగి గిరిజన ఆశ్రమ విద్యార్థినులకు వైద్యపరీక్షలు

**రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త**



రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా బుధవారం జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వారాతి శైలజ అధ్యక్షతన తొమ్మిది, పదోతరగతి చదువుతున్న విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని హెచ్. వి లు సీలాంధ్ర లక్ష్మీ, భూముల వెంకటరమణ తెలిపారు. ఎత్తు, బరువు, తల మట్టుకొలత, బి. పి., హెచ్. బి శాతం పరీక్షలను ఏ. ఎన్ యం మంగరాజు, ఆశ వర్కర్స్ అరుణకుమారి, వసంతకుమారి లు చేశారు. దగ్గు, రొంప, జ్వరాలు పై అడిగి పరీక్షల అనంతరం మందులను ఇచ్చినట్లు లక్ష్మీ తెలిపారు. పాఠశాలలో ఉన్న 182 మంది విద్యార్థుల పేర్లను రిజిస్ట్రేషన్ చేశారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. శైలజ, హెచ్.వి.లు లక్ష్మీ, వెంకట రమణ, ఏ. ఎన్. యం. మంగరాజు, సత్యనారాయణమ్మ, సత్యవతి, వెంకటరత్నం, లక్ష్మమ్మ, ఆశ, హైమా,శీతా విజయ్, పద్మ, ఆశవర్కర్స్ అరుణకుమారి,వసంతకుమారి,విద్యార్థినులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అప్పలరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త**



కె.కోటపాడు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా పనిచేస్తూ అనారోగ్యంతో కానిస్టేబుల్ వడిశల అప్పల రాజు ఇటీవల మృతి చెందారు.దీంతో సబ్బవరం మండలం గొట్టివాడ గ్రామంలో బుధవారం పెద్ద కర్మ కుటుంబ సభ్యులు నిర్వహించారు. శక్తి పోలీసు వెల్ ఫేర్ అసోసియేషన్ సంఘం సభ్యులు బ్యాచ్ మేట్ అయిన కానిస్టేబుల్ అప్పలరాజు శక్తి పోలీస్ వెల్ఫేర్ గ్రూప్ పెట్టి స్వర్గస్థులైన కానిస్టేబుల్ అప్పలరాజు సేవలను పలువురు కొనియాడారు. స్వర్గస్థులైన అప్పల రాజు కుటుంబానికి లక్ష రూపాయలను శక్తి పోలీసు వెల్ ఫేర్ అసోసియేషన్ సంఘం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ పూర్ణచంద్రరావు, రామారావు, గోపి హెచ్ సి శ్రీనివాసరావు మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అంత వేగంగా ఆదుకొని... మా శక్తి గ్రూపు డిజైన్ చేసి నవారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శక్తి గ్రూపు డిజైన్ చేసిన అప్పలరాజు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.

## మత్తు పానీయాలు అమ్మితే కఠినచర్యలు: పాంగి

**ముంచంగి పుట్టు అక్టోబర్ 22 ప్రభాతవార్త**



దారెల పంచాయతీలో ఏ గ్రామంలోనైనా ఎవరైనా మత్తు పానీయాలైన నాటు సారా, అమ్మకాలు, గంజాయి వంటి పంటలు పండించడం, విక్రయాలు చేయడం వాటిని సేవించడం వంటి సంఘ విద్రోహ పనులు ఎవరైనా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పాడేరు టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి అన్నారు. బుధవారం పంచాయతీ కేంద్రంలో పంచాయతీ ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాంగి . పాండురంగ స్వామి మాట్లాడుతూ ఎవరు సారా లేక జోలికి వెళ్లిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పంచాయతీ పరువు తీసే విధంగా ఎవరు వ్యవహరించిన ఉపేక్షించేది లేదని ఇప్పటికైనా అటువంటివారు పద్ధతి మార్చుకొని నాటు సారా విక్రయాలను మానుకొని ఉండాలని లేదా చట్టపరమైన చర్యలు తప్పవని ప్రజలను సర్పంచ్ పాండురంగ స్వామి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్లు రామన్న లొల్లి వైస్ సర్పంచ్ మధు గణపతి సాధారం మురళి చవితియా గోపాలం ఆనందరావు కేడస్ పీసా కమిటీ ఉపాధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన

**ముంచంగి పుట్టు అక్టోబర్ 22 ప్రభాతవార్త**



మండలంలోని మాకవరం పంచాయతీ బీడుచంప గ్రామస్తులకు జీఎస్టీ 2.0సంస్కరణలను రోజువారీ నిత్యావరల సరకులు, కిరాణా సామాగ్రి,ఆరోగ్యం జీవిత బీమా,దుస్తులు పాదరాక్షలు, మందులు, స్టేషనరి,వాహనల ధరలను తక్కువ జీఎస్టీ రేట్లు గురించి ఆ గ్రామస్తులకు కూటమి నాయకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అరకుపార్ల మెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి శాస్త్రిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది కాలంలో ఏనాడూ లేని విదంగా అభివృద్ధి, సంక్షేమం, చూసాము అన్నారు. పీఎంజన్మ పథకం ఇల్లు, బీటి రోడ్లు, ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వనికి మాత్రమే దక్కుతుంది, ఆ గ్రామానికి పిల్లకు చదువు కొనుటకు పాఠశాల భవనం లేక మన ప్రభుత్వం గుర్తించి 14.65లక్షలు రూపాయలతో ఎంపీపీస్ పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కె సన్యాసమ్మ,ప్రధాన కార్యదర్శి కె జాగత్రాయ్, పిఏసిఎస్ చెర్మన్ ఎస్ బాబూజీ,అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి శాస్త్రిబాబు,తెలుగు యువత అధ్యక్షులు ఎం చిన్న, సీనియర్ నాయకులు నీలకంఠం పాత్రో,మాజీ సర్పంచ్ నీలకంఠం మండల సెక్రటరీ కె ఊర్ధోవ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ కె లోక్కిరామ్, ఉప కోశాధికార కె పద్మనాభం, పంచాయతీ అధ్యక్షులు ఎం బీమన్నా,కె మోహన్,జె గంగాధర్,పంచాయతీ కార్యదర్శి ఎన్ గోపాల్, యువత నాయకులు సుబ్రహ్మణ్యం,జీ రఘునాద్,నాగేష్, ఎస్ శివ లు గ్రామస్తులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసలేమి జరిగుంటుంది..? ఏమై ఉంటుంది..?ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు?

**- జెడ్పిటిసి వారా నూకరాజు హత్యపై సర్వత్రా ఆసక్తికరచ్ఛ**

**కొయ్యూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త**



స్థానికంగానే కాక ఉమ్మడి విశాఖ జిల్లాలో సంచలనంగా మారిన ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్, ప్రస్తుత కొయ్యూరు వైసీపీ జడ్పిటిసి వారా నూకరాజు హత్యపై సర్వత్ర ఆసక్తికర చర్చ సాగుతోంది. ఈ హత్యకు దారి తీసిన భూ వివాదం ఎప్పుడు మొదలయింది? ఎన్ని రోజులుగా కొనసాగుతుంది? వివాదాస్పద భూమి ప్రస్తుతం ఎంత విలువ ఉంటుంది? అనేదానిపై పలువురు చర్చించుకుంటున్నారు. ఎంకె పట్నం రెవిన్యూ గ్రామం పరిధిలోని సర్వే నెంబర్. 139లోగల సుమారు పది ఎకరాల భూమి రికార్డులలో మాత్రం ప్రస్తుతం హతుడు వారా నూకరాజు పేరు నమోదయి ఉండగా, సాగు అనుభవంలో మాత్రం గదబ కులానికి చెందిన చటర్జీపురం ఆదివాసీలు ఎందుకు ఉన్నారు? ఎన్నాళ్ళ నుంచి ఉన్నారు? హతుడు వారా నూకరాజు ఆ భూమిని తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలుకు చెందిన మిల్లి రామిరెడ్డి అనే వ్యక్తి నుండి ఎప్పుడు కొనుగోలు చేశారు? ఆ భూమిలో నూకరాజు ఎన్నాళ్ళు సాగులో ఉన్నారు? అనే అనుమానాలపై ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. రెండు వర్గాల మధ్య ఈ భూవివాదం ఇన్నాళ్లుగా సాగుతూ, కొన్నిసార్లు కొట్లాటకు, చివరకు హత్యకు దారి తీసే వరకు సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోలేదు? ఈ హత్యలో నిందితులైన ఆదివాసీల తప్పు ఎంతవరకు ఉంది? హత్య వెనక హతుడు వారా నూకరాజు స్వయంకృపారాధం ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం రికార్డులలోనూ వార నూకరాజు పేరు నమోదై ఉంది కనుక కోర్టు ద్వారా తేల్చుకుంటే సరిపోయేదని, ఇంత ఘాతుకం జరిగి ఉండేది కాదని మరి కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా ఈ సంచలన భూవివాద హత్య సంఘటన వెనుక రెండు వర్గాలలో ఎవరిది తప్పో, ఎవరిది ఒప్పో? తెలియక స్థానికంగా అయోమయం నెలకొంది. ఏదేమైనా హత్యలతో సమస్యలు, భూవివాదాలు పరిష్కారం కావని, సంయమనం పాటించాలని మరికొందరు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

## జర్రెల సచివాలయాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్ హెచ్.అన్నాజీరావు

**గూడెం కొత్తవీధి అక్టోబర్ 22, ప్రభాతవార్త**



మండలంలోని జర్రెల గ్రామ సచివాలయాన్ని సందర్శించిన జీ.కే విధి రెవిన్యూ తహసిల్దార్ హెచ్.అన్నజీరావు. సచివాలయ సిబ్బంది వారి పనితీరును, రికార్డులను పరిశీలించి ,ప్రజలకు సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని అన్నారు. అనంతరం ఆసంపల్లి లో పిసా గ్రామసభలో పాల్గొని జర్రెల పంచాయతీ సమస్యలు, అధికారుల పనితీరుపై ఆరా తీసి సకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బందిచర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోని పలువురు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

**కొయ్యూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మాదక దవ్యాల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "ఈగల్ స్పెషల్ ఫోర్స్" ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. నారాయణరావు మాట్లాడుతూ"మాదకద్రవ్యాల వినియోగం వలన అనేక కుటుంబాలు నాశనమవుతున్నాయన్నారు. డ్రగ్స్ వాడకం మన ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ డ్రగ్స్ జోలికి పోకుండా, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని విద్యార్థినులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.సుధ మాట్లాడుతూ"విద్యార్థులు బాగా చదువుకొని, మంచి స్థాయిలో స్థిరపడుతూ సమాజానికి ఆదర్శంగా ఉండాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వికెటి మహాలక్ష్మీ, ఈగల్ ఫోర్స్ సభ్యులు ఆర్. శ్రీరామ్ మూర్తి (ఎస్ఐ ఆఫ్ పోలీస్), సి.హెచ్. శేఖర్ (పోలీస్ కానిస్టేబుల్), అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పలువురు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆదివాసి మహిళా హక్కులు, సమస్యలపై పోరాటాలు

**- ఐద్వా జాతీయ కమిటీ కోశాధికారి ఎస్ పుణ్యవతి**

**అరకులోయ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



గిరిజన ప్రాంతంలో ఆదివాసి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పై సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఐద్వా జాతీయ కమిటీ కోశాధికారి ఎస్ పుణ్యవతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు అరకులోయ గిరిజన సంఘం భవనంలో రెండు రోజులు పాటు జరిగిన మహిళా సంఘం జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ కంపెనీలు గిరిజన ప్రాంతంలో చొరబడి హక్కులు,చట్టాలను ఉల్లంఘించి సంపదను కొల్లగొట్టాలని ఆలోచనతో ఉన్నారన్నారు. అటువంటి వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం రెండు పార్టీలు కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నారని దీన్ని గమనించాలని అన్నారు. దేశంలోని కోటి 60 లక్షలు సభ్యత్వం ఉన్న ఐద్వా అతి పెద్ద సంగం అని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు ఆర్థికంగా బలపడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ హైమా, జిల్లా నాయకులు వివి జయ, జిల్లా ఉపాధ్యక్షులుదేవుడమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి శశికళ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టిన బొలెరో వాహనం...

**- మహిళ మృతి, పలువురికి తీవ్ర గాయాలు**

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 22, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం, రింతాడ పంచాయతీ ,మాలీ వీధి గ్రామంలో ఆగి ఉన్న కూరగాయల ఆటోను బొలెరో డి కొట్టడంతో అక్కడ విషాదం నెలకొంది. ఈ ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, ఇద్దరికీ కాలు విరిగాయి మరియు మరో తొమ్మిది మందికి స్వల్ప గాయాలయ్యాయి. గూడెం కొత్త వీధి మండలం, సంకాడ పంచాయతీ,చిత్త మామిడి గ్రామానికి చెందిన ఆటోలో రైతులు పండించిన కూరగాయలను చింత పల్లి సంతకు తరలిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రైతులు కూరగాయలు ఎక్కిస్తున్న సమయంలో శాంతి సాధన పాఠశాలకు చెందిన బొలెరో వాహనం వేగంగా వచ్చి ఆటోకు బలంగా ఢీకొట్టడంతో ఆటలో ఉన్న 12 మందిలో తులసి (60) మృతిచెందగా, గణపతి (30) మోహనరావు (55) లకు కాలు విరిగాయి, గోవర్ధన్, పాంగి కొమ్ములు, గుంట ముకుంద్, కల్లో బుజ్జిబాబు స్వల్పంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రులను సంఘటన స్థలం నుంచి చింతపల్లి ఏరియా ఆసుపత్రికి ఆటలో తరలించి, కాళ్లు విరిగిన వారిని మెరుగైన వైద్య సేవల కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై జీకే వీధి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

**ఏటపాక, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



దివంగత అమర వరపు లత జ్ఞాపకార్థం గా అమరవరపు చిన రాము కౌసల్య దంపతులు గౌరీదేవి పేట గ్రామానికి చెందిన తిరుపతి బోడమ్మ అకాల మరణం పొందారు వారి అంత్యక్రియలు కోసం 3000 వేల ఆర్థిక సహాయం చేసారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అమరవరపు చిన రాము గత కొన్ని సంవత్సరాలుగా ఎవరికి ఏ ఆపద వచ్చిన నేను ఉన్నాను అంటూ ముందుకు వస్తున్నారు అని కొనియాడారు. గ్రామ పంచాయతీ లో ఇటువంటి సేవ గుణం ఉన్న వ్యక్తి ఉండటం మా అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కెర భద్రరావు మల్లెల లక్ష్మణరావు కోలూరి వెంకటాచారి బుడగం హరి తదితరులు పాల్గొన్నారు

## జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమాలు వినియోగించుకుందాం

**- టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ**

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ముంచని కొట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ అన్నారు. బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి విజయనగరం ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్ను దొర ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండలం బాబు సాల పంచాయతీ మొండిగుమ్మ గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ సూపర్ సిక్స్ కార్యక్రమాలు ప్రజల వద్దకు చేరుస్తూ అవగాహన కల్పించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై కార్యక్రమంలో మాట్లాడుతూ ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నీలకంఠం పాత్రో మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గొల్లూరి రఘునాథ్ మండల ఐ టి డి పి అధ్యక్షులు కూడా సుబ్రహ్మణ్యం మండల తెలుగు యువత అధ్యక్షులు మజ్జి చిన్నిబాబు పార్టీ మండల కోశాధికారి వంతల జగదీష్ పంచాయితీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గొల్లూరి బాలన్న పంచాయితీ పార్టీ అధ్యక్షులు ఈశ్వరరావు నాయకులు నరేష్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పాంగి హరిష్ పాల్గొన్నారు.

## 25న బి.జె.పి ఆత్మ నిర్భర భారత్ సమావేశం

**గూడెం కొత్తవీధి అక్టోబర్ 22, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో ఈనెల 25వ తారీఖున జరగబోయే "ఆత్మ నిర్బర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యసాల" కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు కాకురి శేఖర్, అల్లూరి జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ రీమల రాజేశ్వరి (ఎం.పి.టి.సి) తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షులు మఠం శాంతకుమారి,రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు పాంగి రాజారావు పాల్గొంటారని, స్వయం సమృద్ధి,గ్రామాభివృద్ధి స్థానిక ఉత్పత్తుల మీద అవగాహన తెలియజేస్తారని అనంతరం గూడెం కొత్త వీధి మండలంలో ప్రధాన మంత్రి గృహాల పనితీరును పరిశీలిస్తారని, ప్రధానమంత్రి ఇళ్ల సమస్యలు ఉన్న ప్రధానమంత్రి రోడ్ల సమస్యలు ఉన్న, జిల్లా అధ్యక్షుల వారికి తమ సమస్యలను నేరుగా తెలియజేయవచ్చునని అన్నారు. కార్యక్రమంలో బొండ్ల చిరంజీవి,చల్లంగి అచ్యుత్, బూడిద పెద్దబ్బాయి, బూడిద ధారాలమ్మ పాల్గొన్నారు.

## జడ్డంగి శివాలయం వద్ద శివ దీక్షలు చేపట్టిన భక్తులు

**రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త**



శతాబ్ద చరిత్ర గల జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద కార్తీక మాస ప్రారంబ సందర్భంగా బుధవారం 23మంది భక్తులు శివదీక్షలను చేపట్టారు. మండల రోజులు పాటు దీక్షలో విరమణ వరకూ చేయాల్సిన బ్రహ్మ చర్య నియమాలను పురోహితులు జలసూత్రం సాంబశివరావు వివరించారు. గురుస్వాములు కొంగర మురళీకృష్ణ, కొప్పిశెట్టి దుర్గాబాబు లను విళ్ళా కిషోర్, కాళ్ళకూరి రాంబాబు స్వామిలు సన్మానం చేసారు. ఈ ఆలయం చెంతనే ఉన్న జలపాతాలు వద్ద కార్తీక మాస స్నానాలు చేయడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుండే భక్తులు శివపూజలకు బారులు తీరారు. మండలంలో రాజవొమ్మంగి, లబ్బర్తి, లాగరాయి, కింద్ర, కిర్రాబు, వాతంగి, బట్టావారివీధి, గొబ్బిలమడుగు ప్రాంతాల్లో గల శివాలయాల్లో పూజలు చేయడానికి పోటేత్తారు.

## కొమరాపురం.. పాకవెల్తీ రహదారి సమస్యపై పి. ఓకు వినతిపత్రం

**రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త**

కొమరాపురం.. పాకవేల్తీ రహదారి సమస్యపై పి. ఓ కు వినతిపత్రం బుధవారం రంపచోడవరం ఐటిడి ఏ కార్యాలయంలో ఇచ్చినట్లు వాతంగి ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్ తెలిపారు. ఇప్పటికే స్థానిక ప్రజాప్రతినిధులుతో కలిసి జిల్లా కలెక్టర్, ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారికి ఇచ్చిన అర్జీలపై గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ అధికారులు వేసిన ఎస్టిమేషన్ వివరాలు, రహదారి ఫోటోలుతో మరొకసారి వినతిపత్రాన్ని ఇచ్చామన్నారు. ఈరహదారి ఆధారంగా వాతంగి, ఒకుర్తి, ఒగిపాలెం, బట్టావారివీధి, లోదొడ్డి, పూదేడు, కొత్తపూదేడు, కిండంగి, పాకవేల్తీ, కేశవరం గ్రామాలకు చెందిన గిరిజనులకు నిత్యవసరమని పి. ఓ కు మరొకసారి సమస్యను వివరించడం జరిగిందని అర్జున్ తెలిపారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/22/2025 10:53 PM Page 1






# రీసర్వే షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలి: జేసి ఎం జాహ్నవి

**అనకాపల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త**

జిల్లాలో రీసర్వే నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ శాఖ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పి.జి.ఆర్.ఎస్., రీసర్వే, ఎం.ఎల్.సి.సి., ఐవిఆర్ఎస్, నీటితీరువా, కోర్టుకేసులు, సివిల్ సప్లయి, స్మార్ట్ కార్డు పంపిణీ, ఆర్ఓఆర్ కోర్టు, దీపం2 పథకం రీ పేమెంటు, ఓటరు మ్యాపింగు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశం లో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు రెండు విడతలు రీ సర్వే చేయడం జరిగిందన్నారు. మొదటి విడత 24 గ్రామాలలో రీ సర్వే పూర్తిచేయడం జరిగిందని, రెండవ విడతలో గ్రామాలలో 30 రీ సర్వే జరుగుచున్నదని, సర్వే షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. మూడవ విడత రీసర్వే లో అనకాపల్లి డివిజనులో 15 గ్రామాలు, నర్సీపట్నం డివిజనులో 15 గ్రామాలలో అక్టోబరు 3వ తేదినుండి



రీ సర్వే చేపట్టడం జరిగిందని, ఈ 30 గ్రామాలలో గ్రామసరిహద్దులు నిర్ణయించడం జరిగిందని, ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని,అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. రీ సర్వే కార్యక్రమంలో 80 సర్వే బృందాలు పనిచేస్తున్నాయన్నారు. సర్వేలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పూర్తిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. నీటితీరువా వసూలు పెంచాలని, నిర్దేశించిన మొత్తాలను వసూలు చేయాలన్నారు. పౌర సరఫరాల శాఖకు సంబంధించి రేషను షాపులు, బియ్యం బిల్లు, పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలను తహశీల్దార్లు, సివిల సప్లయి అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రేషను స్మార్ట్ కార్డులు శతశాతం పంపిణీ పూర్తిచేయాలన్నారు. దీపం పథకానికి సంబంధించి ఎవరికైనా రీపేమెంటులో సమస్య వచ్చినట్లయిన, వెంటనే పరిష్కరించి లబ్దిదారులందరికీ డబ్బులు వారి అక్కౌంటులో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డిజినల్ అధికారులు వివిరమణ, షేక్ ఆయిషా, జిల్లా సప్లయి అధికారి మూర్తి, సర్వే సహాయ సంచాలకులు గోపాలరాజ, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులు పరిశీలన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని సిహెచ్ఎల్ పురం గ్రామంలో బుధవారం ఉదయం ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను ఏ విధంగా చెత్త సంపద కేంద్రానికి ఏ విధంగా తరలించాలి అనేది తెలియజేశారు. కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించిన ఆయన అభినందించారు. ప్రజలకు పూర్తిస్థాయిలో ఎక్కడా చెత్త వేయకుండా చెత్త సంపద కేంద్రానికి తరలించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు ఉన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**చోడవరం,అక్టోబర్ 22, ప్రభాతవార్త**



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం మా దగ్గర విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నషాముక్త భారత్ అభియాన్" మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ వారి ఆదేశాల మేరకు ఎన్ ఎస్ ఎస్ ఐ డి కోఆర్డినేటర్ ఎస్.సోమేశ్, స్కూల్ అసిస్టెంట్,ఈ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ అబ్యూజింగ్ పై నిర్వహించిన అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ప్రారంభించారు.వైస్ ప్రిన్సిపాల్ ఎ వి వి సత్యవతి , ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి , డాక్టర్ మల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన" డ్రగ్స్ డిమాండ్ రెడక్షన్" శిక్షణలో భాగంగా చిన్న చిన్న కథలు, సామెతలు, మోటివేషన్ క్లాసులతో, మాదకద్రవ్యాలకు బానిసైన విద్యార్థులను ఎలా బయటికి తీసుకురావాలో వివిధ ఉదాహరణలతో ఆకట్టుకున్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి మాల్యాద్రి, బి పిచ్చమ్మ, డాక్టర్ మలిబాబు, సిహెచ్ .సుధీర్, వి అప్పలనాయుడు, వెంకటేష్ ,డాక్టర్ సంధ్య శ్రీ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ కృష్ణారావు , డాక్టర్ వాసు రాజు,సరస్వతీ, రామలక్ష్మి, కోమల, కామర్స్ శ్రీనివాసరావు,కెమిస్ట్రీ సంతోష్, కంప్యూటర్స్ హేమ గణేష్, తదితర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై విచారణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పీజీఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదులపై ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో గ్రామ పెద్దలు సమక్షంలో బుధవారం ఉదయం విచారణ నిర్వహించారు. ఈ మేరకు ఆ విచారణకు సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు పాపారావు, మాజీ సర్పంచ్ పేకేటి రాజారావు తదితరులు హాజరయ్యారు. పూర్తిస్థాయిలో వివరాలు తెలుసుకొని జిల్లా అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు ,ఆర్డబ్ల్యూఎస్ జేఈ శివప్రసాద్ ఉన్నారు.

## వైసీపీ శవ,కుల రాజకీయాలు చేస్తుంది

**- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర**

**నర్సీపట్నం,అక్టోబర్ 22,ప్రభాతవార్త**



కందుకూరు ఘటనపై వైసీపీ శవ, కుల రాజకీయాలు చేస్తుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కందుకూరులో జరిగిన ఘటనను బూచిగా చూపించి ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను ఏ1గా చేర్చాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఏ2గా, మంత్రి నారా లోకేష్ ను ఏ3గా చేర్చాలని వైసీపీ నాయకుడు జక్కంపూడి రాజా అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శవరాజకీయాలతో వైసీపీ పార్టీ పుట్టిందని ఎద్దేవా చేశారు. అటువంటి పార్టీ చెప్పే మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కందుకూరు ఘటనను కులాలతో ముడి పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక పక్క తండ్రి చనిపోయి భౌతికకాయం ఇంటికి కూడా చేరని పరిస్థితిలో ముఖ్యమంత్రి పదవి కోసం వైయస్. జగన్ సంతకాల సేకరణ చేసిన వ్యక్తి నుండి ఇలాంటి శవ రాజకీయాలు వచ్చాయన్నారు. కులాలు, మతాలు ప్రాంతాల వారిగా రాజకీయాలు చేయడంతోనే మీకు 11 సీట్లు ఇచ్చి ప్రజలు స్విస్తి పలకారని చెప్పారు. ఇప్పుడు కూడా అటువంటి శవ, కుల రాజకీయాలు చేయాలనుకుంటే భవిష్యత్లో మీ పార్టీ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పిఎసిఎస్ డైరెక్టర్ రేగుబల్ల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు

**నర్సీపట్నం,అక్టోబర్ 22,ప్రభాతవార్త**




లయన్స్ క్లబ్ నవ్య నర్సీపట్నం ఆధ్వర్యంలో(మనమంతా కలిసి ఒక్కటిగా) అనే థీమ్ మీద 6, 7, 8 తరగతులు చదువుతున్న పిల్లలకు చిత్రలేఖనం పోటీలను బుధవారం నర్సీపట్నం రవీంధ్ర భారతి స్కూల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం నర్సీపట్నం మున్సిపాలిటీకి చెందిన 15 పాఠశాల నుండి 30 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గన్నారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ చెరుకూరి ఇందిరా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతి సంవత్సరం ఒక కొత్త థీమ్ తీసుకొని ప్రపంచంలో ఉన్న అన్ని లయన్స్ క్లబ్ల ద్వారా పిల్లలకు చిత్రలేఖనం పోటీ నిర్వహించి ఆ పోటీల నుంచి ఉత్తమమైన థీమ్ పోస్టర్గా రిలీజ్ చేయడం అనేది జరుగుతుంది. ఈ సంవత్సరం(మనమంతా కలిసి ఒక్కటిగా) అనే అంశం తీసుకుని స్కూల్ పిల్లలకు ఈ పోటీలను ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గన్నా ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కర్రి రాంగోపాల్, సెక్రెటరీ బేతిరెడ్డి విజయకుమార్, వికాస్ సతీష్, గొలుసు శ్రీనివాసరావు, కిరణ్ కుమార్, కన్నా, ప్రియాంక, పిల్లలు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోని ప్రభావం

**- తూఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు: తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు**

**పాయకరావుపేట,అక్టోబర్ 22,ప్రభాతవార్త**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం కారణంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాల మేరకు మండల కేంద్రం పాయకరావుపేట తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం కమాండింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు స్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు తెలిపారు.ఇందులో హెల్ప్ లైన్ నంబర్: 08931520929 సహా 24 గంటల పాటు (రేయిం బవళ్ళు) అత్యవసర పరిస్థితుల్లో ప్రజల నుంచి సమాచారం సేకరించేందుకు వీలుగా ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 వరకు ఇద్దరు,రాత్రి 8 నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ఇద్దరు చొప్పున రెవెన్యూ సిబ్బందిని నియమించినట్లు ఆయన తెలిపారు.ఉత్తర వాయువ్య బంగాళాఖాతంలో తాజాగా ఏర్పడిన అల్పపీడన ద్రోని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోని తీర ప్రాంతం వెంబడి కొన్ని ప్రదేశంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవచ్చన్న వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు, సూచనల మేరకు ఈనెల 22వ తేదీ (బుధవారం) నుండి 26 వరకు సిబ్బంది కమాండ్ కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తారని, ఈ సదవకాశాన్ని మండల వాసులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## పోరాటం ఉధృతం చేద్దాం:" చెంగల"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రక్రియ పూర్తిస్థాయిలో నిలుపుదల చేసుకునే అంతవరకు పోరాటాన్ని కొనసాగిద్దామని అవసరమైతే ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉధృతం చేద్దామని మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు పిలుపునిచ్చారు. బుధవారం మత్స్యకారులు శాంతియుతంగా చేస్తున్న ఆందోళనలో భాగంగా 37వ రోజు దీక్ష శిబిరానికి చేరుకున్న ఆయన ప్రభుత్వ వైఫల్యాలు గతంలో ఇచ్చిన మాటలు ఈనాడు మత్స్యకారుల పక్షాన ఏమయ్యా అని ప్రశ్నించారు. ఎవరికి భయపడే ప్రసక్తే లేదని పోరాడితేనే సాధించుకోగలమని అన్నారు. మీ పక్షాన ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నానని, ఎవరికి భయపడే ప్రసక్తి లేదని, చెబుతూ గతంలో తన పోరాటాలు ఫలితం తెలియజేశారు.

## మత్స్యకారుల దీక్షలో నిరసన తెలిపిన "బొత్స ,కురసాల"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్కు వ్యతిరేకంగా మండలంలోని రాజయ్యపేట వద్ద మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ఆందోళనకు మద్దతుగా బుధవారం ఉదయం దీక్షా శిబిరం వద్దకు జిల్లా ఉపాధ్యక్షులు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ ,మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, జడ్పిటిసి గోశల కాసులమ్మ, మత్స్యకార నాయకులు ఎరుపల్లి నగేష్, పిక్కి పైడితల్లి ,సూరిబాబు (బాబ్జి )తదితరులు ఆధ్వర్యంలో శాసన మండలి ప్రతిపక్ష నేత, మాజీమంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కొరసాల కన్నబాబు లు చేరుకొని మత్స్యకారులతో కిందిని కూర్చొని నిరసన తెలిపారు.

## దీక్షలో ప్లే కార్డులు పట్టుకున్న మాజీ మంత్రి "బొత్స" .!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాజయ్యపేట వద్ద నెలకొల్పుతున్న బల్క్ డ్రగ్స్ పార్క్ తక్షణమే నిలుపుదల చేయాలని రాజయ్యపేట ముద్దు బల్క్ పార్క్ వద్దు అనే నినాదంతో ఉన్న ప్లే కార్డులను మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ఆందోళన శిబిరం వద్ద రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత, మాజీమంత్రి బొత్స సత్యనారాయణ తోపాటు మాజీ మంత్రి కురసాల కన్నబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ లతోపాటు పలువురు పట్టుకొని సంఘీభావం తెలిపారు. సందర్భంగా బల్క్ పార్క్ కు సంబంధించిన మత్స్యకారులు పడుతున్న ఇబ్బందులు రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎరుపల్లి నగేష్ తదితరులు వివరించారు.

## రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై చర్చించిన ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



విజయవాడలోని రహదారుల భవనాల శాఖ కార్యాలయంలో 38వ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రహదారుల భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని ఏ టి ఆర్ నివేదిక ను, 1651.96 కోట్ల నిధులు విడుదల నిమిత్తం , రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా జరుగుతున్న పనులను పర్యవేక్షణ కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎండి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్ర ని సత్కరించిన పార్టీ శ్రేణులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీందర్ ను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గుర్రం రామ కృష్ణ,వినోద్ రాజు, నవీన్ రాజు, నల్లల వెంకటరాజు, బొలిశెట్టి గోవిందు ,కొణతాల శ్రీను, సోమిరెడ్డి రాజు తదితరులు ఉన్నారు.

## వైఎస్సార్సీపీ నాయకుల సందర్శనకు షరతులతో అనుమతి


**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

రాజయ్యపేట గ్రామంలో జరుగుతున్న బల్క్ డ్రగ్ పార్క్ వ్యతిరేక ఉద్యమం నేపథ్యంలో, వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు మత్స్యకారులతో సంఘీభావం వ్యక్తం చేయడానికి అనుమతి కోరగా, జిల్లా పోలీసులు చట్టపరమైన షరతులతో అనుమతి మంజూరు చేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. కేవలం 48 మంది పార్టీ నాయకులు మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అనుమతి ఇవ్వబడిందని, ఇతర నాయకులు, కార్యకర్తలు లేదా ప్రజలు గుమికూడరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం పూర్తిగా గ్రామ సందర్శన మాత్రమేనని, దానిని ర్యాలీగా, రోడ్ షోగా లేదా భారీ ప్రజా సమావేశంగా మార్చరాదని స్పష్టం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఎవరైనా చట్టం ఉల్లంఘించడానికి ప్రయత్నిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పార్టీ నాయకులు పోలీసు శాఖ సూచించిన అన్ని షరతులను కచ్చితంగా పాటించాలి అని తెలిపారు. మీడియా సమావేశాలు నిర్వహించే సందర్భంలో కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రసంగాలు చేయరాదు, చట్ట పరిమితుల్లోనే కార్యక్రమం కొనసాగించాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీసులు ప్రజల భద్రత, చట్టం,శాంతి పరిరక్షణ కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## కామాక్షి అమ్మవారి అలంకరణలో భూలోకమాంబ అమ్మవారు..

**ఎలమంచిలి ,అక్టోబర్ 22 ,ప్రభాతవార్త**



పట్టణంలోని తులసి నగర్ లో వేంచేసి ఉన్న భూలోకమాంబ అమ్మవారి పంచరాత్రుల మహోత్సవాలలో భాగంగా మూడవరోజు భూలోకమాంబ అమ్మవారు కంచి కామాక్షి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి

**ఎలమంచిలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



ఏ బి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నాడు పట్టణంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ ఏపీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శాంతి స్వరూప్ ఆధ్వర్యంలో గత ఏడాది కూడా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని, పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా ఏపీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శాంతి స్వరూప్ మాట్లాడుతూ ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో అధిక సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలు పొంది ఉచిత మందులు కూడా పంపిణీ చేస్తున్నామన్నారు .అనిల్ నీరుకొండ మెడికల్ కళాశాల డాక్టర్లు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మేజర్ ఆపరేషన్ అవసరమైన రోగులకు త్వరలోనే వారికి చికిత్స చేయడం జరుగుతుందని అన్నారు. ఏ బి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు చదువుకు అవసరమైన సేవలు, అందించడం గ్రామీణ స్థాయిలో ఉచిత మెడికల్ క్యాంపులు పర్యావరణ పరిరక్షణ , విద్యకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో కూడా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికల సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ బి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తుట్ట నాగ శ్రీను, వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ శేషగిరి, అప్పలరాజు, శ్రీను, దుర్గాప్రసాద్, రామ్ కుమార్, అప్పల శెట్టి, అప్పారావు, ఇస్మాయిల్, శ్యామల రావు, వెంకటరమణ పాల్గొన్నారు.

## జనవాని కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి ,అక్టోబర్ 22 ,ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో జనవాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని లబ్ధిదారులు నుండి తమ వినతలను స్వీకరించారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు కావడంతో కొన్ని వినతలను అక్కడే పరిష్కరించి మరి కొన్ని వినతులను పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. పట్టణంలోని ఉదయం నుండి వర్షం పడుతున్న లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు జన వాహిని కి హాజరు కావడం జరిగిందని ఎమ్మెల్యే విజయకుమార్ అన్నారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, ఊటకూటి రమేష్ నాయుడు, తెలుగుదేశం నాయకులు గొర్లె బాబురావు ,వైస్ ఎంపీపీ రాజన శేషు , కొటారు శ్రీను, నాగేశ్వరరావు, లవుడు లోవ రాజు ప్రభుత్వ అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బొత్సకు స్వాగతం పలికిన వైకాపా నాయకులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేకంగా మత్స్యకారులు రాజయ్యపేట ప్రాంతం వేదికగా చేపడుతున్న నిరసన దీక్షలు 37వ రోజుకు చేరుకోవడంతో వారిని కలిసి వారికి మద్దతు తెలిపేందుకు నక్కపల్లి కి వచ్చిన ఆయనకు జిల్లా పార్టీ అధ్యక్షులు ,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి , జడ్పిటిసి గోశల కాసులమ్మ లఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, పార్టీ నాయకులు వీసం రాజు, మత్స్యకారు నాయకులు ఎరుపల్లి నగేష్, సురకాసులు గోవిందు, ఎల్లేటి సత్యనారాయణ, గొడుగుల బంగారాజు ,గొర్ల గోవిందు, తల్లా భార్గవ్ ,గంటా తిరుపతిరావు, ముద్ద శ్రీను, అల్లాడ కొండబాబు, దేవవరపు వెంకట సత్తయ్య, గొర్ల బాబురావు, మత్స్యకారు నాయకుడు సూరిబాబు (బాబ్జి) తదితరులు స్వాగతం పలికారు. బొత్స తో పాటు మాజీ మంత్రి కురసాల కన్నబాబు ,మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, కన్నబాబురాజు ,పెట్ల ఉమా శంకర్ గణేష్ ,కేకే రాజు, చెంగల వెంకటరావు, శోభ హైమావతి, జడ్పీ చైర్ పర్సన్ జల్లు సుభద్ర, మాజీ ఎంపీ డాక్టర్ సత్యవతి, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, లతోపాటు పలువురు పార్టీ నేతలకు స్వాగతం పలికారు.

## బొత్స,గుడివాడలకు స్వాగతం పలికిన "సీరం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలంలోని రాజయ్యపేట వద్ద బల్క్ డ్రగ్స్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ఆందోళనకు మద్దతుగా వచ్చిన రాష్ట్ర మాజీ మంత్రి, శాసన మండల ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాధులకు మండలంలోని సారీపల్లిపాలెం జంక్షన్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఆ సందర్భంలో బొత్స నరసింహమూర్తి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. స్వాగతం పలికిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్ల నరసింహమూర్తి, బచ్చుల రాజు, లోడగల చందర్రావు, ఎలమంచిలి తాతబాబు, అల్లు రమణ, కుర్రం దాసు నానాజీ, మెరుగు కొర్లయ్య, ఎరుపల్లి ముసలయ్య, దేవర సత్తిబాబు, కిల్లాడ కృష్ణ, ప్రకాష్, పంపన బోయిన నూకరాజు తదితరులు ఉన్నారు.

## అమ్మ మీకు అండగా ఉంటాం.. కాసులమ్మను దీవించిన "బొత్స"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అమ్మ మీరు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని మీకు అండగా ఉంటామని ఈ మాట వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పి రమ్మన్నారని మీరు ఏమీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దీక్షా శిబిరం వద్ద జడ్పిటిసి గోసల కాసులమ్మ ను దీవిస్తూ రాష్ట్ర శాసన మండల ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆమె తలపై చేయి వేసి దీవించారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/22/2025 10:54 PM Page 1



## నర్సీపట్నం సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు

**నర్సీపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



అనకాపల్లిలో ప్రజా పిర్యాదుల పరిస్కార వేదిక, జిల్లా పోలీస్ కార్యాలయం లో ఉడతపల్లి జానకిరామ్ (జాన్) ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు అందించిన వివరాల ప్రకారం నర్సీపట్నంలో ప్రసిద్ధి చెందిన సెంటినరీ బాప్టిస్ట్ చర్చికి సంబంధించిన గత ఎన్నో సంవత్సరాలుగా ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరుగుతున్నాయని విచారణ జరపాలని పిటిషనర్ ఉడతపల్లి జానకిరామ్ ఫిర్యాదు చేశారు. గత నెల 14వ తేదీ ఆదివారం చర్చిలో జనరల్ బాడీ నిర్వహిస్తుండగా చర్చిలో భక్తులు సమర్పిస్తున్న కానుకలు. కోర్టు కేసుల్లో ఉన్న స్థలాలు వ్యక్తులతో కుమ్మక్కై దేవాలయానికి సంబంధించిన కానుకలు సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని ప్రశ్నించగా దాడి చేశారని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న నెల్లూరి నవీన్ కుమార్, నెల్లూరు నిచ్చల్ రాజన్, కే రంజిత్ కుమార్. చొప్ప రోహిణి రోజ్.నెల్లూరి క్లారా డయాన యూత్ కన్వీనర్ అనేవారు మూకుమ్మడిగా ఉడతపల్లి జానకిరామ్ పై హత్యాయత్నం చేశారు అని పి జి ఆర్ ఎస్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పై వ్యక్తులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశామని నర్సీపట్నం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. తరచుగా చర్చ్ లో జరుగుతున్న అక్రమాలు అవినీతి ఏకచత్రాధిపత్యం నియంత వ్యవహారం ప్రశ్నిస్తుండడంతో నన్ను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో దాడి చేశారని వీరి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నర్సీపట్నం ఆర్డిఓ కు పట్టణ పోలీస్ స్టేషన్లోని ఫిర్యాదు చేశామని జానకిరామ్ విలేకరులకు తెలిపారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన చైర్మన్ పి సంపత్ కుమార్

**చోడవరం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



జాతీయ మానవ హక్కుల మండలి చైర్మన్ డాక్టర్ పి సంపత్ కుమార్ చోడవరం, మాడుగుల ప్రాంతీయ కార్యాలయాన్ని చోడవరం లక్ష్మీపురం రోడ్డులో ఘనంగా ప్రారంభించారు చోడవరం, మాడుగుల ఎన్ హెచ్ ఆర్ సి ప్రాంతీయ చైర్మన్ దేవరపల్లి నవ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నవ కుమార్ మాట్లాడుతూ చోడవరం, మాడుగుల నియోజకవర్గాలలో ఎవరికైనా ఎటువంటి సహాయ కార్యక్రమం కావాలన్నా తమ ప్రాంతీయ కార్యాలయంలో సంప్రదించినట్లయితే వారికి సహాయ కార్యక్రమాల అందించడం జరుగుతుందని అలాగే సామాజిక కార్యక్రమాలు కూడా చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల మండలి కార్యదర్శి మురళి మోహన్ రావు, చోడవరం ప్రముఖ వ్యాపార వేత్త ఎన్ జి ర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధినేత ఎన్ గని రెడ్డి, అనకాపల్లి జిల్లా చైర్మన్ మైచర్ల శ్రీనివాసరావు అనకాపల్లి మహిళ జిల్లా అధ్యక్షురాలు దేవరపల్లి ఫణి ఉత్తరాంధ్ర మహిళ చైర్మన్ పి.ఆశా కార్యదర్శి పి.అబ్రహం, చోడవరం మాడుగుల అసెంబ్లీ పరిధి ప్రాంతీయ చైర్మన్ దేవరపల్లి నవకుమార్, అనిల్ కుమార్, కె జ్యోతి, నాగేష్ తరుణ్, గుమ్ముడు శ్రీను, పైడినాయుడు, మోహన్, సబ్బి నాగేశ్వరావు, ఆదిలక్ష్మి, భావన, డి లక్ష్మణ రావు, శర్మ , పల్లా సతీష్ వరలక్ష్మి, కె ఉమా మహేశ్వర రావు, ఎస్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## రీ సర్వేలో లోటుపాట్లు ఉంటే వెంటనే తెలియజేయాలి: తహసిల్దార్

**పాయకరావుపేట,అక్టోబర్ 22, ప్రభాతవార్త**



రీ సర్వే ప్రక్రియలో భాగంగా మండలంలోని కుమారపురం రెవెన్యూ గ్రామంలో చేపట్టిన రీసర్వే పనులలో ఎటువంటి సమస్యలు,లోపాలు,అడ్డంకులు తలెత్తినట్లయితే సంబంధిత రైతులు వెంటనే సమస్యను తన దృష్టికి తీసుకురావాలని స్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు తెలియజేశారు. కుమారపురం రెవెన్యూ గ్రామంలో గత పక్షం రోజులుగా జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా బుధవారం ఆయన ఆ గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను పరిశీలించారు. ఆ తర్వాత తహశీల్దార్ మహేశ్వరరావు రీ సర్వే సిబ్బందితో సమీక్షించిన మీదట రీ సర్వేలో తలెత్తుతున్న సమస్యలు,అపులు జరుగుతున్న తీరు తెన్నుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో రీసర్వే పనులు విధిగా గడువులోగా పూర్తి చేయడానికి కృషి చేయాలని రీ సర్వే సిబ్బందిని ఆదేశించారు.రీ సర్వే ప్రక్రియలో జరిగాయి భూముల సరిహద్దుల ఏర్పాటు సహా కొలతలు, సర్వే నెంబర్లలో తేడా పాడాలంటే సంబంధిత రైతులు సమస్యను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ మహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు,సహాయ వీఆర్వోలు, సహాయ సర్వే లోవరాజు,రీ సర్వేస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన కార్తీక మాస ఉత్సవాలు ఘనంగా ఆకాశ దీపోత్సవం

**చోడవరం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



చోడవరంలో కార్తీక మాస ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక స్వయంభు గౌరీశ్వర స్వామి వారి ఆలయంలో తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు యు ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కొరిమిదిల చలపతిరావు ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఆలయంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ గునూరు సురేష్ తో పాటు దేవాదాయశాఖ అధికారులు, అన్నపూర్ణ అన్నదాన కమిటీ సభ్యులు స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆకాశదీపాన్ని దర్శించుకున్నారు. నవంబర్ 25 వరకు కార్తీకమాస ఉత్సవాలు నిర్వహిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.

## జి.మాడుగుల పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక సందర్శన

**పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జి.మాడుగుల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేసుల పరిష్కారం, 24గ మావోయిస్ట్ బంద్ నేపథ్యంలో భద్రత, అక్రమ గంజాయి సాగుపై దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేసారు. పోలీస్ స్టేషన్ యొక్క పనితీరు మరియు జరుగుతున్న విచారణల పురోగతిని నేరుగా తనిఖీ చేయడమే ఈ సందర్శన యొక్క లక్ష్యం. స్టేషన్లకి ఎస్పీ వెళ్లిన వెంటనే స్టేషన్ రికార్డులను పరిశీలించారు. ఇందులో నేరాల రిజిస్టర్, జనరల్ డైరీ, మరియు వివిధ తీవ్రమైన మరియు చిన్న నేరాలకు సంబంధించిన కేసు డైరీలు,ఎన్ డి పి ఎస్ కేసులు పరిశీలించారు. ఈ సందర్శన సమయంలో అమిత్ బర్దర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నుండి కానిస్టేబుల్ వరకు ఉన్న స్టేషన్ సిబ్బందితో కలిసి మాట్లాడారు. త్వరగా పరిష్కరించవలసిన పెండింగ్ కేసుల స్థితిని సూక్ష్మంగా పరిశీలించారు, వాటిని త్వరగా పరిష్కరించడానికి నిర్దిష్టమైన, చర్య తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో విద్యార్థి ఇండక్షన్

**అరకులోయ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు ఆధ్వర్యంలో విద్యార్థి ఇండక్షన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ భారతదేశం లో మహిళల హక్కులను కాపాడటానికి చట్టపరమైన నిబంధనలు ఉన్నాయని చెప్పారు. భారతదేశంలో స్త్రీల గౌరవం, భద్రత మరియు సమాన అవకాశాలు పొందాలని నిర్ధారించే అనేక చట్టాలు రూపొందించబడ్డాయని, విద్యార్థులందరూ వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కె కృష్ణకుమారి మాట్లాడుతూ మహిళా హక్కులు అంటే వివక్ష, హింస లేని జీవితాన్ని గడపడం అని తెలిపారు. విద్య, ఆరోగ్యం, ఓటు హక్కు వంటి ప్రాథమిక హక్కులు కలిగి ఉండడమన్నారు. భారతదేశంలో మహిళల హక్కులను కాపాడటానికి అనేక చట్టాలు ఉన్నాయని వాటిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కాగా స్టూడెంట్ ఇండక్షన్ " ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సద్మనాయక్ బొద్దానాయక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళ ఇంటి నిర్మాణానికి జమాల్ ఖాన్ సామాగ్రి వితరణ

**చింతూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త**

చింతూరు మండలంలోని కారం గూడెం గ్రామానికి చెందిన కారం లాలమ్మ అనే గిరిజన మహిళ ఇల్లు గతంలో గాలి దుమారానికి కూలిపోవడంతో ఇల్లు లేక అనేక ఇబ్బందులకు గురైంది. తన పరిస్థితి జమాల్ ఖాన్ ఆమె వివరించి ఇంటి నిర్మాణానికి సహాయం చేయవలసిందిగా కోరింది. దానికి స్పందించిన ఆయన బుధవారం కారం లాలమ్మ ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులు, ఇనుప ఫైపులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీ డీ పి నాయకులు ఎండి జహంగీర్, పి సాల్మన్ రాజు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

### - రూ.80 వేల నగదు,కారు స్వాధీనం

**గూడెం కొత్త వీధి,అక్టోబర్ 22 (ప్రభాతవార్త**



మండలంలోని పోలీసులు అక్రమ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు. గూడెం కొత్త వీధి పోలీసులు 41 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేశారు. మండలంలోని దేరాల జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వస్తున్న (ఏపీ 39 కెఎం 4224)గల కారును ఆపి తనిఖీ చేశారు. అందులో బస్తాల్లో నింపిన గంజాయి 41 కిలోలు లభించింది. దారకొండ గ్రామానికి చెందిన కలిదిండి నూకరాజు (35) (తండ్రి శ్రీనివాసరావు) గంజాయిని మైదాన ప్రాంతాలకు రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీల్లో నిందితుడి వద్ద నుండి రూ.80 వేల నగదు, మొబైల్ ఫోన్, మరియు కారును స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో గంజాయి రవాణా ముఠాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఎవరు చట్టాన్ని ఉల్లంఘించినా ఉపేక్షించమని.నిందితులపై దర్యాప్తు కొనసాగుతోందని హెచ్చరించారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

## బస్కి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి: చైర్మన్ దొన్నుదొరకు వినతి

**అరకులోయ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని మారుమూల పంచాయతీ కేంద్రమైన బస్కి గ్రామం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ను గిరిజనులు కోరారు. ఈ మేరకు బుధవారం మూడు పంచాయతీల కు చెందిన గిరిజనులు చైర్మన్ దొన్నుదొర ను ప్రత్యేకంగా కలుసుకొని వినతి పత్రం అందజేశారు. అరకులోయ నుండి బస్కి గ్రామం వరకు బస్సు సౌకర్యం కల్పిస్తే బస్కి, మాడగడ, చొంపి మూడు పంచాయతీల ప్రజల రవాణా సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా వినతి పత్రం లో పేర్కొన్నారు. దీనికి చైర్మన్ దొన్ను దొర స్పందిస్తూ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి జరుపుతానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఐద్వా జిల్లా నాయకులు వి వి జయ పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎంహెచ్ఓ నాయక్

**పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పదోన్నతిపై అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డా. డి. కృష్ణమూర్తి నాయక్ బుధవారం అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని అయన ఛాంబర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా పరిధిలోని 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా గిరిజనులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను జిల్లా కలెక్టర్ కి వివరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీహెచ్‌సీల పరిధిలో విధులు నిర్వహిస్తున్న వైద్య అధికారులు, క్షేత్ర వైద్య సిబ్బంది మరియు ఇతర శాఖల సిబ్బందితో సమన్వయం చేస్తూ, ముందస్తు ప్రణాళికల ద్వారా వైద్య సేవలను విస్తరింపజేస్తామని తెలిపారు. డోలి మోతలు మరియు మాతాశిశు మరణాలను నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## లబ్బూరు ఏకలవ్యలో నీటి సమస్య పరిష్కారానికి అధికారుల పరిశీలన..

### - నీటి సమస్య పరిష్కారానికి 40 లక్షల రూపాయల కేటాయింపుకు కలెక్టర్‌కు ప్రతిపాదన.

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నీటి సమస్య పరిష్కారానికి మండలంలో గల జోలపుట్టు పంచాయితీ, లబ్బూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా ఆర్డబ్ల్యూఎస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారుల బృందం బుధవారం సందర్శించారు. ఏకలవ్యలో నీటిని సరఫరా చేసే నీటి వనరులను జిల్లా అధికారులు పరిశీలించారు. ఏకలవ్య నీటి సమస్య పరిష్కరించడానికి 40 లక్షల రూపాయలు నిధులు కేటాయించుటకు జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు తెలిపారు. జెడ్పీ నిధుల నుండి ఏకలవ్యలో రెండు బోర్లు ఏర్పాటుకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర నిధులు కేటాయిస్తున్నట్లు వైసిపి నేత అరబీరు జగబంధు తెలిపారు. పాఠశాల సందర్శనకు వచ్చిన అధికారులతో పాఠశాల ఎస్ఎంసి కమిటీ సభ్యులు కలిసి తక్షణమే ఏకలవ్య నీటి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తీవ్ర నీటి ఎద్దడితో ఉన్న ఏకలవ్యలో ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి నీటి సమస్యలు పరిష్కరించాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ సునీల్ కుమార్, జేఈ రాజేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈఈ రాము, వర్కింగ్ ఇన్స్పెక్టర్ మల్లేష్, వైసిపి నేత అరబీరు జగబంధు, మకరం పంచాయతీ మాజీ సర్పంచ్ పరశురాం, మాజీ సర్పంచ్ రామస్వామి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రామదాసు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థిని ఉత్తమ ప్రతిభ

**అరకులోయ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



విశాఖపట్నం ఇందిరా గాంధీ నేషనల్ జువాలజికల్ పార్క్ లో ఈనెల రెండవ తేదీన వైల్డ్ లైఫ్ వీక్ సెలబ్రేషన్ లో భాగంగా జరిగిన చిత్ర లేఖనం లో అరకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జువాలజీ విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థిని జి అనుష్క ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ విశాఖ లో ఈనెల 2 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు వైల్డ్ లైఫ్ వీక్ సెలబ్రేషన్ లో భాగంగా చిత్రలేఖనం పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీల్లో విద్యార్థిని అనుష్క మొదటి స్థానంలో నిలవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. విద్యార్థినీ ప్రతిభను చాటుతూ ఇలాగే ముందుకు సాగాలని, అలాగే తోటి విద్యార్థినీలకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని అనుష్కను, జువాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ పి. బలరాం, డి.కె.వి.ఎస్. ప్రణీత ను అభినందించారు.

## 17వ రోజుకు చేరుకున్న కాఫీ రైతుల రిలే నిరాహారదీక్ష

**గూడెం కొత్తవీధి,అక్టోబర్ 22 ప్రభాతవార్త**



మండలంలోని పెదవలసలో హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా కాఫీ తోటలు కోల్పోతున్న రైతులు నష్టపరిహారం కోరుతూ గత 17 రోజులుగా నిరాహార దీక్ష చేపట్టిన సంగతి విధితమే. శాంతి యుతంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా ఆదివాసి పార్టీ అధ్యక్షులు మొట్టడం రాజబాబు రైతులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇన్ని రోజులుగా చేస్తున్న ఈ నిరాహార దీక్షకు ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో అధికారులపై మండిపడ్డారు తక్షణమే అల్లూరి జిల్లా ప్రభుత్వ ఉన్నత అధికారులు ఏదైతే హైవే రోడ్డు కారణంగా పెదవలస,చాపరాతిపాలెం, గ్రామాలకు చెందిన అర్హులైన కాఫీ తోట రైతులకు,ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ చింతపల్లి డివిజన్ ఏపీఎఫ్డిసి డిపార్ట్మెంట్ సర్వేల ప్రకారంగా అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులకు మద్దతు పలికారు. 17 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న అల్లూరి జిల్లా అధికారులకు గిరిజనులపైమనసు కరగకపోవడం విడ్డూరంగా ఉందని,గిరి రైతులు అంటే ఇంత చులకన అంటూ బాధ్యత రైతులు ఆవేదన చెందుతున్నారు.

## డివిజన్ స్థాయి బాల బాలికల కబడ్డీ ప్రారంభం

**పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త**



డివిజన్ స్థాయి బాల బాలికల కబడ్డీ ఎస్జి ఎఫ్ క్రీడా పోటీల సెలెక్షన్స్ ను ప్రారంభించిన అసిస్టెంట్ కమీషనర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ అర్.శషికుమార్: పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త: అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ కేంద్రం పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో అండర్ 14,17, బాల బాలికలకు కబడ్డీ, షటిల్ పోటీలు మరియు సెలెక్షన్స్ ను అల్లూరి జిల్లా అసిస్టెంట్ కమీషనర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ అర్.శశికుమార్ లాంఛనంగా బుదవారం ప్రారంభించారు,,, ఈ డివిజన్ స్థాయి క్రీడా పోటీల సెలెక్షన్స్ లో. 11 మండలాలలో గల అన్ని యాజమాన్యాల పాఠశాలలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ పాంగి.సూరిబాబు పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలలో మాజీ జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కొండబాబు, పీ ఈ టీ, పిడి అశిథియేషన్ ఆర్గనైజెషన్ సెక్రెటరీ భూపతి రాజు,శివ, బుద్దు, సద్దు, చిన్ని బాబు,, సత్యవతి, కొండమ్మ, ఇతర వ్యాయమ ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలు, పాల్గొన్నారు.

## ఘనంగా గిరిజన హక్కుల పోరాట యోధుడు కొమరం భీమ్ జయంతి

**పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జిల్లా హాస్టల్ కన్వీనర్ వంజెలి కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వసతి గృహం లో గిరిజన హక్కుల పోరాట యోధుడు కొమరం భీమ్ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తిరుపల్లి యోగి మాట్లాడుతూ భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చరిత్రాత్మక మైనవి. ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీమ్ జల్‌జంగిల్‌జమీన్ నినాదానికి ప్రతీకగా నిలిచిపోయూడని. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు కొమరం భీమ్ అని అయన అన్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్, కళాశాల అధ్యక్షులు గెమ్మెలి జయ కుమార్,బిడియ సంజయ్ కుమార్, వానభంగి చిన్నబ్బాయి, కొర్ర నవీన్,పంతులు, సాగర్, పాల్గొన్నారు.

## రచ్చబండ నిర్మాణానికి శంకుస్థాపన

**ముంచంగిపుట్టు అక్టోబర్ 22 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీ డింగుడ, తాలింబ, గ్రామాల సామీపం లో పంచాయతీ నిధులతో బుధవారం సర్పంచ్ పాండురంగస్వామి రచ్చ బండ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ డీమ్ గూడా తలింబ రెండు గ్రామాల ప్రజలు ఖాళీ సమయంలో మంచి చెడ్డలు మాట్లాడుకోవడానికి రచ్చబండ ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో రచ్చబండ నిర్మాణ కార్యక్రమం చేపడుతున్నామని దీన్ని రెండు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ పీస కమిటీ ఉపాధ్యక్షులు సాధురం ఉప సర్పంచ్ మధు సవిటియా గోపాలం సహదేవ్ పిసా కమిటీ ఉపాధ్యక్షులు సిద్దు సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిపికేట్ కేసుల విచారణ, చర్యలు వేగవంతం చేయండి

### - ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్

**పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త**



నకిలీ సర్టిపికేట్ కేసుల విచారణ, చర్యలు వేగవంతం చేయాలని, లేదంటే ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన విద్య, ఉద్యోగ, ఉపాది, సామజిక రాజకీయ రంగాలలో ఆదివాసులు తీవ్రంగా నష్టపోతారని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి జిల్లా చైర్మన్ రామారావు దొర ఆవేదన వ్యక్తం చేసారు. అల్లూరి సీతారామ రాజు పాడేరు మండలం తామరాపల్లి గ్రామంలో మజ్జి కృష్ణారావు అతని కుటుంబ సభ్యుల నకిలీ ఎస్టి కుల ధ్రువికరణ విచారణలో భాగంగా తామరాపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆర్.ఐ వి జోగారావు, విఆర్వో నుకరత్నం లను కలిసిన రామారావు దొర పై విషయాన్నీ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. బుధవారం మండలంలోని తామరాపల్లి ఆవాస గ్రామానికి మైదాన ప్రాంతం నుండి వలసవచ్చిన ఎస్సి చచ్చేడి కులానికి చెందిన మజ్జి కృష్ణారావు మజ్జి ఈశ్వరరావు,మజ్జి మేఘమాల లకు ఎస్టి కొండదొర ధృవపత్రాలు జారిచేశారు. మజ్జి ఈశ్వరరావు కుమార్తె మజ్జి మేఘమాల తామరాపల్లి మండల ప్రాథమిక పాటశాల రికార్డులలో ఎస్సి చచ్చేడి (హిందూ)గా నమోదై ఉందని, మజ్జి కృష్ణారావు, మజ్జి ఈశ్వరరావుల సోదరి మజ్జి దేవకుమారి (తండ్రి జియన్న) కుడా ఇదే పాటశాలలో ఎస్సి చచ్చేడి కులం హోదాలో చదివినట్టు రికార్డులలో నమోదై ఉన్నరన్నారు. తిరిగి ఇదే కుటుంబం 2019, 2021 సవత్సరాలలో ఎస్టి కొండదొర కుల ధ్రువికరణ, ఆదాయ దృవపత్రాలు పొందడం విడ్డురంగా ఉందని విస్మయాన్ని వ్యక్తం చేసింది. మైదాన ప్రాంతము నుండి తామరాపల్లి ఆవాస గ్రామానికి వలస వచ్చిన ఎస్సీ చచ్చేడి కులానికి చెందిన నాన్ ట్రైబల్స్ మజ్జి కృష్ణారావు, మజ్జి ఈశ్వరరావు, మజ్జి మేఘమాల లకు అక్రమంగా జారీచేసిన ఎస్టీ కొండదొర దృవపత్రాలు తక్షణమే రద్దు చేసి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదివాసి జెఎసి బృందం డిమాండ్ చేసింది. మరాపల్లి గ్రామస్తులు సంబందిత రెవెన్యూ అధికారులకు పలుమార్లు చేసిన పిర్యాదుల ఆధారంగా సదరు సర్టిఫికేట్లు రద్దు చేయాలనీ గత నెల 22 స్పందనకు పిర్యాదు చేశామన్నారు. తామరాపల్లి గ్రామస్తులు మజ్జి కృష్ణారావు కుటుంబానికి జారి చేసి ఎస్టీ కొండదొర సర్టిఫికెట్స్ తోపాటు బయ్యారపు శ్రీనివాసరావు ప్రభుత్వ ఉద్యోగి (బీసీ మంగలి)ఆ కులాలకు జారి చేసిన నకిలీ ఎస్టికొండదొర సర్టిఫికెట్స్ ను రద్దుచేయాలనీ రెవెన్యూ అధికారులకు పలుమార్లు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని, నకిలీ ఎస్టి సర్టిఫికెట్స్ జారి విషయంలో ఇలాగె ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తిరుగుబాటు తప్పదని ఆదివాసీ జెఎసి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థుల సంఘం (జి.యస్.యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిదే మాధవరావు, రాష్ట్ర సమన్వయ కర్త కిరసాని కిషోర్, తామరాపల్లి గ్రామా పెద్దలు ప్రసాద్ నాయుడు, పెసా గ్రామ సభ కార్యదర్శి ప్రకాష్, రెగం ఈశ్వరరావు, జి సోంబాబు, మాసాడ కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీంకు ఘన నివాళులు...

**పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గోమంగి మండల సాధన సమితి నాయకులు కూడ బొంజు బాబు, సల్లంగి ఉమామహేశ్వరరావు, కాతారి సురేష్ కుమార్, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు వంతల నాగేశ్వరరావు మాట్లాడుతూ: కొమరం భీమ్ 1901 అక్టోబర్ 22న తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా, సంకేపల్లి గ్రామంలో గోండ్ తెగకు చెందిన దంపతులకు జన్మించారు. అతను నిజాం పాలనపై "జల్, జంగల్, జమీన్" (నీరు, అడవి, భూమి) నినాదంతో పోరాడిన ఆదివాసీ విప్లవ వీరుడు. నిజాం అధికారాలకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన ఆయన, 1940లో సాయుధ పోలీసుల చేతిలో హత్యకు గురయ్యారు. నిజాం పాలనపై తిరుగుబాటు నిజాం పాలనలో ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించారు. పశువుల కాపర్లపై విధించిన అన్యాయమైన పన్నులకు వ్యతిరేకంగా , భూమికోసం, విముక్తి కోసం, కనకన మండే అగ్నిజ్వాలగా మారిన కొమురం భీమ్. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సిపిఐ మండల కార్యదర్శి చంటిబాబు, గోమంగి మండల సాధన సమితి నాయకులు సల్లంగి కొండలరావు, బట్టి బాలాజీ, చల్లంగి చంటిబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంతల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 24న రహదారి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన..

### - మండల టిడిపి అధ్యక్షులు జి. పెద్దిరాజు

**రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త**

చికిలింత పంచాయితీ కరుదేవపాలెం నుండి లోతావారివీధి గ్రామం వరకూ నూతనంగా మంజూరైన 1.75 కి. మీ బి. టి రహదారి పనులకు 24 తేదీ 11 గంటలకు రంపచోడవరం ఎమ్మెల్యే. మిరియాల శిరీషాదేవి శంకుస్థాపన చేస్తారని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పెద్దిరాజు కోరుతున్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి

### : ప్రైవేటీకరణ ఆపాలి: సిఐటియు డిమాండ్

**పాడేరు,అక్టోబర్22, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పెదబయలు మండలం కేంద్రంలో గల విద్యుత్ సబ్స్టేషన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని బుధవారం విద్యుత్ సబ్స్టేషన్ పెదబయలు ఆఫీస్ వద్ద కాంట్రాక్ట్ బేసిక్ లో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం లో సిఐటియు జిల్లా నాయకులు బోండా సన్నిబాబు హాజరై మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో 10, 15 సంవత్సరాల నుండి అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఈ సందర్భంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. నవంబర్ 20వ తారీఖున జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years



## సాయి గౌతమి స్కూల్ విద్యార్థుల సత్తా

గజపతినగరం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఇటీవల స్థానిక సాయి గౌతమి హై స్కూల్ క్రీడా మైదానంలో జరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల్లో సాయి గౌతమి స్కూల్ నుంచి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు, క్రీడాకారినిలు తమ సత్తా చాటారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి వివిధ క్రీడలకు సంబంధించి మండల జట్లకు ఎంపికయ్యారు. అండర్ 14, అండర్ 17 విభాగాలకు సంబంధించిన కోకో, కబడ్డీ,చెస్,యోగ బ్యాట్మెంటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచి, త్వరలో జరగనున్న డివిజన్ స్థాయి పోటీల్లో తమ క్రీడాకారులు పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.ఎస్. నాయుడు బుధవారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి అభినందనలు తెలిపారు.

## అమర వీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

పార్వతీపురం,అక్టోబర్ 22, ప్రభాతవార్త



సమాజ రక్షణ కొరకు ప్రాణత్యాగం చేసిన పోలీసు అమర వీరుల సేవలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవానికి జిల్లా కలెక్టరు డాక్టర్. ఎన్. ప్రభాకర రెడ్డి, స్థానిక శాసనసభ సభ్యులు బోనెల విజయచంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సాయుధ బలగాల సిబ్బంది అతిధులకు వందనము సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ భద్రతకు ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు వీరులను స్మరించుకొంటూ ప్రతీ సంవత్సరం అక్టోబరు 21న అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటాం అన్నారు. శత్రు దేశాల నుండి దేశాన్ని కాపాడే భాద్యత వీర జవానులది అయితే దేశంలో అంతర్గతంగా శాంతి భద్రతలను రక్షించే బాధ్యత పోలీసు బాలగాల్లదని అన్నారు. పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బీ సిఐ రమణమూర్తి, ఆర్ఐలు నాయుడు, రాంబాబు, శ్రీనివాసరావు, విధి నిర్వహణలో అమరులైన వారి కుటుంబ సభ్యులు , జిల్లాలో పనిచేసే సిఐలు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో చీపురుపల్లికి గుర్తింపు తేవాలి : వైసీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి

చీపురుపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త



తైక్వాండ్ పోటీలలో రాష్ట్రస్థాయిలో చీపురుపల్లికి తగిన గుర్తింపు తీసుకురావాలని చీపురుపల్లి నుండి ఎంపికైన విద్యార్థులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు సూచించారు. బుధవారం జడ్పిటిసి కార్యాలయంలో చీపురుపల్లి నుండి ఈ నెల 19న విజయనగరంలోని విద్యుత్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి జూనియర్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఆయన ప్రశంసించారు. ఈ పోటీల్లో పాల్గొని పథకాలు సాధించిన వారిలో ఎస్.కె నజీర్ బాషా, 2 వస్థానం సిల్వర్ మెడల్, ఎన్ ప్రశాంత్ 3 వ స్థానం సంపాదించి ఈ నెల 24,25 వ తేదీన జరిగే స్టేట్ లెవెల్ ఛాంపియన్ షిప్ పోటీలకి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా వారిని ప్రశంసిస్తూ రాష్ట్ర స్థాయిలో జరగనున్న పోటీలలో చీపురుపల్లికి తగిన గుర్తింపును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి జడ్పీటీసీ ప్రతినిధి, జిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు చేతులు మీదుగా మెడల్స్ సర్టిఫికెట్ లు అందించి వారి ని అభినందించారు.,స్టేట్ లెవెల్ లో జరిగే పోటీల్లో తప్పకుండా పతకాలు సాధించి మన చీపురుపల్లి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు,ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ ప్రతినిధి,జిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,టైక్వాండో ఆకాడమీ నిర్వాహకులు శేఖర్ మాస్టార్, మాజీ పిఏసిఎస్ ప్రెసిడెంట్ రేవల్ల సత్తిబాబు,స్కూల్ చైర్మన్ గవిడి సురేష్,ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య,పాండ్రంకి వాసు,రెడ్డి నీల,మీసాల వెంకటేష్,రామగురువులు, దబ్బాడ ఆనంద్,ధన్నాన సత్యం,రవి తదితరులు పాల్గొన్నారు.

## నవంబరు ఒకటి నుంచి విద్యార్థులకు సైన్స్ పోటీలు

నెల్లిమర్ల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

బివిఎం, ఏపీ సైన్స్ సిటీ ఏపీ కాస్ట్ (ఆంధ్రప్రదేశ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్) ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కౌశల్ సైన్స్ ప్ర%జ%తిభా ప్రోత్సాహక పోటీలు నవంబర్ 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ శివుకు బంగారయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో 8, 9, 10 తరగతుల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అందరూ పాల్గొన వచ్చని తెలిపారు. అక్టోబర్ 24వ తేదీలోగా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. బివిఎంఏపి పి.ఆర్గ్ ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. పాఠశాల స్థాయి పోటీలు నవంబరు ఒకటి మూడు నాలుగు తేదీల్లోనూ,జిల్లా స్థాయి పోటీలు నవంబర్ 27, 28 తేదీల్లోనూ, రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 27వ తేదీన జరుగుతాయని అన్నారు. జిల్లాస్థాయి పోటీల విజేతలు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతారని ఆయన తెలిపారు. సైన్స్ పోస్టర్, క్విజ్, వీడియో రీల్స్ అంశాలపై పోటీలు ఉంటాయని తెలిపారు.జిల్లా రాష్ట్రస్థాయి విజేతలకు నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఈ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని బంగారయ్య సూచించారు.


## తెలంగాణ గ్రూప్ 2 విజేత సుచరితకు ఘన సత్కారం

నెల్లిమర్ల, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన టిడిపి నేత, మాజీ ఎంపీపీ స్వర్గీయ కోటపాటి నారాయణరావు మనమరాలు, తెలంగాణ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్షల విజేత కోటపాటి సుచరితకు ఆ గ్రామంలో బుధవారం ఘన సత్కారం జరిగింది. స్వర్గీయ నారాయణరావు చిన్న కుమారుడు స్వర్గీయ కోటపాటి శ్రీహరి కుమార్తె కోటపాటి సుచరిత ఇటీవల విడుదలైన తెలంగాణ రాష్ట్ర సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో ఎంపికై, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం సాధించింది. రామతీర్థం చేరుకున్న సుచరితకు కుటుంబీకులు అభిమానులు ఘన సత్కారం చేశారు.రామతీర్థం మాజీ సర్పంచ్ కోటపాటి తిరుపతిరావు, పద్మలత, ఉపాధ్యాయులు కోటపాటి రజిత, గర్భాపు రమణ, మాత రామకృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే కళా వెంకట్రావు



చీపురుపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం ఎనలేని కృషి జరుపుతుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. బుధవారం చీపురుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి స్థానిక రాధా మాధవ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూరైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, వైస్ చైర్మన్గా వలి రెడ్డి శ్రీరాములు నాయుడు ఇతర కమిటీ సభ్యులతో ఆయన సమక్షంలో ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతిని ప్రథమ కర్తవ్యంగా తీసుకుని పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది అన్నారు. రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.సాగునీటిని అందించే చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు, అధికారులు, రైతు సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణమునకు రూ.50,000 వితరణ

చీపురుపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణంలోని జియా గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ నిర్మాణం కొరకు ప్రభుత్వ మాజీ విప్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బబురావు బుధవారం నాడు ఆలయ కమిటీ నిర్వాహకులకు 50 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. గ్రామ పెద్దలు ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో జూనియర్ అసిస్టెంట్ మృతి

తెర్లాం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలో బుధవారం ఉదయం చుక్క వలస వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జూనియర్ అసిస్టెంట్ క లమటి. శ్రావణ్ కుమార్(33) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే బుధవారం ఉదయం నెమలాం స్కూల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శ్రవణ్ కుమార్ విధులు నిర్వహణ కై తన స్కూటీ తో బయలు దేరాడు చుక్క వలస సమీపంలో ఎదురుగా వస్తున్న బైక్ బలంగా ఢీ కొనడంతో అక్కడక్కడే మృతి చెందాడు. వెనుక సీట్ లో కూర్చున్న తన తోటి ఉద్యోగి రమణమ్మకు తల కు గాయామయ్యింది. నెమలాం జిల్లా పరిషత్తు హై స్కూల్ లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్గా కలమటి శ్రావణ్ కుమార్గత కొద్ది రోజుల క్రితం మే జాయిన్ అయ్యి విధులు నిర్వహిస్తున్నాడు.. ఈమె రాజాం ఓ ప్రే ఓటు ఆసుపత్రికి తరలించారు. బూరిపేట నుండి చింత శివాజీ ఎదురుగా ఎదురుగా వచ్చి ఢీకొనడంతో ఆయనకు కొద్దిపాటి గాయాలయ్యాయి. అయితే ప్రమాదంలో చనిపోయిన శ్రవణ్ కుమార్ కు ఆటో పైన పెరుమాలి పీహెచ్సీకి తరలించారుఅప్పటి కె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.. సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్సైజి. సాగర్ బాబు పరిశీలించి, కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చనిపోయిన డెడ్ బాడీని బాడంగి సి హెచ్ సి కి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈయనకు భార్య మచ్చ నవీన నారాయణమ్మ, ఎనిమిదిసంవత్సరాలు కుమారుడు ద్రవణ సాయి శ్రావణ్ ఉన్నారు. పెరుమాలి ఆసుపత్రి వద్ద భార్య రోధన, కుటుంబస్తులు రోదన విన్నంటాయి. ఆస్పత్రి వద్ద ఎంఈఓ జె త్రినాధరావు, నెమలం జిల్లా పరిషత్తు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి. సంగమేశ్వర రావు, ఉపాధ్యాయులు, యుటిఎఫ్ మండల పార్టీ అధ్యక్షులు జి మునిస్వామి, బూరిపేట సర్పంచ్ బూరి. మధుసూదన్ రావు సంఘటనా స్థలంలో ఉండి సహాయ చర్యలు చేపట్టారు.

## విజయనగరం ఉత్సవాలు విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కలెక్టర్

విజయనగరం, అక్టోబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం జిల్లా విద్య, కళలు, సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లని, లలితకళలకు, కళా పోషణకు చారిత్రాత్మక ప్రాధాన్యం కలిగిన ఈ నేల మనందరికీ గర్వకారణమని జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్రెడ్డి పేర్కొన్నారు. ఈ సాంస్కృతిక వైభవాన్ని స్మరించుకుంటూ ప్రతి ఏటా విజయనగరం ఉత్సవాలు, ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరాలతో పాటు ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ సంవత్సరం కూడా విజయ నగరం ఉత్సవాలు ప్రజల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహిం చబడినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేసారు. ఉత్సవాలలో భాగంగా పన్నెండు వేదికలపై వివిధ సాంస్కృతిక, సాహిత్య, సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది భక్తులు, సందర్శకులు పాల్గొని ఈ వేడుకలను ఆనం దించారని ఆయన సంతోషం వ్యక్తపరిచారు. ఈ ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందించిన ప్రజలు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, విద్యా, వైద్య రంగాల ప్రముఖులు సహా అందరికీ జిల్లా యంత్రాం గం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ప్రజల దాతృత్వం, సంస్కృతి పట్ల ప్రేమ ప్రతి సంవత్సరం పెరుగుతూ రావడం ఆనందదాయకమన్నారు.ఈ ఏడాది మొత్తం 435 మంది దాతలు కలిపి రూ.2,02,51,904లను జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా కేటాయించిన విజయ నగరం ఉత్సవాలు – 2025" బ్యాంక్ ఖాతాకు జమ చేశారని, ఈ నిధుల ద్వారా వివిధ ఉత్సవ కార్యక్రమాల నిర్వహణకు రూ.1,41,39,019లను ఖర్చు చేయడం జరిగిందని, మిగిలిన రూ.61,12,885లను విజయనగరం ఉత్సవాలు– 2025 బ్యాంక్ ఖాతాలో ఉంచి, వచ్చే సంవత్సరం నిర్వహించే ఉత్సవాలకు వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి దాతకు జిల్లా యంత్రాంగం తరపున కృతజ్ఞత పత్రాలు కూడా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.

## ఫోన్ పే ఉద్యోగి పేరట ఘరానా మోసం. రూ.9850 పోగొట్టుకున్న వ్యాపారి

కురుపాం అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఫోన్ పే ఉద్యోగిని మీ ఫోన్ పే బాగా పనిచేస్తుందా అని చెప్పి వ్యాపారికి మోసం చేసిన సంఘటన జరిగింది. బుధవారం స్థానిక కిరాణా షాపు యజమాని ఆంజనేయులు వద్దకు వచ్చి నేను ఫోన్ పే ఉద్యోగినని చెప్పడంతో వ్యాపారి నమ్మి తన స్పీకరు సౌండ్ తక్కువగా వస్తుందని వ్యాపారి చెప్పారు.బాగు చేస్తానంటూ మాటల్లో పెట్టి ఆయన అకౌంట్ నుండి రూ. 9850 ఫోన్ నుండి కాజేశారు. అంతేకాకుండా తన గుట్టు బయటపడకుండా ఉండాలాని ఫోన్లో ఉన్న సిమ్ కార్డులు కూడా దొంగలించి పరారయ్యారు.సైబర్ నేరాలు జరగకుండా ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపత్తుతున్న, నేరగాళ్లు చేతులో అమాయకులు చిక్కుతున్నారు.

## ఉపాధి హామీ పథకం అమల్లో లోపాలు ఉంటే చర్యలు తప్పవు :ప్రాజెక్టు డైరెక్టర్ శారదాదేవి



నెల్లిమర్ల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో ఎలాంటి అవకతవకలు జరిగిన సహిం చేది లేదని ఆ పథకం జిల్లా జా ప్రాజెక్టు డైరెక్టర్ శారదా దేవి హెచ్చరించారు. నెల్లిమర్ల మండలంలో జరిగిన 19వ విడత సామాజిక తనిఖీకి సంబంధించి పబ్లిక్ హియరింగ్ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. పథకం లక్ష్యానికి అనుగుణంగా సిబ్బంది పనిచేయాలని, వేతన దారులకు వందరోజుల పని కల్పించాలని ఆమె సూచించారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు అని అన్నారు. మండలంలో1154 పనులకు గాను 18,80,45,564 రూపాయలు ఖర్చు చేసినట్లు గుర్తించారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, అటవీశాఖలో 69 పనులకు గాను 2,20,56,687 రూపాయలు ఖర్చు చేసినట్లు అధికారులు నివేదించారు. మొత్తం 1223 పనులకు గాను 21,01,02,261 రూపాయలు పై సామాజిక తనిఖీ చేశారు. మొత్తం 1223 పనులకు గాను 21 కోట్ల ఒక లక్ష రెండు వేల రెండు వందల అరవై ఒక రూపాయలపై సామాజిక తనిఖీ నిర్వహించిన్నట్లు సిబ్బంది నివేదించారు సామాజిక తనిఖీలో పలు అంశాలను గుర్తించారు. పారసాం, సతివాడ, మొయిద, పూతికపేట, తమ్మాపరం, గుషిణి, అలుగోలు గ్రామాల్లో మాస్టర్లలో దుద్దుబాట్లు, జోగిరాజుపేట, బొప్పడం గ్రామాల్లో కొన్ని మస్టర్ లలో సంతకాలు లేకపోవటం గుర్తించారు. అలాగే కొన్ని చెరువులలో కొలతలలో తేడాలు ఉండటం,పారం పాండ్ పనులలో కొలతలలో తేడా ఉండట టెక్కలి పంచాయతీలో 10 మామిడి మొక్కలు చనిపోవడం గుర్తించారు. పిడిఎస్ శారదా దేవితోపాటు, డివి ఓ వెంకటరమణ, ఏపిడి పద్మజ, ఎంపిడి ఓ రామకృష్ణ రాజు, ఎస్ఆర్పి పున్నంనాయుడు, స్టేట్ సోషల్ ఆడిట్ ప్రోగ్రాం మేనేజర్ ఈశ్వర్, ఏపిఓలు అరుణ, రామారావు, ఇసిలు కార్తీక్, యుగేష్, సోషల్ ఆడిట్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## శభాష్..... సబ్ ఇన్స్పెక్టర్!

గజపతినగరం, అక్టోబర్ 22,ప్రభాతవార్త



ఆ పని తమ బాధ్యత కాకపోయినా చేసి చూపి, అందరితో శభాష్ అనిపించుకున్నారు స్థానిక ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు. మండలంలోని ఎం.వెంకటాపురం గ్రామం నుంచి సీతారాంపురం వరకు గల ఎనిమిది కిలోమీటర్ల రహదారికి ఇరువైపులా ఏపుగా పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, రోడ్డు పైకి అడ్డంగా వచ్చిన చెట్లు కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపట్టారు ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు. ఈ రోడ్డు అనేక మలుపులు, రోడ్డుపైకి చెట్లు కొమ్మలు కలిగిఉండడంతో ప్రమాదాలకు కారణంగా నిలుస్తుంది. ఈ సమస్యను గుర్తించిన ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు ఈ గ్రామాల మీదగా ఆటోలు నడుపుతున్న సీతారాంపురం ఆటో యూనియన్ నాయకులతో చర్చించి, సమస్య పరిష్కారానికి మార్గం చూపారు. వెంటనే ఎస్సై ప్రతిపాదనకు అంగీకరించిన ఆటో యూనియన్ నాయకులు తమ సొంత ఖర్చులతో జెసిబి ని ఏర్పాటు చేసి పిచ్చి మొక్కలు, చెట్లు కొమ్మలు తొలగించే కార్యక్రమం యుద్ధప్రాతిపదికన చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ చర్యలు ఉపయోగపడతాయని ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలంరాజుపేట సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సరాయి వలస గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల భవనాలు నిర్మాణం శంకుస్థాపనకు హాజరుకానున్న మంత్రి

పాచిపెంట, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండలంలో సరాయివలస గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల అదనపు భవనాలు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేయడానికి గురువారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి హాజరవుతారని మండల టిడిపి అధ్యక్షులు జి.యుగంధర్ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల అధికారులు పంచాయతీ పరిధిలో ప్రజలు హాజరు కావాలని కోరారు.

## కాంస్య పతకాన్ని సాధించిన కానిస్టేబుల్కు అభినందన : జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

పార్వతీపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



శ్రీనగర్ లో జరిగిన 10వ అల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ తైక్వాండో పోటిలలో రాష్ట్రమ తరుపున పాల్గొని విజయం సాదించి కాంస్య పతకాన్ని కైవససం చేసుకున్న మన్యం జిల్లా ఏఆర్ కానిస్టేబుల్ కె.అరుణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అభినందించారు. అరుణ్కుమార్ తైక్వాండో పోటిలలో సీనియర్ పురుషుల విభాగంలో (అండర్ 87 కేజీల విభాగంలో) రాష్ట్రము తరుపున పాల్గొని విజయం సాధించారు. ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ లు నాయుడు, రాంబాబు కూడా పాల్గొని అరుణ్ కుమార్ని అభినందించారు.




## జాతీయ ఉత్తమ సంగీత దర్శక అవార్డు గ్రహీత కందికి ఘన సత్కారం

గరివిడి,అక్టోబర్ 22, ప్రభాతవార్త


జాతీయ స్థాయి నాటక పోటీలకు సంగీతం సమకూర్చి. ఉత్తమ సంగీత దర్శకుని అవార్డు పొందిన మండలంలోని కంది పేటకు కంది త్రినాథరావుకి ఘన సత్కారం జరిగింది. మండల వైకాపా నాయకులు త్రినాథరావుకి దుస్సాలువతో సత్కరించి ఆయన ప్రతిభను కొనియాడారు. గుంటూరు జిల్లా తెనాలిలో వీణా అవార్డ్స్ 2025 పేరిట జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన జాతీయ పద్య నాటక పోటీల్లో సంగీత దర్శకుడు కంది త్రినాథరావు ఆదికవి నన్నయ్య బట్టు, మోహినీ భస్మాసుర పద్య నాటకాలకు సంగీత దర్శకత్వం వహించారు. త్రినాథరావుని గరివిడి ఎంపీపీ ప్రతినిధి,వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములు నాయుడు, మాజీ ఎంపిపి కొనిసి కృష్ణం నాయుడు, వైకాపా నాయకులు రెడ్డి రాంమూర్తి, యలకల అప్పల నాయుడు, కంది శ్రీనివాస్, కడుముల రాంబాబు తదితరులు సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. గరివిడి కీర్తిని జాతీయ స్థాయిలో చాటిన కందికి పలువురు ప్రశంసలు అందించారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణపై వైకాపా కోటి సంతకాలు సేకరణ తో నిరసన



గరివిడి అక్టోబర్,22 ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైకాపా అధిష్టానం ఆదేశాలు మేరకు మంగళవారం గరివిడి మండల వైకాపా నాయకులు కోటి సంత కాలుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని బొగ్రావాని గొల్లల పాలెం, గోట్నంది, బొండపల్లి గ్రామాల్లో కోటి సంతకాలు సేకరణ చేపట్టారు. కూటమి సర్కారు ప్రభుత్వం పేద వారికి ప్రభుత్వ వైద్య విద్య అందనంత దూరం చేస్తుందని వైకాపా నాయకులు దుయ్యబట్టారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణపై ప్రజలను వారు చైతన్య చకితులను చేశారు. కూటమి సర్కారు తీరుని వారు ప్రజలకు వివరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు కోటి సంతకాలు సేకరణతో నిరసన తెలిపే కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, వైకాపా నాయకులు పొన్నాడ కుమార్,గుడివాడ తమ్మినాయుడు, లెంక శ్రీరాములు నాయుడు, రఘుమండ శ్రీదేవి, ఎల్లంటి పోలీసునాయుడు, యలకల అప్పలనాయుడు, బమ్మిడి కార్తీక్ కొనిసి కళ్యాణ్ చక్ర పాల్గొన్నారు.



## తప్పని డోలీ మోతలు!

గజపతినగరం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

తరచూ గిరిజన గ్రామాల్లో కనిపించే డోలి మోత బుధవారం మర్రివలస గ్రామంలో కనిపించింది. బుధ వారం ఈ గ్రామానికి చెందిన ముగడ రమణమ్మ అనే వృద్ధురాలు తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఈ గ్రామం చంపావతి నదికి ఆవల ఉంది. రెండు రోజులుగా చంపావతి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ పరిస్థితుల్లో గ్రామస్తులు తప్పనిసరి పరిస్థితుల్లో డోలిమోతకు సిద్ధమయ్యారు. రెండు రోజుల క్రితం ఆంధ్ర జలాశయం గేట్లు ఎత్తి నీరు విడుదల చేయడంతో చంపావతి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో గ్రామస్తులు మంచాన్ని డోలిగా కట్టి రమణమ్మను సురక్షితంగా చంపావతి నది ఒడ్డుకు చేర్చారు. ఒడ్డున వేచి ఉన్న 108 అంబులెన్స్లో రమణమ్మను గజపతినగరం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

## జిల్లాలో 15 కి.మీ మేర మొక్కలు నాటే కార్యక్రమం :ఎంపీడీవో పైడితల్లి



గరుగుబిల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని పర్యాటక ప్రదేశాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్లు పాండ్రంకి త్రివిక్రమరావు, గుంట్రెడ్డి శ్రీహరిరావులు వెల్లడించారు. మండల పరిధిలోని తోటపల్లి ప్రాజెక్టు కుడిమట్టి కట్ట సమీపంలోని ఐటిడిఏ పార్కును పర్యాటక కేంద్రంగా మరింత అభి వృద్ధి చేసేందుకు గాను ఉల్లిభద్ర జంక్షన్ నుంచి సుంకి జంక్షన్ వరకు ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపు లా ప్రస్తుతం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న మొక్కల నాటే కార్యక్రమంను బుధవారం ఉపాధి హామీ పథకం ఏపీడీలు పాండ్రంకి త్రివిక్రమరావు, గుంట్రేడ్డి శ్రీహరిరావులు పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. పార్వతీ పురం మన్యం జిల్లా పరిధిలోని పర్యాటక కేంద్రాల పరిసరాల్లో జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు మొక్కల నాటే కార్యక్రమ మును చేపడుతున్నామన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి ఈవోపీ ఆర్డి ఎల్ గోపాలరావు, మండల ఉపాధి హామీ పథకం ఏపీవో ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయించిన మరోసూర్యుడు కొమురం భీమ్ : మాజీ డి.సీఎం



సాలూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త


ఆదివాసీ చైతన్య ప్రతీక విప్లవ యోధుడు అలాగే ఆదివాసీలా ఆరాధ్య దైవం కొమురం భీమ్ 124 వ. జయంతి సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం పీడిక. రాజన్నదొర నివాళులు అర్పించారు. బుధవారం మాజీ ఆయన నివాసం వద్ద కొమురం భీమ్ చిత్రపటానికి పూలదండ వేసి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతు కొమురం భీమ్ ఇంకా అల్లూరి నినాదం ఒక్కటేనని "జల్ జంగిల్ జమీన్ " దాని అర్థం అడవి మాది అడవి మీద హక్కు మాది అని స్పష్టం చేశారు. అంతే కాకుండా ఇది ప్రభుత్వం ఇచ్చింది కాదని ప్రకృతి ఇచ్చిందని అలాగే దేవుడిచ్చిన దానిమీద మీకు హక్కు లేదని బ్రిటిష్ తెల్ల దొరలపై పోరాటం చేసిన వీరుడు కొమురం భీమ్ అని కొనియాడారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు అప్పలనా యుడు,పెంట సత్యనారాయణ, ఎంఎస్ఎన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వన్ స్టాప్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి



పార్వతీపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

పార్వతీపురంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ భవన ఆవరణలో ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ కు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి బుధవారం శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ రూ. 60,00 లక్షల అంచనా విలువతో జిల్లా కేంద్రంలో వన్ స్టాప్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్నా వన్ స్టాప్ సెంటర్ కు వచ్చి ఫిర్యాదు చేస్తే తదుపరి చర్యలు చేపడుతుందన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. డోలీ మోతలు లేని జిల్లాగా ముందుకు సాగలానే ఉదేశ్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తోయక జగదీశ్వరి, శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, ఏఎస్పి అంకితా సూరనా మాట్లాడుతూ నూతన జిల్లాలో నూతన భవన నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ అన్ని పథకాలు మహిళలకు అందజేస్తుందన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ చాలా మంచి సేవలు అందిస్తుందన్నారు. మహిళలకు ఈ వన్ స్టాప్ సెంటర్ ఒక అండా, దండగా నిలుస్తుందన్నారు. ఐసిడిఎస్ జాయింట్ డైరెక్టర్ చిన్మయాదేవి, ఐసిడిఎస్ పిడి టి కనకదుర్గ వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.



## కొనసాగుతున్న వైద్యాధికారులు సమ్మె

పాచిపెంట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైద్యాధికారులు 20 20 సంవత్సరంలో చేరిన ప్రభుత్వ వైద్యాధికారులు తమ సమస్యల పైన సమ్మె ఈ నెల ఒకటో తేదీ నుంచి పాల్గొని ఇప్పటివరకు సమ్మె విరమించక పోవడంతో ఆసుపత్రిలో రోగులకు సిబ్బంది సేవలు అందించారు. వాతావరణంలో మార్పు రావడంతో పలువురు జ్వరాలతో బాధ పడుతున్నారని చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యం కొరకు వివిధ వసతి గృహాల నుండి వస్తున్నారు. పాచిపెంట ప్రాథమిక ఆరోగ్యందరం పరిధిలో 27 వేల మంది జనాభా ఉన్నారు అదేవిధంగా పదుల సంఖ్యలో వసంత గృహాలు ఉన్నాయి. వాతావరణంలో మార్పు కావడం వలన పలువురు వసతి గృహాల్లో జ్వరాలతో బాధపడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తరలివస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సమ్మెలో పాల్గొనడం వలన రోగులకు వైద్య సిబ్బంది సేవలు అందించిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా వైద్యుల్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు విధులు నిర్వహించినప్పటికీ అవి అంతంత మాత్రమే అని చెప్పవచ్చు. పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24/7 తెరచి ఉండడం వలన రోగులు తాకిడి ఎక్కువగా ఉంటుంది. సంబంధిత అధికారులు స్పందించి పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని నియమించాలని పలువురు కోరుతున్నారు.


ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్లోని రూల్ 2 ప్రకారం)

ఆర్సి/693/2024 తేది.18.10.2025

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్సడ్ అస్సెట్ మేనేజ్మెంట్ (SAM) బ్రాంచ్, సికింద్రాబాద్

వర్సస్

మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు

టు

(సిడి-1) మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఖరసవలస గ్రామం, సాలూరు మండలం, విజయనగరం జిల్లా. (రిజిష్టర్డు ఆఫీస్ : మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.1-54-11, ఫ్లాట్ నెం. హెచ్ఐజి-51, సెక్టార్-1, ఎమ్వీపి కాలనీ, విశాఖపట్నం - 530017)

(సిడి-3) శ్రీమతి మెక్కంటి పద్మావతి, భర్త : లేటు ఎస్. రామారావు, డి.నెం.1-54-11, ఫ్లాట్ నెం. హెచ్ఐజి-51, సెక్టార్-1, ఎమ్వీపి కాలనీ, విశాఖపట్నం - 530017 (మరణించిన అనగా లేటు నెక్కంటి రామారావు గారి లీగల్ వారసురాలు)

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.176/2015లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.22,39,57,947.05 పై (అక్షరాల ఇరవై రెండు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల నలభై ఏడు రూపాయల ఐదు పైసలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 15% చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి అప్లికేషన్ తేది అనగా తేది:12-03-2015 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర). (సిడిఆర్-4) అనే వారు మరణించిన అనగా లేటు నెక్కంటి రామారావు (సిడిఆర్-3) యొక్క లీగల్ వారసురాలు, ఇప్పటికే రికార్డులో ఉన్న వ్యక్తి, మరణించిన సిడిఆర్-3 ఎస్టేట్ నుండి తన చేతిలో ఉన్న ఆస్తుల మేరకు చెల్లించడానికి కూడా బాధ్యత వహిస్తారు.

2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం బకాయి రికవరీని రికవరీ చేయాలి.

3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు

4. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.

ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ.

బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

5. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.

16(1) రూల్ 2 ప్రకారం డిఫాల్టర్పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.

16(2) ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్మెంట్కు విరుద్ధంగా ఏదైనా రుణం, డివిడెండ్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్కు చెల్లించడం చెల్లదు. అటాచ్మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్లకు వ్యతిరేకంగా.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 18వ రోజు అక్టోబర్, 2025న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం



## బాలికల గురుకుల పాఠశాలలో నిఘా పెంపు

సీతంపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలు, మినీ గురుకులాలు, గురుకుల కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అన్నదొర తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ చాలా వరకు మరమ్మత్తులు గురయ్యావని వీటి స్థానంలో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గిరిజన సంక్షేమ శాఖ ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎన్ని సీసీ కెమెరాలు పనిచేస్తున్నయో వాటి వివరాలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. పని చేయని సీసీ కెమెరాలు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి ఆయా కళాశాల నుండి ప్రతిపాదనలు అందజేయాలని సంబంధిత ప్రిన్సిపాల్‌కు కోరడమైనది అన్నారు. ప్రిన్సిపాల్ ఇచ్చిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

నరసన్నపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నరసన్నపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం స్థానిక సంపత్ సాయి జూనియర్ కళాశాల నుండి ఇంటర్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది అక్కడ పనిచేసే అధికారులు, వారి యొక్క విధులు, విహెచ్‌ఎఫ్ సెట్‌లో మాట్లాడటం, ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కారం, కోర్టు విధులు, రిసెప్షన్ పని తీరు, ఈకాప్స్ కంప్యూటర్ ఆపరేటర్ పని తీరు, లాకప్ రూము, ఫిర్యాదులు ఇచ్చేటప్పుడు గౌరవించే పద్ధతులు గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై ప్రమీలాదేవి, ఎస్సై 2గా విధులు నిర్వహిస్తున్న శేఖరరావు, ఏఎస్ఐ శంకరరావు విద్యార్థులకు అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పోలీసు అమరవీరులకు ఘన నివాళులర్పించారు.

## ఉపాధి పనులు పగడ్బందీగా నిర్వహించండి : జెడ్పీటీసీ జంపు కన్నతల్లి



వీరఘట్టం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ప్రజలకు అవసరమయ్యే ఉపాధి పనులను గుర్తించి వాటిని పకడ్బందీగా అమలు చేయాలని జెడ్పీటీసీ జంపు కన్నతల్లి అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని కత్తుల కవిటి గ్రామంలో ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించిన సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఉపాది హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులతో గ్రామాలు అభివృద్ధి చెందాలని ఇందుకు అధికారులు ఎంత గానో కృషి చేయాలని అన్నారు. కత్తుల కవిటి గ్రామ పంచాయతీలో 2026-27 సంవత్సరనకు గాను పనులు గుర్తింపుతో పాటు ప్లానింగ్ తదితర అంశాలపై గ్రామ సభ జరిగింది. ఏపీవో జి.సత్యంనాయుడు మాట్లాడుతూ పంచాయతీలో 380 జాబ్ కార్డులకుగాను ఒక కోటి 60 లక్షల రూపాయలతో 46 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ పనులు అన్నింటిని సక్రమంగా నిర్వర్తించే విధంగా తమ సిబ్బంది పర్యవేక్షిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గేదెల సరోజనమ్మ ప్రతినిధి, ఎంపీటీసీ కొత్తవలస పరిమళ ప్రతినిధులుతో పాటు పంచాయతీ కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, టిఏలు, ఎఫ్ఏలు, ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల పరామర్శ

కంచిలి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



కంచిలి మండలం జలంత్రకోట గ్రామానికి నివాసీయులు వైఎస్సార్‌సీపీ మండల కమిటీ సభ్యులు నోహరి వివేక్ మాతృమూర్తి నోహరి ఖిరోమణి (72) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మండల ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, జేసీఎస్ కన్వీనర్ కొనపల సురేష్, స్థానిక ఎంపీటీసీ/వైస్ ఎంపీపీ ప్రతినిధి ప్రకాశచంద్ర పండా, మండల వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి మద్దు వెంకటరావు, మండల యువజన అధ్యక్షులు మద్దు అభి యాదవ్, మండల యువజన కమిటీ కార్యదర్శి శ్రీకాంత్ గౌడో, మాజీ సర్పంచ్ రమేష్ గౌడో తదితర పెద్దలు, యువకులు ఆమె చిత్రపటానికి పూలు అర్పించి, కుటుంబీకులను కలిసి, పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రావివలస రోడ్డు మరమ్మత్తులకు రూ.45 లక్షలు మంజూరు



-ఆర్ వి రోడ్డు సాధన కమిటీ హర్షం

సంతబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

సంతబొమ్మాళి మండలం వడ్డీతాండ్ర రావివలస రహదారికి తాత్కాలిక మరమ్మతు పనుల కోసం రూ.45లక్షలు మంజూరైనట్లు సాధన కమిటీ చైర్మన్ కోత మధుసూదన రావు తెలిపారు. ఈ రహదారి దుస్థితిపై గత పదిరోజుల క్రితం ఆర్ వి రోడ్డు సాధన కమిటీ ఆధ్వర్యంలో టెక్కలి ఆర్డీఓకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు తాత్కాలిక మరమ్మతులు క్రింద 45లక్షలు మంజూరైనట్లు సాధన కమిటీ చైర్మన్ కోత మధుసూదనరావు తెలిపారు. ఈమేరకు టెక్కలి రహదారులు శాఖ సత్యనారాయణ పేరుతో ఉన్న ప్రతిని ఏఈ జగదీష్ అందజేసినట్లు మధు తెలిపారు. వర్షం కారణంగా ప్రస్తుతం ఆపమని మరో వారం రోజుల్లో వెట్ మిక్స్ ద్వారా పని చేసుకొని తారు లేయర్ వేస్తామని అధికారులు తెలిపారు. ఆదేవిధంగా వడ్డీతాండ్ర నుండి రావివలస మీదుగా నౌపడ రోడ్డు వరకు 62 కి మీ పొడవున్న రోడ్డుకు రూ.18కోట్లకు ప్రతిపాదన పంపామని అధికారులు తెలిపారని మధు తెలిపారు. మా విజ్ఞప్తిపై త్వరగా స్పందించిన టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి, రహదారులు భవనాల అధికారులకు సాధన కమిటీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సాధన కమిటీ సభ్యులు ఆటో యూనియన్ సభ్యులు, వడ్డీతాండ్ర, కోటపాడు, దండుగోపాలపురం, రావివలస పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు మంత్రి అచ్చెన్నాయుడుకి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం కోటబొమ్మాళిలో గల నిమ్మాడ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు అందాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి. త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరగతిన ప్రజలకు మేలు చేసే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, ఏఎంసీ చైర్మన్ బగాది శేషగిరి, పీఏసీఎస్ అధ్యక్షుడు వెలమల విజయలక్ష్మి, దేశం నేతలు వెలమల కామేశ్వరరావు, నంబాళ శ్రీనివాస్, పినకాన అజయ్‌కుమార్, బోయిన సత్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఎమ్మెల్సీ ఆర్థిక సహాయం

కవిటి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



ఇటీవల కవిటి మండలం పొందూరుపుట్టుగ గ్రామానికి చెందిన దుగాన రామ్మూర్తి (44) అతని కుమారుడు దుగాన ప్రణయ్ (17) ఇద్దరు ఆదివారం సంత సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకుని ఎంఎల్సి నర్తు రామారావు వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాండవ శేఖర్, తాతయ్య, అశోక్, ఢిల్లీరావు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులతో గ్రామాలు అభివృద్ధి చెందాలి

వీరఘట్టం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహించే పనులతో గ్రామాలు అభివృద్ధి చెందాలని, ఈ దిశగా సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీవో బి.వెంకటరమణ అన్నారు. బుధవారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సిబ్బందితో జరిపిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి పనులలో అక్రమ వ్యవహరించకూడదని నాణ్యతతో ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలని ఆయన అన్నారు. ఈకేవైసీ ఇప్పటికి 80శాతం పూర్తయిందని మిగిలినది కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. 2026-27 సంవత్సరానికి గాను పనులను ఏ విధంగా గుర్తించాలి ప్లానింగ్, ప్లాంటేషన్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.సత్యం నాయుడుతో పాటు టిఏలు, ఎఫ్ఏలు తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, అక్టోబర్ 22 (ప్రభాతవార్త)

మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మునిసిపాలిటీలో కొత్త నిబంధనలు చేపట్టిందని తెలిపారు. మున్సిపాలిటీలో అభివృద్ధి జరగాలంటే ఆదాయ వనరులు సమకూర్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎవరైనా అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. క్రమబద్ధంగారించుకోలేని లేఔట్లపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. మున్సిపాలిటీలో చింతాడ లేఔట్, బి ఆర్ నగర్ లేఔట్, సొట్టవానిపేట లేఔట్, పాత కోర్టు ఆవరణలో అక్రమ లేఔట్లు గుర్తించడం జరిగిందని అలాంటి లేఔట్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషలేజేషన్ చేసుకోవాలని లేఅవుట్ యజమానులకు సూచించారు. మున్సిపాలిటీలో ఎవరైనా అక్రమ నిర్మాణాలను చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పురపాలక సంఘ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఇంటి నిర్మాణంలో కొన్ని రాయితీలు ప్రకటించిందని, అందులో భాగంగా ఇంటి నిర్మాణానికి ప్లాన్ అప్రూవల్ వెంటనే ఇవ్వడం జరుగుతుందని వివరించారు. గతంలో ఇంటి నిర్మాణానికి అర్బన్ డెవలప్‌మెంట్ అనుమతులు ఇచ్చేదని, సవరణలో భాగంగా ఇప్పుడు మున్సిపల్ కమిషనరే ప్లానింగ్ అప్రూవల్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఇంటి నిర్మాణానికి అప్రూవల్ కోసం ఏ అధికారిని సంప్రదించవలసిన అవసరం లేదని, నేరుగా ఆన్లైన్లో పెట్టుకుంటే అప్రూవల్ వస్తాయని, ఒకవేళ ఏ అధికారైనా డబ్బులు అడిగితే తనను సాంప్రదించాలని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడితే ప్రభుత్వ పరంగా ఏటువంటి రాయితీలు వర్తించవని తెలిపారు. ప్రజలు, ఇంటి నిర్మాణదారులు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మున్సిపాలిటీకి ప్రజలు వివిధ రకాల పన్నుల రూపంలో కట్టిన ఆదాయం ద్వారా మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం సడలించిన ఈ నూతన వెసులుబాటులను గృహ నిర్మాణదారులు, అక్రమ లేఅవుట్‌దారులు, అనాధికారిక స్థలాల దారులు ప్రభుత్వ నిబంధనల మేరకు స్థలాలను రేషలైజేషన్ చేసుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే రవికుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, కమిషనర్ తమ్మినేని రవి, పి వి కే రాజు, సనపల ఢిల్లీశ్వరరావు, అన్నెపు భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30లోగా ఈ పంట నమోదు చేసుకోవాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



మండలం పెద్దబమ్మిడి గ్రామ సచివాలయ పరిధిలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగిందని టెక్కలి వ్యవసాయ సంక్షేమ సంచాలకులు కె.జగన్మోహనరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 91,847 ఎకరాల్లో ఈ పంట నమోదు లక్ష్యంగా ఉండగా, ఇప్పటివరకు 83,315 ఎకరాల నమోదు పూర్తయిందన్నారు. మిగిలిన 8,532 ఎకరాల ఈ పంట నమోదు కూడా ఈ నెల 30వ తేదీ లోపల రైతు సోదరులు తమ వన్‌బి, ఆధార్ కార్డులను రైతు సేవా కేంద్రాల్లో అందించి, గ్రామ వ్యవసాయ సంచాలకుల ద్వారా నమోదు పూర్తి చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సువ్వారి గోవిందరావు, విఏఏ ఎమ్.మాధవి పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు డిజిపురంలో ఘనంగా నివాళులు



సంతబొమ్మాళి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

పోలీస్ స్మారక వారోత్సవం సందర్భంగా సంత బొమ్మాళి మండలంలోని దండుగోపాలపురం ఉన్నత పాఠశాలలో పోలీస్ అమరవీరులకు బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. పోలీస్ 5వ బెటలియన్ ఏపిఎస్‌పి కమాండెంట్ ఆదేశాలు మేరకు దండు గోపాలపురం గ్రామానికి చెందిన పోలీస్ అమర వీరులు లక్ష్మణరావు, కృష్ణారావు సేవలను స్మరించు కున్నారు. ఈ ఇద్దరు అమరవీరులు 1970 సంవత్సరంలో పోలీసు విభాగంలో 5వ బెటాలియన్ ఏపీఎస్‌పీలో సేవలో చేరి, కర్తవ్య నిబద్ధతతో విశిష్ట సేవలందించారు. ఈ కార్యక్రమంలో 5వ బెటాలియన్ ఏపీఎస్‌పీకి చెందిన రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, ఆర్ఎస్ ఐ.చంద్రశేఖర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులు లక్ష్మణరావు, కృష్ణారావులు ప్రత్యేక పోలీస్ దళములో చేరి విధి నిర్వహణలో నక్సల్స్‌తో పోరాడుతూ అసువులుబాసి అమరవీరులు అయ్యారు. ఇటువంటి అమరవీరులని తయారు చేసిన మన పాఠశాల గర్వించదగినదని, ఈ కార్యక్రమం మా విద్యార్థుల మధ్య జరుపుతూ వారిలో స్ఫూర్తిని నెలకొల్పినందులకు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, శారదాంబ, సూర్య ప్రకాష్, నాగేశ్వరరావు, లక్ష్మినారాయణ, బి.శ్రీనివాస్, అన్నాజీ, మురళీధరరాజు, రాము, పి.శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మునాయుడు, కె.శ్రీనివాసరావు, లక్ష్మణమూర్తి డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు సి.ఆర్.పి గిరి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రామారావు పరామర్శ

రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేత

కవిటి, అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



కవిటి మండలం పొందూరుపుట్టుగ గ్రామానికి చెందిన దూగాన రామ్మూర్తి (44), ఆయన కుమారుడు ప్రణయ్ (17) ఈ నెల 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన విషయం తెలిసిందే. ప్రణయ్ ఇటీవల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి నుంచి క్షేమంగా ఇంటికి చేరుకున్న నేపథ్యంలో మండలానికి చెందిన సామాజిక వేత్త పాండవ రామారావు తన మిత్రులు మద్దెల విజయ్, మద్దెల కృష్ణ, రవితో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పాండవ రామారావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి ఆర్థిక ఇబ్బందులను గమనించి రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామస్తులు ఆయన సేవాభావాన్ని ప్రశంసించారు.

## సీతంపేటలో ఉచితంగా క్యాన్సర్ వైద్య పరీక్షలు

సీతంపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

ఈ నెల 23న సీతంపేట ఏరియా ఆసుపత్రిలో జెమ్స్ ఆసుపత్రి ప్రముఖ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ద్వారా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు అవసరమయ్యే మోమోగ్రఫి, అల్ట్రా సౌండ్, పాప్ స్మియర్ టెస్ట్, చెస్ట్ ఎక్సరే వంటి పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.



## ఆకట్టుకున్న బుర్రకథ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బుర్ర కథ ఆకట్టుకుంది. బి.లోకనాధం అనే ఉపాధ్యాయుడు విద్యార్థి మేలుకో అనే ఏకపాత్రాభినయం నటించారు. హెచ్ఎం బి.తమ్మయ్య 4వేల రూపాయలను అందించారు. ఇప్పటి వరకు 71సార్లు ఏకపాత్రాభినయం ప్రదర్శించిన లోకనాథం 3వేల సార్లు బుర్ర కథ ప్రదర్శన చేపట్టడం పట్ల ఇతర ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## 1న సామూహిక కార్తీక దీపారాధన

ఇచ్ఛాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో నవంబర్ 1న శనివారం కార్తీక ఏకాదశి సందర్భంగా సామూహిక కార్తీక దీపారాధన చేపడుతున్న ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. ఆలయ ప్రాంగణ ఉపాలయం భ్రమరాంబిక సమేత మల్లిఖార్జునస్వామి, శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో దీపారాధన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. విశేషఅభిషేకాలు, అర్చన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## 24న విద్యుత్ అంతరాయం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం సబ్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 24 శుక్రవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని పలాస ఈఈ జి.యఘ్నేశ్వరరావు చెప్పారు. రత్తకన్న, మండపల్లి, తోటూరు, మశాఖపురం, జగన్నాధపురం గ్రామాల్లో 9 నుంచి 2 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సకాలంలో పనులు పూర్తి చేయండి

శ్రీకాకుళం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



జిల్లా సమగ్ర ఆర్థిక భవన సముదాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గొండు శంకర్ సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న సమగ్ర ఆర్థిక భవన సముదాయం పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలన్నారు.

శ్రీకాకుళం వార్త



## త్రినాధనాయుడు మాస్టారు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ విక్రాంత్

వీరఘట్టం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



మండలంలోని కంబర గ్రామానికి చెందిన గోల త్రినాధనాయుడు మాస్టారు అనారోగ్యంతో మృతి చెందిన వార్తను తెలుసుకొన్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ బుధవారం ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనారోగ్యానికి గల కారణాలను భార్య తులసి, కుమారుడు సాగర్‌లను అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మీ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఎమ్మెల్సీ విక్రాంత్ వెంట కర్రి లీలా ప్రసాద్, రంభ శ్రీనివాసరావు, గాడి సత్యంనాయుడు, ఆబోతుల సంఘం నాయుడు, కృపారావు, గంట వెంకట్రావు, గుండ్రెడ్డి గౌరీ శంకర్రావు, గుండ్రెడ్డి శంకర్రావు, దోకలి శ్రీనివాసరావు, మర్రపు ఉమామహేశ్వరరావు గమ, మాచర్ల వెంకటరమణ, బవిరి సుదర్శన్‌రావు తదితరులు ఉన్నారు.

## 'అగతముడి' ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ప్రమాణస్వీకారం

ముఖ్య అతిథిగా పాల్గొనున్న స్థానిక శాసనసభ్యులు 'మామిడి'

కొత్తూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అగతముడి బైరాగినాయుడు ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండల తెదేపా కార్యవర్గం సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు కొత్తూరు తెదేపా వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్యఅతిథిగా పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. కావున మండలం నలుమూలల నుండి మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేయాలని తెదేపావర్గాలు కోరాయి. మండల తెలుగుదేశం సీనియర్ నాయకులు పెద్దిన కుల శేఖర్ ఆల్వార్, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు ఆకులతంపర సర్పంచ్ నాగల్ల అప్పన్న, కర్లెమ్మ పంచాయతీ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాస్ నాయుడు, అగతముడి అరుణ్ కుమార్, చోడవరపు లోకేష్, కొత్తూరు ఎంపిటిసి ప్రతినిధి టొంపల తిరుపతిరావు, కుంచాల నూకరాజు, ముగితి కృష్ణారావు, లక్ష్మణరావు, చోడవరం వెంకట రమణ, ఎద్దు కృష్ణప్రసాద్, అప్పలనాయుడు, పాలవలస గోవిందరావు, కర్నేన వెంకటరమణ పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన తహశీల్దార్ కామేశ్వరరావుకు ఘన సన్మానం

వీరఘట్టం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శిగా వీరఘట్టం తహశీల్దార్ ఎ.సాయి కామేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా బుధవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ తహశీల్దార్ మండలంలో ఎన్నో రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల మన్ననలను అందుకున్నారని, అలాగే జిల్లాకార్యదర్శిగా జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేసి అందరి మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కామేశ్వరరావు మాట్లాడుతూ తనకు జరిగిన సన్మానానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ తప్పనిసరిగా రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను తమ సంఘం పరిష్కరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, విఆర్ఏలు, కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం పునరుద్ధరించాలంటూ ధర్నా

-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్ -కొత్తూరు ఆర్టీసీ సముదాయం ఆవరణలో అధికారులకు వినతి పత్రం అందజేత -కొత్తూరు మండలంలో పల్లె వెలుగు బస్సు సర్వీసుల పునరుద్ధరణకు సిపిఎం డిమాండ్

కొత్తూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త:




కొత్తూరు పరిసర ప్రాంతాలకు పల్లె వెలుగు బస్సు సర్వీసులు తక్షణమే పునరుద్ధరించాలంటూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రజా రవాణా సౌకర్యాల లేమితో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆర్టీసీ అధికారులు కొత్తూరు-గొట్టిపల్లి, పూతికవలస-హడ్డుబంగి, రామకృష్ణాపురం (ఆర్‌కె పురం)-అంగూరు, కొత్తూరు-పాతపట్నం, కొత్తూరు-టెక్కలి, కొత్తూరు-హడ్డుబంగి, కొత్తూరు-కడుము, కొత్తూరు-పొన్నుటూరు కొత్తూరు-దిమిలి మార్గాల్లో బస్సు సర్వీసులను ప్రారంభించి ప్రజలకు ఉపయోగపడేలా చేశారని, అయితే తరువాత కాలంలో ఈ మార్గాల్లో సర్వీసులు రద్దు చేయడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించిందని ఆయన పేర్కొన్నారు. మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ఈ పాత బస్సు మార్గాలను మళ్లీ ప్రారంభిస్తే ప్రజలకు మరింత ఉపయోగం కలుగుతుందని లేని పక్షంలో పథకం వలన ఎలాంటి ఉపయోగం లేదన్న గుసగుసలు ఆయా గ్రామాల మహిళల నుండి పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పల్లెవెలుగు బస్సులు పునరుద్ధరించడం అత్యవసరమని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం నాయకులు నిమ్మక అప్పన్న, దుర్గారావు, జమ్మయ్య, రమేష్, గణపతి, రాములు, తెల్లన్న, సిఐటియు నాయకులు పనస రమేష్, సూర్యనారాయణ, బసవల వసంతరావు, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి పాఠశాల సీజ్




ఆముదాలవలస, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఆముదాలవలస పట్టణంలోని కార్పొరేట్ పాఠశాల రవీంద్ర భారతి బుధవారం సాయంత్రం అమరావతి నుంచి వచ్చిన ఆదేశాలతో విశాఖపట్నం ఈఎస్ఐ అధికారులు పాఠశాలకు సీలు వేశారు. పదేళ్లుగా ఈఎస్ఐ బకాయిలు 28 లక్షల రూపాయలు పెండింగ్ ఉన్నందున పలుమార్లు నోటీసులు అందించినప్పటికీ రవీంద్ర భారతి యాజమాన్యం స్పందించకపోవడంతో బుధవారం సాయంత్రం సీజ్ చేశారు. ఇప్పటికే హైస్కూల్ సెక్షన్ మూసివేశారు. ఫస్ట్ స్టాండర్డ్ నుంచి సెవెంత్ క్లాస్ వరకు 183 మంది పిల్లలు ఉన్నారు. ఈ ఏడాది అధిక శాతంలో విద్యార్థులు పాఠశాల నుంచి టీసీలు పట్టుకు వెళ్ళి పోయారు. విద్యార్థులకు ఏ విధమైన భవిష్యత్తుకు భరోసా లేకపోవడంతో ప్రతీఏటా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండటంతో ఈఎస్ఐ నెలనెలా కట్టాల్సిన బకాయిలు కట్టకుండా యాజమాన్యం పాఠశాల నష్టంలో ఉందని తప్పించుకుని తిరిగేవారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ఈఎస్ఐ చెల్లించకుండా ఉద్యోగుల బెనిఫిట్స్‌కు అంతరాయం కలిగించిన పాఠశాలను సీజ్ చేయాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆముదాలవలసలోని రవీంద్ర భారతి పాఠశాలను మూసివేశారు. ఇక్కడ విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గతంలోనూ కొత్త రోడ్డు వద్ద పాఠశాల ఇలాగే మూసివేస్తే అక్కడ విద్యార్థుల భవితవ్యంపై విద్యాశాఖ అధికారులను ప్రశ్నిస్తే రాజకీయ ఉచ్చులో బిగుసుకున్నవారు సమాధానాలు దాటివేస్తూ తప్పించు కున్నారు. తరువాత అదే భాష్యం పాఠశాల ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలకు కూడా ఏ రకమైన అనుమతులు లేవు. ఒక రాజకీయ నాయకునికి సంబంధించిన పాఠశాల కావడంతో అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఇక్కడ ప్రిన్సిపాల్‌ని అడిగితే మేనేజ్‌మెంట్ వ్యక్తి వస్తాడని తెలిపేవారు. ఇలా సమస్యలతో రవీంద్ర భారతి పాఠశాల యాజమాన్యం ఈఎస్ఐకి చెల్లించాల్సిన 28 లక్షలు ఎగవేయడంతో విశాఖపట్నంకి చెందిన ఈఎస్ఐ అధికారులు పాఠశాలను సీజ్ చేశారు. ఇదిలా ఉండగా స్థానికంగా ఉన్న ఎంఈఓ గాని, జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేయ కుండా అధికారులు పాఠశాలను సీజ్ చేశారు. దీంతో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల భవితవ్యం ఏమిటి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విద్యార్థుల భవితయ్యానికి సంబంధించి విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. యాజమాన్యాల తప్పులతో విద్యార్థుల భవితవ్యం మంట కలిసిపోతున్న తరుణంలో వారికి విద్యాశాఖ అధికారులు భరోసా కల్పించి వారికి విద్యా సంవత్సరం వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది.